Thanjavur Sarasvati Mahal Series No. 99

వివేకచింతామణి

పరమానందతీర్థవిరచితము

VIVEKACINTAMANI

By

PARAMANANDA TIRTHA

Thanjavur Maharaja Serfoji's

SARASVATI MAHAL LIBRARY

THANJAVUR.

Thanjavur Sarasvati Mahal Series No. 99

వివేకచింతామణి

పరమానందతీర్థవిరచితము

VIVEKACINTAMANI

By

PARAMANANDA TIRTHA

Edited By

V. SUNDARA SARMA,
Pandit, (Retd.,) Sarasvati Mahal Library, Thanjavur.

Thanjavur Maharaja Serfoji's
SARASVATI MAHAL LIBRARY
THANJAVUR.

2007

Price : Rs. **180-00**

BIBLIOGRAPHICAL DATA

Title of the book	:	VIVEKACINTAMANI
Editor	:	V. Sundara Sarma,
Publisher	:	Director, Sarasvati Mahal Library, Thanjavur - 613 009
Publication No.	:	99
Language	:	Telugu
Edition	:	II Edition
Date of Publication	:	August, 2007
Paper used	:	T. N. P. L 11 kg.
Size of the book	:	25 x 19 cm
Printing type used	:	16 pt.
Number of pages	:	260
Number of copies	:	100
Printer	:	Sarasvati Mahal Libray Press
Binding	:	Card Board
Subject	:	Philosophy
Price	:	Rs. 180-00

வெளியீட்டாளர் முகவுரை

தஞ்சையில் அமைந்து தரணி முழுமைக்கும் அறிவின் செல்வத்தை அள்ளித் தந்துகொண்டிருக்கும் அரும்பெரும் நிறுவனம் சரசுவதி மகால் நூலகமாகும். சுவடிகளின் கருவூலமாகவும், பன்மொழி நூல்களின் ஆய்வு மையமாகவும் திகழும் சரசுவதி மகால் நூலகம் ஆற்றிவரும் தொண்டு அளப்பரியது. அவ்வரிசையில் வரும் **விவேக சிந்தாமணி** எனும் இத்தெலுங்கு நூல் தத்வார்த்த பொருண்மை கொண்டது. இந்நூலின் ஆசிரியர் பரமானந்த தீர்த்தராகும். இவரது நூல்களில் பெரிய அளவில் அமைந்தது இந்நூலே ஆகும்.

இந்நூல் மூன்று காண்டங்களைக் கொண்டது. முதல் காண்டம் அத்வைதம் என்ற ஒருமைக் கொள்கையையும், இரண்டாவது காண்டம் சைவக்கொள்கைகளையும், மூன்றாவது காண்டம் அறிவியல் கொள்கைகளையும் கூறுவதாகும். இது மேலும் அண்டத்தின் தோற்றம், பல்வேறு உலகங்கள், கதிரவன், நிலவு, விண்மீன்கள் ஆகியவைகளின் நிலை மற்றும், பூமிக்கும் இக்கோள்களுக்கும் இடையேயான தூரம் ஆகியவற்றைக் கூறுகின்றது. இந்நூல் முன்னாள் தெலுங்கு பண்டிதர் திரு. வி. சுந்தர சர்மா அவர்களால் 1962ஆம் ஆண்டு திறம்பட பதிப்பிக்கப்பட்டது. தற்பொழுது இது இரண்டாம் பதிப்பாக வெளிவருகின்றது.

இந்நூல் வெளிவர நிதி உதவி நல்கிய நடுவண் அரசுக்கும், நிருவாக அலுவலர் மற்றும் வெளியீட்டு மேலாளர் (பொறுப்பு) சைவத் தமிழ்ப் புலவர் திரு. சாமி. சிவஞானம் எம். ஏ., அவர்களுக்கும், இந்நூல் கணினி அச்சில் வெளிவர கணினி பிரிவில் பணிபுரிந்த அனைவருக்கும் எனது பாராட்டுதல்களைத் தெரிவித்துக் கொள்கிறேன்.

சா. விஜயராஜ் குமார், இ. ஆ. ப.,
மாவட்ட ஆட்சித்தலைவர் மற்றும்
இயக்குநர்,
சரசுவதி மகால் நூலகம்.

தஞ்சாவூர்
24-8-2007

శ్రీ

భూమిక

అజ్ఞానాంధతమస్సూర్యం దివ్యజ్ఞానైకదీధితిమ్ ।
అక్షరజ్ఞానసిద్ధ్యర్థం ప్రణమామి గురుం శివమ్ ॥

నిఖిలప్రపంచంబులలో నుత్తమోత్తమం బై సకలజీవులకును దత్తత్కర్మానుకూలవివిధఫలభోగాశ్రయ మై విరాజిల్లు నీభూమండలమునకుఁ గర్మభూమి యనుపే రనాదిసిద్ధ మైనది. కర్మానుష్ఠానతత్ఫలభోగాదిస్వరూపం బగు సంసారచక్రంబులోఁ దద్వశుఁ డై పరిభ్రమించు జీవుండు మాయాశక్తివశుం డౌటకతన అవ్యవస్థితత్రివర్గంబుల నాశ్రయించి తత్ఫలపరిపాకవశమున మరల ననేకవిధ జన్మములఁ బడయుచుండుటయు దుస్తరసంసారార్ణవమును దాటలేక బాధపడుటయు జగన్నిత్యవ్యాపారంబు లైనవి. ఇట్టి పరిస్థితులలో పానకముమీది యాశచే నందులోఁ బడి యందుండి తప్పించుకొనుటకు దారి గానని యీగచందంబున మానవుఁడు సంసారార్ణవమగ్నుఁ డై సుఖదుఃఖంబుల ననుభవింపుచు భవబంధమోక్షమునకుఁ దగిన మార్గముల నన్వేషింపఁజాలక యున్నాఁడు. లోకరీతి యీ ప్రకారం బై యున్నప్పటికిని మానవుఁడుమాత్రము ప్రగతికాముఁ డై యీజగద్వ్యాపారబాహుళ్యం డగుటకు నిరంతరముగాఁ గృషి చేయుచునే వచ్చుచుండెను. తత్ప్రయత్నఫలితమే మనకు పరంపరగా వచ్చిన వేదాంతాదిక సకలశాస్త్రసముదాయాదులు.

మొట్టమొదట సంసారార్ణవపంకమగ్ను లగుచుఁ బారమార్థికచ్చింతాలేశ మైనను లేని శుద్ధజడులకు దురూహ్యవేదాంతార్థబోధనఁ జేయుట బధిరకర్ణకృత శంఖనాదమే కాఁగలదు. అట్టిపట్ల నట్టి సర్వథా అజ్ఞానమోహితు లగు జీవులు మొదలుకొని యెల్లరకును బారమార్థికచింత, తన్మూలకపరపదార్థవిజ్ఞానము కలుగుటకై భూమికగా సకలపదార్థతత్త్వవివేకమును, బ్రహ్మాండాంతర్గత బహిర్గత సకల భువనవిస్తారవివేకమును, కృత్యాకృత్యవివేకమును, త్రివర్గవివేకము మొదలగు నవియు నత్యంతావశ్యకము లై యున్నవి. వానినే ప్రభుసమ్మితము లైన వేదములు శాసించినవి. మిత్రసమ్మితము లైన ధర్మశాస్త్రాదులు బోధించినవి. కాంతా

సమ్మితములైన కావ్యనాటకాదులు ప్రబోధించినవి. ఇవిగాక శిష్టుల సదాచారసంప్రదాయాదులును, అతిలోకమహిమాన్వితు లగు మహాపురుషుల దివ్యచరిత్రములును మార్గదర్శకములుగా వెలసినవి. త్రివర్గములను (ధర్మ, అర్థ, కామములను) గురించిన మనశాస్త్రాదు లపారములు. కారణము— సువ్యవస్థితత్రివర్గసాధకునికి మోక్షము కరతలామలకమే. అందుచేతనే పురుషార్థచతుష్టయములో మోక్షమునకుఁ బూర్వమున్న మూఁటి నొక్కటిగఁ జేర్చి త్రివర్గ మన్నారు మన పెద్దలు. ఇవన్నియు నేఁటివి కావు. అనాదికాలముగ మనల సన్మార్గస్థులఁ జేసి తన్మూలముగా మోక్షార్హులఁ జేయుటకై మనయం దపారవాత్సల్యమును జూపి మనపెద్దలు మనకై పెట్టియుంచిన పెన్నిధానములు.

కాని పైనఁ బేర్కొనినవి యన్నియు నించుమించు గీర్వాణభాషలో వ్రాయఁబడినవిగనే యున్నవి. వాని నభ్యసించినవా రందరును ప్రాయశః ఆపద్ధతిలోనే పైపై విశేషముల గ్రహింపఁ బ్రయత్నించువారై కాలార్హతలఁ బరీక్షానంతరము ఔచిత్యమునుగూడ ననుసరించి కొద్దికొద్దిగ శిష్యుల కుపదేశించుచు నుండిరి. ఈవిద్య పరిపూర్ణసద్వివేకశీలసంపన్నులైన యాచార్యుల యుపదేశమూలమున నభ్యసించినఁగాని ఫలప్రదము గాదనుట సత్యంబు. అయినను తాదృశగుర్వధికారివివేచనమును బ్రహ్మవిద్యాభూమికలైన యితరసకలపదార్థవిజ్ఞానమును నిట్టిగ్రంథపఠనమువలన యుక్తు లగు అధికారులు సంపాదింపవీ లగును. అట్టిపరిస్థితి యాగ్రంథాదు లన్నియు దేశభాషలలో భాషాంతరీకరించినగాని సిద్ధింపదు. భాషాంతరీకరణ మంత సులభమైన పని గాదు. భాషాద్వయపరినిష్ఠితపాండిత్యము గలవారికే అది సాధ్య మగును. అట్లుండియు భాషాంతరీకరణమూలముగా మూలగ్రంథస్థవిషయముల నన్నింటి నంత సులభముగా గూడ గ్రహింప వీలుపడదు. ఈసత్యము భాషాంతరీకృతగ్రంథమును మూలగ్రంథమునుగూడఁ జదువ నవకాశము కలిగినవారికిమాత్రము తెలిసియుండును. ఏయేభాషలలోని గ్రంథముల నాయాభాషల నభ్యసించి పఠించినగాని నిర్దుష్టవివేకము కలుగదు. కాని భాషాంతరీకృతగ్రంథములమూలముగాఁ బరిపూర్ణవివేకము కలుగకపోయినను నవి కొంతకుఁగొంతవరకైన శాస్త్రపద్ధతిని గ్రహించి శాస్త్రాభ్యసన చేయుటయం దభిరుచి నెక్కువ చేయగల వగుటచేత భాషాంతరీకరణము లత్యంతాదర

ణీయములే యనుట యుక్తతరము. పైనఁ జెప్పిన గ్రంథముల కోవలోఁ జేరిన కొన్నింటి భాషాంతరీకరణమే యీవివేకచింతామణి యగును. ఇట్టి గ్రంథ మాంధ్రభాషయం దింతవరకు వెలువడియుండలే దనుట సత్యదూరము గాదు.

వివేకచింతామణి

చింతామణి నాశ్రయించువారి కెట్లు సకలాభీష్టసిద్ధి కలుగునో యట్లే సకలవిధవివేకము నభిలషించువారి కీవివేకచింతామణి నాశ్రయించుటవలన నభీష్ట సిద్ధి గలుగుటఁజేసి యీగ్రంథమునకు 'వివేకచింతామణి' యను నామ మన్వర్థమై యొప్పుచున్నది. ఈగ్రంథము మూఁడు ఖండములుగా విభాగింపఁబడి యున్నది. మణిని విభాగించిన ఖండములే యగును గదా ! అందు మొదటిఖండమునఁ జతుర్వేదమహావాక్యార్థతాత్పర్యంబును, ఉపనిషదర్థప్రతిపాద్యంబును నగు (అద్వైత)వేదాంతసిద్ధాంతంబు ప్రతిపాదింపఁబడియున్నది. ద్వితీయఖండంబున సవిస్తరంబుగ శైవసిద్ధాంతంబు వివరింపఁబడియున్నది. ఇక తృతీయఖండంబున బ్రహ్మాండప్రపంచభువనకోశరచనావిచిత్రంబు లుపన్యసింపఁబడియున్నవి.

గ్రంథకర్త - తత్కృతులు

ఇట్టి యపూర్వమహాగ్రంథము నాంధ్రభాషలో రచించిన మహనీయుఁడు పూజ్య శ్రీ పరమానందతీర్థయతి. ఇతఁడు దత్తాత్రేయోపాసకుఁడు. ఇతని గ్రంథము లన్నియు దత్తాత్రేయప్రార్థనతోనే ప్రారంభింపఁబడియున్నవి. ఇతఁ డద్వైతవేదాంతప్రతిపాదకము లగు గ్రంథముల నాంధ్రభాషలో వచనరూపముగ వెలయించిన ఘనుఁడు. *బ్రహ్మవిద్యాసుధార్ణవము అను మఱియొక అద్వైత వేదాంతగ్రంథముగూడ వచనరూపముగా నాంధ్రమున నీపరమానందతీర్థులచే వ్రాయఁబడినదియే. ఈపరమానందతీర్థయతి సర్వతోముఖప్రజ్ఞగల కవిపండితశిఖామణి కొన్ని వచనగ్రంథములను, పద్యగ్రంథమునుగూడ నిర్మించి యద్వైత వేదాంతార్థములను లలితమార్గమున నందరికిని బంచిపెట్టిన మహనీయుఁ డగు నీపరమానందతీర్థయతి ఆంధ్రకవిపండితులలో నగ్రగణనీయుఁ డగును. ఇతని గ్రంథము లన్నియు వేదాంతార్థప్రతిపాదకములే యగుట విశేషించి పేర్కొనఁ

*ఈగ్రంథము 1952 వ సంవత్సరమున మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారము వారిచేఁ బ్రచురింపఁబడియున్నది.

దగినది. గద్యపద్యాత్మకగ్రంథములతోమాత్ర మితఁడు విరమించక యక్షగానము నొకదానినిగూడ వేదాంతార్థప్రతిపాదకముగానే విరచించెను. ఈక్రింద నివ్వబడినవి యితని గ్రంథములు:—

(1) వివేకచింతామణి (ప్రకృతగ్రంథము) వచనము
(2) బ్రహ్మవిద్యాసుధార్ణవము ,,
(3) ఉత్తరగీతావ్యాఖ్య ,,
(4) సంపంగిమన్నశతకము
(5) శివముకుందపరమానందశతకము
(6) దత్తాత్రేయశతకము
(7) అనుభవదర్పణము (ద్విపద)
(8) శివజ్ఞానమంజరి ,,
(9) ముక్తికాంతాపరిణయము *(యక్షగానము)
(10) తత్త్వప్రదీపిక (ఆంధ్రటీక)‡

కాలము

'శతకకవుల చరిత్ర'లోఁ బూజ్య శ్రీ పరమానందతీర్థయతియొక్క కాలమును జేర్కొనుపట్ల శ్రీయుత వంగూరి సుబ్బారావు పంతులుగారిచే నితని గ్రంథాదివాక్యాదులచే నితఁడు దత్తాత్రేయగురువుయొక్క శిష్యుఁడని నిర్ధరించి తన్మూలముగా నితఁడు క్రీ. శ. 1590 కి పూర్వుఁ డని నిశ్చయింపఁబడియున్నది. ఇతని వాక్యరచనాశైలియు, దక్షిణదేశమున నప్పుడప్పుడే స్థైర్యమును సంపాదించిన యాంధ్రవాఙ్మయవికాసమును బరిశీలించిన నితఁడు 16 వ శతాబ్దమునకుఁ జెందిన కవిపండితశిఖామణి యగు నని నిశ్చయించుట సమంజసమే యగును.

*ఈయక్షగానము తంజావూరు సరస్వతీమహల్‌గ్రంథాలయపు జర్నలులోఁ బ్రచురింపబడియున్నది
See The Journal of the Tanjore Saraswathi Mahal Library
Vol XIII No. I. 1959 (S'aka 1881)
‡ఈగ్రంథము కాలదికాలముక్రిందటనే కనఁగొనబడినది

ఇతఁడు *సంపంగిమన్నశతకమును విరచించుటయు, కావేరీప్రసక్తి యితని కృతులలో వచ్చుటయు మొదలగు సందర్భములఁ బురస్కరించుకొని యితఁడు దక్షిణదేశమునఁ దంజావూరుమండలమున, విశిష్య చంపకారణ్యక్షేత్రమున స్థిర నివాసముఁ గలవాఁ డనియు నిశ్చయింపఁబడుచున్నది. ఇతని వచనగ్రంథములలోని భాషావిశేషములను బరిశీలించి చూచిన కొంతవరకు పైవిషయము సత్యము గాకపోదు. కాని యితఁడు ఆంధ్రప్రాంతపువాఁ డై యీప్రాంతమునఁ దన చరమాశ్రమమును గడపియుండవచ్చునేమో పరిశీలింపవలసియున్నది. ఆదియుం గాక యితని దేశకాలాదు లిదమిత్థ మని నిష్కర్షగా నిర్ణయింప వీలులేని పరిస్థితు లలోఁ బడినందునఁ బై విషయము లన్నియు నూహింప వీలగునేకాని నిశ్చయింప వీలు గాకుండుట విచార్యమే.

శైలి

కొన్ని శతకములు, ద్విపదగ్రంథములు, యక్షగానము మొదలగు నుత్త మోత్తమగ్రంథముల విరచించి గ్రాంథికాంధ్రభాషాప్రకారవిశేషముల నవలీలగా బ్రయోగించుట నెఱిఁగియున్నవాఁ డైనప్పటికిని యీపరమానందతీర్థయతి తన వచనగ్రంథములలోమాత్ర మట్టి యుద్యమమును విడిచిపుచ్చి వ్యవహారభాషలోనే గ్రంథరచనాప్రాగల్భ్యమును జూపెను. అధికముగా శాస్త్రీయసంప్రదాయసిద్ధము లగు పారిభాషికపదములచే నిండి యుండుటచేతను, నిర్దుష్టముగా శాస్త్రీయవిష యములఁ బ్రకటించుట కనుకూలముగ నుండుటచేతను నీవ్యావహారికభాషయే యిట్టిగ్రంథములయం దుపయోగించుట తగియున్నది. అట్టిపట్ల నవకాశ మున్నను వ్రాసిని దిద్దక యించుమించు యథామాతృకముగఁ బరిష్కరింపవలసివచ్చినది. అందువలన మనప్రాచీనాంధ్రభాషావికాసము నొకింత తెలిసికొనుట కవకాశము దొరికినది. 16 వ శతాబ్దమునాటి తెలుఁగువెలుఁగు మఱియొకింత భాషాపరిశోధకు

*తంజావూరికి ఆగ్నేయదిశలో నున్న మన్నారుగుడిక్షేత్రమున వెలసిన శ్రీరాజగోపాలస్వామికే సంపంగిమన్నఁ డనియు మఱియొక పేరు. ఆస్వామిపేరిటనే క్షేత్రముగూడ మన్నారుగుడి యైనది. అదియుంగాక యీప్రాంతమంతయుఁ జంపకారణ్య మని ప్రసిద్ధ మైనది. చంపక మను సంస్కృతపదమే తెలుఁగున సంపంగి యైనది; కాబట్టి సంపంగిమన్నఁడు శ్రీరాజగోపాలస్వామియే. మఱియు నాస్వామికి తమిళభాషలో మన్నారు, మన్ననారు, రాజమన్నారు ఇత్యాదినామము లాప్రాంతములో వాడుకలో నున్నవి. దక్షిణదేశాంధ్రనాయకరాజుల కృతులలోఁగూడ నీపదప్రయోగముల సహజముగాఁ జూడవచ్చును.

లకు దారి జూపగల దనుటలో సందియ ముండదు. సర్వథా వ్యావహారిక భాషను మాత్రమే యితడు వాడె నని చెప్పుటకును వీలులేదు. అందందు కావ్యశైలిని మించియు నితని వర్ణనారీతి వెల్లివిరిసి యున్నది. అందుచేత నే యితఁడు గ్రాంథిక భాషాపద్ధతుల గ్రంథరచనాప్రక్రియ నెఱింగియుఁ బ్రతిపాద్యవిషయము జిజ్ఞాసువు లకు సుబోధ మగుటకు వీ లగునట్లుగ వ్యావహారికమునే యాశ్రయించె నని చెప్పవలసియున్నది.

మాతృకావిశేషములు

ఈవివేకచింతామణి యను యోగశాస్త్రమున కేకైకతాళపత్రాత్మక మాతృక తంజావూరు సరస్వతీమహల్ ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున నుండునదియే. అద్దాని నాధారముగాఁ గొనియే యీగ్రంథము ముద్రింపఁబడి యున్నది. ఈగ్రంథ మొక లేఖరిచేమాత్రము వ్రాయఁబడియుండక పలువురచే వ్రాయఁబడియుండుటను నిందలి వివిధలిపులే చక్కఁగఁ జాటుచున్నవి. ఒక్క యాకు విఱిగియుండుటయు, నందందుఁ గొద్దిగ గ్రంథపాతములును దప్ప గ్రంథ మంతయుఁ బరిపూర్ణముగా లభించుట మనభాగ్య మనియే చెప్ప నొప్పును.

*తంజావూరు సరస్వతీమహల్ ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారస్థ ఆంధ్ర గ్రంథముల సవివరణసూచిక మొదటిసంపుటమునం దీక్రిందివిధముగ వివేకచింతామణియొక్క వివరము లిఖ్వఁబడియున్నవి–

"750–751 వివేకచింతామణి (పరమానందతీర్థ)

VIVEKACINTAMANI (Paramananda Tirtha)

M. 309; S—14×1¼; L. 242 11—5 G. 3630.

Beginning:

శ్లో॥ జగదంకురకందాయ సచ్చిదానందమూర్తయే ।
గళితాఖిలభేదాయ నమశ్శాంతాయ తేజసే ॥

* * *

---

* A Descriptive catalogue of Telugu Manuscripts in the Tanjore Maharaja Serfoji's Saraswati Mahal Library, Tanjore)vol I) Published by Andhra University inthe year 1933.

వ॥ ఇట్లు గురుదేవతానమస్కారపూర్వకంబు మంగళాచరణం బొనరించి శ్రీమద్గురుచరణసరసిజమత్తమధుకరాయమానుండును, సకలతత్వార్థకోవిదుండును నగు పరమానందతీర్థనామధేయుండు సకలలోకోపకారార్థంబుగా వివేకచింతామణి యను నొక శాస్త్రం బొనర్ప నిశ్చయించి ....సద్గురువులకు మనోవాక్కాయకర్మంబులఁ గృతాంజలి యై నమస్కరించి * * * * ఈవివేకచింతామణి యను యోగశాస్త్రంబు ఖండత్రయంబుగా సమర్థించి, యందు ప్రథమఖండంబున మదీయాభిప్రాయం బగు చతుర్వేదమహావాక్యార్థతాత్పర్యం బగు నుపనిషదర్థ ప్రతిపాదకం బనం బరగు వేదాంతసిద్ధాంతంబును, ద్వితీయఖండంబున శైవసిద్ధాంతంబును, తృతీయఖండంబున బ్రహ్మాండప్రపంచభువనకోశరచనావిచిత్రంబులు నుపన్యసింపబడియె.

End:

వ॥ ఆసంచితకర్మంబులలో నొక్క దేహం బారంభించి భోగంబుల నిచ్చెడిది ప్రారబ్ధకర్మం బకర్మం బగు నాప్రారబ్ధకర్మభోగానుభవంబునకై చేసిన పాపాది కర్మంబులు ముందరికార్యలక్షణమంగళాచరణంబువలన వివేకచింతామణి యను ప్రకరణంబు పరిపూర్ణం బయ్యె నిది కాలక్రమవర్ణనంబు.

ఉ॥ శ్రీ మెరయంగ యోగివరసిద్ధమనోహర మై వివేకచిం
తామణి నాఁగ నీకృతిని ధారుణి మానవు లెవ్వరేని స
త్ప్రేమ దలిర్ప విన్న మది పేర్చి దురంతము లైన సంశయ
స్తోమము లెల్లఁ బాపి కడు సొంపునఁ గాంతురు భోగమోక్షముల్ ॥

Colophon:

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యపరమానందతీర్థయతికృతౌ వివేకచింతామణౌ బ్రహ్మాండప్రపంచభువనకోశవిస్తారవర్ణనం నామ తృతీయః పరిచ్ఛేదః.

S. వివేకచింతామణి. 1—3 పరిచ్ఛేదములు.

R. సమగ్రము. వ్రాత యొకతీరు. తప్పులు లేవు. శైథిల్యము కొద్ది. గ్రంథపాతములు లేవు. తృతీయపరిచ్ఛేదమునఁ బత్రసంఖ్య తాఱుమాఱుగా

నున్నది. 242-వ పత్రముతో నీగ్రంథము పూర్తి యాయెను. 56 పత్రములలో నాద్యంతశూన్య మగు వేఱొక గ్రంథము గలదు. అయ్యది యీ గ్రంథపు వేఱొక ప్రతి గానోపు.

This work contains three Parichedās.

751. M. 309-a 14 × 1⅝ 56. అసమగ్రము."

పై సవివరణసూచికలో నీవిధముగా నొకే తాళపత్రాత్మక గ్రంథము రెండుగా విభజింపఁబడి రెండు గ్రంథములుగా జూపఁబడియున్నది. అందును 242 వ యాకుతో నీగ్రంథము పూర్తియగునట్లును దానికి తర్వాత నుండు 56 పత్రములలో నాద్యంతశూన్య మగు నిదే గ్రంథముయొక్క వేఱొక ప్రతి యుండునట్లును జేర్కొనబడియున్నది. వస్తుస్థితి యట్లు గాదు. మూఁడు ఖండములు గల వివేకచింతామణి యను నొక్క గ్రంథమే 309 సంఖ్యగల తాళపత్రసంచయమందు గలదు. అందు మూఁడవఖండమున పత్రసంఖ్య సరిగా లేదు. 272 వ పత్రమువరకు పత్ర సంఖ్య క్రమముగా నున్నది. తరువాత విషయ మనుస్యూతముగా నున్నను పత్రసంఖ్య తప్పుగా వేయబడియున్నది. అదియును గాక మూఁడవఖండమున 242 వ పత్రమునకుఁ దర్వాత నుండు పత్రము లన్నియు విషయజ్ఞానశూన్యు లగు నెవరిచేతనో తాఱుమాఱుగా వారు తలఁచినచోట్ల మార్చఁబడి గ్రంథము పాడు చేయఁబడియుండినది. ఇట్లు పాడుచేయు ప్రక్రియలో నొకభాగమే గ్రంథము యొక్క చిట్టచివరి పత్రము 243 వ పత్రముగా వెలయుట. అందుచేతనే యున్న దున్నట్లుగా సూచికను సిద్ధము చేసినవారికి (సూచికలో గనినరీతిగాఁ) 242 వ పత్రముతో గ్రంథము పూర్తి యాయెనను తీర్మానమునకు వచ్చుట వినా గత్యంతరము లేకపోయినది. అట్టిపట్ల మిగిలినయాకులకు గత్యంతరము గల్పించుటకై యీవివేకచింతామణియొక్క వేఱొకప్రతి గానోపు నని కల్పించవలసివచ్చినది. సూచికలో నియ్యబడినట్లు గ్రంథాంత్యభాగముకూడ పొందకయుండుటను గమనించిన పై విషయము తేటపడగలదు.

వస్తుస్థితిలో 242 వ పత్రమునకు తర్వాత 70 పత్రము లున్నవి. వానిలో గొన్ని ముందున్న యాకులమధ్య కలిపివేయుటవలన గ్రంథస్థవిషయము దుర్బోధ

మగుట మాత్రమే కాకుండ మిగిలినయాకులు 58 అయినవి. ఈయవకతవకలమధ్య గ్రంథపరిష్కరణము చాల శ్రమ కల్గించినది. 242 వ పత్రమును దాటుసమయమున గడ్డు సమస్య యెదురైనది. అనేకవిధములైన తికమకలకు తర్వాత (సవివరణసూచికలో నధికముగా మిగులుటచే రెండవగ్రంథముగాఁ బేర్కొనఁబడిన) యాడెబ్బదియాకులనుగూడ కలుపుకొని. గ్రంథముయొక్క ముగింపును సూచించు 243 వ పత్రమును గ్రంథముకడకుఁ ద్రోసి యాయాకుమొదలు గ్రంథానుస్యూతిని విడువక యాకులను గూర్చుటవలన నొక సంపూర్ణమైన వివేకచింతామణిగ్రంథము మనకు లభించినది. ఇట్టిపట్ల నాతాళపత్రసంచయమున నున్నది యొక వివేకచింతామణిగ్రంథమే కాని రెండు గా దనుట వ్యక్తము.

ఉపసంహారము

ఇట్టి యపూర్వవచనగ్రంథమును బరిష్కరించుపట్ల నెన్నియో మూలగ్రంథములను బరిశీలించుట కవకాశ ముండిన బాగుండెడిది. కాని యట్టి యవకాశము లేనందున నాపరిశీలనము జరుప వీలుపడినది కాదు. మూలమునం దపపాఠములుగను సరిపడని పాఠములుగను దోచినవి యథామతి దిద్దబడి యథామాతృకాపాఠములు క్రింద (Foot note) నియ్యఁబడియున్నవి. ప్రామాదికదోషములు క్షంతవ్యములు. ఇట్టి విశిష్టవచనగ్రంథమును బరిష్కరించుటమూలముగా నాంధ్రసారస్వతప్రపంచమున కీ యల్పీయమైన సేవనైనను జేయ నా కొక సదవకాశము నొసంగిన తంజావూరు సరస్వతీమహల్ గ్రంథాలయనిర్వాహకసమితికి గౌరవకార్యదర్శియగు శ్రీయుత S. గోపాలన్, B. A., B. L., గారికిని; దేశము నలుమూలల నుండు నిట్టి యమూల్యసారస్వతమును బ్రకాశింపఁజేసి ప్రజ లందరిదృష్టికి దెచ్చుచున్న భారతప్రభుత్వమువారికిని మదరాసుప్రభుత్వమువారికిని హార్దకృతజ్ఞతాభివందనముల సమర్పించుచున్నాను.

ఇట్టి యుత్తమోత్తమ గ్రంథమును నిర్దుష్టముగను త్వరితముగను ముద్రించుటయందు చిత్తూరు "విజయముద్రాశాల"వారు చూపిన కౌశలము వేభంగుల బొగడదగినది. వారి కివే మాధన్యవాదములు.

సీసమాలిక

భోగమోక్షంబుల నాగమోక్తంబుగ
　　నెల్లవారలకును నెఱుఁగఁ జేసి
పరఁగ నాత్మానాత్మపరవివేకంబును
　　జోకగాఁ దెలియంగ వాకులొలికి
నిత్యంబు జ్ఞేయంబు సత్యంబు నొక్కటి
　　గాఢంబుగాఁ జెప్పి రూఢిపరచి
లేదు దైవం బంచు వాదించువారల
　　మతముల యుక్తుల మట్టుబెట్టి
శుద్ధపరాద్వైతసిద్ధాంతకాంతిచేఁ
　　బరమతంబుల నెల్లఁ బారదోలి
యోగవివేచన బాగుగా నొనరించి
　　పరయోగసిద్ధుని పదవిఁ దెలిపి
తనర మోక్షం బిది తత్ప్రాప్తి యిట్లని
　　నీమైన విధములఁ దేటపరచి
శైవసిద్ధాంతంబు శివమతతత్త్వంబు
　　వీరశైవాచారవిధము లరయఁ
బరశివరూపంబు గురుభక్తి మొదలుగ
　　శివపూజనంబుల సేయఁ దెలిపి
భస్మంబు ధరియించు పరిపాటితోఁగూడ
　　భస్మధారణకైన ఫలముఁ దెలిపి
రుద్రాక్షమహిమల భద్రంబుగాఁ జెప్పి
　　ధరియించువారల ధరను బొగడి
నరకలోకంబుల నలువుగ వివరించి
　　తత్ప్రాప్తిహేతుభూతముల నుడివి
బ్రహ్మాండరచనాప్రపంచంబు వివరించి
　　సరగు జంబూద్వీపసరవి దెలిపి

భరతాఖ్యఖండంబు బాగుగా వివరించి
చయ్యన జనుల యాచారవిధుల
మానసగతులను మానినీలోలతఁ
దెలివితేటలనీటుఁ దేటపరచి
సకలశాస్త్రంబుల సకలధర్మంబుల
జాతినీతుల వగ సరళిఁ దెలిపి
వివిధలోకంబుల విఖ్యాత మగునట్టి
వారల కాయుస్సు వరుసఁ దెలిపి
మరణకాలంబును మఱి దెలియుటకైన
శకునంబు లగుతీరు చక్కఁ జెప్పి
దివ్యలోకప్రాప్తిదైవవిధ్యమును జూపి
బ్రహ్మపదప్రాప్తి బాగు దెలిపి
నిరతిశయానందనిత్యరూపం బగు
కేవలబ్రహ్మంబు నీవె యనుచు

తే. గీ. శిష్యసంతతిశ్రేయస్సు చిత్తమందుఁ
జివురు లెత్తంగఁ బొత్తంబుఁ జేసినట్టి
వందనీయాగ్రణి పరమానందతీర్థు
కరుణ వర్ణింప శక్యమే ధరణిలోన !

క. పరమానందార్థము సు
స్థిరతరవాక్పణితి వెలయఁ జెప్పిన సుకవిన్
బరమానందయతీంద్రునిఁ
దరమా నుతియింప నల్పతరవాక్కులకున్.

ఇతి శమ్

తంజావూరు
26–12–1962

విశలదేవుని సుందరశర్మ

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
3	19	శిల్పిచేత	శిల్పిచేత
62	19	ప్రాణాయాను	ప్రాణాయామ
85	12	వైరాగైశ్వర్యంబు	వైరాగ్యైశ్వర్యంబు
88	11	పుంప్ప	పుష్పం
158	14	యం౦ దదుం	యందందుం
163	20	ధీరశా తు	ధీరశాంతు
170	11	ఫలమ జరి	ఫలమంజరి
201	4	దృశ్య(తన)	దృశ్య(త్వ)
23౧	7	ణింపుచు డు	ణింపుచుండు

వివేకచింతామణి

విషయసూచిక

ప్రథమఖండము

విషయములు	పుట
ఇష్టదేవతాస్తుతి	1
కృత్యవతారిక	2
ఈశ్వరసత్తానిరూపణము	3
జీవునకు జగత్కర్తృత్వము నిరాకరించి జగత్కర్త సర్వేశ్వరుం డని నిరూపించుట	,,
వేదవేదాంగనిరూపణము	4
చాతుర్వర్ణ్యనిరూపణము	6
పురాణోపపురాణేతిహాసంబులు	8
చార్వాకాది అవైదికశాస్త్రనిరూపణము	,,
శాక్తపాంచరాత్రంబులు	10
లౌకికాదిపంచవిధశాస్త్రనిరూపణము	,,
సమస్తమతములందును నాత్మస్వరూపవివరణము	11
సకలమతముల జెప్పబడిన మోక్షస్వరూపవివేచనము	12
సేశ్వరనిరీశ్వరవిభాగము — చతుర్దశవిద్యలు — పూర్వమీమాంస	13
ఉత్తరమీమాంస — వేదాంతశాస్త్రము	,,
వేదాంతశాస్త్రవిస్తారము	14
అధికారివివేకము	,,
వివిధగురువుల ప్రకారనిరూపణము	15
ఉపపన్నస్వరూపవివేకము — ప్రమాణవివేకము	16
ప్రమేయవిచారము — ఆత్మస్వరూపవివేచనము	18

ఆత్మపంచస్వరూపలక్షణము	19
అభావ, పరిచ్ఛేదనిరూపణము	20
జీవేశ్వరాదుల నామాదివ్యవహారనిరూపణము	21
ఈశ్వరుని కర్తృత్వసమర్థనము	23
సమష్టివ్యష్టివివేకము – దృగ్దృశ్యవివేకము – మాయ – తత్ప్రాభవము	,,
సత్త్వాదిగుణత్రయ – తత్ప్రాభవాదులు	26
త్రిపుటీలక్షణాదివిస్తారము	28
ఈశ్వరసృష్టివిశేషవిచారము	30
ఉపాధి – పంచావస్థానిరూపణాదులు – పంచకోశవివేకము	31
అహంకార మాత్మ గాదని నిరాకరించుట	34
జీవుని సప్తావస్థలు	35
వేదవాక్యార్థవిచారము	36
'తత్త్వమసి' వాక్యార్థవివేకము	37
మోక్షాంగాదుల వివేకము	39
జ్ఞానవైరాగ్యోపరతుల వివేకము	42
షట్సమాధులు – జ్ఞానఫలవివేకము	44
జీవన్ముక్తి – విదేహకైవల్యవివేకము	46
ఉపసంహారము	52

ద్వితీయఖండము

శైవసిద్ధాంతము	54
శైవసిద్ధాంతవివేకము	,,
శైవలక్షణనిరూపణము – సామాన్యశైవలక్షణము	60
మిశ్రశైవలక్షణము	,,
మహాశైవలక్షణము	,,
శుద్ధశైవలక్షణము	61
విభూతిలక్షణాదులు	,,
విభూతిస్నాన, ఉద్ధూళన, ధారణవిధానము	62

విభూతిధారణనియమాదులు	64
రుద్రాక్షధారణవిధానము	65
రుద్రాక్షమాహాత్మ్యము	66
పంచాక్షరాదిమంత్రజపవిధానము	67
ప్రణవవివేకము	68
ప్రణవన్యాసము	70
పంచాక్షరవిధానము	72
సంఖ్యాఫలము	76
మాసతిథివారనక్షత్రాదుల ఫలము	,,
జపమాలికావిధానము	77
జపమాలికామణుల సంఖ్యాఫలము	78
జపమాలికామణుల ప్రమాణము — తంతులక్షణము	,,
జపమాలికానిర్మాణప్రకారాదులు	79
ఆసనభేదఫలము — జపకాలనిషిద్ధంబులు — అంగలక్షణ, న్యాసనియమాదులు	80
అంగుళినియమము — దేవతావర్ణనియమము	81
మూర్తిధ్యానఫలము	82
శివార్చనావిధానము	83
శివపూజాభేదము — శుద్ధిలక్షణము	84
ముద్రికాభేదంబులు	85
పీఠలక్షణము	,,
షట్క్రియలు	,,
పాద్యద్రవ్యాదులు	86
ద్వాత్రింశత్యుపచారంబులు	87
నవవిధభక్తి	,,
అంతరంగపూజావిధానము	,,
పరార్థపూజాలక్షణము — శుద్ధశైవలక్షణోపసంహారము	88
వీరశైవలక్షణము	89

త్రివిధవీరశైవలక్షణములు	90
వివిధదీక్షావివేకము	,,
పంచసూత్రంబులు	93
ఆజ్ఞాదీక్షాది సప్తసాంగికశివదీక్షాలక్షణము	94
వీరశైవుని పూర్వశివలింగ పూజావిధానము	,,
ఆచారాదిలింగభేదంబులు	103
విశేషవీరశైవలక్షణము	106
నిరాభారివీరశైవలక్షణము	,,
ఆశ్రమచతుష్టయము — బ్రహ్మచారిలక్షణము	107
గృహస్థలక్షణము	108
గృహస్థానుష్ఠేయకర్మవివేకము	111
వానప్రస్థలక్షణము	113
యతిలక్షణము — కుటీచకలక్షణము	115
బహూదకలక్షణము	,,
హంసలక్షణము	,,
పరమహంసలక్షణము	116
అతివర్ణాశ్రమిలక్షణము	,,
శైవవిభేదములు — చర్యాపాదోపసంహారము	117
యోగపాదవివేకము	118
యమాదిదశకలక్షణంబులు	,,
(ని)యమదశకలక్షణంబులు	119
ఆసనభేదంబులు	,,
ప్రాణాయామవిధివివేకము	120
యమాద్యష్టాంగయోగఫలవివేకము	121
నిర్గుణాష్టాంగయోగలక్షణము	122
యోగపాదోపసంహారము	123
జ్ఞానపాదవివేకము — పతిపశుపాశవివేకము	124
సృష్టి	,,

స్థితి 124
సంహారము ,,
తిరోభావము 125
అనుగ్రహము ,,
ధర్మాదిగుణవివేకము 128
పరాపశ్యంత్యాదివాగ్వివేకము 130
శబ్దశక్తివివేకము 131
ఉపసంహారము 132

తృతీయఖండము

బ్రహ్మాండలక్షణము 134
పంచీకరణవివేకము ,,
బ్రహ్మాండోత్పత్తిక్రమవివేకము 136
బ్రహ్మాండభువనలక్షణము 137
ఆధారశక్తి — కూర్మ — దిగ్గజ — మహానాగ — మహాశేష — కాలాగ్ని రుద్రవివేకము 138
నరకలోకవివేకము 139
నరకహేతుభూతపాపవివేకము — పాపపురుషలక్షణము 141
నరకహేతుపాపవర్గీకరణము 142
మరణసూచకంబుల వివేకము 143
హితోపదేశము 144
సప్తపాతాళములు 145
హాటకేశ్వరరుద్రుండు 146
భూలోకలక్షణవివేకము ,,
సకలప్రపంచలక్షణము — మేరువువర్ణన 147
ఇంద్రాద్యష్టదిక్పాలకులు — వారిస్థానములు — పరివారములు 148
నందికేశ్వరుండు 150
కీలకపర్వతంబులు ,,

చైత్రరథాదివనవైభవవర్ణన	151
కేసరాచలములు	153
జంబూద్వీపవివేకము — నవఖండవిచారను	,,
కులాచలవివేకము	154
ఇళావృతవర్షవివేకము	155
దక్షిణామూర్తినగరు	156
భద్రాశ్వవర్షవివేకము	157
కేతుమాల్యావర్షవివేకము	158
రమ్యకవర్షవివేకము	,,
హిరణ్యకవర్షవివేకము	,,
కురువర్షవివేకము	159
హరివర్షవివేకము	,,
కింపురుషవర్షవివేకము	,,
భారతవర్షవివేకము	160
ఛందస్సులు	161
అలంకారములు	,,
కావ్యలక్షణాదులు	,,
నాయకభేదవివేకము	163
నాయికాభేదాదివివేకము	164
ఓంకారస్వరూపవివేకము	166
సప్తస్వరోత్పత్తిక్రమాదివివేకము	,,
శ్రుతివివేకము	167
రాగగీతాదుల లక్షణవివేకము	168
వాద్యవివేకము	171
తాళవివేకము	172
నాట్యవివేకము	173
భరతఖండవివేకము	174
సప్తకులగిరులలో జనించిన నదులు	,,

మహాక్షేత్రంబులు — అష్టాదశశక్తిపీఠంబులు	175
కాశీక్షేత్రమాహాత్మ్యము	176
భారతవర్షమునందలి నానా దేశములు—అందలిప్రజలు—వారిస్వభావాదికములు	,,
ఆయుర్వివేకము — జనిమత్కృత్యవివేకము	179
శాకద్వీపవివేకము	180
కుశద్వీపవివేకము	181
క్రౌంచద్వీపవివేకము	182
శాల్మలీద్వీపవివేకము	183
గోమేదద్వీపవివేకము	,,
పుష్కలద్వీపవివేకము	184
హిరణ్మయభూమి — లోకాలోకవివేకము	,,
గర్భోదకసముద్రంబు	185
భువర్లోకలక్షణము — సప్తవాయువులు — మేఘసప్తకమును	186
సప్తపవనాధార మేఘాశ్రయపట్టణంబులు	189
దశమారుతాధార మేఘస్థానంబులు	190
సూర్య(భువర్లోక)లోకవర్ణనము — సూర్యతత్పరివారమండలాదివర్ణనము	192
దివారాత్రుల స్వరూపవివేకము	194
ద్వాదశాదిత్యతత్పరివారవివేకము	,,
చంద్ర తత్పరివారమండలాదివివేకము	195
నక్షత్రమండలవివేకము — గ్రహములు	196
గ్రహణ సప్తర్షి మండల శింశుమారచక్ర వివేకము	197
స్వర్లోకవివేకము	198
మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోకవివేకము	199
సిద్ధపిశాచదేవతాతారతమ్యవివేకము	200
దేవదానవాద్యుత్పత్తిక్రమవివేకము	201
బ్రహ్మసుఖాతిశయవివేకము	204
వైకుంఠలోక, షణ్ముఖలోక, ఉమాలోక, కామధేనులోక, రుద్రలోక వివేకము	205

అణిమాదిసిద్ధివివేకము	206
శివలోకవివేకము	,,
శివనగరచతుర్ద్వారతత్పాలకవర్గవివేకము	208
సర్వేశ్వరుని సభామంటపము	209
శివలోకస్థదేవతా తారతమ్యము	210
శివభక్తప్రభావవివేకము	,,
భూమ్యాదిబ్రహ్మాండగోళకవివేకము	211
యోజనశబ్దార్థనిరూపణము — వివిధమానవిశేషములు	212
బ్రహ్మాండకటాహబహిర్భాగవివేకము — శతరుద్రులు	213
పృథివ్యాదిపంచభూతాదిస్థభువనపతులు	214
భువనపతులతోగూడిన రుద్రులు	215
అహంకారాది నానాతత్త్వగతస్థానాధ్యక్షకులు	216
పురుషాదిమాయాంతతత్త్వంబులయందలి రుద్రవివేకము	,,
ఊర్ధ్వప్రకృతిస్థతత్త్వవివేకము	218
శక్తిసహితమాతృకామూర్తులైన రుద్రులు	,,
ఈశ్వరతత్త్వము	219
సదాశివతత్త్వము	220
శక్తితత్త్వశివతత్త్వంబులు — శుద్ధభువనస్థిత్యుపసంహారము	221
జీవుల కర్మఫలానుభవప్రకారవివేకము	222
జీవుని స్వర్గప్రాప్తివివేకము — పునర్జన్మప్రకారము — పితృయానప్రకారము	224
దేవయానప్రకారము	226
యోగుల శివతత్త్వప్రాప్తి — జ్ఞానుల మోక్షమును	227
కర్మభక్తియోగజ్ఞానహీను లగువారికి మరణానంతరప్రాప్తివివేకము	,,
కాలవివేకము	229
కృతాదియుగప్రమాణము — ధర్మస్థితి	230
దివ్యకాలప్రమాణము	231
ప్రళయవివేకము	232
శ్రీగురులింగస్వరూపము	233
గ్రంథోపసంహారము	,,

వివేకచింతామణి

(ప్రథమఖండము)



శుభమస్తు　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　అవిఘ్నమస్తు

వివేకచింతామణి

పరమానందతీర్థవిరచితము

ప్రథమఖండము

ఇష్టదేవతాస్తుతి

జగదంకురకందాయ సచ్చిదానందమూర్తయే ।
గళితాఖిలభేదాయ నమశ్శాంతాయ తేజసే ॥

నమః పరమశాంతాయ సచ్చిదానందమూర్తయే ।
శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రాయ పరమాత్మనే ॥

శ్రీసూక్తిర్యస్య దత్తప్రతిపదయుగళీచింతనాప్రాప్తనోక్తి
　　ర్వేణీబంధే సమింధే వికచవిచకిలామోదమాపాదయంతీ ।
నిత్యానందానుసంధాజనితసుఖరసాస్వాదనామోదచేతా
　　యోగీంద్రాణాం వినేతా స జయతి పరమానందతీర్థవ్రతీంద్రః ॥

శా. శ్రీకల్యాణగుణోజ్వలుం డఖిలసుశ్రేయోధికుం డాశ్రితా
నేకప్రౌఢమునీంద్రబృందుఁ డగు సర్వేశుండు లీలార్థమై
లోకంబందుఁ జరించి నన్ను గృప నాలోకించి రక్షించ(ఁద
త్సాకా)రోన్నతుఁ జేయు శ్రీగురుని దత్తాత్రేయునిం గొల్చెదన్.

క. సర్వజనాహ్లాదముగా
నుర్విని నొకకృతి రచింప నుద్యుక్తుఁడ నై
సర్వానుగ్రహ(శక్తుని)
సర్వేశు(ని మిగుల (మ్రొ)క్కి సదమలభక్తిన్.

కృత్యవతారిక

ఇట్లు గురుదేవతానమస్కారపూర్వకం బగు మంగళాచరణం బొనరించి శ్రీమద్గురుచరణసరసిజమత్తమధుకరాయమాణుండును సకలతత్త్వార్థకోవిదుండును సజ్జనవిధేయుండును నగు పరమానందతీర్థనామధేయుండు సకలలోకోపకారార్థం బుగా వివేకచింతామణి యను యోగశాస్త్రంబు రచియింప నిశ్చయించి (శుచియ)యి సద్గురువులకు మనోవాక్కాయకర్మంబులచేఁ గృతాంజలి యై నమస్కరించి, మఱియు నానమస్కారలక్షణమంగళాచరణంబులకు నిర్విఘ్నంబునఁ బ్రకరణపరిసమాప్తియును, శిష్యప్రశిష్యప్రవర్తనంబును, వినియెడి సజ్జనులకు చిత్తసుస్థితి యును నగు ఫలత్రయంబు నిర్ణయించి యీవివేకచింతామణి యను యోగశాస్త్రంబు ఖండత్రయంబుగా సమర్థించి, యందు ప్రథమఖండంబున మదీయాభిప్రాయం బగు చతుర్వేదమహావాక్యార్థతాత్పర్యం బగు ఉపనిషదర్థప్రతిపాదకంబును నన బరగు వేదాంతసిద్ధాంతంబును; ద్వితీయఖండంబున శైవసిద్ధాంతంబును, తృతీయఖండంబున బ్రహ్మాండప్రపంచభువనకోశరచనావిచిత్రంబు లుపన్యసింపం బడియె.

మొదట ప్రథమఖండంబున వేదాంతసిద్ధాంతంబు వివరించెద. మఱియు ననాదినిర్మలచిద్రూప మై (నిండువాఁడును,) సర్వోత్కృష్టుఁడును, సర్వజ్ఞత్వసర్వకర్తృత్వసహితుం డగు పరమేశ్వరునిచేత ప్రణీతం బగుటంజేసి పరమప్రమాణం బగు సిద్ధాగమామ్నాయసమ్మతంబును, మఱియు నాయుభయంబు(నకు)ను మూలం బగు స్మృతిపురాణేతిహాసపురాతనోక్తుల ననుసరించి [1]యనుభవజ్ఞు లైన కృతార్థు లంగీకరింప సమర్థం బై, స్వకపోలకల్పితంబునుం గాక సారతరంబు లగుచున్న సత్యార్థంబులనే సంగ్రహించి, మునుపు గలిగిన నవరత్నంబులయందు సారతరంబు లగు రత్నంబుల తర మెఱింగి యేర్పరచి కూర్చిన రత్నమాలికయుంబోలె రంజితంబై, ముముక్షుజను లీజగత్తుయొక్క స్థితిగతు లేప్రకారంబున నుండునో యని విచారించి [2]బడల కభివ్యక్తంబుగా నిందుననే తెలిసి కృతార్థు లౌదురుగాక యని ప్రకటంబుగ నాంధ్రభాషను [3]వచనకావ్యఫణితినిఁ బ్రచురంబుగ రచియించెద.

---

1. యనుభవులైన 2. బడల కభివ్యక్తంబై 3. వచనకార్య

ఈశ్వరసత్తానిరూపణము

మొదట చక్షురాదిబాహ్యేంద్రియగోచరం బై కనంబడు నీసకలజగం బెల్లను పృథుబుధ్నోదరాకారాదిసావయవంబులు గలుగుటం జేసి ఘటాదులుం బోలె కార్యంబులు గావున, కులాలునిం బోలె నిమిత్తకారణుం డైన యీశ్వరునివలనను, చక్రదండాదులుం బోలె పుణ్యాపుణ్యరూపంబు లనియెడి సహ(కార)కారణంబువలనను మృత్తికయుం బోలె బిందుమాయ లనంబడు శుద్ధాశుద్ధంబు లైన యుపాదానకారణంబువలనను, గమనాగమనసుఖదుఃఖాద్యనేకభేదంబులవలనను భిన్నరూపంబు లైన యాత్మల భోగమోక్షార్థంబుల కై కలిగె నని చెప్పంబడును. మఱియు నందు ప్రకృతిపరమాణుకాలకర్మాదులే జగత్కర్తలు. ఈశ్వరుండు లేఁ డన్నను ప్రకృతి మొదలైన వెల్ల జడరూపంబు లగుటం జేసి చైతన్యాధిష్ఠానంబు లేక తానే జగన్నిర్మాణంబు గానేర దనుట సిద్ధంబు.

జీవులకు జగత్కర్తృత్వము నిరాకరించి జగత్కర్త సర్వేశ్వరుం డని నిరూపించుట

మఱియు నెట్లన్నను, చేతనుం డైన జీవుండు జగత్కర్త యగు ననిన, కించిద్జ్ఞత్వ అదృష్టపరతంత్రత్వ అనీశ్వరత్వాదిదోషంబులు గలుగుటం జేసి జగంబు సృజియింప [1]యోగ్యంబుగా దట్లగుటం జేసి పారిశేష్యన్యాయంబున పరమేశ్వరుండు జగత్కర్త యగుట నిశ్చయంబు. మఱియు జగద్రూప [2]మహాకార్యం బెట్లనిన, రథంబునుం బోలె బహుకర్తలు గల వనిన, [3]నారథంబును ఆచార్యుం డగు నొక్క శిల్పిచేత సూత్రితం బగుటం జేసియును, వేరెవేరె మొఱింగెడి యభిమానంబువలనను దమతమపోషణలయం దనేకకర్తలచే నొక కార్యంబును గాకుండుటవలనను జగదీశ్వరుం డొక్కఁడే యనుట నిశ్చయంబు.

మఱియు సకలకార్యంబులందును సకలస్థానంబులందును కార్యోదయంబు గలుగుటం జేసి, యాకర్త యైన యీశ్వరునకు నిత్యత్వవ్యాపకత్వంబులు గలుగుటవలనను, నేకార్యంబు లైన [4]నెఱుంగు సామర్థ్యంబువలనను, కర్త యయిన యీశ్వరునివలనగాని కాకుండుటం జేసి, ఈశ్వరునికి సర్వజ్ఞత్వ [5]సర్వశక్తత్వంబు

---

1. యోగ్యంబులుగా వట్లగుటంజేసి 2. మహాకార్యంబు లెట్లనిన 3. నారథంబులును 4. నెఱుంగ
5. సర్వశక్తిత్వంబులును

లును, కాలంబునుంబోలె యమూర్తంబై పల్లవకుసుమాదిసాధకలంబులుంబోలె సకల కార్యోదయోత్పాదకుం డగు నీశ్వరునికి నిష్కళంకత్వంబును సర్వాత్మకహృదయాంతర్యామి యగుటయును, వెలుపట శ్రుతిస్మృతిరూపంబులైన యాజ్ఞచే నియామకుం డగు నీశ్వరునకు, సర్వప్రేరకత్వంబులకన్న[1]నన్యంబులైన ఘటాదులు నియమించియుండ [2]వన్యంబులైన శరీతాదులే నియమించియుండును.

ఈరీతి విశ్వం బెల్ల విశ్వేశ్వరనియమ్యం బను శ్రుతి గలుగుటంజేసి, ఈశ్వరునకు సర్వాత్మకత్వంబును నద్వితీయం బగుటంజేసి, యన్యంబులైన పితృవులు లేమి నీశ్వరునకు స్వతంత్రత్వంబును, జీవుల కర్మానుగుణ్యంబుగా సుఖదుఃఖంబుల నిచ్చుట వలన నీశ్వరునకు రాగద్వేషరహితత్వంబును, వేరే మఱియొక ప్రకారంబునఁ జేయ రానియందువలన మనుష్యుండు సమర్థుండు గాకుండుటంజేసి యీశ్వరునకు సర్వేశ్వరత్వంబు సుస్థితంబై యుండు.

వేదవేదాంగనిరూపణము

మఱియు నాపరమేశ్వరనిర్మితం బగు చేతనాచేతనరూపజగత్తందు [3]భోగమోజార్థంబులకై వేరువేరుగా బ్రవర్తింపుచుండు[4]వారల యభిమతంబు లగు శాస్త్రంబు లెట్లనిన — మొదట ముఖ్యప్రమాణంబు లగు ఋగ్యజుస్సామాథర్వణ వేదంబులు. స్వయంభూ లగుచు నీశ్వరప్రణీతంబు లని చెప్పంబడుచున్న నాల్గు వేదంబులయందు ఋగ్వేదం బిరువదియొక్క భేదంబులు గలిగియుండు. యజుర్వేదంబు పదునొకండు భేదంబుల గలిగియుండు. సామవేదంబు వేయు భేదంబు(ల) గలిగియుండు. అథర్వణవేదంబు నవభేదంబు(ల) గలిగియుండు. మఱియు నా భేదంబు లెట్లనిన — విధివాద మంత్రవాద అర్థవాద నామధేయంబు లన్నియెడు నాల్గు భేదంబులవలన సమస్తధర్మంబుల బోధింపుచుండు.

అందు రాజాజ్ఞకైవడి పురుషులకు నిషేధంబులఁ దిరుగుబుద్ధి మళ్లించి ధర్మంబే చేయు మనునది విధివాదం బనంబడు. వందిమాగధులకైవడి నావిధ్యర్థంబుల గొనియాడుట అర్థవాదం బగు. దేశికునింబోలె సేయుక్రమంబుఁ జూపుటయే మంత్రవాదం బనంబడు. తల్లిదండ్రుల చందంబున యాగాదులకు పేళ్లు నిర్ణయింపుటయే నామధేయంబు లనంబడు. మఱియు నావేదంబులకు పాదహస్తముఖఘ్రాణనేత్ర

1. నన్యమైన 2. వన్యమైన 3. భోగమోక్షార్థంబుకై 4. వారల.

శ్రోత్రంబు లగు క్రమంబున ఛందస్సు కల్పవ్యాకరణశిక్షాజ్యోతిషనిరుక్తు లనియెడు షడంగంబులు. అందు ఛంద స్సన్నది మంత్రాదులకు త్రిష్టుప్ మొదలైన ఛందస్సు లయి దక్షరగణనలుసేయు టగు. కల్పం బనునది ఆశ్వలాయనీయ బోధాయనీయ [1]ఆపస్తంబీయంబు లగు సూత్రరూపంబున యజ్ఞప్రయోగాదుల కల్పించును. వ్యాకరణంబు వైదికశబ్దసిద్ధియ దు సమర్థించును. శిక్ష యనునది ఉదాత్త అనుదాత్త స్వరిత ప్రచయంబు లను చతుర్విధస్వరకరణపూర్వకం బగు [2]పదపాఠక్రమంబులవలన వేదాధ్యయనాదికంబులు శిక్ష యనంబడు. జ్యోతిషం బన్నది లగ్నతిథినక్షత్రయోగ కరణాదులవలన వైదికకర్మంబులకు కాలంబులఁ దెలుపును. నిరుక్తి యనునది వైదికశబ్దనిర్వచనంబుల నియమింపుచుండును.

మఱియు మీమాంసన్యాయపురాణస్మృతు లను నీనాల్గు నుపాంగంబులు. వీటిలక్షణంబులు ముందుముందుగా చెప్పంబడును. మఱియు, ఆయుర్వేద, అర్థవేద, ధనుర్వేద, గాంధర్వవేదంబు లను నుపవేదచతుర్విధంబులు. అందు నాయుర్వేదం బన్నది వ్యాధినిదాన వ్యాధిచిహ్న మంత్రౌషధాదిచికిత్సలచే నాయురారోగ్యం బులఁ జూపుచుండును. అర్థవేదంబు దక్షిణ ఆజ్య చరు ఉపహారాదుల సంపా దింపుచు ధర్మాదిచతుర్వర్గసాధనం బగుచుండు. ధనుర్వేదంబు శత్రుజయార్థంబునకై మంత్రాస్త్రప్రయోగాదులఁ గల్పించును. గాంధర్వవేదంబు సామవేదాదులయందు "సరిగమపధనిస" యనం దగు సప్తస్వరగీతప్రబంధంబుల విభాగింపుచుండును.

మఱియు శ్రీరుద్ర, బృహదారణ్య, శ్వేతాశ్వతర, కైవల్య, కాలాగ్ని, కఠవల్లి, కాత్యాయన, బ్రహ్మ, నారాయణ, హంస, పరమహంస, భాస్కర, బ్రహ్మబిందు, ఆరుణి, అమృతబిందు, చర్చ, పంచబ్రహ్మ, జాబాల, తేజోబిందు, వాజసనేయ, బోధాయనీయ, ఆశ్వలాయనీయ, మైత్రాయణీయ, సాంఖ్యాయనీయ, వాసు రాయణీయ, శౌనకీయ, శివసంకల్ప, శ్రవణ, పరాక్రమ, ప్రాచ్య, ముద్గల, పైశాచర, ముండకంబు లను ఉపనిషత్తులు. అందు [3]జ్ఞానాంగంబు లగు భస్మరుద్రా క్షాదులును [4]బ్రహ్మజ్ఞానాదులును విస్తరంబుగ వివరింపబడుచుండు. మఱియు మనుస్మృతి, అత్రిస్మృతి. హారీతస్మృతి. విష్ణుస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి, ఉశన స్మృతి, ఆంగీరసస్మృతి, యమస్మృతి, ఆపస్తంబస్మృతి, సంవర్తస్మృతి, కాత్యాయన

1. ఆపస్తంబీయ్యగు 2. పదపాఠి 3. జ్ఞానాంగంబగు 4. బ్రహ్మజ్ఞానాదులను విస్తరించి వివరింపుచుండు.

స్మృతి, బృహస్పతిస్మృతి, పారాశర్యస్మృతి, వ్యాసస్మృతి, శంఖలిఖితస్మృతి, దక్ష స్మృతి, గౌతమస్మృతి, శాతాతపస్మృతి, వైసిష్ఠస్మృతి, అనియెడి ఆయానామ ధేయంబుల [1]గల పందొమ్మిది ధర్మశాస్త్రంబులయందు క్రమంబున కృతయుగంబున మనుస్మృతి ముఖ్యంబై యుండు; త్రేతాయుగంబున గౌతమస్మృతి ముఖ్యంబై యుండు; ద్వాపరయుగంబున శంఖలిఖితస్మృతి ముఖ్యంబు; కలియుగంబున పారాశరస్మృతి ముఖ్యంబు. ఆస్మృతులయందు జాతివర్ణాశ్రమాచారంబుల నాద్యవి భాగంబు పదునెనిమిది వ్యవహారభేదంబులచే మహాపాతకాదులకు ప్రాయ శ్చిత్తంబుల విధింపుచు నుండును.

చాతుర్వర్ణ్య నిరూపణము

మఱియు, ఆంధ్ర, కన్నడ, ద్రవిడ, మహారాష్ట్ర లనియెడు నాల్గు జాతులు. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రు లనియెడు నాలుగు వర్ణంబులు. వారల యందు ఋతు గర్భాధాన పుంసవన సీమంత జాతకర్మ నామకరణ ఉపనిష్క్రా మణ అన్నప్రాశన చౌలోపనయన మహానామ్న్య మహావ్రత ఉపనిషత్తు శోభన ఉద్వాహ మృతు లనియెడు షోడశకర్మంబులను, యజన యాజన అధ్యయన అధ్యాపన దాన ప్రతిగ్రహంబు లనియెడు షట్కర్మంబులున్ను శివభక్త్యాది సకలసద్గుణంబులు గలిగిన యతండు బ్రాహ్మణుండగు. మఱియు ప్రజాపాలన, అధ్యయన, దుర్జనదుష్టమృగపక్షిశత్రుసంహార, అన్నదాన, వస్త్రదాన, భూదాన, కన్యాదాన, హిరణ్యదాన, గోదాన, ఉభయముఖదాన, మహిషదాన, అశ్వదాన, కళాముఖిదాన, మహామేరుదాన, కల్పవృక్షదాన, విద్యాదానాది మహాదానం బులు, తద్దానార్థమై దేశకాలపాత్రపరీక్ష, విష్ణుభక్త్యాదికర్మయుక్తుం డగు నతండు క్షత్రియుం డనంబడు.

మఱియు ప్రథమస్థాన ద్వితీయస్థాన తృతీయస్థాన చతుర్థస్థాన పంచమస్థాన మిక్రమంబున ముప్పదియారుస్థానంబులపర్యంతము క్రమంబున నందులకు [2]ఏకం, [3]దశ, శతం, సహస్రం, దశసహస్రం, లక్ష, [4]దశలక్ష, కోటి, [5]దశకోటి, శతకోటి, అర్బుదం, న్యర్బుదం, ఖర్వం, మహాఖర్వం, పద్మం, మహాపద్మం, క్షోణి, మహాక్షోణి, శంఖం, మహాశంఖం, క్షితి, మహాక్షితి, క్షోభం, మహాక్షోభం, నిధి, మహానిధి, సాగర,

1. గలయందు, 2. ఎక్కం. 3. దహం. 4. దహాలక్ష 5. దహాకోటి

మహాసాగర, హరి, మహాహరి, ఫణి, మహాఫణి, క్రతు, మహాక్రతు, భూరి, మహాభూరి అనియెడి ఉద్భండనలు; మఱియు ఏక, ఏకరూప, భూమి, చంద్ర యీ సంజ్ఞలు ఒకటికి నామంబులు. బె, బెన్ని, ద్వ, ద్వంద్వ, ద్వి, ద్వితీయ, యుగ, యుగళ, ఉభయ, బాహు, పాద, పక్ష, నయన, ఇవిమొదలుగా గల సంజ్ఞలు రెంటికి నామంబులు. త్రి, త్రయ, తృతయ, నేత్ర, అగ్ని, పురవర, రత్నాది సంజ్ఞలు మూఁటికి నామంబులు. చౌ, చతు, గతి, కషాయ, వేద, వర్ణ, ఆశ్రమ, సముద్ర సంజ్ఞలు(లు) నాల్గింటికి నామంబులు. పంచ, హరవక్త్రి, వ్రత, ఇంద్రియ, బాణ, విషయ, పాండవ, భూతాదిసంజ్ఞలు అయిదింటికి నామంబులు. షట్, ద్రవ, ఋతు, రస, స్కందముఖ, వేదాంగ, కర్మ, వర్ణ, దర్శన, అర్థాదిసంజ్ఞలు ఆరింటికి నామంబులు. సప్త, ముని, గిరి, రాజ్యాంగ, తురగ, ధాతు, సభాంగ, స్వర, సాగర, ఇవి యేడింటికి నామంబులు. అష్ట, వసు, దిగ్గజ, మద, కర్మాదిసంజ్ఞలు యెనిమిదింటికి నామంబులు. నవ, రంధ్ర, నిధి, రస, గ్రహ, రత్న, భావాదిసంజ్ఞలు తొమ్మిదింటికి నామంబులు. బిందు, శూన్య, నాస్తి, అనుస్వార, గగనసంజ్ఞలు సున్నలపే ళ్లనుచు సకలసంజ్ఞాసంఖ్యలు వ్నెఱింగి, హెచ్చ గుణించి గణితాదుల గుణించి క్రముకాదిసమస్తవస్తువులను ప్రమాణించెడి లెక్క [1]వ్రాలుసేయ, వడ్డివట్టము, బంగారు(నకు) వన్నె, పగడంబునకు కణజు, ముత్తియంబులకు చౌ రత్నంబులకుసూత్రప(రీ)క్ష, వజ్రంబునకు మంజాడి, పచ్చకు రతి, యివిమొదలైనవి వేరెవేరె పరీక్షించి; మఱియు, పదిరూకలయెత్తు తూకము ఒకగద్యాణము, లాపదినాలుగైన నొకకర్ష, అది నాలుగైన నొకపల, అది యిరువదైన నొకవీశ, ఆవీశలు యిరువదైన నొకతుల, అతుల లిరువదైన నొకభార, ఆభారలు పదియైన నొకయచితమగు నని కర్పూరాదితూనికలు ప్రమాణించి; మఱియు నొకసోల రెండైన కుంచము, అవి నాలుగు మానిక, అవి నాలుగు ప్రస్థము, ఆప్రస్థములు రెండైన నొకవాహ, అది రెండు ఆఢకం, అది నాలుగైన ద్రోణము, అది అయిదైన నొకపుట్టి, యివి ధాన్యాదుల కొలత. నాలుగు అయిదుసేయు వాణిజ్యము కృషి గోపాలిక సూర్యభక్త్యాదికర్మయుక్తుం డగు నతఁడు వైశ్యుం డనంబడు. మఱియు బ్రాహ్మణాదివర్ణత్రయసేవ, క్షేత్రరక్షణ, సకలదేవతాభక్త్యాదికర్మయుక్తుండు శూద్రుం డనం బడు.

---

1. వ్రాల్సేయ.

పురాణోపపురాణేతిహాసంబులు

మఱియు బ్రహ్మపురాణం, పద్మ, విష్ణు, శైవ, భాగవత, నారద, మార్కండేయ, ఆగ్నేయ, భవిష్యోత్తర, బ్రహ్మకైవర్త, లైంగ్య, వారాహ, స్కాంద, వామన, కూర్మ, మత్స్య, గారుడ, బ్రహ్మాండపురాణంబు లనియెడు వ్యాసఋషీశ్వరోక్తంబు లగు వేదంబుల నష్టశాఖార్థప్రతిపాదకంబు లగు పదునెనిమిది పురాణంబులు. అందు శివ, స్కాంద, లైంగ్య, కూర్మ, వామన, వరాహ, భవిష్యోత్తర, మత్స్య, మార్కండేయ, బ్రహ్మాండంబు లను పదియును శివపురాణంబులు; విష్ణు, నారదీయ, గారుడ, భాగవతంబు లనియెడు నాలుగును్ను విష్ణుపురాణంబులు; బ్రహ్మ, పద్మ యివిరెండును్ను బ్రహ్మపురాణంబులు; బ్రహ్మకైవర్తకం సూర్య పురాణం; ఆగ్నేయం అగ్నిపురాణం బగుటం జేసి దేవతల తారతమ్యంబు [1]లీపురాణంబు లన్యూనాధిక్యంబులుగా నిశ్చయించునవి.

మఱియు పురాణంబందు సర్గ ప్రతిసర్గ వంశ మన్వంతర వంశానుచరితంబు లను పంచలక్షణంబులును, సమస్తవైదికతాంత్రికధర్మంబులును [2]విహితంబులగుచుండు. మఱియును సనత్కుమార, నారసింహ, నంది, శివధర్మ, దూర్వాస, నారదీయ, కపిల, మానవ, ఉశన, బ్రహ్మాండ, వారుణ, వాసిష్ఠ, లైంగ్య, సాంబ సౌర, పారాశర, మారీచ, భార్గవపురాణంబు లాయానామధేయంబులుగల వది నిరూపితంబు లైన పదునెనిమిది ఉపపురాణంబులు.

అందు వైదికధర్మంబు లెల్ల ప్రతిపాద్యంబు లగుచుండు. మఱియు భారత రామాయణంబులు రెండును వ్యాసవాల్మీకులచే ప్రణీతంబులైన ఇతిహాసంబు లనంబడు. అందు సత్త్వాదిగుణభేదంబులును, త్రిదేవతాలక్షణంబులును, దేవదానవ జనసంక్రమంబులును, యుధిష్ఠిర రామచంద్రాది రాజవృత్తాంతంబులును, వైదికధర్మాదులును ధృఢీకరింపుచుండును.

చార్వాకాది అవైదికశాస్త్రనిరూపణము

మఱియును బృహస్పతి అర్హత సుగతు లనియెడివారల(చే) క్రమంబున చెప్పం(బ)డిన చార్వాక, జైన, బౌద్ధంబు లనియెడి అవైదికశాస్త్రత్రయంబులు. అందు చార్వాకం బనునది పృథివ్యాదిచతుర్భూతవికారం బగు జగత్తున సుఖంబే

1. లీపురాణంబుల వినాధిక్యంబులుగా. 2. విధితంబు.

స్వర్గంబు, దుఃఖంబే నరకంబగు గాక వేరే స్వర్గనరకాదులు లేదని పలుకుచు నుండును.

జైన మన్నది సిద్ధబుద్ధనారకు లనం దగు పురుషత్రయలక్షణంబులును ఒడ్డీశ, ఒడ్డామరేశ్వర, జ్వాలినీకల్ప, పద్మావతీకల్ప, శారదాకల్ప, కుక్కుటనాథాది కల్పంబుల మంత్రౌషధాదిప్రయోక్తలైన పరమసిద్ధులను; లూనకేశ, దిగంబర, పాణిపాత్ర, మయూరపింఛ, పంచమలధారణాదులను; బొంకు, దొంగరికము, పరదారాదికాంక్ష, హింసలు, లేకుండవలయు ననియెడి పంచాణువ్రతములవలనను, మధు పలాండు మొదలైన నిషిద్ధద్రవ్యంబులు పరిత్యజించి, తప్తశిలాశయనాదుల యం దుగ్రతపం బాచరించు మునివృత్తులవలనను, హేమచంద్ర, నాగచంద్ర, నేమిచంద్ర, మేఘచంద్ర, మాఘచంద్ర, అర్హత, అధినాథ, అర్గళ, పార్శ్వనాథ, సౌగత, శ్రుతకీర్తి, శ్రామతి, కామరహిత, మునిస్వామి లనియెడు [1]యీపదునాల్గు తీర్థకచక్రంబులవలనను, స్యాదస్తి స్యాన్నాస్తి యనియెడు యివిమొదలైన సప్త భంగద్రవ్యంబులును; జీవ, సజీవ, నిర్జీవ, నిర్జర, ఆశ్రమ, బంధ మోక్షంబు లనియెడు సప్తపదార్థంబుల ప్రతిపాదింపుచుండును.

బౌద్ధంబు భూమ్యాదిబుద్ధ్యంతం బైన త్రయోవింశతితత్త్వాత్మకప్రపంచంబు లెల్ల దీపజ్వాలలకైవడి క్షణికంబు లగు నని సంపాదించును. సౌత్రాంతిక వైభాషిక మహాయోగిక సౌత్రుతంబు లనియెడు నాల్గుతెరంగులై యుండు.

మఱియు సత్యనాథ, సలోకనాథ, ఆదినాథ, అనాదినాథ, అకులితనాథ, మతంగనాథ, మత్స్యేంద్రనాథ, ఘటయంత్రనాథ, గోరక్షకనాథు లనందగు నవనాథసిద్ధులు. అందు కల్పితంబులైన కౌళయామళాదులు హింసామైథునాది నిషిద్ధకర్మంబులం గల శాస్త్రాంతరంబులు. అందు అభిచారకర్మజనితవ్యాధ్యాది ద్వారంబులవలన అకాలమృతిరూపమారణంబు లనియెడినవియు, సుప్తి, విష, మూర్ఛా సదృశీకరణలక్షణ మోహనంబు లనియును, అగ్నిస్తంభ, జలస్తంభ, ఇంద్రియస్తంభ, ఖడ్గస్తంభ, జిహ్వాస్తంభ, గతిస్తంభ, రూపస్తంభన [2]లనియును, పూర్వసుఖాశ్రయనిరసనాత్మక ఉచ్చాటనంబు లనియును, వస్త్రాభరణవాహనవని తాదివస్తునిజస్థానాగతలక్షణాకర్షణంబు లనియును, ప్రాణసహితాన్యోన్యవిరోధకర

1. యిరువదినాల్గు 2. లనియెడు

ణాత్మక ప్రాద్వేషణంబు అనియెడు షట్కర్మంబులును, రాజవశ్య, స్త్రీవశ్య, జనవశ్యంబులను; జ్వరభూతగ్రహావేశంబులను, పాదుకాసిద్ధి, అంజనసిద్ధి, ఘుటికాసిద్ధి, మూలికాసిద్ధి, రసవాదాదిసిద్ధుల ప్రసిద్ధంబుగ జెప్పుచు నుండును.

శాక్తపాంచరాత్రంబులు

మఱియు శక్తితత్త్వవాసి యైన యొక్క ఆత్మని వాసుదేవుని క్రమంబున [1]వచించు శాక్తేయ[2]పాంచరాత్రంబు లనియెడు శాస్త్రాంతరద్వయంబు. అందు శాక్తేయంబు జడాజడప్రపంచం బెల్ల శక్తిపరిణామం బనియెడు నివిమొదలైనవి విస్తరింపుచుండును. పాంచరాత్రంబు పృథివ్యాదిమానసాంతం బైన చతుర్వింశతి తత్త్వంబులమీఁద గుణతత్త్వాత్మక వాసుదేవుని జగద్ధితార్థంబుగా కృష్ణ. అనిరుద్ధ, మకరధ్వజ, రౌహిణేయు లనియెడి నలువుర యుత్పత్తి మొదలుగా గలయవి సంపాదింపుచునుండును.

లౌకికాదిపంచవిధశాస్త్రనిరూపణము

మఱియు లౌకిక వైదిక ఆధ్యాత్మిక [3]అతిమార్గిక మంత్రంబు లనియెడు పంచవిధశాస్త్రంబులు. అందు లౌకికంబు ధన్వంతర్యాదులచే నుక్తంబు లైన ఆయుర్వేద దండనీతి మొదలుగాఁ గల(యవి) దృష్టఫలంబుల నిర్ధరింపుచు నుండును. మఱియు జైమిని అక్షపాద కణాదు లనియెడు ఋషీశ్వరులవలన క్రమంబున నుక్తంబు లైన పూర్వమీమాంసాన్యాయవైశేషికంబు లనియెడి దృష్టాదృష్టఫలంబులు గల వైదిక శాస్త్రత్రయంబులు.

అందు పూర్వమీమాంస ఉపక్రమాదిషడ్విధలింగతాత్పర్యంబువలన వేదవాక్యవిచారపూర్వకం బగుచు జ్యోతిష్టోమయాగాదికంబుల విధింపుచు నుండును. న్యాయశాస్త్రంబు ప్రమాణ, ప్రమేయ, సంశయ, ప్రయోజన, దృష్టాంత, సిద్ధాంత, అవయవ, తర్క, నిర్ణయ, వాద, జల్ప, వితండ, హేత్వాభాస, ఛల, జాతి, నిగ్రహస్థానంబు లనియెడు షోడశపదార్థంబుల జెప్పును. ప్రపంచంబునకు నీశ్వరకర్తృత్వంబు నిశ్చయించును. వైశేషికంబు ద్రవ్యగుణకర్మసామాన్యవిశేషసమవాయంబు లనియెడు షట్పదార్థప్రతిపాదకత్వంబుచే ప్రపంచస్వరూపంబు విభాగింపుచుండును.

---

1. నుక్తంబులైన 2. పాంచరాత్రంబనియెడు 3. అతిమార్గికమాత్రంబు

మఱియు కపిల పతంజలి వ్యాసు లను మునులవలన క్రమంబున నిరూపితంబు లగు సాంఖ్య [1]పాతంజల వేదాంతంబు లనియెడు ఆత్మజ్ఞాన(ద)ంబు లగుచుండెడు ఆధ్యాత్మికశాస్త్రత్రయంబులు. అందు సాంఖ్యంబు నిత్యనిర్మలు లగు నాత్మల సన్నిధానంబున గుణత్రయాత్మకప్రకృతి పంచవింశతితత్త్వాత్మకజగంబై వ్యవహరింపుచున్నదియు, సంసారబంధంబును, సత్త్వాదిగుణత్రయానుక్రమంబున శ్లేష్మప్రకృతి, పైత్యప్రకృతి, వాతప్రకృతులుం గల శాంతిక్రోధమూఢతాదిగుణులైన ఉత్తమ మధ్యమ అధమ పురుషత్రయంబుల వర్ణరీతి మొదలైనవి విభాగించును.

పాతంజలీయంబు యమాద్యష్టాంగయోగంబులచే మనోనిశ్చలత సిద్ధించునని చెప్పును. ఉత్తరమీమాంస యనందగిన ఉపనిషదర్థప్రతిపాదకం బగు వేదాంతశాస్త్రంబు ప్రపంచంబునకు [2]మిథ్యాత్వంబును సాధింపుటం జేసి [3]బ్రహ్మైకత్వము సాధించును. భాస్కరీయం మాయావాద శబ్దబ్రహ్మవాద క్రీడాబ్రహ్మవాదంబు లను నాల్గువిధంబులై యుండు.

మఱియు మాయాతత్త్వ విద్యాతత్త్వ[4]వాదు లగు త్రిరుద్రులవలన రచితంబులైన పాశుపత కాపాలిక మహావ్రతంబు లనియెడు [5]ఆతిమార్గికశాస్త్రత్రయంబులు. అందు పాశుపతంబు మాయాకర్మంబు లనియెడు పాశద్వయాదుల నిర్వహింపుచుండును. కాపాలికంబు నరకపాలభిక్షాటనాదుల వివరింపుచుండును. మహావ్రతంబు అస్థిధారణాదుల వచియింపుచుండును. మఱియు పరశివప్రణీతంబులైన మంత్రంబులే మోక్షాంగమైన క్రియ చర్య యోగ జ్ఞానాదుల ప్రమాణింపుచుండును.

సమస్తమతములందును నాత్మస్వరూపవివరణము

మఱియు నాసమస్తమతాంతరంబులయందు చెప్పబడిన యాత్మస్వరూపం బెట్లనిన — దేహంబే యాత్మ యందురు చార్వాకులు. ఇంద్రియంబులే యాత్మ యందురు చార్వాకైకదేశులు. ప్రాణమే యాత్మ యందురు హిరణ్యగర్భు లనియెడు చార్వాకైకదేశులు. మఱియు నాదేహాదివిలక్షణుం డైన యొక యాత్ముండు దేహపరిమితుం డై మధ్యమపరిమాణత్వంబుచే సంకోచవికాసధర్మయుక్తుం డందురు జైనులు. బుద్ధే యాత్మ యందురు బౌద్ధులు. ఆనందమే ఆత్మ యందురు కౌళయామళశాక్తేయులు. ఆత్మ నాడిమధ్యగతుండై అణుపరిమాణుం డందురు పాంచ

---

1. పాతంజలి 2. మిథ్యంబును 3. బ్రహ్మత్రైలోక్యత్త్వము 4. వాసులగు 5. ఆతిమాత్రిక

రాత్రులు. ఆత్ముఁడు దేహపుత్రాదిరూపుఁ డందురు లౌకికులు. ఆత్ముఁడు స్వతః ప్రమాణజ్ఞానసమేతుం డందురు [1]మీమాంసకైకదేశు లైన భాట్టప్రభాకరులు. ఆత్ముఁడు గగనముబోలె మహాత్పరిమాణుండై పాషాణముంబోలె జడస్వరూపం బైన మనస్సంగమున చిద్ధర్మయుక్తుం డందురు నైయాయికవైశేషికులు. ఆత్ముఁడు అసంగచిన్మాత్రుఁ డందురు సాంఖ్యపాతంజలులు. ఆత్ముఁడు జ్ఞప్తిమాత్ర మందురు వేదాంతులు. ఆత్ముఁడు నిత్యవ్యాపకచైతన్యుం డందురు పాశుపత కాపాలికమహావ్రతులు. ఆత్ముఁడు నిత్యవ్యాపకజ్ఞానక్రియారూపుఁ డందురు మంత్రసంజ్ఞికసిద్ధాంతులనుచు వేరెవేరె పృథక్కుగా జెప్పంబడును.

సకలమతముల జెప్పబడిన మోక్షస్వరూపవివేచనము

మఱియును [2]నానావిధమతములందున్న ప్రతిపాదింపఁబడిన మోక్షలక్షణం బెట్లన్నను – మరణ(మే) మోక్ష మందురు చార్వాకులు. అలోకాకాశమధ్యమందు గూడిన గగనమే మోక్ష మందురు జైనులు. సుఖదుఃఖాదుల కెందకయుండు శుద్ధబుద్ధసంగతియే మోక్ష మందురు బౌద్ధులు. [3]ఆకాశగమనాదిసిద్ధిప్రాప్తులే మోక్ష మందురు కౌళయామళులు. ఆనందప్రాప్తియే మోక్షమందురు శాక్తేయులు. వాసుదేవాత్మకప్రకృతియందు స్వరూపహానిలేక యడంగుటయే మోక్ష మందురు పాంచరాత్రులు. ఇహపరాదులయందు పుత్రభార్యాదుల గూడి వ్యాధ్యాదిదుఃఖంబుల బొరయకుండుటయే మోక్ష మందురు లౌకికులు. స్వర్గాదిపదప్రాప్తియే మోక్ష మందురు [4]పూర్వమీమాంసకులు. శరీరేంద్రియాదికం బను యేకవింశతిదుఃఖవిచ్ఛేదం బై పాషాణప్రాయుం బై యాత్మ యుండుటయే మోక్ష మందురు న్యాయవైశేషికులు.

ప్రకృతిపురుషవివేకంబువలన అవిద్యానాశంబే మోక్ష మందురు సాంఖ్యులు. యోగాభ్యాసబలంబువలన మనోలయద్వారంబున నజ్ఞానంబు చెడుటయే మోక్ష మందురు పాతంజలులు. బ్రహ్మాత్మైకత్వజ్ఞానంబువలన [5]బంధనివృత్తే మోక్ష మందురు వేదాంతులు. ప్రజాపేశ్వరత్వంబువలన ఈశ్వరత్వంబున కన్యుం బై యాత్మ జ్ఞప్తిమాత్రం బై యుండుటయే మోక్ష మందురు పాశుపతులు. కర్తృత్వంబే సంసారం బగుటం జేసి వాటి తొలంగి జ్ఞప్తిమాత్రం బై యుండుటయే మోక్ష

---

1. మీమాంసకైకదేశ మైన 2. నానావిధమతములందున్న 3. ఆకాశగమనాది 4. పూర్వమీమాంసులు 5. బంధనివృత్తే

మందురు కాపాలికమహావ్రతులు. ఆత్మకు షడధ్వాతీతశివసమానత్వమే మోక్ష మందురు శైవసిద్ధాంతులు.

సేశ్వరనిరీశ్వరవిభాగము – చతుర్దశవిద్యలు – పూర్వమీమాంస

ఇట్లు బహువిధంబు లైన వాదులయందు చార్వాకజైనబౌద్ధమీమాంససాంఖ్యులు నిరీశ్వరవాదులు. తక్కినవార లెల్ల సేశ్వరవాదు లనంబడుదురు. మఱియు నావాదులయందు చార్వాకాదులు భేదవాదులు. వేదాంతి యొక్కఁడే అభేదవాది. ఈక్రమంబున చెప్పంబడిన శాస్త్రంబులయందు వేదంబులు నాలుగు, వేదాంగంబు లారు, మీమాంసన్యాయంబులు రెండు, స్మృతిపురాణంబులు రెండునుం గూడి పదునాలుగు విద్యలనఁ బరఁగియుండును.

మఱియు నాచతుర్దశవిద్యలయందు మీమాంస మిగుల విశిష్టమై యిరువది అధ్యాయంబులఁ గలిగి అర్థప్రతిపాదకత్వంబువలన రెండు భాగంబులై యుండు. అందు మొదలిభాగంబు జైమినిసూత్రరూపంబున ద్వాదశాధ్యాయంబులై కర్మార్థప్రతిపాదకం బగుచు లోకవేదాధికరణం బనెడి మొదలుగాగల సహస్రన్యాయంబులచే పూర్వమీమాంస యనంబడును. ఆజైమినిసూత్రంబునకు శాబరం బను భాష్యంబు సేయంబడియె. మఱియు నామీమాంసాశాస్త్రంబునకు భట్టాచార్యులవలన వార్త్తికరూపం బైన భాట్టం బను నొక మతాంతరంబు రంజితం బయ్యె. మఱియు భట్టాచార్యశిష్యులం డైన ప్రాభాకరగురుపులవలన నాశాబరభాష్యంబునకు ప్రాభాకరం బను నొక మతాంతరంబు చెప్పంబడియె.

ఉత్తరమీమాంస – వేదాంతశాస్త్రము

మఱియు రెండవభాగంబు బ్రహ్మార్థప్రతిపాదకత్వంబువలన నుత్తరమీమాంస యనంబడు వ్యాససూత్రరూపంబున నెనిమిది అధ్యాయంబులై యుండు. అందు పూర్వాధ్యాయంబు లగు నాల్గు దేవతాకాండ మనంబడు. అందు మంత్రవాదంబు నంబోలె దేవతాలక్షణంబులై బలభద్రరాముఁడు ప్రతిపాదింపఁబడును. మఱియు నుత్తరాధ్యాయంబులు నాల్గును బ్రహ్మకాండ మనంబడు. అందు బ్రహ్మాత్మైకత్వప్రతిపాదకంబై శంకరాచార్యులవలన భాష్యంబు సేయంబడియె. మఱియు నాభాష్యంబునకు వివరణాచార్యులవలన వివరణం బను శాస్త్రంబు సేయంబడియె.

వేదాంతశాస్త్రవిస్తారము

అనంతరంబున నావేదాంతశాస్త్రార్థవిస్తారం బెట్లన్నను—ఆశీర్వాదనమస్కార వస్తునిర్దేశంబులే శాస్త్రారంభమందు చేయంబడిన మంగళాచరణత్రయంబులు. పదపదార్థవాక్యయోజనాప్రశ్నపరిహారంబు లనియెడి వ్యాఖ్యానపంచలక్షణంబులు. విశేషణవిశేష్యకర్తకర్మక్రియ లనియెడు [1]ఆకాంక్షాపంచలక్షణంబులు. విషయ సంబంధప్రయోజన అధికారు లనంబడి శాస్త్రంబునకు అనుబంధచతుష్టయంబు. అందు శాస్త్రంబునకు జీవబ్రహ్మైక్యమే విషయ మనంబడు. బ్రహ్మశాస్త్రంబులకు ప్రతిపాద్యప్రతిపాదకభావమే సంబంధ మనంబడును. సకలదుఃఖనివృత్తివలన నిత్యానందపదప్రాప్తియే ప్రయోజన మనంబడును. సాధనచతుష్టయసంపన్నుండే అధికారి యనంబడును. మఱియు నిత్యానిత్యవస్తువివేక, ఇహాముత్రార్థఫలభోగ విరాగ, శమదమాదిషట్కర్మసాధనసంపత్తి, ముముక్షుత్వవివేకంబు [2]లనునవి సాధన చతుష్టయంబులు. అందు చిద్రూపుండైన యాత్మయే నిత్యము, తక్కినవి యెల్ల మిథ్య లని [3]తెలియుట నిత్యానిత్యవివేకలక్షణంబు. ఇహపరంబులయందు వనితాది విషయభోగంబు లెల్ల కర్మజన్యంబు లగుటంజేసి అనిత్యంబు లగుటయును, సంపాదించేనని భోగసిద్ధ్యంతంబునందు క్రమంబున మహాప్రయాసవైరస్యంబు లగుటయు దుఃఖరూపంబు లని మనంబున తిరస్కరించి యుండుటయే యిహాముత్రఫలభోగ విరాగలక్షణంబు. శమదమాదులు మొదలుగాగల షడ్గుణసిద్ధులే శమాదిషట్కసాధన సంపత్తిలక్షణంబు. సహజసాయుజ్యరూపమోక్షాపేక్షయే ముముక్షుత్వ మనందగును.

మఱియు సాధనచతుష్టయసంపన్నుం డగు నధికారిచే జేయంబడిన సద్గురు సేవ యెట్లనిన, ఆప్త అంగ స్థాన సద్భావంబు లనియెడు నాల్గుదెరంగులై యుండు. అందు గురువుల కనుకూలవృత్తియే ఆప్త మనందగు. గురుపాదప్రక్షాళనాదికంబు అంగ మనంబడు. గురువుల గృహక్షేత్రరక్షణాదికంబు స్థానం బనంబడు. [4]గురువే సాక్షాత్ శివమూర్తి యను విశ్వాసంబు సద్భావం బనంబడు.

అధికారివివేకము

మఱియు కర్మకాండంబును జ్ఞానకాండంబును భక్తికాండంబును అనంబరగు, ఇందు అధికారులు ముగ్గురు. అందు దేహగృహకృత్యాదులయందు క్రమంబున

---

1. అస్వరపంచలక్షణంబులు 2. అనియెడు 3. తెలియుట 4. గురువునే

నేను నాది యనియెడు అహంకారమమకారంబులు గలిగినయతండు కర్మకాండి యనంబడు. సకలక్రియల నీశ్వరార్పణముసేయునాతఁడు భక్తికాండి యనంబడు. సర్వకర్మసాక్షి నేనే యనునాతఁడుజ్ఞానకాండి యనంబడు.

మఱియు కర్మి, ముముక్షువు, అభ్యాసి, అనుభవి, ఆరూఢు లనందగి యుత్తరోత్తరవిశిష్టు లైన అధికారులు పంచవిధంబులు. అందు మూఢత్వంబున తనజాతిమాత్రం బగు కర్మంబు చేపట్టి శతజన్మంబులం డైన ముక్తిఁ బొందెడి యతఁడు కర్మి. జగత్తుసత్యం బని తెలిసి బాహ్యకర్మనిష్ఠుఁ డై మూఁడుజన్మంబుల ముక్తుం డగు నాతఁడు ముముక్షువు. స్వప్నప్రపంచం బీజగత్తు మిథ్య యని అభ్యంతరంబున ధ్యానాదికర్మయుక్తుండై జన్మద్వయంబున ముక్తుండగు నాతఁడు అభ్యాసి. వ్యవహారంబుల నుపేక్షచేసి వివేకతత్పరుండై ఏకజన్మంబున ముక్తుండగు నాతఁడు అనుభవి. విశ్వవికృతులఁ దొఱఁగి ఆత్మజ్ఞానంబున సద్యోముక్తుండగు నాతఁడు ఆరూఢుండు.

మఱియు నీజగత్తనియెడి [1]కమలవల్లరి యేమూలం బగునో యను విచారముఖంబున శ్రీగురువులం జేరి బ్రహ్మజ్ఞాని యై ముక్తిం బొందెడియతఁ డొకండు. దేహాదుల యనిత్యత్వంబుఁ గని భోగాపేక్షఁ దొఱఁగి గురువులం జేరి తత్త్వజ్ఞాని యై ముక్తిం బొందెడియతఁ డొకండు. ఒకానొకఁడు శ్రీగురువు తనశిష్యునికి నుపదేశంబుసేయు తక్షణంబు నాకస్మికంబుగా నాత్మజ్ఞాని యై నిర్వాణపదంబు నొందు నాతఁ డొకఁడు. ఈక్రమంబున వివేకముఖంబువలన ముక్తు లైనవారలయం దీత్రివిధం బైన యధికారిభేదంబులు.

వివిధగురువుల ప్రకారనిరూపణము

మఱియు నాశ్రీగురువే సాధకు లైన శిష్యుల యధికారభేదంబులవలన బోధకగురు, వేదకగురు, నిషిద్ధగురు, కామ్యగురు, సూచకగురు, వాచకగురు, కారకగురు, విహితగురు వనందగి యెనిమిది విధంబులై యుందురు. వారలయందు శాస్త్రశబ్దార్థంబులనే బోధించునతఁడు బోధకగురుఁడు. తత్త్వదర్శకుఁడు వేదకగురువు. వశ్యాకర్షణంబులచే నిహలోకసుఖంబును పరలోకదుఃఖంబును నిచ్చునతఁడు

1. కమలవల్లరియు మూలంబగునో

నిషిద్ధగురువు. పుణ్యాకర్మోపదేశంబువలన విహపరంబులయందు సుఖప్రదంబు నిచ్చు నతఁడు కామ్యగురువు. వివేకముఖంబున శమాదిషడ్గుణప్రదుఁడే సూచకగురువు. విషయంబుల మిథ్యాత్వదర్శనంబులవలన నాత్మానురాగప్రదుఁడే వాచకగురువు. శివజీవుల కైక్యజ్ఞానప్రదుఁడే కారకగురువు. సంశయనిరసనద్వారంబున నిత్యముక్తి ప్రదుండే విహితగురు వనందగును.

ఉపపన్నస్వరూపవివేకము – ప్రమాణవివేకము

మఱియు నాసద్గురు సచ్ఛిష్యుల మధ్యంబున, నెవ్వఁడేని యొకఁడధి కారియు తాపత్రయాగ్నిచే దగ్ధుండై వ్యాకులితచిత్తుం డగుచు, నే నెవ్వరు? నాకు నీసంసారం బేమికారణంబులఁ గలిగె? ని దెవ్వరివలన నివృత్తి యగు? నని విచారించి చూచి పత్రపుష్పఫలాదిసమిత్పాణి యగుచు విద్యావినయవైరాగ్యాది సద్గుణసహితుం డగు శ్రీగురువులఁ జేరి చైతన్యం శాశ్వతం శాంతం బనియెడు ఇవి మొదలైన అష్టమంత్రపూర్వకంబుగ పదద్వయ కరద్వయ భుజద్వయ [1]లలాట వక్షంబు లనియెడు [2]అష్టాంగంబులు భూమి సోఁక నమస్కరించి లేచి నిలిచి భయ భక్తితో కరకమలంబులు మొగిచి కింకరభావంబుఁ గైకొని కారుణ్యంబు దోఁప కూర్మి కొనియాడి జ్ఞానవైరాగ్యబలైశ్వర్యాదికీర్తు లనంబడు షడ్గుణసమగ్రతచే మహనీయు లైన శ్రీభగవదనువాది సద్గురుస్వామీ! ఆయాసంబు లేక యేతెఱం గున నీభవబంధనంబు విరగడి యగు నని విన్నపంబుసేయు శిష్యుండు ఉపపన్నుం డనంబడును.

మఱియు నాయుపపన్నుం డైన శిష్యుని యధికారంబు పరీక్షించి కృపా కటాక్షవీక్షణముల నీక్షించి భయపడవల దని (య)భయకరంబు శిరంబునం గీలించి యనంతరంబున నతని దేహాద్యనాత్మబుద్ధుల "నేతి నేతి" వాక్యంబులచేఁ దొలగించి నీవే పరబ్రహ్మంబనే [3]తత్త్వంబుఁ దెలియ నుపదేశించుట శ్రీగురువుల [4]యుపదేశం బనంబడు. వెండియు నాయుపదేశక్రమమందు నుద్దేశ, లక్షణ, పరీక్ష లనియెడి బోధాప్రకారత్రయంబులు. అందు తాను సమర్థింప నిష్టమైన వస్తువును నామమాత్రం బుచే కీర్తించుట యుద్దేశ మనంబడు. గంగడోలు గలిగిందే ఆవు అన్న చందంబున మఱియు నావస్తువునకు విశేషం బైన అసాధారణధర్మంబు పలుకుటయే లక్షణం

1. లలాటపక్షద్వయంబు 2. సాష్టాంగంబులు 3. మునుపున్న 4. వుపదేశంబనఁబడు

బనంబడు. లక్షితంబగు నావస్తువునకు ఈలక్షణంబులు గలవో లేవో అనెడి విచారంబు సేయుట పరీక్ష యనంబడును.

మఱియు ప్రత్యక్షప్రమాణ, అనుమానప్రమాణ, ఆగమప్రమాణ, అర్థాపత్తి ప్రమాణ, ఉపమానప్రమాణ, [1]అభావప్రమాణ, సంభవప్రమాణ, ఐతిహ్యప్రమాణంబులే వస్తుసిద్ధికి అష్టప్రమాణంబులు. అందు ఘటపటాదిదర్శనంబే ప్రత్యక్షప్రమాణంబు. ధూమంబువలన వహ్నిజ్ఞానంబే అనుమానప్రమాణంబు. ఆయనుమానంబునకు ప్ర(తి)జ్ఞాహేతుదృష్టాంతంబు లనియెడు అంగత్రయంబులు గలవు. అందు "సర్వతో వహ్నిమాన్" అనెడిది ప్రతిజ్ఞ యనంబడు, ధూమము కలిగిన కారణానం జేసి కద్దనెడిది హేతు వనంబడు. మహానసంబువంటిదే యనుట దృష్టాంతం బనంబడు.

మఱియు యథార్థదృష్టార్థవాది యైన ఆప్తవచనంబుల నదీతీరాదికమందలి ఫలాదిసద్భావజ్ఞానమే ఆగమప్రమాణ మనంబడు. పగలు భుజించని దేవదత్తుని దేహంయొక్క పీనత్వమును జూచి రాత్రిభోజనము కల్పించుటే [2]అర్థాపత్తి యనంబడు. బ్రతికియుండిన దేవదత్తుని గృహమందు లేదంటేను స్థానాంతరమం దుండు నని తెలుసుకొంటే శ్రుతార్థాపత్తిప్రమాణ మనంబడును. "గోసదృశో గవయః" అనెడి వాక్యశ్రవణానంతరంబున వనము చేరినాతనికి తద్విషయసదృశదృష్టి ఉపమానప్రమాణ మనంబడు. ఈభూతలంబున ఘటంబు లేదు అని యెఱింగెడి ఘటాభావజ్ఞానమే అభావప్రమాణ మనంబడు. సహస్రసంఖ్యయందు శతసంఖ్య కద్దనే జ్ఞానము సంభవప్రమాణ మనంబడు. ఈవటవృక్షమందు యక్షుం డుండు నని యెడి లోకవార్తవలన నాయక్షవిషయజ్ఞానమే ఐతిహ్యప్రమాణ మనంబడును.

మఱియు నీప్రమాణంబులందు చార్వాకులకు [3]ప్రత్యక్షప్రమాణం బొకటి. జైనబౌద్ధ[4]వైశేషికులకు అనుమానము గూడి రెండు. సాంఖ్యులకు ఆగమం కూడి మూడు. న్యాయైకదేశికులకు ఉపమానం గూడి నాలుగు. ప్రాభాకరులకు అర్థాపత్తి గూడి అయిదు. భాట్టవేదాంతులకు అభావంతో కూడి ఆరు. పౌరాణికులకు అసంభవైతిహ్యంబులు గూడి యెనిమిది. ఈ ప్రకారంబున వివరింపంబడియె.

---

1. అభవప్రమాణ 2. అనాపతి 3. ప్రత్యక్షాదిప్రమాణం 4. వైషికులకు

ప్రమేయవిచారము — ఆత్మస్వరూపవివేచనము

అనంతరమందు దృక్కు, దృశ్యమే పదార్థద్వయంబు. స్వగతభేద స్వజాతి భేద విజాతీయభేదంబులే దృక్కునందు నిరాకరించదగిన భేదత్రయంబులు. వీటికి దృష్టాంతం చెప్పేము. లోకమం దొకానొకవృక్షానకు పత్రపుష్పఫలాదికమే స్వగత భేదం బనంబడు. వృక్షాంతరమే సజాతీయభేద మనంబడు. పాషాణాదికం విజాతీయ భేదము. మఱియు సద్రూపబ్రహ్మము గగనముంబోలె నిరవయవమై యుండుట బట్టిన్ని, సత్తుకు మరొకసత్తు లేకుండుట[2]బట్టిన్ని బ్రహ్మమందు స్వగతభేదసజాతీయ భేదంబులు లేకుండుటంజేసి జగత్కారణంబైన మాయ కలుగంబట్టి విజాతీయభేదంబు లేదనెడిది [3]చెప్పేము. లోకమందు చిత్రకుని చిత్రశక్తికి వేరే తోపు లేనివిధంబున సన్మాత్రబ్రహ్మమందు గల మాయకు [4]విలక్షణత్వము లేదు గాబట్టి బ్రహ్మంబునకు విజాతీయభేదంబు లేదనుట సిద్ధంబు. మఱియు నీయర్థమందు "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" అనే శ్రుతివాక్యంయొక్క ఏక. ఏవ. (అ)ద్వితీయ మనెడి పదత్రయంబునకు ఐక్య, అవధారణ, ద్వైతనిషేధం బనియెడు యర్థత్రయంబును గూడియుండం బట్టి యాక్రమంబుననే బ్రహ్మమందు స్వగతసజాతీయవిజాతీయభేదత్రయంబులు లేదనుట ప్రమాణంబు.

మఱియు అధ్యారోప అపవాదంబు లనియెడు కల్పితద్వయంబులు. అందు రజ్జుశుక్తిస్థాణువులయందు అహిరజతచోరాదిబుద్ధుల [5]నారోపించినట్లు చిన్మాత్ర వస్తువందు లేని మాయాప్రపంచకల్పనయే అధ్యారోప మనంబడు. మఱియు "నేదం రజతం శుక్తిరితి", "నాయం సర్పో రజ్జురితి", "నాయం చోరః స్థాణురితి" అన్నట్లే విచారముఖంబున ప్రపంచం బెల్ల మిథ్య, బ్రహ్మమే సత్య మనుట అప వాదంబు.

మఱియు అతద్వ్యావృత్తిలక్షణంబును తటస్థలక్షణంబును స్వరూపలక్షణం బనియెడివే దృగ్రూపవస్తుసాక్షాత్కారంబునకు నుపాయత్రయంబులు. అందు దేహాద్యనాత్మవర్గంబుల యుక్తుల నేతిముఖంబున ద్రోచి యాత్మ నెఱింగించుటయే అతద్వ్యావృత్తిలక్షణం బనంబడు. శాఖాచంద్రన్యాయంబున భూతాదిజగత్కారణంబువలన నాత్మ నెఱింగించుటయే తటస్థలక్షణం బనంబడు. "ప్రకృష్టప్రకాశరూపశ్చంద్రః" అన్నట్టే నిజంబు నెఱింగించుటయే స్వరూపలక్షణం బనంబడును.

1. బట్టుండిన్ని 2. బట్టుండిన్ని 3. చెప్పము 4. విలక్షత్వత 5. నారోపించినట్టి

ఆత్మపంచస్వరూపలక్షణము

మఱియు [1]సత్తు, చిత్తు, ఆనంద, నిత్య, పరిపూర్ణంబు లనియెడి ఆత్మపంచస్వరూపలక్షణంబులు. అందు నెఱుఁగ, నెఱుంగుదును, నెఱింగితిని అనేపట్టుననున్ను, కామాదిధీవృత్తులు తోఁచేటప్పుడున్ను, తోఁచకుండేటప్పుడున్ను, జాగ్రదాద్యవస్థలయందున్ను, తనకు నేబోధ లేకుండుట యని తెలియుట సద్రూపంబు. సర్వావస్థలయందును విషయంబుల నెడవిడువక నిల్చి యెఱింగినదియే చిద్రూపంబు. పరప్రీతికి విషయం బగుటయే ఆనందరూపంబు. సతతోదితం బై యుండుటయే నిత్యరూపంబు. సర్వార్థసాధకంబయిన సత్వసంబంధిత్వమే పూర్ణరూపం బనంబడును.

మఱియు నిందు సచ్చిదానందంబు లాత్మస్వరూపం బై సద్రూపచిద్రూపంబులవలె సర్వబుద్ధివృత్తులయందును ఆనందరూపంబున కభివ్యక్తి కలుగవలె, నది లేదు గావున ఆనందరూపంబు గాదన్నను అందుకు ఉష్ణప్రకాశరూపం బైన దీపప్రకాశమే గృహమందు వ్యాపించియుండును, ఉష్ణంబు వ్యాప్తంగాక యుండును. ఉదకమందు ఉష్ణమే ప్రకట మై యుండును. ప్రకాశంబు ప్రకటంబు గాక యుండును. మఱియందు నుష్ణప్రకాశంబులు రెండును ప్రకటించి తోఁచుచుండునున్నకైవడి పాషాణాదులయందు బ్రహ్మసద్రూపంబునకు నభివ్యక్తిగాక చిదానందంబుల కభివ్యక్తియగుటంజేసి, యెుక్క తమోగుణంబువలన నజ్ఞానమయంబున మూఢవృత్తియందును, రాగమయం బైన ఘోరవృత్తియందును సచ్చిద్రూపంబులు రెంటికిన్ని స్పష్టత; యింతేకాని ఆనందరూపంబునకు స్పష్టత దొరకొనదు. సత్వగుణంబువలన వైరాగ్యమయంబగు శాంతివృత్తియందు సచ్చిదానందం బనెడు త్రిరూపంబులకు స్ఫురణంబు గలుగుటంజేసి, యానందం బాత్మస్వరూపంబు.

మఱియు క్రమంబున నాపంచరూపంబుల యుపాధిభేదంబు లెట్లనిన — వ్యావహారికసత్త, [1]ప్రాతిభాసికసత్త, పారమార్థికసత్త [2]యనంబరగు సత్తాదిత్రయంబులు. అందు [3]జాగ్రదవస్థయందు ఘటాదిసత్తయే విదేహకైవల్యపర్యంతంబును సుప్తి మూర్ఛ మొదలగు నవస్థలయందు తోఁపకుండి వెండియు లేచి చూచినను నెప్పటియట్ల తోఁచుటంజేసి వ్యావహారికసత్త యనంబడు. శుక్తికారజతంబు, స్వప్నంబునం గల [5]విషయాదిసత్తయు తత్కాలమందు గలిగి తెలిసిన వెనుక లేక

1. స్తుతు 2. ప్రాతిభాతిక 3. నయంబరగు 4. జాగ్రంబున 5. విషయాదిసత్తే యేతత్కాలమందు.

పోవుట ప్రాతిభాసికసత్త యనంబడు. సమస్తకల్పనల కధిష్ఠానంబై తోఁచక యడంగక నిల్చు బ్రహ్మసత్తయే పారమార్థిక సత్తయనంబడును.

మఱియు జీవ, ఈశ్వర, కూటస్థ బ్రహ్మంబు లనియెడిదే చిత్తుయొక్క చతుర్విధభేదంబులు. వీటికి ఘటజలంబందు ప్రతిబింబితాకాశ, మిత్తాకాశ, ఘటావచ్ఛిన్నాకాశ, మహదాకాశంబు లనుటయే క్రమంబున దృష్టాంతచతుష్టయంబు లనంబడును.

మఱియు విషయానంద, నిర్విషయానంద, వాసనానంద, ముఖ్యానంద, నిజానంద, ఆత్మానంద, అద్వైతానంద, విద్యానందంబు లనియెడు ఆనందాష్ట భేదంబులు. అందు వనితాదివిషయలాభంబులయందు తోఁచినయది విషయానందం బనంబడు. నిద్రసమయంబున తోఁచినయది నిర్విషయానందంబు. నిద్ర దెలిసిన యాక్షణంబున తోఁచినయది వాసనానందంబు. హానోపాదానంబులు లేక యుపేక్షా బుద్ధియందు తోఁచినయది ముఖ్యానందంబు. యోగాభ్యాసబలంబున మనోలయంబు వలన దోఁచిన యది నిజానందంబు. ప్రియంబగు వనితావిషయంబుల మధ్యంబున తానే ప్రియతముం డనుటం జేసి యందు దోఁచినయది ఆత్మానందంబు. నామరూప ప్రపంచం బంతయు మిథ్య, తానే సత్య మను వివేకమందు తోఁచినయది అద్వైతానందంబు. "తత్త్వమస్యా"దిమహావాక్యజనితం బగు జ్ఞానంబు(న) దోఁచిన యది విద్యానంద మనంబడును.

అభావ పరిచ్ఛేదనిరూపణము

మఱియు ప్రాగభావ, ప్రధ్వంసాభావ, అన్యోన్యాభావ, అత్యంతాభావంబు లనియెడిదే బ్రహ్మంబుయొక్క నిత్యపదంబందు గల అభావచతుష్టయంబులు. అందు మృత్తిక మొదలైనయందుల ఘటంబులు మొదట లేనివియే ప్రాగభావ మనంబడు. పుట్టిన ఘటంబులు వెనుక లేదనుట ప్రధ్వంసాభావం బనంబడు. ఘటమందు పటంబు లేదు, పటమందు ఘటంబు లేదనియెడిది అన్యోన్యాభావ మనంబడు. గగనకుసుమాదికం బనుట అత్యంతాభావం బనంబడును.

మఱియు కాలపరిచ్ఛేద దేశపరిచ్ఛేద వస్తుపరిచ్ఛేదంబు లనునవియు బ్రహ్మయొక్క పూర్ణపదమందు నివారింపఁబడిన పరిచ్ఛేదత్రయంబులు. అందు ఒకకాలమందు గలదు ఒకకాలమందు లేదు అనిపించుకొనునది కాలపరిచ్ఛేదం బనం

బడు. ఒకదేశమందు కద్దు, ఒకదేశమందు లేదు అనుటయే దేశపరిచ్ఛేద మనంబడు. ఒకవస్తు విది యౌను, ఒకవస్తు విది గాదు అనుటయే వస్తుపరిచ్ఛేదం బనంబడును.

జీవేశ్వరాదుల నామాదివ్యవహారనిరూపణము

మఱియు పూర్వోక్తచిద్రూపభేదంబు లాజీవేశ్వరాదిచతుష్టయంబులకు క్రమంబున నామాదివ్యవహారకల్పన యెట్లనిన — మొదట [1]జీవుని(కి) విశ్వతైజస ప్రాజ్ఞు లనియెడి త్రివిధనామంబులు. అందు స్థూలశరీరవ్యష్ట్యభిమాని, వ్యావహారిక జీవుడు, బుద్ధిప్రతిఫలితచైతన్యుండు, చిదాభాసుండు, విశ్వరూపుండు, క్షేత్రి, శరీరి, ప్రమాత, కర్త, భోక్త, సంసారి, విషయి, ప్రత్యగాత్మ, విజ్ఞానమయుండు, త్వంపదముఖ్యార్థం బను నివి మొదలుగా గలయవియు విశ్వుని పర్యాయనామంబులు. మఱియు సూక్ష్మశరీరవ్యష్ట్యభిమాని, ప్రాతిభాసికుడు, స్వప్నకల్పితుండు మొదలైనవి తైజసపర్యాయనామంబులు. కారణశరీరవ్యష్ట్యభిమాని. అవిద్యోపహతుండు, కార్యోపాధికుండు, ఇవి[2]మొదలగునవి ప్రాజ్ఞుని పర్యాయనామంబులు. మఱియు (జీవాత్మ) అంతరాత్మ, పరమాత్మ లను నాత్మత్రయంబులు. అందు తప్తాయఃపిండంబునుంబోలె దేహాదులతోడి సంబంధంబువలన సకలసంసారవ్యవహారంబు గలుగునతండు జీవాత్ముండు. కమలపత్రోదకంబుకైవడి జీవుండు సంసారంబును బొందియు బొందని యతండు అంతరాత్ముండు. లోకవ్యవహారంబులకు సూర్యునింబోలె జీవాంతరాత్మ వ్యవహారసాక్షి యగునతండు పరమాత్ముండు.

మఱియు జలంబుల నడుసు చలింపుచున్నది యను చందంబున, మేఘంబులు నడిచిన చంద్రుండు నడిచె ననువిధంబున, నదియందు నోడ నడిచిన తీరంబందలి తరువులు నడచె ననుపోలిక, ఇంటి కంతయందు [3]తోచిన సూర్యాతపంబందు హస్తంబు చలించుటవలన నాతపంబు చలించె ననుకైవడి, దేహంబు(యొక్క) జననమరణంబు లాత్మ కన్న రీతిని, నిర్వికారుండైన యాత్మునకు దేహాద్యుపాధి వలన గల జీవావస్థల కల్పనయే సంసారవ్యవహారం బని యెఱుంగం దగును.

మఱియు నాయీశ్వరుండు విరాట్పురుషుండు, హిరణ్యగర్భుండు, అంతర్యామి, (అని) యీవిధంబున త్రివిధంబై యుండు. అందు స్థూలశరీరసమష్ట్యభి

1. జీవుండి 2. మొదలు 3. తోటిన సూర్యతపంబందు

మాని, వైశ్వానరు లివి మొదలైనవి విదాత్మ్యతుషపర్యాయనామంబులు. మఱియు లింగశరీరసమష్ట్యభిమాని, మహాప్రాణుండు, సూత్రాత్ముం డివిమొదలైనవి హిరణ్యాగర్భుని పర్యాయనామంబులు. మఱియు కారణశరీరసమష్ట్యభిమాని, అజ్ఞానోపహతచైతన్యుండు, కారణోపాధికుండు, మాయోపాధికుండు, మాయాభాసకుండు, మాయావి, జగద్యోని, ఆనందమయుఁడు, అక్షరుఁడు, అవ్యక్తుఁడు, అవ్యాకృతుఁడు, శబళబ్రహ్మము, సగుణబ్రహ్మము, పరముఁడు, పరదేవత, తత్పదముఖ్యార్థం బివి మొదలైనవి అంతర్యామిపర్యాయనామంబులు. మఱియు నాయీశ్వరుని త్రివిధతత్త్వంబులందు దృష్టాంతం బెట్లన్నను — ఒకానొకచిత్రవస్త్రమందు ద్రవ్యాంతరసంబంధము లేకుండుటంజేసి, తానే ధౌత మనిపించుకొని, మీఁద గంజిచరి అనులేపంబువలన పట మనంబడి, మీఁద నీలమయ మైన ఆయాకారంబువలన లాంఛితం బనంబడి, ఆమీఁద యథాయోగ్యం బైన వర్ణపూరంబులవలన రంజితం బైన చిత్రపటం బనంబడిన చందంబున, పరబ్రహ్మము మొదట మాయాతత్కార్యసహిత మగునట్టి తానే చిత్తనిపించుకొనును. మఱియు సర్వకారణం బైన మాయోపాధివలన అంతర్యామి యనంబడు; నామీఁదట అవ్యక్తం బైన అపంచీకృతభూతకార్యం బగు సూక్ష్మశరీరసమష్ట్యుపాధివలన సూత్రాత్మకుం డనంబడు; నామీఁద వ్యక్తం బైన పంచీకృతభూతకార్యం బగు స్థూలశరీరసమష్ట్యుపాధివలన విరాట్టనంబడును.

మఱియు బ్రహ్మంబునకు చిత్రపటదృష్టాంతంబుసంజేసి యాచిత్రంబు లెవ్వేవి యనిన — విరించ్యాది స్తంభపర్యంతం బైన చేతనప్రాణులును గిరినద్యాద్యచేతనవిషయంబులును అనంబరగు జడాజడరూపప్రపంచంబు చిత్రదృష్టాంతంబు. మఱియు నాపారమార్థికం బైన చిద్రూపబ్రహ్మం బొక్కటియందుననున్న మిథ్యాత్మకబహుచేతనాచేతనరూపప్రపంచంబు తోఁచు; అదెట్లనిన — చిత్రంబులయందు వ్రాయబడిన మనుష్యులతోఁ గూడిన నానావర్ణోపేతం బగు శీతాదినివృత్తిసేయంగ(న)సమర్థం బగు [1]వస్త్రాభాసంబు లెట్లు ఏకాకారంబై దేహానివ్యాహారంబుఁ గూడి, తథ్యం బగు నాధారపటంబుతోడ సదృశంబులై యున్న యాచిత్రంబులయందున్న గిరినద్యాదుల కాచిత్రాధారపటంబుతోడం బోలిక పుట్టింప[2]నేరదో ఆలాగుననే జగత్తందు వేరు వేరుగా కనిపించిన వ్యావహారికజీవులే చిత్తందు పోలికయై చిదాభాసచేతనులు చిత్తుతోడ బోలికగాని మృత్తికమొదలైనవే జడరూపంబు లగుటంజేసి చేతనాచేతనప్రపంచంబు చిద్రూపబ్రహ్మంబందే కల్పితం బని నిశ్చయింపఁదగును.

---

1. వస్త్రాభాసంబు లెట్లనిన 2. దెరగదు

మఱియు సర్వజ్ఞత్వ, సర్వేశ్వరత్వ, సర్వనియంతృత్వ, సర్వాంతర్యామిత్వ, సర్వాత్మకత్వ, సర్వశక్తిత్వాదిగుణంబు లీశ్వరునకు ముఖ్యగుణంబులు. కర్తృత్వ, అకర్తృత్వ, అన్యథాకర్తృత్వంబు లనునవి ఈశ్వరునికి ప్రభుత్వసామర్థ్యత్రయం బులు. మఱియు సృష్టి, స్థితి, సంహార, నియమన, అనుప్రవేశంబు లనునవి ఈశ్వరునకు పంచకృత్యంబులు.

ఈశ్వరుని కర్తృత్వసమర్థనము

మఱియు నిర్వికారత్వంబుచే నద్వితీయబ్రహ్మస్వరూపం బగు నీశ్వరునందు సృష్ట్యాదిబహుకృత్యంబు(లు) పుట్టుట యెట్లనిన–సూర్యుం డిచ్ఛాయత్నాదికంబులు లేక తన వర్ష కిరణంబులవలన వృష్టిరూపజలంబులం [1]బిదికి, మఱియు నాజలంబందు ప్రతిబింబరూపుండై తానే చొచ్చి, మేఘాదికాదులవలన నాజలప్రతిబింబంబును మఱుగుజేసి, హిమకిరణాదులచే నాజలప్రతిబింబంబు నడ్డగించి, యుష్ణకిరణంబులచే నాజలంబుల పీల్చి, మఱియు నాప్రతిబింబంబును తనయం దైక్యము సేసికొనుట యేలాగో ఆలాగుంబోలె ఈశ్వరుండు తన మాయాశక్తితోడను చిత్ప్రధానత్వంబు వలన నిమిత్తకారణుండై, జడప్రధానత్వంబువలన నుపాదానకారణం బనంబడి, బుద్ధ్యాదికార్యంబుల సృజించి, జీవరూపంబున తానే ప్రవేశించి, కర్మంబువలన [2]భోక్త యనంబడి, నియామకశక్తివలన నాభోగ్యభోక్తల నియమించి, రుద్రరూపంబుచే నాకార్యంబుల సంహరించి, మఱియు శ్రుత్యాచార్యరూపంబుచే నాజీవుని తనయం దైక్యంబు చేసుకొను ననుట సిద్ధంబు.

సమష్టివ్యష్టివివేకము - దృగ్దృశ్యవివేకము - మాయ - తత్త్వాభవము

మఱియు సమష్టి వ్యష్టి యనుటయు జీవేశ్వరులకు విభాగోపాయద్వయం బులు. అందు అనేకవృక్షంబులు గూడి వనంబను చందంబున ననేకజీవుల నెల్లను తనయాత్మ యను నభిమానంబు ఈశ్వరునికి సమష్టిరూపం బగు. ఆయొక్క వనమందే వృక్షనామభేదంబులవలన వేరెవేరె నామంబులు గలయట్ల భిన్నభిన్న దేహిత్వాభిమానమే జీవులకు వ్యష్టిరూపం బనంబడును. మఱియు నావిశ్వాదిజీవత్రయాధిష్ఠానచైతన్యుండు, తుర్యుండు, స్వయంశబ్దార్థుండు, సాక్షి, పారమార్థికుఁడు, ప్రత్యగాత్మ, అంతర్యామి, అనుసంధాత, అవచ్ఛిన్నజీవుఁడు, త్వంపదలక్ష్యార్థం బను

1. బదికి 2. భోక్తృవనంబడి

నివిమొదలగు(నవి) యాకూటస్థుని పర్యాయనామంబులు. మఱియు నాయంతర్యామిమొదలగు ఈశ్వరత్రయాధిష్ఠానచైతన్యుండు, పరబ్రహ్మ, పరతత్త్వ, పరమాత్మ, సర్వాధిష్ఠాత, విశుద్ధచిత్తు, తత్పదలక్ష్యార్థంబు లను నివిమొదలగునవి బ్రహ్మంబునకు పర్యాయనామంబులు.

మఱియు మృత్తిక యొక్కటియే నామరూపంబులవలన ఘటాదులు బహువిధంబు లైన తెఱంగున, సువర్ణం బొక్కటియే వాచారంభణంబువలన కటకమకుటాది బహుభూషణంబు లైనకైవడి, జలంబొక్కటియే వాయువశంబున ఫేనతరంగాదిసముదాయం బగువిధంబున, దీపం బొక్కటియే బహురంధ్రంబుల వలన బహువిధదీపంబు లై తోఁచుచందంబున, మారుతం బొక్కటియే వంశరంధ్రంబులవలన మధురమంద్రాదివిభిన్నస్వరూపంబు లై(నపోలిక), స్వరం బొక్కటియే గాయకుల కరణవృత్తివలన సకలరాగంబు లగుపోలిక, (ఆకాశం బొక్కటియే) ఘటమఠాద్యుపాధివలన ననేకంబు లగుభాతి, ధ్వని యొక్కటియే వాద్యభేదంబులవలన బహువిధంబు లైన తెఱంగున, నభం బొక్కటియే కదళీదళఖండంబులవలన కరితురగాదివిచిత్రంబు లగునట్లు, సూర్యచంద్రు లొ(క్కొ)క్కటియే జలకుంభాదులవలన నానాత్వంబు [1]బడయుభాతి, లెక్క యొక్కటియే బహుబిందువులవలన దశశతసహస్రాదికంబు లైనలాగున, చిత్తొకటియందు పూర్వోక్తజీవేశాది భేదవ్యవహారంబులవలన గూడిన యది మొదలైనవి యెల్లను దృగ్వివేకం బనంబడును.

అనంతరంబున అనాది యైన చంద్రుని కళంకముంబోలె చంద్రునితో గూడి చంద్రు నాచ్ఛాదించకయే చంద్రుని బ్రకాశింపఁజేసినవిధంబున, నేనే నన్ను నెఱుంగ ననియెడి లోకప్రసిద్ధం బగు వ్యవహారంబందు ఆత్మతోఁగూడి ఆత్మను నాచ్ఛాదించక ఆత్మునివలన నెఱింగించుకొనుచు నుండుటంజేసియు, మఱియు నగ్ని దాహకశక్తి మణిమంత్రాదిప్రయోగంబులవలన తానే బంధించుకొనుటంజేసి అగ్నిస్వరూపముంగాక అగ్నిని తొలఁగి తోఁపక స్ఫోటనాదికార్యగమ్యమై యుండుట యెట్లట్లు బ్రహ్మస్వరూపంబును గాక బ్రహ్మవిలక్షణం బై తోఁచక వియదాదికార్యగమ్యం బయ్యు, అఘటితఘటనాసమర్థ యయ్యును సర్వానర్థంబులకు కారణం బగుటంజేసి దృశ్యరూపమాయాశక్తి యనంబడును.

1. లగుభాతి.

మఱియు అసత్తు, జడ, దుఃఖ, అనిత్య, ఖండితంబులే మాయాపంచలక్షణంబులు. అందు శశవిషాణాదికంబే అసద్రూపంబు. పాషాణాదికంబులే జడరూపంబులు. రజస్తమోమయం బైన బుద్ధియొక్క ఘోరమూఢవృత్త్యాదికంబులే దుఃఖరూపంబులు. తోఁచి చెడే దేహాదికంబులే అనిత్యరూపంబులు. కాలపరిచ్ఛేదాదికంబులే ఖండితరూపంబులు. మఱియు భిన్న, అభిన్న, భిన్నాభిన్న, సత్తు, అసత్తు, సదసత్తు, సావయవ, నిరవయవ, సావయవనిరవయవంబులే మాయకు అనిర్వాచ్యనవప్రకారంబులు.

మఱియు నామాయయే శ్రుతిసంబంధజ్ఞాన, యుక్తిసంబంధజ్ఞాన, యోగసంబంధజ్ఞానంబు లనియెడు జ్ఞానత్రయంబులతోడను క్రమంబు(న) చేపట్టి గగనకుసుమంబునుంబోలె తుచ్ఛం బనంబడి, శుక్తికారజతముంబోలె వికార మనంబడి, ఆత్మయుంబోలె నిత్యం బనిపించుకొనుచుండును. మఱియు మనస్సు, మాయ, మోహము, అవిద్య, అనృతాత్మకి యనం దగిన యవి మాయాపంచకంబులు. అందు జీవచేతనంబున తోఁపుచుండుటంజేసి మన స్సనంబడును. జగద్రూపం బై అన్యథా తోఁచేటందుల(కు) కారణం బగుటంజేసి మాయ యనంబడును. ఆతోఁచిన జగత్తందు శుక్తికారజతాదివిపరీతజ్ఞానంబుల బుట్టించుటంజేసి మోహ మనంబడును. విద్యను కప్పుటంజేసి యవిద్య యనంబడును. సద్రూపంబున కన్యం బగుటంజేసి యనృతం బనంబడును

మఱియు సంకోచవికాసంబు లనునవి మాయాధర్మద్వయంబులు. అందు చిత్రపటంబు తనప్రసరణంబువలన చిత్రంబులం గనిపించి సంకోచంబుచే చిత్రంబుల మఱుగుసేయుచు నుండు నెట్లు అలాగే మాయ తనవికాసధర్మంబువలన జగత్ప్రపంచంబును జూపి సంకోచధర్మంబుచే వాటి నడ్డగింపుచు నుండును. మఱియు అస్వతంత్ర(త) స్వతంత్రత అని రెండు మాయాగుణంబులు. అందు మాయ మిథ్య యగుటంజేసి సద్రూపచై(త)న్యమును విడిచి తోఁచకుండుటయే అస్వతంత్ర(త) యనంబడు. సాక్షి యగుటంజేసి యసంగుఁ డైన ఆత్మను జీవాదప్రపంచమయునిగా జేయుటయే స్వతంత్రత యనంబడును. మఱియు మిథ్య యెట్లనగా— గగనకుసుమమునుంబోలె సర్వథా శూన్య మనుటగాక మఱెట్లంటే స్వప్నగజాదికముంబోలె తోఁపుమను విచారబాధిత మై యుండుటయే [1]మిథ్య యనంబడును.

1. విద్య

మఱియు విశుద్ధసత్వరూపమాయ మలినసత్వరూప అవిద్య, తమః ప్రధాన రూపప్రకృతి యనియెడు మాయావ్యక్తిత్రయంబులు. అందు మా(య)యే సుషుప్తి లయంబులయందు పరబ్రహ్మమందు నధ్యాసైక్యం బై యుండి, సృష్టిజాగ(ర)ణంబులయందు నిర్విభేదావస్థనుం గూడి యడగుచు నాబ్రహ్మచైతన్యమందున బ్రతిఫలింప నదే సర్వజ్ఞత్వావిశిష్టచైతన్యం బైన ఈశ్వరుం డనం బరగి [1]ప్రేరయితయనం బరగి యామాయయే ఈశ్వరునికి ఉపాధి యయ్యె. మోహావికారిణి యనం బడును. మఱియు అవిద్య యన్నది– నానాత్వంబున [2]భోక్తలైన జీవపదార్థంబుల గూడి జీవుల కుపాధు లై మోహింపుచుండు. మఱియు ప్రకృతి యనునది భోగ్యాత్మకత్వంబుల గూడి దేహాదిప్రపంచపదార్థంబు లనంబడి గుణత్రయసమావస్థలయం దుండి మెఱియు నవిద్యలో ప్రతిఫలించియున్న యాజీవులకు భోగార్థం బై సకలకార్య మయ్యేటందులకు ఈశ్వరసన్నిధానలక్షణమాత్రముచే వికసించి మొదట కాలతత్త్వము బడసి, మెఱియు నా కాలవశంబున బరిణమించి మహత్తత్త్వ మనం బడు. మఱియు నామహత్తత్త్వం బెట్లనిన– విత్తు నీటితో గూడి అంకురించినదాని వలె నుండక యుచ్ఛూనావస్థను గూడిన బీజముంబోలె కారణప్రకృతియుం గాక కరణం బన అహంకారముంగాక మిథ్యాజ్ఞానంబువలన నిర్వికల్పస్వరూపంబున మధ్యావస్థ యనంబడు. అట్టి మహత్తత్త్వంబువలన గుణభేదంబులం బడసి మిథ్యాజ్ఞానం బను సవికల్పస్వరూపంబగు ప్రథమాధ్యాస యనంబడిన మూలాహంకారంబు జనింపుచు నుండును.

సత్త్వాదిగుణత్రయ – తత్త్వాభవాదులు

మఱియు సత్వరజస్తమంబు లను గుణత్రయంబులు. ప్రకాశప్రవృత్తి మోహంబులు సత్వాదిగుణరూపంబులు. వైకారికతైజసభూతాదు లనంబడు నాసత్వాదిగుణపర్యాయనామంబులు. అందు సత్వగుణంబువలన మానసాద్యంతఃకరణచతుష్టయంబును, శ్రోత్రాదిజ్ఞానేంద్రియపంచకంబును బుట్టును. రజోగుణంబు వలన వాగాదికర్మేంద్రియపంచకంబును, ప్రాణాదివాయుపంచకంబును బుట్టును. తమోగుణంబువలన ఆకాశాదిభూతపంచకంబు బుట్టును. మఱియు నాభూతపంచీకరణమేళనంబున బ్రహ్మాండభువనశరీరఘటాదివిషయంబు లుద్భవించును.

---

1. ప్రేరకత్వవనంబరగి 2. భోక్తలైన

మఱియు నామానసాద్యంతఃకరణంబులకు క్రమంబున విషయంబుల తలంచునదియును, నిశ్చయించునదియును, అభిమానించునదియును, అవధారణంబుసేయునదియును [1]ననెడివి తద్వ్యాపారంబులు. చంద్ర, చతుర్ముఖ, క్షేత్రజ్ఞ, [2]త్రిపురాంతకు లనువార లంశుల కధిదేవతలు. హృదయాదిగోళకం బిందులకు స్థానంబు.

మఱియు నాశ్రోత్రాదిజ్ఞానేంద్రియంబులకు క్రమంబున శబ్దాదివిషయంబులు. వినుట, సోఁకుట, చూచుట, రుచించుట, వాసించుట (యు తద్వ్యాపారంబులు). దిక్కు, మారుత, మిత్ర, వరుణ, అశ్వినీదేవత లధిదేవతలు. కర్ణాదిగోళకంబులు స్థానంబులు. మఱియు శ్రోత్రాదీంద్రియంబులకు బాహ్యమందు శబ్దాదుల నెఱింగినట్లు చెవులయం దంగుళులు మూసినప్పుడు ప్రాణవాయువు జఠరాగ్నియందు గలిగినది శబ్దగ్రహణంబు, నేత్రంబులు మూసినయప్పుడు లోపలి తమోరూపగ్రహణంబు, అన్నపానస్వీకారంబులయం దుష్ణశీతస్పర్శగ్రహణంబు, త్రేపు, ఉద్గారంబు లగునప్పుడు [3]రసగంధగ్రహణంబు లనియెడు అంతశ్శబ్దాదివిషయగ్రహణంబు లగుట సిద్ధంబు. మఱియు కర్మేంద్రియంబులకు క్రమంబున నడుపుట, పట్టుట, నడుచుట, విడుచుట, ఆనందము బుట్టించుటలు వ్యాపారంబులు. అగ్ని, ఇంద్ర, రవి, మృత్యు, ప్రజేశ్వరు లధిదేవతలు. ముఖాదిగోళకంబులు స్థానంబులు.

మఱియు వాటియందు అంతఃకరణజ్ఞానేంద్రియకర్మేంద్రియంబులు పదునాల్గును అధ్యాత్మికంబులు. వాటివిషయంబులు ఆధిభౌతికంబులు. వాటిఅధిదేవతలు ఆధిదైవికంబులు అయి యుండును. మఱియు నాయింద్రియాధిదేవతలు విరాట్పురుషుని యింద్రియంబులు. ఆయింద్రియంబులు హిరణ్యగర్భశరీరంబు. ఆశరీరంబు తమోరూపంబున నంతర్యామికారణం బగుచుండును.

మఱియు నాప్రాణవాయువు హృదయస్థానంబుననుండి యుచ్ఛ్వాసనిశ్వాసంబులు సేయుచు నుండును. అపానవాయువు గుదస్థానమందు విసర్జనలు సేయుచుండును. సమానవాయువు నాభిస్థానమం దుండి భుజించిన అన్నరసంబు సర్వాంగంబులకు పంచిపెట్టును. ఉదానవాయువు కంఠస్థానంబున నుండి యుద్గారంబు సేయుచుండును. వ్యానవాయువు దేహమంతా వ్యాపించి ధరించుకొని యుండును. నాగవాయువు నీలుగున్ను, ఆవలింతాను, కూర్మవాయువు త్రేపున్ను,

1. అడిగి. 2. త్రిపురాంతకుల ననిదియందుల 3. సరగంధ

వెక్కుటన్ను, కృకరవాయువు తుమ్ముటన్ను, దగ్గున్ను, దేవదత్తము నవ్వున్ను వెక్కిలింతయు, ధనంజయం శోకరాగాలు, ధనంజయవాయువే [1]మృతికి వెనుక అయిదుదినంబులు తద్దేహమం దుండి యూది వాచి లయంబుచేసి చనుచుండు. మఱియు నాగాదివాయువులు బాహ్యవాయువు లనం బరగి వాగాది కర్మేంద్రియచేష్టాహేతు లగుచుండు. ప్రాణాదివాయువులు జ్ఞానేంద్రియచేష్టాహేతులు. మఱియు వైరంభ, ముఖ్య, ప్రభంజన, అంతర్యామి ఇవి నాల్గున్ను జీవసంబంధంబు లగు వాయువులు, అంతఃకరణచేష్టాహేతు లగుచుండు. మఱియు పృథివ్యాదిభూతంబులకు క్రమంబున ధారణ, పిండీకరణ, పాక, వ్యూహ, అవకాశంబులు వ్యాపారంబులు. బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివు లధిదేవతలు. గంధాదులే గుణంబులు. మఱియు నాగుణంబులయందు ఆకాశమున కొకటి, వాయువుకు రెండు, అగ్నికి మూడు, జలానకు నాల్గు, పృథ్వికి అయిదు గుణంబులు. వానిభేదంబు లెట్లనిన— ఆకాశంబునకు ప్రతిధ్వనిరూపశబ్దం బొక్కటి, వాయువుకు నుష్ణశీతస్పర్శనంబులు రెండు; అగ్నికి భుగభుగశబ్దంబును నుష్ణస్పర్శ [2]ప్రభారూపంబు లను గుణంబులు మూడు; జలంబునకు బుళబుళ మనే శబ్దంబు, శీతస్పర్శం, శ్వేతరూపం, మధురరసం ఇవి నాల్గు గుణంబులు; పృథ్వికి గడగడ యను శబ్దం, కఠినస్పర్శం, నీలాదిచిత్రరూపం, మధురాదినానారసంబును, సుగంధదుర్గంధగుణంబులు గూడ నయి దని చెప్పంబడును.

త్రిపుటీలక్షణాదివిస్తారము

మఱియు జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయంబు లనియెడు త్రిపుటీలక్షణంబులు. అందు మూలాహంకారంబునందు ప్రతిఫలించిన జీవచైతన్యంబు [3]జ్ఞాత యనంబడు. మనంబందు ప్రతిబింబించిన చైతన్యంబు జ్ఞాన మనంబడు. భూతభౌతికవిషయంబులు జ్ఞేయంబు లనంబడును. మఱియు నందు మనం బిరువదినాల్గవ తత్త్వ మనంబడు. మూలాహంకారం బిరవై యయిదో తత్త్వ మనంబడు. ఆ యహంకారగతచిదాభాసజీవుఁడు ఇరవై యారో తత్త్వ మనంబడు. మాయోపాధికుం డగు నీశ్వరుండు ఇరవై యేడగు నతండు. అయహంకారజీవుల కధిష్ఠాన మైన కూటస్థుండు ఇరవై యెనిమిదింటియతఁడు. ఆమాయేశ్వరులకు అధిష్ఠాన మైన బ్రహ్మంబు ఇరవై తొమ్మిదింటి తత్త్వం బగును.

---

1. మృతమైన వెనక 2. ప్రాభా. 3. జ్ఞాతృవనంబడు

మఱియు నాప్రకృతివలన కార్యోదయం బెట్లనిన— క్రమసృష్టియును, యుగ(పత్)సృష్టియు ననంబడు సృష్టులు ద్విప్రకారంబులు. అందు మూలప్రకృతి వలన మహత్తత్త్వంబును, అహంకారంబును, తన్మాత్రపంచకంబు లనియెడు సప్తప్రకృతులు గలవు. అందువలన పంచభూతంబులును, అందువలన బ్రహ్మాండ దేహఘటాదిప్రపంచోదయంబు క్రమసృష్టి యనంబడు. నిస్తరంగసముద్రమందు ఏకకాలంబందు వాయువశంబున విచిత్రఫేనతరంగబుద్బుదాదు లగు తెఱంగున సచ్చిదానందాత్మకబ్రహ్మంబందు మాయామయనామరూపప్రపంచసరణి యుగప(త్)సృష్టి యనంబడు. ఈ రెండువిధంబులు [1]శ్రుతిసిద్ధంబు లగుటంజేసి అంగీకృతంబులు.

మఱియు నిందు అతిరోహితబ్రహ్మస్వరూపం బగుటంజేసి వికారంబు లేని యీశ్వరునివలన జడప్రకృతియందు సకలకార్యోదయం బెట్లనిన-ఇచ్ఛాదికంబులు లేని సూర్యునివలన యత్నాదికంబు(లు)లేని సూర్యకాంతంబందు వహ్ని యుజ్జ్వలించిన క్రైవడి పరశివునివలన ప్రకృతియందు మహదాదికార్యంబు లుద్భవించుటకై విరోధంబు లేదు. మఱియు వృత్తి, పరిణామ, ఆరంభక, వివర్తంబు లను కార్యోదయచతుర్విధంబులు. అందులకు పటకుటీభావ, క్షీరదధ్యాకార, తంతుపటన్యాయ, రజ్జుసర్పంబు లనియెడివి క్రమంబున దృష్టాంతచతుష్టయంబులు. మఱియు రజ్జుసర్ప, స్థాణుచోర, స్వప్నేంద్రజాల, గంధర్వనగర, శుక్తికారజత, నీలంనభః, మరీచికాజలం బనియెడునది మొదలుగాగల(యవి) సద్రూపవస్తువందలి మిథ్యావస్తుకల్పనలకు దృష్టాంతసమూహంబులు. మఱియు నిందు నిర్వికా(ర)స్వరూపంబున నద్వయుం డగు నాత్మునియందు మిథ్యావస్తుకల్పితంబు లెట్లగు ననిన— మొదట భ్రాంతి యెవ్వరికి తోఁచు నన్నను, ఒకానొకయతీశ్వరునందు సతీపతిరతికాంతు లనంబడు త్రివిధరూపస్వప్నం బొక్కకాలంబుననే తోఁపంగ నాయతికి అందువలన నేయుపద్రవంబును లేనిక్రైవడి సాక్షి యగు నాత్మయందు గుణత్రయాత్మకప్రకృతివలన భ్రమసెడు భ్రాంతి జ్ఞాతృభ్రాంతి, జ్ఞానభ్రాంతి, విషయజ్ఞేయంబు లనియెడు త్రిపుటీమయజ్ఞానం బేకకాలంబునందే కల్పితం బగుటవలన నాత్మకు నేహానియు లేకుండుటయే సిద్ధంబు.

---

1. శ్రుతిసిద్ధంబగుటంజేసి.

ఈశ్వరసృష్టివిశేషవిచారము

మఱియు నాయీశ్వరునివలన సృష్టి యగు మాయామయవ్యోమాదిపంచకంబు లెట్లనిన— తనస్వరూపంబుననే యేకాకారంబుననే యుండును, అందు జీవుని బుద్ధివృత్తికల్పితం బైన మఱియొకభోగ్యస్వరూపమే ప్రీతివిషయం బని యును, ద్వేషవిషయం బనియును, ఉపేక్షావిషయం బనియును త్రివిధం బై యుండును. అందు స్రక్చందనవనితాదులే ప్రీతివిషయంబు లనంబడు. సర్పవ్యాఘ్రాదులే ద్వేష విషయంబు లనంబడు. పథితృణాదులే ఉపేక్షావిషయం బనంబడు. మఱియు నావిష యమొక్క (టి) యందుననే యీశ్వరనిర్మితం బైన యేకాకారంబును జీవకల్పితం బైన నానాకారంబులును [1]నుండుటకు దృష్టాంతం బెట్లనిన— ఈశ్వరనిర్మిత రత్నాదివస్తువులు తాను యేకప్రకారంబున నుండుటం జేసి మఱియు [2]భోక్తలబుద్ధి వృత్తికల్పితనానాత్వంబున నారత్నాదికంబులే తన్ను బడసిన యతనికి ప్రీతివిషయం బై యుండు, బడయని యతనికి ద్వేషవిషయం బై యుండు, విరతుం డగు నతనికి నుపేక్షావిషయం బగుచుండును.

వెండియు నీశ్వరనిర్మితం బగు వస్తురూపం బేకప్రకారం బై యుండి జీవుని వలన కల్పితం బగు [3]భోగ్యత్వాకారంబులయందు నానాప్రకారం బై యనభివ్యక్తంబు సేగనోపని యందలి దృష్టాంతం బెట్లనిన- పితృజన్యం బైన యొకానొకస్త్రీ మాంసమయం బగు రూపం బొక్కవిధం బై యుండు, నట్టి యంగనయే [4]భోక్తల బుద్ధికల్పితాకారంబున తండ్రికి కూతురై, మగనికి ఆలై, సుతునకు తల్లియై, మామకు కోడలై, అక్కకు చెల్లెలై యివ్విధంబున బహువిధంబు లై యుండు. [5]సర్వ విషయంబులును నీశ్వరనిర్మితంబు లగు నేకాకారంబును జీవనిర్మితంబు లగు బహుప్రకారంబు లై యుండిన దానియందు ఈశ్వరనిర్మితప్రపంచంబునకు బాధకంబు లు లేమియును, గురుశాస్త్రాదిరూపంబులవలన మోక్షసాధనం బగుచును, తనచే విడువ నశక్యంబు లగుచు నుండును.

మఱియు జీవకల్పితం బగు ప్రపంచంబు బంధకం బగుటం జేసి ముముక్షువు లచే విడువ నశక్యం బగు నది యెట్లనిన—శాస్త్రీయప్రపంచం బనియును, అశాస్త్రీ

1. నై యుండుటకు. 2. భోక్తృల 3. భోగ్యత్వాదికారంబులయందు. 4. భోక్తృల 5. సర్వవిషయంబులెల్లను

యప్రపంచం బనియును ద్వివిధం బగును. అందు అశాస్త్రీయప్రపంచంబు తీవ్రం బనియును మందం బనియును రెండు దెఱంగులై యుండు. అందుల నాత్మబ్రహ్మ విచారంబు శాస్త్రీయప్రపంచం బనంబడు. కామక్రోధాదులే తీవ్రప్రపంచం బనంబడు. మనఃకల్పితరాజ(స)కర్మాదులు మందప్రపంచం బనంబడు. ఇవ్విధం బున జీవకల్పితత్రివిధప్రపంచంబందు శాస్త్రీయప్రపంచంబు జ్ఞానాదిసాధనంబు వలన ఆత్మసాక్షాత్కార(కారణ)ం బగు. తదనంతరంబున విడువంబడు. అశాస్త్రీయ రూప [1]తీవ్రమందంబు లనియెడు ఉభయప్రపంచంబు (లు) ను ఆత్మసాక్షాత్కారంబు నకు విరోధంబు లై జ్ఞానాభ్యాసంబునకు మునుపే విడువ నశక్యంబు. మఱియు నాయుభయంబును ఆత్మసాక్షాత్కారం బగు తదనంతరంబున విడువంబడు. వ్యర్థంబై సర్వథా విడువం దగ దనుట ర(హ)స్యార్థంబు.

ఉపాధి, పంచావస్థానిరూపణాదులు-పంచకోశవివేకము

మఱియు అవచ్ఛిన్నోపాధి, ప్రతిబింబోపాధి, అధ్యాసోపాధు లనియెడి యుపాధిత్రయంబులు. అందుప్రత్యగాత్మకు సుషుప్తిరూపాద్యవిద్య అవచ్ఛిన్నోపాధి యనంబడు. తత్కార్యం బగు బుద్ధియం దాత్మ ప్రతిఫలించుటయే ప్రతిబింబోపాధి యనంబడు. ఆబుద్ధిగతసుఖదుఃఖాదుల నాత్మ భజింపు నని యుండుట అధ్యాసోపాధి యనంబడు. మఱియు నదికానిది యది[2]యగా ననియెడు బుద్ధియే శుక్తికారజతదృష్టాంతంబున నధ్యాసలక్షణం బగు. ఆయధ్యాసంబు మిథ్యాధ్యాసం బనియును, ఇతరాధ్యాసం బనియును, ఇతరేతరాధ్యాసం బనియును, సత్యాధ్యాసం బనియును నాలుగు విధంబులై యుండును. అందు అగ్నిసంపర్కంబువలన జలంబునకు దాహకత్వం బగునట్లు ప్రత్యగాత్మసన్నిధివలన [3]గృహంబున నడమాడుట చూచుట తలంచుట యెఱుంగుట ఇవిమొదలుగాగల శక్తులు గలుగుటంజేసి స్థూలశరీరంబే మిథ్యాధ్యాస యనంబడు. ఇంద్రియవర్గంబులు ఇ(త)రాధ్యాస యనంబడు. అంతఃకరణంబులు ఇతరేతరాధ్యాస యనంబడు. మూలాహంకారంబు సత్యాధ్యాస యనంబడు. మఱియు "అహం" అను నప్పుడు ప్రత్యగాత్మాహంకారంబు రజ్జుసర్పముంబోలె నిరుపాధికాధ్యాస మనంబడు. "అహం కర్తా" యను నప్పుడు అహంకారధర్మాత్మకు రక్తస్ఫటికముంబోలె సోపాధికా

1. తీవ్రమందంబనియెడు. 2. యానియెడు. 3. గ్రహంబున.

ధ్యాస మనంబడు. "ఇచ్ఛామ్యహం" అను నప్పుడు అంతఃకరణధర్మాత్మకు ప్రవాహ జలపతితపతంగప్రతిబింబంబునుంబోలె తద్ధర్మతాధ్యాస యనంబడు. "కుటుంబి వానహం" అను నప్పుడు పుత్రాదులకు బైవ్యవహారంబునుంబోలె సంబంధమాత్రాధ్యాస యనంబడును. ఇట్టి యధ్యాసంబులవలన నిర్వికారుం డగు నాత్మకు సంసార కల్ప(న) యనంబడును.

మఱియు జాగరణ, స్వప్న, సుషుప్తి. తుర్య, తుర్యాతీతంబు లను పంచావస్థలు. అందు స్థూలపంచభూత దశేంద్రియ ప్రాణపంచక అంతః కరణచతుష్టయంబు లను చతుర్వింశతితత్త్వాత్మకస్థూలశరీరమందు సత్త్వగుణ, ఆకారాక్షర, విష్ణ్వధిదేవత, లోచనస్థాన, హృదయకమలాష్టదళగతులవ(ల)న విశ్వుండగు జీవుండు విరాట్టను నీశ్వరుండును నొక్కటై వనితాదివిషయభోగంబులను సకలకరణసామగ్రివలన ననుభవించుట జాగ్రదవస్థ యనంబడును.

మఱియు నాయిరువదినాల్గు తత్వంబులయందు స్థూలభూతంబు లైదును చింతాహంకృతులు రెండును విడిచి తక్కిన పదిహేడు తత్వంబులైన సూక్ష్మతనువందు రజోగుణ, ఉకారాక్షర, బ్రహ్మాధిదేవత, కంఠస్థాన హృదయ కమలకర్ణికాగతులయందు తైజసజీవుండు సూత్రాత్మసంజ్ఞకుం డగు నీశ్వరుండును నొక్కటై జాగ్రద్వాసనావిషయభోగంబుల మనంబను కరణంబుచే ననుభవించుట స్వప్నావస్థ యనంబడును.

[1]పరసి మేసెకి పిల్లల తనప్రక్కపిల్లలక్రిం దడంచికొని నిద్రబోయెడు చరణాయుధుంబోలె సమస్తకార్యంబులు లోఁగొని తత్సంస్కారసహితంబుగ నాత్మాశ్రయమందు, యుండుంెడు ప్రకృతిరూపకారణదేహమందు, తమోగుణ, మకారాక్షర, రుద్రాధిదేవత, హృదయస్థాన, తత్కమలకర్ణికామధ్యగతుః యందు ప్రాజ్ఞుండగు జీవుండును, అంతర్యామిసంజ్ఞకుం డగు నీశ్వరుండును నొక్కటై బ్రహ్మానందవిషయభోగంబును మాయావృత్తి యనియెడు సూక్ష్మకరణం(బు)చే ననుభవించుట సుషుప్త్యవస్థ యనంబడును.

మఱియు నీజాగ్రదాద్యవస్థలకు అవస్థాత్రయ, ధామత్రయ, స్థానత్రయ, పురత్రయ పర్యాయనామంబులు. మఱియు నాజాగరణంబునందు నేతత్కమలంబు

1. పరశమేకెడ

చెడి మనోవ్యాపారంబు దొరగి పరమాత్మచింత సేయుటయే తుర్యావస్థ యనంబడు, వెండియు నందుననే మనోమగ్నంబై యుండుట తుర్యాతీతం బనంబడు. మఱియు నాయవస్థలయందు స్థావరంబులకు సుషుప్తియు, పశువులకు స్వప్న, సుషుప్తియు, దేవతలకు జాగరణంబును, మనుష్యులకు అవస్థాత్రయంబు, యోగులకు తుర్యంబును, ఆరూఢులకు తుర్యాతీతంబును నగు. వీటియందు మొదటి మూఁడవస్థలే మనుజులకు తమయందు తామే తోఁచి సంసారాత్మకం బగుచుండు. తక్కిన రెండవస్థలు యోగాభ్యాసబలంబున జనించి ముక్తిసాధనంబు లగుచుండును. మఱియు నయ్యవస్థ లొకటియం దొకటి లేమింజేసి మిథ్యాభూతంబు లగును. అం దనుస్యూతుండై విడువక యెఱింగెడి నిజతుర్యుం డగు నాత్మయే సత్యంబు. మఱియు నాజాగ్రత్స్వప్నంబులయం దెఱుక కద్దనుట ప్రసిద్ధంబు. సుషుప్తియం దెఱుక కద్దనుటకు నిద్రదెలిసిన కాలంబున "తా నేమియు నెఱుంగక పడుక్కొంటిని, సుఖంబున నిద్రస్తి" ననియెడు స్మరణద్వయంబును ననుభంబు లేక పుట్ట దనియెడి యర్థాపత్తి ప్రమాణంబువలన నాసుషుప్తియందు నాత్ముండు సమస్తరూపంబులు లోఁగొని, చీఁకటిని కన్నులు గాననిచందంబున, సకలశరీరాదికార్యంబులు లోఁగొన్న యవిద్య యను నాయవిద్య సూక్ష్మవృత్తియందు చంచలతరుపల్లవాంతరచంద్రికాలేశంబులం బోలె నెడనెడ నడంగుచున్న నిజస్వరూపం బగు నానందాంశంబుల కరణాంతరాపేక్ష లేక యనుభవించుచుండుటం జేసి యాసుషుప్తియం దెఱుక సుస్థిరం బై యుండును.

మఱియు అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయంబు లనియెడు పంచకోశంబులు. అందు పితృమాతృశుక్లశోణితంబువలన నగు స్థూలశరీరంబు అన్నమయకోశం బనంబడు. సూక్ష్మతనువందు ప్రాణమారుతంబును కర్మేంద్రియంబులు గూడి ప్రాణమయకోశం బనంబడు. మనంబును జ్ఞానేంద్రియంబులు గూడి మనోమయకోశం బనంబడు. చైతన్యచ్ఛం గూడి లోహాంతఃకుంతంబునుంబోలె నున్న యహంకారంబును జ్ఞానేంద్రియంబులుంగూడి విజ్ఞానమయ కోశం బనంబడు. కారణదేహరూపం బగు నవిద్యయును [1]జాగ్రదవస్థయందు వనితాదిష్టవిషయదర్శనసామీప్యసంయోగంబు లను క్రమంబున బుట్టెడు ప్రియ, మోద, ప్రమోదంబు లనియెడు నీత్రివిధంబులు గూడి యానందమయకోశం బనంబడు.

1. జాగ్రమందు.

అహంకార మాత్మ గాదని నిరాకరించుట

మఱియు నీవిజ్ఞానమయకోశరూపం బగు నహంకారంబునే ఆత్మానాత్మవివేక శూన్యులు "అహం" అనియెడు తమ యనుభవంబువలన [1]నాత్మ యని చెప్పుదురు. అందులకు—నీలోత్పలం బనియెడుచోట నీలగుణవిశేషంబున గూడి(న) విశేష్యం బగు [2]నుత్పలంబు వేద్యం బగు చందంబున 'కృశోహం' బనునప్పుడు స్థూలశరీరంబుతోడను, "శ్రోతాహం" బనునప్పు డింద్రియంబులతోడను, "ధ్యాతాహం" బనునప్పు డంతఃకరణంబులతోడ గూడి ప్రత్యగాత్మకు వేద్యం బగుటం జేసి యహంకారం బాత్మ యనుట అసత్యంబు.

మఱియు నివ్విధంబున నచేతనం బగు నహంకారంబునకు బాహ్యవిషయంబుల నెఱింగెడి దెట్లనిన— అయస్కాంతపు సన్నిధిని అయస్సు చేష్టించువిధంబున, ఆతపంబున బట్టిన దర్పణకోణాంధకారంబు [3]ప్రకాశం బగు తెఱంగున ప్రత్యగాత్మసన్నిధానంబునందు అచైతన్యప్రతిబింబంబు తనయం దుండుటం జేసియును, జడం బగు నహంకారంబు బాహ్యంబు లగు విషయంబుల యెఱుకవలన జాగ్ర(త్) స్వప్నంబులయందు సంచరించి సుషుప్తియం దడం(గి) యుండును. తత్ప్రపంచంబునకు నుపమానం బెట్లనిన— అహంకారలయావస్థాత్మకం బగు సుషుప్తిలోని యవిద్య యను కోణంబున గల చీకటిని నిద్ర యను కవాటంబును, నిష్కంపదీపరూపం బగు తన్ను తానే ప్రకాశింపసేయుచు వెలిగెడు నదియే ప్రత్యగాత్మ [4]జ్యోతి యనంబడు.

వెండియు నాకాలకర్మాదిసమీరణవలన నాతామసం బగు నిద్ర యను కవాటంబు దెరిచి, వెండియు నాయవిద్యాప్రథమావస్థాత్మకమహత్తత్త్వం బను దేహళిపై నున్న సాత్త్వికం బగు నహంకారం బను స్ఫటిక[5]మణిమయప్రత్యగాత్మప్రదీపప్రతిబింబగర్భితం బై యెప్పటియట్ల జీవుం డనం బరగి స్వప్నావస్థ యనంబడు మధ్యమగృహంబు వెలుగించి యటమీఁద నింద్రియంబులను గవాక్షులయందు నిలిచి జాగ్ర(ద)వస్థ యను బాహ్యాంగణంబున బ్రకాశింపుచుండు. మఱియు నాకాలకర్మాదిసమీరణప్రేరణంబువలననే నిద్ర యను కవాటంబు మూయంగ, నాయహంకారం బనియెడు స్ఫటికమణియు తనకు కారణం బగు నవిద్యలో నడంగ నాజాగ్ర(త్) స్వప్నంబు లను నంగణంబు నడిమియిల్లు అంధకారం బగుటయు

---

1. నాత్మలని. 2. నల్పలంబు 3. ప్రకాశంబు తెరంగున 4. జ్జోతి. 5. మణిమయా

నాయహంకారమణియందు ప్రతిఫలించిన చిద్దీపప్రకాశంబె తనకు మూలభూతం బగు ప్రత్యగాత్మప్రదీ(ప)మందు నేకంబై యుండు. ఇవ్విధంబున జాగ్రదాద్యవస్థాత్రయంబులోని యహంకారం బుడి(గి) యగు భావాభావంబుల వికారంబు లగుటయు నాత్మ యొక్కండే వేరై యుండుటంజేసి యహంకారం బాత్మగా దనుట సిద్ధంబు.

మఱియు బాహ్యవిషయంబుల కాత్మయై ప్రత్యగాత్మకు వేద్య మగుటంజేసి [1]జడాజడస్వరూపదర్పణపృష్ఠభాగపురోభాగంబులంబోలె ప్రకాశాప్రకాశాత్మకం బగు నహంకారంబునకు దేహ, చిచ్ఛాయ, ప్రత్యగాత్మ లను మూటినిం గూడి సంబంధంబు గలుగును. అందు "అహం జ్వరామి" యనునప్పుడు చిత్ప్రతిబింబయుక్తం బగు నహంకారసంబధంబువలన స్థూలదేహంబునకు నుష్ణాదుల నెఱుంగుటయే కర్మజనితం బై కర్మజ మనంబడు. వెండియు "అహం జానామి" యనునప్పుడు చిచ్ఛాయాహంకారంబుల సంబంధమే సృష్టిమొదలు మోక్షావధి యై చెడక సహజ మనంబడియుండు. మఱియు 'అహం కర్తా' యనునప్పుడు అసంగుం డగు ప్రత్యగాత్మాహంకారసంబంధమే భ్రాంతిజన్యం బనంబడు నివిమొదలుగాగల వన్నియును దృశ్యవివేకం బనంబడును.

జీవుని సప్తావస్థలు

అనంతరంబున అజ్ఞాన, ఆవరణ, విక్షేప, పరో(క్ష)జ్ఞాన, (అపరోక్షజ్ఞాన) శోకనివృత్తి నిరంకుశతృప్తి యనునివి జీవుని సప్తావస్థ లనంబడును. అందు సంసారాసక్తుం డగు చిదాభాసజీవుండు శ్రుతివిచారంబులకు మునుపు తన నిజస్వరూపం బగు స్వయంప్రకాశ మైన ప్రత్యగాత్మను నెఱుంగకుండుటయే అజ్ఞాన మనంబడు. వెండియు నొకవేళ జీవాత్మప్రసంగంబు వచ్చుటంజేసి ప్రత్యగాత్మ లేదనుట ప్రత్యగాత్మ తోంచ దనుట యీయుభయవిధం బగు [2]మోసంబు అయజ్ఞానకార్యం బగు నావరణం బనంబడు. వెండియు తానే కర్మ కర్త తానే కర్మఫలభోక్త యని యేర్పరచి దేహాభిమానుం డగు చిదాభాసజీవుండే విక్షేపం బనంబడు. మఱియు నయ్యాత్మని యస్తిత్వంబు చెప్పె(డి) శ్రుత్యాచార్యవాక్యవిశ్వాసంబువలన ప్రత్యగాత్మ కలదని [3]తెలియుటయే మొదట నసత్త్వావరణనివర్తకం బగు పరోక్షజ్ఞాన మనంబడు. మఱియు నీవే బ్రహ్మం బని పల్కెడి వేదవాక్యవిచారపరిపాకవశంబున నా ప్రత్యగాత్మయే తానని యెఱుంగుటయే రెండవ దగు నభావనావరణనివర్తకం బగు

---

1. జడాజడ 2. మోహంబు ? 3. తెలుసుటయే

నపరోక్షజ్ఞాన మనంబడు. రెండియు నాప్రత్యగాత్మసాక్షాత్కారం బగు పిమ్మట నేను కర్మ కర్త యను కర్మఫలభోక్తను అనెడి జీవరూపదుఃఖపరిత్యాగంబే [1]శోకనివృత్తి యనంబడు. మఱియు [2]సేయందగు కృత్యంబులెల్ల సేయంబడియె, పొందవలసిన ఫలజాతంబెల్ల పొందంబడియె ననుచు సహజపరితుష్టిని బొందుటయే నిరంకుశతృప్తి యనంబడు. [3]ఈశోకనివృత్తి నిరంకుశతృప్తి యనం బరగు నీరెండవస్థలును అపరోక్షజ్ఞానఫలం బనంబడును.

మఱియు స్వయంప్రకాశచిద్రూపుం డగు నాత్మునకు నిత్యాపరోక్షత్వంబు కలుగుటంజేసి యాతనియందు గల యజ్ఞానాదిసప్తావస్థలు [4]పుట్టింపనేరదు; అదెట్లనిన— పూర్వమందు దశపురుషు లొక్క నదినిం దాటిపోయి తత్తీరంబున తమ్ము [5]పరామర్శించినపుడు తమయందుల నవసంఖ్యపురుషుల నొక్కం డెంచి [6]పదియవ పురుషుండు తానే దశమపురుషుండ నని యెఱుంగకుండుట అజ్ఞాన మనంబడు. మఱియు దగ్గర నాదశ(మ)పురుషునిం గాన మతండు లేండను నీయుభయభ్రాంతియే అజ్ఞానకార్యమైన ఆవరణం బనంబడు. మఱియు నాదశమ పురుషుండు నదిలో మృతుం డయ్యె నను దుఃఖంబు విక్షేపం బనంబడు. మఱియు వేరొక్క ఆప్తవచనంబువలన దశ(మ)పురుషుం డున్నాం డని యెఱుంగుటయు దశమపురుషుండు లేదనుటమొదలగు నావరణంబునకు విరోధం బగు పరోక్షజ్ఞానం బనంబడు. మఱియు నానవసంఖ్యపురుషుల గూడి క్రమంబున నెంచి నీవే దశ(మ)పురుషుం డని పల్కిన విని తన్ను దానే సాక్షాత్కరింపుట [7]దశ(మ)పురుషుండు కానంబడం డనియెడు నావరణంబునకు విరోధం బైన యపరోక్షజ్ఞానం బనంబడు. మఱియు నాదశ(మ)పురుషుని నిజదుఃఖంబులు విడుచుటయే శోకనివృత్తి యనంబడు. మఱియు నిజస్థితియందు సుఖంబున నుండునదియు నిరంకుశతృప్తి యనంబడును.

వేదవాక్యార్థవిచారము

మఱియు నావేదవాక్యవిచారం బెట్లనిన— విధివాక్య, నిషేధవాక్య, సిద్ధార్థబోధకవాక్యంబు లనియెడు త్రివిధంబులై యుండు. అందు యజ్ఞాదికర్మంబులు సేయవలయు ననునవి విధివాక్యంబులు. సురాపానాదులు సేయరాదు అనెడివి

---

1. శోకవృత్తి 2. శాయంబగు 3. విశోకవృత్తి 4. పుట్టనెరంగదు 5. పరామరసించి
6. పదియగు 7. దశపురుషుణ్ణి కానంబడిందనియెడు

[1]నిషేధవాక్యంబులు. విధినిషేధశూన్యం బై బ్రహ్మైత్మై(క్య)రూపవస్తుమాత్రం బును [2]బోధించునవియే సిద్ధార్థబోధకవాక్యంబు లనంబడును. మఱియు ఋగ్యజుస్సామాథర్వణంబు లనియెడు నాలుగు వేదంబులందు క్రమంబున ప్రతిపాదింపబడిన "ప్రజ్ఞానమానందం బ్రహ్మ" "అహం బ్రహ్మాస్మి" "తత్త్వమసి" "అయమాత్మా బ్రహ్మ" అనియెడు సిద్ధార్థబోధకంబు లగు నాలుగు మహావాక్యంబులు. అందులోపల ముఖ్యం బగు "తత్త్వమసి" అనియెడు వాక్యంబునకు తత్, త్వం, అసి, అనియెడి పదత్రయంబునకు శివ, జీవ, ఉభయైక్యం బనునవియు క్రమంబున నర్థత్రయంబు లనంబడును.

'తత్త్వమసి' వాక్యార్థవివేకము

మఱియు [3]పదపదార్థవాక్యార్థంబులకు సామానాధికరణ్యసంబంధ, విశేషణవిశేష్యసంబంధ, లక్ష్యలక్షణసంబంధంబు లనియెడు క్రమంబున సంబంధత్రయంబులు. మఱియు నాపదార్థత్రయంబులకు [4]వాచ్యార్థలక్ష్యార్థంబు లను నర్థద్వయంబులు గలవు. అందు పూర్వోక్తస్థూలాదితనుత్రయ సమష్టిరూపంబు లగు విరాట్, హిరణ్యగర్భ, [5]ఈశ్వరులును [6]బ్రహ్మంబును గూడి తప్తాయఃపిండంబునుంబోలె నేకాకారంబై కాంచుటయే తత్పదంబునకు వాచ్యార్థం బనియును, ముఖ్యార్థం బనియును. అభిధార్థం బనియును చెప్పంబడును. మఱియు నాతనుత్రయవ్యష్టిరూపంబు లగు విశ్వ, తైజస, ప్రాజ్ఞులను ప్రత్యగాత్మను గూడి తప్తాయఃపిండంబునుంబోలె నొక్కటి యన కనునందు త్వంపదంబునకు వాచ్యార్థం బనియును, ముఖ్యార్థం బనియును అభిధార్థం బనియును చెప్పంబడును. మఱియు విరాట్పురుషాదుల వేరుసేసిన నిరుపాధికబ్రహ్మమే తత్పదంబునకు లక్ష్యార్థం బనియును శోధితతత్పదార్థం బనియును చెప్పబడును. మఱియు నావిశ్వాదుల పృథక్కరించిన నిరుపాధికప్రత్యగాత్మ త్వంపదానకు లక్ష్యార్థం బనియును, శోధితత్వంపదార్థం బనియును చెప్పంబడును.

మఱియు నా[7]లక్షణయే జహల్లక్షణ, అజహల్లక్షణ, జహదజహల్లక్షణ యని త్రివిధం బై యుండును. అందులకు "గంగాయాం ఘోషః ప్రతివసతి"

---

1. నిషిద్ధవాక్యంబులు 2. బోధించుటయే 3. పదపాదార్థవాక్యార్థంబులకు 4. వాక్యార్థ
5. ఈశ్వరులను 6. బ్రహ్మంబున 7. లక్షించే

"కుంతాః ప్రవిశంతి" "సోయం దేవదత్తః" అనియెడు నీక్రమంబున నుదాహరణ త్రయంబులు. అందు గంగాశబ్దంబే ప్రవాహరూపం బగు తన [1]ముఖ్యార్థంబునకు ఘోషం బనియెడు గొల్లపల్లెకు నాశ్రయత్వంబు ఘటించకుండుటంజేసి అది విడిచి తీరంబున లక్షింపబడును. మఱియు కుంతశబ్దంబు తన ముఖ్యార్థంబు విడువక కుంతధారులైన పురుషుల లక్షింపుచు నుండును. మఱియు సః యను శబ్దంబు భూతకాలదేశవయోవిశిష్టుం డగు దేవదత్తునిం జెప్పును. "అయం" అను శబ్దంబు వర్తమానదేశకాలవయోవిశిష్టుం డగు దేవదత్తునిం జెప్పును. ఈయుభయవిరుద్ధధర్మంబులుగల పదార్థంబులకు ఐక్యము ఘటింపదు గాన, మఱియు నయ్యుభయపదార్థగతవిరుద్ధధర్మాంశంబులు విడిచి అవిరుద్ధధర్మాంశం బగు దేవదత్తుని మాత్రమే స్వీకరించి "ఆతఁడే యీతఁడు, ఈతఁడే యాతఁడు" అని యివ్విధంబున తాదాత్మ్యంబు ఘటించుటే జహదజహల్లక్షణ యనియును, అర్ధలక్షణ యనియును, భాగత్యాగలక్షణ యనియును పర్యాయనామంబులు గలదగుటంజేసి "తత్త్వమసి" యనెడు వాక్యంబందు ఉదాహరణం బై యిదొక్కటే పలుక యోగ్యం బగుచున్నను, తత్ అనేపదము వాచ్యార్థం బైన సర్వజ్ఞత్వాది సద్గుణవిశిష్టుం డై పరోక్షుం డైన శివునిం జెప్పును; త్వం అనుపదంబు వాచ్యార్థం బైన కించిద్జ్ఞత్వాదిగుణవిశిష్టుం డగు నపరోక్షుం డైన చిదాభాసజీవునిం జెప్పును; నీయుభయ[2]విరుద్ధంబు లగు పదార్థంబుల కేకత్వంబు ఘటించదు గావున, మఱియు నయ్యుభయపదార్థగతపరోక్షత్వాపరోక్షత్వాదివిరుద్ధధర్మాంశంబులు విడిచి అవిరుద్ధం బగు చైతన్యమాత్రంబుగల లక్ష్యార్థం బైన బ్రహ్మకూటస్థుల స్వీకరించి అదే యిది ఇదే అది (అని) యివ్విధంబున తాదాత్మ్యంబు ఘటింపుచుండును. మఱియు "అసి"అను పదం బాయుభయలక్ష్యార్థంబులయందలి పరోక్షత్వాపరోక్షత్వాదు లను అవిద్యా[3]కల్పితంబు లని బోధింపుచు సఫలం బగు, నట్లుగాన నయ్యాత్మకు అఖండైకరసబోధమాత్రమే సిద్ధం బనియెడు(నది) వాక్యార్థలక్షణంబు.

మఱియు "తత్త్వమసి" యను మహావాక్యంబందు ప్రత్యగాత్మపరమాత్మలకు ఏకత్వం బనుట యెట్లన్నను— ఘటాద్యుపాధులను నేతివాక్యంబుల [4]తొలఁగించి ఆకాశం బొక్కటే యన్నకైవడి; రామచంద్రుని మనుజత్వంబు తొలఁగించి నీవే విష్ణు వన్నకైవడి; కర్ణుని వ్యాధభావంబు [5]తొలఁగించి నీవే కుంతిపుత్రుం డన్నతెఱంగున; దశ(మ)పురుషుని మరణదుఃఖంబు వాపి

1. ముఖ్యార్థంబును 2. విరుద్ధంబులంగల 3. కల్పితంబని 4. 5. తొలగించి

నీవే దశమపురుషుం డన్నవిధంబున స్వభావసిద్ధం బింతియుకాక, మఱియు నొక పుప్పునకు తాత్పర్యం పుట్టె నను వాక్యంబుపగిది మోక్ష(ం)బం దపేక్ష పుట్టించెడు అర్థవాదం బనియును; ప్రతిమను దేవతాకృతి యన్న వాక్యంబునుంబోలె ఉపాసనాపరం బనియును; మనుజుని దేవేంద్రుం డను వాక్యంబుకైవడి స్తుతిపరం బనియును; మనుష్యుని రాజరాజన్న వాక్యంబుపోలిక ఔపచారికం బనియును; "అగ్నిర్మాణవకః" యనువాక్యంబు తెఱంగున గుణసాదృశ్యం బనియును; "ఇది గోవు దేహం" బను వాక్యంబురీతి జాతివ్యక్తిపరం బనియును; "క్షీరదధులకు భేదం"బను వాక్యంబుకైవడి వికారపరం బనియును; వారికణంబులకు నుదకం బను వాక్యంబు తెఱంగున [1]అంశాంశికం బనియును; బింబప్రతిబింబంబులకు [2]పొంకంబను వాక్యంబునుంబోలె బింబప్రతిబింబవాదపరం బనియును బహువిధంబుల భేదపరంబుగా వికల్పించి పల్కెడు శ్రుతివిరోధం బగును.

మఱియు సకలప్రపంచంబునకు మిథ్యాత్వంబు పల్కెడు వేదాంతపక్షమందు శ్రుతివిచారంబువలన సత్యం బగు ముక్తి ఘటించుట యెట్లనిన— భ్రాంతి యగు స్వప్నవనితాసంభోగాదులవలనను సత్యం బగు వీర్యపతనాదికంబును, కల్పిత [3]శిలాభైరవాదిదేవతాభజనంబువలన సత్యం బగు సంపదాదిసిద్ధులును, యథార్థంబుగని దర్పణప్రతిబింబాదులను సత్యం బగు ముఖలావణ్యాదులు దృష్టం బగునట్లు ప్రసవాత్మశ్రుతివిచారంబువలన పరమార్థం బగు ముక్తి సిద్ధంబు.

మోక్షాంగాదుల వివేకము

మఱియు అజ్ఞాన, సంశయ, విపరీతంబులు ముక్తికి విఘ్నత్రయంబులు. అందు నేను బ్రహ్మంబు గాదనుట యజ్ఞానం బనంబడు. నేను బ్రహ్మం బౌ(దు)నో కానో యనుట సంశయం బనంబడు. శ్రుతియుక్తులచే నేను బ్రహ్మ మైతే యీకల్గిన జీవభావ మే మగును అనుటయే విపరీత మనంబడును. మఱియు శ్రవణ, మనన, [4]నిదిధ్యాస లనునవి క్రమంబున నయ్యజ్ఞానాదులకు విరోధిత్రయంబు. అందు శ్రుతివిచారంబువలన సుతకాములయ దు ధృఢబుద్ధి యున్నయట్లు ప్రత్యగాత్మ బ్రహ్మల కైక్యంబును, ఉపనిషద్వ్యాఖ్యతాత్పర్యంబున నవధరింపుటయే శ్రవణ మనంబడు. ఆశ్రుతార్థంబుల యుక్తిచే చింతనసేయ మననం బన బడు. ఆశ్రవణ మననంబుల నిశ్చితంబు లగు నర్థంబుల చిత్తంబు నిశ్చల మైయుండుట [5]నిదిధ్యాసం బనంబడును.

1. అశాంసికంబనియును 2. పోక్యంబను 3. శిలాద్బేరవాది 4. 5. నిదిధ్యాస

మఱియు శ్రవణాదులయం దుత్పన్నం బగు జ్ఞానంబునలన నాత్మసాక్షాత్కార మగుటంజేసి శ్రవణంబే ముఖ్య మనంబడి యంగి యనంబడు. మనన నిదిధ్యాసనంబు లందుకు సహకారు లనేపట్టున ముఖ్యంబులు గావు గావున [1]నంగంబు లగు నెట్లనిన— అర్థప్రకాశ(క)ం బగు [2]దీప బు చంచలావస్థయందు కార్యసమర్థంబు [3]గాదు గావున, మఱియు వాయుసంచారంబునకు మఱుంగు గట్టిన తెఱయుంబోలె మననం బను యరవత్తి నెగయంజేసి ప్రజ్వలింపఁజేసెడి దీపముంబోలె నిదిధ్యాసంబు. మఱియు ఉపక్రమ, ఉపసంహార, అభ్యాస, అపూర్వ, ఫల, అర్థవాద, ఉపపత్తు లనునవి శ్రవణంబునకు షడ్విధలింగతాత్పర్యంబులు. అందు సృష్టికన్న మొదట జగత్తు సద్రూపబ్రహ్మమే ఆయెనని వెండియు నాబ్రహ్మంబునకు స్వగతాదిభేదత్రయంబుల నివారింపుచు నఖండైకరసం బని చెప్పుటయే యుపక్రమం బనంబడు. మఱియు నామరూపాత్మకజగత్తుకు ఆబ్రహ్మమందు లయంబు జేసి ప్రత్యగాత్మకు నాబ్రహ్మంబుతోఁగూడ నేకత్వంబు బోధింపుచు బ్రహ్మంబద్వితీయం బని పల్కుట యుపసంహార మనంబడు. ఈయుపక్రమోపసంహారంబులు రెండునుం గూడి యొక్క లింగంబు. వెండియు ప్రత్యగాత్మనే బ్రహ్మంబని మగుడ మగుడ పలుకుటయే అభ్యాసం బనంబడు. వెండియు ప్రత్యగాత్మకు ప్రత్యక్షాదిప్రమాణాతీతత్వము బలుకుటయే యపూర్వం బనంబడు. వెండియు నాత్మ నొక్కని నెఱుంగుటవలన సర్వంబును నెఱుంగబడు నని పలుకుటయే ఫలం బనంబడు. వెండియు ప్రత్యగాత్మరూపనిర్వికారబ్రహ్మంబునకు "స్థితస్య గతిశ్చింతనీయం" బనియెడు న్యాయంబు గలుగు గావున జగత్తుయొక్క సృష్ట్యాద్యనుప్రవేశాంతం బగు పంచకృత్యకర్తృత్వంబునుం బలుకుటయే భూతార్థవాద మనంబడు. వెండియు ఘటంబునకు మృత్తికయు, తంతువులకు ఊర్ణనాభియును నిమిత్తం బగునట్లు బ్రహ్మంబే జగత్కారణం బని పల్కుటయే [4]దృష్టాంత మనంబడును.

మఱియు యుక్తి, తర్క, అనుమానంబులు మననసహకారులు, అందు ఆత్మ లనేకంబు లై వ్యాపకు లనియెడు సాంఖ్యాదిమతంబులందు నాసమస్తాత్మలకున్న ప్రత్యేకశరీరంబులందు సంబంధంబు గల్గుటంజేసి యీతనికే యీశరీరంబు

1. నంగంబులకు 2. దీపపంచలావస్థ 3. లేదుగావున 4. "ఉపపత్తియనంబడు" అనియుండనోపు

భోగసాధనం బన్యులకుం గాదని భోగస్థితినిఁ [1]జెప్పెడిదే ఘటింపదు. మఱియు నంతటను వ్యాపకానికి సుకృతాదికంబులవలన గలుగుటంజేసి యీశరీరం బితనికేగాని యన్యులకుం గాదన్న, నాసుకృతాదికంబులును సమస్తంబగు [2]వారలకును లేదా అన్నను, మఱియు. నితని పూర్వదేహాభిమానంబువలన నేయంబడిన సుకృతాదిక మీతని(ది) యన్నను నా(య)భిమానంబును పూర్వ దేహంబులయందుల నున్న అనేకాత్ములకున్ను లేదా యేమి? మఱి యివ్విధం బున స్వాసాంకర్యం బగు అనవస్థదూషణంబును నివారింప నశక్యం బగు: నెట్లనిన– సర్వాత్మలకు లనాదులు గాబట్టి వెండియు నేకాత్మపక్షమందు భోగవ్యవస్థ కానేర దని నానాత్మపక్షము నాశ్రయించిన నిట్లు భోగస్థితి ఘటింప దయ్యె. మఱియు నీయుభయమతంబులందు సమానం బనిన నేకాత్మపక్షమందు బింబ ప్రతిబింబన్యాయంబున నుపాధిగల అంతఃకరణకంపకాలుష్యాదినానాత్వదశవలన విచిత్రభోగస్థితి సులభం బనుట యుక్తిసమ్మతంబు.

మఱియు [3]తర్కానుమానంబుల లక్షణంబు లెట్లనిన– హర్షమిశ్రాచార్యా దులవలన ఖండనాదులయందు ప్రసిద్ధమగుటంజేసి యిది సుఖానుభవ[4]ప్రకరణం బగును గావునను [5]గ్రంథబాహుళ్యం బగునను భీతివలనను ప్రతిపాదించినది గాదు.

మఱియు మంత్రయోగ, స్పర్శయోగ, భావయోగ, అభావయోగ, మహాయోగంబు లనియెడు నిదిధ్యాసనరూపయోగపంచకంబులు. అందు ప్రణవాది మంత్రానుసంధానాదులను బరమాత్మునందు మనోలయంబగుట మంత్రయోగం బనంబడు. మఱియు నామంత్రయోగసహితం బై మనఃపవనంబు లొక్కటి యై కూడి మూలాధారంబున నుండి సుషుమ్నానాడిమార్గంబు చొచ్చి నడచి శిరోమధ్య గతపరమాత్మప్రకాశంబునందు మనోలయం బగుటయే స్పర్శనయోగం బనంబడు. వెండియు మొదట స్వర్గంబు మూర్ధ్ని, దిక్కు [6]శ్రోత్రంబు, చంద్రార్కులు నేత్రం బులు, అగ్ని ముఖంబు, అంతరిక్షంబు నాభి, భూమి పాదంబుగా గల యీశ్వరుని విరాడ్రూపంబు దలంచియైనను గాకున్నను పరిమితభుజాస్త్రాభరణాదిసహితుం డగు

1. జెప్పెడుదే 2. వార్తలకును 3. కర్తానుమానంబుల 4. ప్రకరణంబుననుం 5. గ్రంథబాహుళ్యంబును 6. శ్రోతంబు

నీశ్వరుని దివ్యమూర్తిని పరిభావించియైనను, వెండియు వారల యవయంబులు విడిచిన అవయవి మాత్రం బగు సద్రూపబ్రహ్మమందు మనోలయం బగుట భావయోగం బనంబడు. మఱియు కార్యగోచరంబు గాక ప్రమాణాతీతం బగు నిరుపాధికబ్రహ్మమందు మనోలయం బగుట అభావయోగం బనంబడు, వెండియు జగదుదయ లయ బులయందును "నెఱుంగను యెఱుంగుదును" అనియెడి యందులను తనకు యేవానియు లేమి నేకప్రకారం బగు ప్రత్యగాత్మరూపబ్రహ్మమందు మనోలయం బగుట మహాయోగం బనంబడును.

మఱియు భూతప్రతిబంధక, వర్తమానప్రతిబంధక, ఆగామిప్రతిబంధకంబులు ఆత్మసాక్షాత్కారంబునకు విరోధిత్రయంబులు. అందు మోక్షాపేక్షవలన సర్వసంగ పరిత్యాగంబు సేసి గురువులం జేరి శ్రవణాదికంబుల సేయునప్పుడు మొదలు [1]గృహాస్థాశ్రమంబున స్వీకరించి[2]యుండిన వనితాదివస్తువుల రూప[3]యౌవనశృంగారాది సద్గుణంబుల అనుభవరుచులు సంస్కారబలంబున వచ్చి వచ్చి మనస్సున నిలిచి యడుగడుగు(న)కు చింత బుట్టింపుచు నాత్మసాక్షాత్కారంబు కానీయకుండుట భూతప్రతిబంధకం బనంబడు. వెండియు జడబుద్ధి, జనసంగరతి, విషయాసక్తి, కుతర్క, [4]అభిమానంబులు చంచలత్వాదులు గలుగుటంచేసి తత్వవిచారంబుసేయుచో నాత్మసాక్షాత్కారంబు గానీయకుండుట వర్తమానప్రతిబంధకం బనంబడు. వెండియు మునుపే కొన్ని జన్మాంతరంబుల నింతేగాక తీర దారబ్ధవిశేషం బను బ్రహ్మాదిలోక వాంఛ లనియెడు దోషద్వయయుక్తం బగుచుండి వేదార్థంబు లెఱుంగుచో నాత్మసాక్షాత్కారంబు గానీయకుండుట భావిప్రతిబంధకం బనంబడును.

జ్ఞానవైరాగ్యోపరతుల వివేకము

మఱియు నా(ప్రతి)బంధకత్రయంబుల జయించుటంజేసి జ్ఞాన, వైరాగ్య, ఉపరతు లనియెడు ముఖ్యసాధనంబుల విడువక అభ్యాసంబు జేసి, యందు కారణ స్వరూప కార్యంబు లనియెడు మూఁడుమూఁడులక్షణంబుల గ్రమంబున వేరువేరుగా బలికెడిది యెట్లన్నను - జ్ఞానంబునకు శ్రవణాదికంబు కారణం బగు. ఆత్మానాహంకారంబుల అధ్యాసైక్యంబుల వేరుసేయుట స్వరూపం బనంబడు. వెండియు

1. గృహావస్థాశ్రమంబున. 2. యున్న, 3. యప్పన శృంగారాది. 4. అభిమానంబులను.

అహంకారగతసంసారసాక్షికత్వంబు కార్య మనంబడును. మఱియు వైరాగ్యంబునకు వనితాదిదోషవిషయంబుల అనిత్యత్వాది దోషదర్శనంబు కారణం బగు. మీఁదనే ప్రకారంబున నైన అహంకారంబును విడుచుటయే స్వరూపం బగు. మఱియు నా విషయంబులకు చొరకుండుటయే కార్యంబు. మఱియు నుపరతికి యమనియమాద్యష్టాంగయోగంబులు కారణం బగు. చిత్తం బంతరంగంబున నేకాగ్రత యగుట స్వరూపం బగు. మఱియు బాహ్యకర్మంబులకు చొరకయుండుట కార్యంబు. మఱి యందు దేహాత్మభావం బెవడు నెట్లునట్ల ఆబ్రహ్మంబే తా నని యెడు దృఢబుద్ధియే జ్ఞానంబునకు అవధి. బ్రహ్మలోకాదితృణీకారంబు వైరాగ్యంబున కవధి. సుషుప్తి నింబోలె సకలకార్యవిస్మరణంబు ఉపరతి కవ(ధి)యై యుండు. వెండియు నందులలోపల జ్ఞాన, వైరాగ్య, ఉపరతు లనియెడు మూఁడును సిద్ధించిన యాతనికి మహాతపఃఫలం బనంబడు. మఱియు వైరాగ్యోపరతులు రెండును సంపూర్ణం బై యుండియు జ్ఞానం బొక్కటి లేకున్న యతనికి సంభవించదు. మహాతపఃఫలం బగు సుఖస్థానం బైన ఊర్ధ్వలోకప్రాప్తి యగు. వెండియు నీజ్ఞానం బొక్కటి గలిగి వైరాగ్యోపరతులు లేనియాతనికి వృక్షంబుకొన విఱిగిన నందున్న మనుజునికి పతనేచ్ఛ లేకుండిన పడుట నిశ్చయం బైనట్లు దేహావసానంబున మోక్షం బగును. ప్రారబ్ధజనితదుఃఖానుభవంబు గద్దనుట సిద్ధంబు.

మఱియు సుఖేచ్ఛ, విచారణ, తనుమానస, సంసక్తి, సత్త్వాపత్తి, పదార్థభావన, తుర్యగాము అనియెడి సప్తజ్ఞానభూమికలు. అందు నేను మూఢుండనై యుండ కారణం బేమి? శ్రుతిగురువులవలన తెలియవలయు ననునది సుఖేచ్ఛ యనంబడు. ఆమీఁద గురుశాస్త్రంబులవలన జనియించిన కించిద్వైరాగ్యంబుచే సదాచారప్రవృత్తి విచారణ యనంబడు. ఆమీఁదను సుఖేచ్ఛవిచారణలవల్ల విషయాసక్తి చెడుట తనుమానస యనంబడు. మఱియు నాభూమికాభ్యాసత్రయంబువలన జాగ్ర(త్)ప్రపంచం బెల్లను స్వప్నం బనుచు కను నాత్మకు సన్మాత్రానుసంధానంబు సత్త్వాపత్తి యనంబడు. మఱియు సకలప్రపంచంబు తోఁచుచెడి సుషుప్త్యాత్ముం డగు నయ్యాత్మ చిన్మాత్రావశేషిత్వంబు సంసక్తి యనంబడు. మఱియుసర్వ(వా)సనా విలయంబువలన గాఢనిద్రితుం డగు ఆనందాత్మలీనత్వంబు పదార్థభావన యనంబడు. వెండియు కద్దనక లేదనక [1]అహంకృతి నిరహంకృతి దొర్లక కేవలజ్ఞప్తిరూపం బగు

1. అహంప్రతి

అద్వైతపదమందు లోపలయును వెలుపలయును శూన్యంబై యుండుటయే తుర్యగామి యనంబడును.

షట్సమాధులు - జ్ఞానఫలవిశేషము

మఱియు నాయుపరతికి అనుసారు లగు దృశ్యానువిద్ధ, శబ్దానువిద్ధ, నిర్వికల్పంబు లను బాహ్యా(భ్య)ంతరభేదంబులచే షట్సమాధు లనంబడు. అందు ఘటాదివిషయజాతులయందైనా నేయొకటి యైనను కూర్చతగిన నామరూపంబు లనియెడు మాయాంశంబును రెండును నేర్పరచి వెండియు నందులో గల అస్తి భాతి ప్రియంబు లనియెడు సచ్చిదానందబ్రహ్మాంశత్రయంబులను అనుసంధానంబు సేయుట బాహ్యం బగు దృశ్యానువిద్ధ మను సవికల్పకసమాధి. మఱియు నఖండ సచ్చిదానందాద్వితీయస్వరూపం బైనదే బ్రహ్మం బని ధ్యానించుట శబ్దానువిద్ధ యనంబడు. మఱియు ఆసమాధిద్వయంబునలన బ్రహ్మానందాస్వాదనమందున మనోమగ్నం బైన బాహ్యం బగు నిర్వికల్పసమాధి యనంబడు. మఱియు మనోగతకామసంకల్పాదులే దృశ్యంబులు, తా నందుకు సాక్షి యను అనుసంధానంబు అభ్యంతరదృశ్యానువిద్ధసవికల్పకసమాధి. మఱియు అసంగసచ్చిదానందస్వప్రకాశాద్వయస్వరూపంబు నేనే యను చింతన అభ్యంతరశబ్దానువిద్ధ సవికల్పకసమాధి. మఱియు నాస్వానుభూతిరసావేశంబున నాదృశ్యశబ్దంబులు నాశమై [1]నిర్వాతస్థితదీపంబునుంబోలి యుండుట అభ్యంతరనిర్వికల్పసమాధి. ఈయారు సమాధులచే కాలంబు గడిపెడు యోగీశ్వరునకు మనం బెందు సంచరించు(నో) యందుల నెల్ల సమాధి యై యుండును.

మఱియు దుఃఖాభావ, సర్వకామావాప్తి, కృతకృత్యత్వ, ప్రాప్తప్రాప్యత్వంబు లనెడి జ్ఞానఫలచతుర్విధంబులు. అందు దుఃఖాభావం బనియెడి దిహాపరలోకభేదంబులచే ప్రవర్తకంబై యుండును. అందు స్థూలశరీరంబునందు కురూపత్వదుర్గంధత్వరోగాదులవలనను సూక్ష్మతనువున దోచు కామక్రోధాది ఆధులును, కారణశరీరంబున నాధివ్యాధులే బీజభూతంబు లగు సంసారంబు లనియెడు త్రివిధసంతానంబులు యిహలోకదుఃఖంబు లగును. అందు మిథ్యాత్మక మాయాకార్యం బగు శరీరాదుల వేరుసేసి నిలిచిన యద్వితీయుం డగు ప్రత్యగాత్మ

1. నివాత

జ్ఞానంబుమీఁద ఫలమార్థం బగు భోగ్యభోక్తలు లేకుండుటంజేసి జ్ఞానికిఁ దుఃఖత్రయసంబంధంబులు లేకుండుటయే ఇహలోకదుఃఖాభావం బనంబడు. మఱియు పుణ్యం బెప్పుడు లభించునో, పాపం బెప్పుడు నివృత్తి యగునో యనియెడు నీయుభయచింతయే పరలోకదుఃఖం బనంబడు. సమ్యక్జ్ఞానానంతరంబున కమలపత్రోదకంబునుంబోలె జ్ఞానికిఁ గర్మద్వయలేపంబు లేకుండుటంజేసియును, కాష్ఠంబున వహ్నియుండు నావహ్నియందు కాష్ఠంబులు లేనిచందంబున కర్మద్వయవ్యవహారంబునందు వివేకియుండు; నుండినను వానియందు నావ్యవహారంబులు లేకుండుటంజేసియును, దవానలంబు చుట్టుకొనియున్న నగంబునం జ్యోతియు మృగపక్షులుంబోలె జ్ఞానాగ్నిమయుని సుకృతాదులు సోఁకమియుంజేసి యందువలన నాయుభయ[1]చింతలు తోఁచకుండుటయే పరలోకదుఃఖాభావ మనంబడును

మఱియు [2]సర్వైశ్వర్యసంపన్నం బగు సార్వభౌమాదిహిరణ్యగర్భాంతం బగు నుత్తరోత్తరంబుగ నెన్నదగిన శతగుణోత్తరానందంబు లెల్లను తృణీకరించి నిస్పృహుం డగు వివేకికిం గలుగుటం జేసియును, వెండియు నయ్యానందంబు లెల్లను జ్ఞానివలన తెలియదగిన బ్రహ్మాంశంబు లగుటవలనను, నాతనికి అఖండానందసిద్ధి గలుగుటంజేసి యదియే సర్వకామావాప్తి యనంబడును. మఱియు నావివేకికి తత్త్వజ్ఞానంబునకు మునుపు ఇహలోకసంబంధం బగు ఇష్టప్రాప్తి, అరిష్టనివృత్తికొఱకు సేయు కృషి వాణిజ్యాదికంబులును, స్వర్గాది సిద్ధికొఱకు యాగోపాసనాదులును; మోక్షసాధకజ్ఞానసిద్ధికొఱకు జేయు శ్రవణాదికంబులును అనంబడు నీత్రివిధంబులు కర్తవ్యంబు లగు. ఇప్పు డీతత్త్వజ్ఞానానంతరమున నెట్లనిన-సంసారఫలభోగేచ్ఛ లేకుండుటంజేసి కృషి మొదలైన వ్యాపారంబులు లేవు. గవాక్షగతసూర్యకిరణంబుల దోఁచు పరమాణువుల [3]సందోహంబులు బయట మహాప్రకాశంబునందు తోఁచనివిధంబున నల్పజ్ఞానవిషయం బగు కర్మంబు లెల్ల సమ్యక్జ్ఞానమధ్యంబున తోఁచనియందువలన ననుష్ఠింపుట లేమింజేసి యాగాది వాంఛ లుండదు. మఱియు బ్రహ్మానందసాక్షాత్కార మగుటంజేసి శ్రవణాదికంబు లెల్ల [4]కృతప్రాయంబు లగుటయే కృతకృత్యత్వ మనంబడును. మఱియును దనకు విశిష్టపుణ్యపరిపాక, ముముక్షుత్వ, గురూపాస్తి, శాస్త్రశ్రవణ, ఆత్మానాత్మవివేక,

1. చిత్తంబులు 2. సర్వైశ్వర్యసంపన్నుండగు 3. సందారంబులు 4. కృతప్రాయంబగుటయే

అజ్ఞాననివృత్తి, ఆత్మసాక్షాత్కార, సంసారదుఃఖనివృత్తి, నిజానందసిద్ధులు గలుగుట ప్రాప్తప్రాప్యత్వ మనంబడును.

జీవన్ముక్తి - విదేహకైవల్యవివేకము

మఱియు జీవన్ముక్తి విదేహకైవల్యం బన మోక్షద్వయంబులు. అందు వివేకికి అహమాత్మలకు అన్యోన్యసంబంధలక్షణహృదయగ్రంథిశిథిలత గలుగుటంజేసి పరశరీరంబు లట్లు స్వశరీరంబునందు దృఢాభిమానంబు లేమి, అనుభవసామ్యం బగుట యెట్లనిన— ప్రారబ్ధసాక్షాత్కారంబు సుషుప్తబాలాదులంబో(లె) మందానుసంధానం బగు, నందువలన దేహాదినిరభిమానతయును, [1]ఘటోత్పత్తి వెనుక కులాలచక్రభ్రమణంబునుంబోలె తత్ప్రారబ్ధవాసనావశంబున బ్రతుకుచుండుటయే జీవన్ముక్తి యనంబడును. మఱియు బ్రహ్మజ్ఞానోదయానంతరంబున సూర్యోదయంబువలన నంధకారంబు చెడుచందంబున అజ్ఞానంబున గూడి తత్కార్యం బగు శరీరాదికంబులు చెడి విదేహకైవల్యం బగు గాన నది మథ్య మందు(రు). జీవన్ముక్తికల్పన యెట్లనిన— వివేకంబువలన రజ్జువందలి సర్పభ్రాంతి చెడుచో తత్కార్యం బగు భయకంపాదు లున్నచందంబున జ్ఞానంబువలన నజ్ఞానంబు చెడుచో తత్కార్యం బగు శరీరాదులకు స్థితి గలుగుటయును, బ్రహ్మవిద్యోత్పత్తి సమకాలంబున [2]నిశ్శేషంబై అజ్ఞానంబునగూడి దేహపాతం బై బ్రహ్మవిద్యాసంప్రదాయవిచ్ఛిత్తి యగుటయును; వెండియు నది యెట్లనిన— పరమశివునివలన బ్రహ్మయు ప్రజాపతివలన మనువును నతనివలన ప్రజ లెఱింగి రనుచు బ్రహ్మవిద్యాసంప్రదాయంబును జెప్పెడు ఛాందోగ్యశ్రుతివిరోధం బగుటం జేసియును, జ్ఞానికి జీవన్ముక్తి సిద్ధించుకొఱకునై ప్రారబ్ధకర్మవాసన అజ్ఞానలేశసద్భావంబుల నంగీకరించుచో దేహస్థితియును శిష్యోపదేశాదికంబులును సిద్ధింపుచుండును. మఱియు నాజీవన్ముక్తునికి సంచితకర్మంబులు జ్ఞానాగ్నిచేత భస్మం బగు ప్రారబ్ధకర్మం బనుభవించి [3]ముగియును, ఆగామికర్మంబు లధికారులంగూడి ఫలియింపుచుండును.

మఱియు జ్ఞానాగ్నిచే దగ్ధం బగు కర్మంబులే ప్రారబ్ధభోగంబు లనిపించుచో ముందు దేహోత్పత్తిసేయుట యెట్లన్నను— వేఁచిన శణకాదిబీజంబులు భోగమాత్రంబుకు యోగ్యంబు(లు)గాని యంకురోత్పత్తికి కారణంబులు గానిచందం

1. ఘటోత్పర. 2. నిఃశేషంబై 3. ముగుసుసు

బున జ్ఞానాగ్నిచే (దగ్ధంబు లగు) కర్మంబులు ప్రారబ్ధభోగంబుచే దీరుటంజేసి జన్మాంతరంబునకు హేతువు(లు) గాదని యెఱుంగదగును.

మఱియు నాప్రారబ్ధకర్మంబు లెట్లనిన— లోకయాత్రల నధికరించిన యస్మదాదినరులకు నొక్కదేహంబునందే భోగ్యం బగు, లోకయాత్రలయం దధికృతు లగు మనువ్యాసాదిమహాపురుషులకు దశసంఖ్యాదేహంబులచే గాని తీరదు; ఇట్లుండ జ్ఞానంబునకు తిరోధానంబు లేకుండుటం జేసి, బాల్యకౌమారాది భేదంబులు గలుగుటవలన నరున కొక్కదేహంబునందే నివృత్తి యగు నని తెలియం దగును. మఱియు సకలవిషయంబులకు మిథ్యాత్వంబు సాధింపుచుండెడు జ్ఞానంబునకును విషయంబులకు సత్యత్వంబు సంపాదింపుచుండెడు ప్రారబ్ధభోగంబునకు అన్యోన్యవిరోధంబు గలుగుటంజేసి జ్ఞానికి యెట్లు భోగసిద్ధి యగు ననిన— మిథ్యాత్మకస్వప్నేంద్రజాలంబులయందు గ్రమంబున వనితాదిస్వర్గాదిదర్శనంబుల వలన మైథునాదినిజభోగంబులు గలుగుచందంబున వ్యావహారికప్రారబ్ధభోగంబునకు విషయంబులకును సత్యత్వదర్శనంబు గలిగినంగాని కాదనియెడు నియమంబు లేకుండుటంజేసి ప్రారబ్ధభోగంబునకును జ్ఞానంబునకును అన్యోన్యవిరోధంబు లేదు. అట్లుగావున జ్ఞానికి ప్రారబ్ధభోగంబు గలుగుట విదితంబు.

మఱియు నిందు భ్రాంతి చెడిన తక్షణంబ శుక్తియందలి రజతస్వరూపంబునకు హాని యగుచందంబున జ్ఞానంబువలన నజ్ఞానంబు చెడిన యాక్షణంబే జగత్ప్రపంచంబు తోఁపు లేదు గావున వివేకికి ప్రారబ్ధభోగం బట్టునను శుక్తికారజతం బని యెడిది నిరుపాధికభ్రమ గల్గు, నందు తెలిసినప్పుడే రజతస్వరూపంబునకు హాని యగును; ఈసోపాధికభ్రమ యట్లు గాదనుటకు నెట్లనిన— తెలివగు జలతటాకతీరంబున నున్న మనుష్యుఁడు తా నాజలంబులయందు అధోముఖుండై తోఁచుట మిథ్య యని తీరమం దున్న తనయందు బుద్ధినిష్ఠుండై యున్నను, ఆయధోముఖరూపంబు తోఁపుచున్నకైవడి నహంకారసంబంధం బగు జీవభావాపేక్షంబు మిథ్య యగు. ప్రత్యగాత్మయే తా నని యెఱింగినను జీవత్వాదిప్రపంచం బుండుటంజేసి జీవన్ముక్తునకు ప్రారబ్ధభోగవ్యవహారం బంగీకృతంబు.

మఱియు నాజీవన్ముక్తునకు మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష లనియెడు సద్గుణచతుష్టయంబులు గలవు. అందు సత్పురుషులతోడి స్నేహంబు మైత్రి

యనంబడు. దుఃఖితాత్ములయందలి విచారంబు కరుణ యనంబడు. పుణ్యాత్ముల జూచి సంతోషించుటయు ముదిత యనంబడు. పాపాత్ములయందు రాగద్వేషంబులు లేకుండుటయే ఉపేక్ష యనంబడును.

మఱియు నాజీవన్ముక్తికి జ్ఞానరక్ష, తపస్సు, విసంవాదాభావ, దుఃఖసంక్షయ, సుఖావిర్భావంబు లనియెడు పంచప్రయోజనంబులు గలవు. అందు వాసనాక్షయ మనోనాశంబులవలన బుద్ధి నిర్మలం బై యుండుటయే జ్ఞానరక్ష యనంబడు. వెండియు నానిర్మలం బగు బుద్ధియేకాగ్రతయే తపస్సనంబడు. వెండియు నాతపోనిష్ఠుం డగు [1]జీవన్ముక్తుని నాబాలపండితు లందరును యితండు మహాత్ముం డని స్తుతినమస్కారాదులచే బహుమన్నన సేయుటయే విసంవాదాభావం బనంబడు. వెండియు [2]నస్మితాద్యాదిక్లేశంబులు లేకుండుటయే దుఃఖసంక్షయం బనంబడు. మఱియు నాసాధకంబులవలన నేప్రతిబంధము లేకుండుట సుఖావిర్భావం బనంబడును.

మఱియు అక్రోధ, వైరాగ్య, జితేంద్రియత్వ, క్షమ, దమ, సర్వజనప్రియత్వ, అలోభ, దాతృత్వ, అభయ, నిర్మదంబు లనియెడు నవియు జ్ఞానంబులకు దశచిహ్నంబులు. మఱియు నాజీవన్ముక్తునివలన శిష్య, భక్త, [3]ఉదాసీన, [4]పాపు లనందగిన చతుర్విధజనానుగ్రహంబు దొరకొను నది యెట్లనిన— తత్త్వోపదేశంబుసేసిన జీవన్ముక్తునియందు శిష్యునకు విశ్వాసంబువలన ముక్తియును, మఱియు ననురాగంబుచే నతని సంరక్షించి యారాధించు భక్తునికి సుకృతాతిశయంబును, వెండియు నాపచ్చరిత్రుని గన్న యుదాసీనునకు పుణ్యాకృత్యాభిరతియును, వెండియు నమ్మహాత్ముని దర్శనస్పర్శనంబు(ల)వలన పాపులకు పాపకర్మక్షయంబును గల్గియుండు.

మఱియు నిందు కర్తృత్వాదికర్మంబులు లేని జీవన్ముక్తునివలన వేదాంతవాక్యశక్తితాత్పర్య అనుకూలతర్క దృష్టాంతులచే యత్నపురస్సరం బగు బ్రహ్మోపదేశాదు లెట్టునుం బుట్టించు నది యెట్లనిన— అతిరోహితబ్రహ్మస్వరూపం బగు నెడ రాగద్వేషాదులు లేని యీశ్వరునికి అనుగ్రాహ్యజనుల సుకృతదుష్కృతవశంబున ననుగ్రహనిగ్రహచేష్ట దొరకొనినచందంబున సాధకుల సుకృతాదిప్రభావంబున జ్ఞాని కుపదేశాదికంబు లగు ననుట సిద్ధంబు. మఱియు నిందు జీవన్ముక్తు లేప్రకారం

1. జీవన్ముక్తిని 2. నస్మితాది 3. ఉపదాసీన 4. పాపునసందగిన

బున చెప్పదగిన [1]సల్లక్షణంబుల నుండక బహుప్రకారంబుల నుండుట యెట్లనిన — తీవ్రం బనియును, మధ్యం బనియును, మందం బనియును, సుప్తం బనియును నాల్గు విధంబు లై యుండును. అందు సమ్యక్ జ్ఞాని యై యుండినను భోగంబులయందుననే తత్పరుం డై యజ్ఞానియుంబోలె ఆత్మప్రీతిమాత్రం బై యుండుటయు తీవ్రసంస్కారం బనంబడు. భోగ్యంబులకు ముఖ్యత్వం బైనను తా నాత్మతత్పరుం డై బాలకునింబోలె వినోదింపుచుండుటయే మధ్యసంస్కారం బనంబడు. సకలభోగంబులు నుడిగి పరమాత్మయందే తత్పరుం డై సురతసుఖమిథునంబులంబోలె నిజానందంబున నుండుట మందసంస్కారం బనంబడును. సర్వవ్యాపారంబులు చెడి నిరుపాధికాత్మయందు(న)నే తత్పరుం డై పరముక్తునింబోలె పరమసుఖ ముండుటయే సుప్తసంస్కారమనంబడును. మఱియు నీప్రకారంబున చతుర్విధంబు లగు ప్రారబ్ధకర్మసంస్కారవశంబున జీవన్ముక్తులు నానావర్తనంబున నుండినను ఋజుకుటిలగతులు గల నదులకు సముద్రసంబంధంబునుంబోలె కడపట బ్రహ్మస్వరూపం బై యుండిన ముక్తిసుఖం బొక్కప్రకారం బై యుండును.

మఱియు, నిచ్ఛాప్రారబ్ధ, అనిచ్ఛాప్రారబ్ధ, పరేచ్ఛాప్రారబ్ధంబు లన త్రివిధంబులు దేవతలచే నైన నివారింప నశక్యంబు(లు). అందు అపథ్యసేవనాదికములు తనకు వచ్చిన నెఱింగియును విడువజాలక సేయించుట యిచ్ఛాప్రారబ్ధం బనంబడు. సేయనోప ననినను హింసాదికంబులు రాజాజ్ఞయుంబోలె బలాత్కారంబున సేయించుట అనిచ్ఛాప్రారబ్ధం బనంబడు. తనకు నిచ్ఛానిచ్ఛలు లేకుండినను పరదాక్షిణ్యంబున సుఖదుఃఖంబు లనుభవింపసేయుటయు పరేచ్ఛాప్రారబ్ధం బనంబడు. ఇవ్విధంబున త్రివిధప్రారబ్ధానుసారంబున జీవన్ముక్తులకు విచిత్రచరిత్రంబులు గల వనుట సిద్ధంబు. మఱియు నియ్యర్థంబున సనక, జనక, భరత, యాజ్ఞవల్క్య, శుక, వామదేవ, ప్రహ్లాద, గౌతమ, వసిష్ఠ, విశ్వామిత్ర, దూర్వాస, నారదాదుల వర్తనాభేదంబులే నిదర్శనంబులు. మఱియు నిందు జ్ఞానులకు ప్రారబ్ధభోగంబు లంగీకరించుటం జేసి అజ్ఞానికిన్ని జ్ఞానికిన్ని యేమిట భేదంబు లనిన— వ్రాత్యశ్రోత్రియులకు వేదాధ్యయనపరిత్యాగవేదాధ్యయనసంయుక్తులచే భేదం బింతియకాని ఆహారనిద్రాభయమైథునంబుల భేదంబు లేనియట్లు జ్ఞానుల

1. సలక్షణంబుల

యనంబడు. దుఃఖితాత్ములయందలి విచారంబు కరుణ యనంబడు. పుణ్యాత్ముల జూచి సంతోషించుటయు ముదిత యనంబడు. పాపాత్ములయందు రాగద్వేషం బులు లేకుండుటయే ఉపేక్ష యనంబడును.

మఱియు నాజీవన్ముక్తికి జ్ఞానరక్ష, తపస్సు, విసంవాదాభావ, దుఃఖసంక్షయ, సుఖావిర్భావంబు లనియెడు పంచప్రయోజనంబులు గలవు. అందు వాసనాక్షయ మనోనాశంబులవలన బుద్ధి నిర్మలం బై యుండుటయే జ్ఞానరక్ష యనంబడు. వెండియు నానిర్మలం బగు బుద్ధియేకాగ్రతయే తప స్సనంబడు. వెండియు నాతపో నిష్ఠుం డగు [1]జీవన్ముక్తుని నాబాలపండితు లందరును యితఁడు మహాత్ముం డని స్తుతినమస్కారాదులచే బహుమన్నన సేయుటయే విసంవాదాభావం బనంబడు. వెండియు [2]నస్మిత్యాదిక్లేశంబులు లేకుండుటయే దుఃఖసంక్షయం బనంబడు. మఱియు నాసాధకంబులవలన నేప్రతిబంధను లేకుండుట సుఖావిర్భావం బనంబడును.

మఱియు అక్రోధ, వైరాగ్య, జితేంద్రియత్వ, క్షమ, దమ, సర్వజన ప్రియత్వ. అలోభ, దాతృత్వ, అభయ, నిర్మదంబు లనియెడు నవియు జ్ఞానంబు లకు దశచిహ్నంబులు. మఱియు నాజీవన్ముక్తునివలన శిష్య, భక్త, [3]ఉదాసీన, [4]పాపు లనందగిన చతుర్విధజనానుగ్రహంబు దొరకొను నది యెట్లనిన— తత్త్వోపదేశంబుసేసిన జీవన్ముక్తునియందు శిష్యునకు విశ్వాసంబువలన ముక్తి యును, మఱియు ననురాగంబుచే నతని సంరక్షించి యారాధించు భక్తునికి సుకృ తాతిశయంబును, వెండియు నాపచ్చరిత్రుని గన్న యుదాసీనునకు పుణ్యాకృత్యాభి రతియును, వెండియు నప్పుణ్యుని దర్శనస్పర్శనంబు(ల)వలన పాపులకు పాపకర్మ క్షయంబును గల్గియుండు.

మఱియు నిందు కర్తృత్వాదికర్మంబులు లేని జీవన్ముక్తునివలన వేదాంత వాక్యశక్తితాత్పర్య అనుకూలతర్క దృష్టాంతులచే యత్నపురస్సరం బగు బ్రహ్మో పదేశాదు లెట్టునుం బుట్టించు నది యెట్లనిన— అతిరోహితబ్రహ్మస్వరూపం బగు నెడ రాగద్వేషాదులు లేని యీశ్వరునికి అనుగ్రాహ్యాజనుల సుకృతదుష్కృతవశంబున ననుగ్రహనిగ్రహచేష్ట దొరకొనినచందంబున సాధకుల సుకృతాదిప్రభావంబున జ్ఞాని కుపదేశాదికంబు లగు ననుట సిద్ధంబు. మఱియు నిందు జీవన్ముక్తు లేప్రకారం

1. జీవన్ముక్తిని 2. నస్మితాది 3. ఉపదాసీన 4. పాపునసందగిన

బున చెప్పదగిన [1]సల్లక్షణంబుల నుండక బహుప్రకారంబుల నుండుట యెట్లనిన — తీవ్రం బనియును, మధ్యం బనియును, మందం బనియును, సుప్తం బనియును నాల్గు విధంబు లై యుండును. అందు సమ్యక్ జ్ఞాని యై యుండినను భోగంబులయందువనే తత్పరుం డై యజ్ఞానియుంబోలె ఆత్మప్రీతిమాత్రం బై యుండుటయు తీవ్రసంస్కారం బనంబడు. భోగ్యంబులకు ముఖ్యత్వం బై నను తా నాత్మతత్పరుం డై బాలకునింబోలె వినోదింపుచుండుటయే మధ్యసంస్కారం బనంబడు. సకలభోగంబులు నుడిగి పరమాత్మయందే తత్పరుం డై సురతసుఖమిథునంబులంబోలె నిజానందంబున నుండుట మందసంస్కారం బనంబడును. సర్వవ్యాపారంబులు చెడి నిరుపాధికాత్మయందు(న)నే తత్పరుం డై పరముక్తునింబోలె పరమసుఖ ముండుటయే సుప్తసంస్కార మనంబడును. మఱియు నీప్రకారంబున చతుర్విధంబు లగు ప్రారబ్ధకర్మసంస్కార వశంబున జీవన్ముక్తులు నానావర్తనంబున నుండినను ఋజుకుటిలగతులు గల నదులకు సముద్రసంబంధంబునుంబోలె కడపట బ్రహ్మస్వరూపం బై యుండిన ముక్తిసుఖం బొక్కప్రకారం బై యుండును.

మఱియు, నిచ్ఛాప్రారబ్ధ, అనిచ్ఛాప్రారబ్ధ, పరేచ్ఛాప్రారబ్ధంబు లన త్రివిధంబులు దేవతలచే నైన నివారింప నశక్యంబు(లు). అందు అపథ్యసేవనాదికములు తనకు వచ్చిన నెఱింగియును విడువజాలక సేయించుట యిచ్ఛాప్రారబ్ధం బనంబడు. సేయనోప ననినను హింసాదికంబులు రాజాజ్ఞయుంబోలె బలాత్కారంబున సేయించుట అనిచ్ఛాప్రారబ్ధం బనంబడు. తనకు నిచ్ఛానిచ్ఛలు లేకుండినను పరదాక్షిణ్యంబున సుఖదుఃఖంబు లనుభవింపసేయుటయు పరేచ్ఛాప్రారబ్ధం బనంబడు. ఇవ్విధంబున త్రివిధప్రారబ్ధానుసారంబున జీవన్ముక్తులకు విచిత్రచరిత్రంబులు గల వనుట సిద్ధంబు. మఱియు నియ్యర్థంబున సనక, జనక, భరత, యాజ్ఞవల్క్య, శుక, వామదేవ, ప్రహ్లాద, గౌతమ, వసిష్ఠ, విశ్వామిత్ర, దూర్వాస, నారదాదుల వర్తనాభేదంబులే నిదర్శనంబులు. మఱియు నిందు జ్ఞానులకు ప్రారబ్ధభోగంబు లంగీకరించుటంజేసి అజ్ఞానికిన్ని జ్ఞానికిన్ని యేమిటి భేదంబు లనిన— వ్రాత్యశ్రోత్రియులకు వేదాధ్యయనపరిత్యాగవేదాధ్యయనసంయుక్తులచే భేదం బింతియకాని ఆహారనిద్రాభయమైథునంబుల భేదంబు లేనియట్లు జ్ఞానుల

---

1. సలక్షణంబుల

కున్న అజ్ఞానులకున్ను హృదయగ్రంథులయొక్క అసంబంధసంబంధభేదంబు లింతియే కాని భోగస్థితియందు భేదంబు లేనిది సమ్మతంబు.

మఱియు నింక తత్త్వజ్ఞానంబుచే బ్రహ్మప్రాప్తి యగుటయు వ్యాఘ్ర సందర్శకునింబోలె జీవత్వంబు చెడుటంజేసి జీవుండు తత్త్వజ్ఞానంబుచే తననాశంబున కొడంబడుట యెట్లనిన— లోకంబున దేవత్వంబు నిశ్చయించి భృగ్వగ్నిగంగా ప్రయాగాదులయందు నరత్వపరిత్యాగంబు నంగీకరించుటయుంబోలె [1]ప్రత్యగాత్మ రూపబ్రహ్మత్వంబున నుండుటకై జీవుండు తత్త్వజ్ఞానంబువలన తననాశంబున కొడబడుట ప్రసిద్ధంబు.

మఱియు వ్యాసాదులంబోలె శాపానుగ్రహసామర్థ్యంబు గలుగునతండే జ్ఞాని యగు గాక, తక్కినవారలు జ్ఞాను లెట్లగుదు రనిన— నాసామర్థ్యంబు తపఃఫలం బింతియకాని తత్త్వజ్ఞానఫలంబు గాదని తెలియంబడు. వెండియు నట్లగునేని తత్త్వజ్ఞానంబునకు తపస్సే మూలం బను శ్రుతి గలుగుటంజేసి తపోరహితునకు తత్త్వజ్ఞానం బెట్లు సిద్ధించు ననిన— పాశాదులకు కారణం బగు సకామ్యతపంబునను, అన్యం బగు నిష్కామ్యతపంబునను తత్త్వజ్ఞానం బగు నని పరామర్శ చేసినను వ్యాసాదులకు తత్త్వజ్ఞానసామర్థ్యంబులు రెండువిధంబులుం గలుగు. వారలకు నుభయవిధతపంబులుం గలుగుటంజేసి జ్ఞానసామర్థ్యంబు లనియెడు నీరెండువిధంబులు సంభవింపుచుండును. మఱియు నొక్కటే తపస్సు నాచరించినయతనికి నొక్కసిద్ధియే యగుటంజేసి విరోధంబు లేదు. మఱియు నాశాపాదిసామర్థ్యంబు లేక విధిశూన్యం డగు తత్త్వజ్ఞానిని క్రియానిష్ఠు లందఱును నిందింపరా యనిన— నాక్రియానిష్ఠులకున్ను విషయలంపటు లైన పామరులవలన నింద గలుగుటంజేసి వైషమ్యంబు లేదు. అట్లైన నావిషయలంపటులవలనైన నిరాకరణంబుచే క్రియానిష్ఠు లగు విశిష్టులకు హాని గలదే! దేహంబే యాత్మ యనియెడు బుద్ధి గల్గిన క్రియానిష్ఠులు సేయు దూషణంబున తత్త్వజ్ఞాని కేహానియు లేదనుట యథార్థంబు.

మఱియు నాజీవన్ముక్తుని లౌకికుం డనుటవలన ప్రారబ్ధవశంబున విద్వద విద్వదవస్థ నుండుటంజేసి మారుతంబుచే [2]శ్రితాశ్రితమైన మేఘపటలగగనంబునుంబోలె

---

1. ప్రత్యగాత్మరూప 2. శ్రితాశ్రితమే

నిత్యకర్మలుండై యుండు. మఱియు నదృష్టం బనియెడు పరిచారకుచే దత్తం బగు స్రక్చందనవనితాదిభోగస్వీకారంబు గలిగినను [1]నిజభర్తయందు సురతంబుసేసెడు పుంశ్చలియుంబోలె పరేచ్ఛ యై యుండును. మఱియు మూఢునింబోలె కలాభిజ్ఞతచే మాన్యుం డై యుండుటవలన కల్పితద్వైతపరశ్రుతివాక్యంబు వై ఖరి విషయంబుల నలయకుండును. వెండియు ప్రస్తుతు లెఱుంగని బహుభాషునింబోలె యేమేమియు నుడిపినను మది గూఢాభిప్రాయగర్భితం బగు సత్యాద్వైతనిష్ఠ నిగమాభిప్రాయం బై యుండు.

మఱియు నాచార్యునింబోలె శిష్యుల కుపదేశించుచో నాత్మ నిత్యముక్తుం డగుటవలన బోధ్యబోధకత్వంబు మాయారచనాత్మకత్వం బను కృతనిశ్చయంబు వలన గగనమణియుంబోలె [2]గుర్వభిమానరహితుం డై యుండును. మఱియు నున్మత్తునింబోలె యనుచిత[3]వక్త యగుటవలనను ద్వైతభావంబు చెడి ఆత్మారాముం డగుటవలనను సురతాంతసమయంబున రతికామాసక్తమిథునవాక్యంబు లుంబోలె నయాభిధేయవిషయం బై యుండును. వెండియు పిశాచగ్రహావిష్టు నింబోలె పలుకునెడలను పూర్ణైకనిష్ఠస్వభావ బువలనను, రహిమనంబునుంబోలె యప్రాప్యానుసంధానంబువలనను, పుత్రవియోగానుభవంబు గలిగిన గ్రామ్య జనకునింబోలె శోకంబును జెందక సర్వేంద్రియంబులును బ్రహ్మాంశంబు లనియెడి యాలోచన బునం బొరయక కల్పితసాధకావస్థయందు దండితసర్వేంద్రియ విషయధర్మనిషయవాదకరుణరసం బగును. వెండియు వికృతబహురూపదర్శన వినోదంబునయం దట్టహాసంబు సేయునట్లు విచిత్రపుణ్యాపాపాదివ్యవహారంబులు సత్యం బనుచు ప్రతివాదించు మీమాంసాదిదర్శనవిషయవాదపరిహాసకం బై యుండు. వెండియు విటునింబోలె స్త్రీలోలుం డై యుండునెడ పూర్ణైకస్వభావం బుచే నిజానుభవం బై యుండు. వెండియు శత్రు వనుచు నాతని క్రోధంబుచే సంతాసంబును బొందునెడ క్షేత్రదాహకాగ్నియుంబోలె విశిష్టఫలసంపత్తి కతం డాశ్రయంబుసేయుచుం డనుచు విశ్వాసంబు సేయుచుండు. అనంతరంబున నేకాలంబును నేయేదేహంబులయందును నేదైన నొకశరీరంబు బొందక సచ్చి దానందబ్రహ్మస్వరూప మందుట విదేహకైవల్య మనంబడును.

---

1. నిజభర్తృణావందు 2. గురుభిమాన 3. వస్త్రవిగుటవలనను

ఉపసంహారము

మఱియు నావిదేహకైవల్యంబు దొరకొను క్రమం బెట్లనిన– నెవ్వం డగు నొక ముముక్షువుకు నిత్యకర్మానుష్ఠానంబువలన ధర్మోత్పత్తి, ధర్మోత్పత్తి వలన పాపనివృత్తి, పాపనివృత్తివలన చిత్తశుద్ధి, చిత్తశుద్ధివలన సంసారదోష దర్శనంబు, సంసారదోషదర్శనంబువలన విషయవిరక్తి, విషయవిరక్తివలన మోక్షా పేక్ష, మోక్షాపేక్షవలన బాహ్యకర్మోపరతి, బాహ్యకర్మోపరతివలన యోగా భ్యాసంబు, యోగాభ్యాసంబువలన ప్రత్యగాత్మాభిరతి, ప్రత్యగాత్మాభిరతివలన 'తత్త్వమస్యా'దిమహావాక్యవిచారంబును, అందువలన అద్వైతజ్ఞానంబును, అందు వలన అవిద్యానాశంబును, అందువలన ద్వైతభ్రాంతి[1]నాశంబును, అందువలన శుభాశుభపరిత్యాగంబును, అందువలన రాగద్వేషహానియును, అందువలన విధి నిషేధనిరసనంబును, అందువలన పుణ్యాపాపక్షయంబును, అందువలన దేహభావ విచ్ఛిత్తియును, అందువలన సర్వపాపవిమోచనంబును, అందువలన సర్వోత్కర్షం బగు చరమస్థానంబునం గూడి పునరావృత్తిరహితం బగు సకలశాస్త్రపర్యవసానం బునుం బొంది నామజాతిక్రియావాసనలు చెడి మనోవాచామగోచరం బై నిత్యా నందస్వరూపం బగు విదేహకైవల్యం బగు నని నిశ్చయింపుట యే శ్రుత్యాచార్య ప్రసాదసిద్ధి యనంబడును.

శ్రీరామచంద్రాయ నమః

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యపరమానందతీర్థయతికృతౌ
వివేకచింతామణౌ వేదాదిసకలశాస్త్రార్థనిర్ణయనిరూపణం
నామ ప్రథమః పరిచ్ఛేదః.
శ్రీగురుభ్యో నమః

1. నష్టంబును

వివేకచింతామణి

(ద్వితీయఖండము)

శుభమస్తు　　　　　　　　　　　　　　　　　　　　　అవిఘ్నమస్తు

వివేకచింతామణి

పరమానందతీర్థవిరచితము

ద్వితీయఖండము

శైవసిద్ధాంతము

నమామి సద్గురుం శాంతం ప్రత్యక్షం శివరూపిణమ్ ।
శిరసా యోగపీఠస్థం ముక్తికామ్యార్థసిద్ధయే ॥
నమః పరమశాంతాయ సచ్చిదానందమూర్తయే ।
శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రాయ పరమాత్మనే ॥

సదసత్త్వవివేచనోదితాం
విదుషాం తత్త్వవినోదకౌముదీమ్ ।
జనయత్యతిచిత్ర[1]మన్వహం
పరమానందయతీంద్రచంద్రమాః ॥

మ. పరయోగీంద్ర[2]హృదంబుజాంతరనిజావాసస్థితీభూతష
ట్చరణీకృద్ఘనదివ్యవిగ్రహుని సంసారాఖ్యదుష్టౌఘసం
హారణోపాయవిచక్షణుం ఘనుని దత్తాత్రేయమౌనీంద్రునిం
బరమార్థప్రదు భక్తవత్సలుని నే భావింతు నెల్లప్పు(డు)న్.

ఇట్లఖిలవేదాదిశాస్త్రార్థంబు ప్రథమఖండంబున నుపన్యసించి ద్వితీయ ఖండంబున తదనుకూలం బగు శైవసిద్ధాంతంబు వివరించెద.

శైవసిద్ధాంతవివేకము

అది యెట్లనిన— అఖిలసిద్ధాంతశాస్త్రంబులయందు నుక్తం బగు గారుడ, దక్షిణ, వామ, భూతంబు లనెడు నాలుగు తంత్రాంతరంబులందు క్రమంబున

1. మన్మహం 2. హృదయంబుజాంతర

తత్పురుష, అఘోర, వామదేవ, సద్యోజాతంబు లనియెడు చతుర్విధబ్రహ్మ మూర్త్యుపాసనంబులను సర్పచికిత్స, శత్రుజయ, రసవాద, గ్రహోచ్చాట నార్థంబులకై క్రమంబున గారుడ, మారణ, వాద, మంత్రౌషధప్రయోగంబులు సమర్థితంబు లగుచుండు. మఱియు నాసిద్ధాంతభేదంబు లెట్లనిన— కామికాగమ, యోగజాగమ, చింత్యాగమ, కారణాగమ, అజితాగమ, దీప్తాగమ, సూక్ష్మాగమ, సహస్రాగమ, అంశుమానాగమ, సుప్రభేదాగమ, విజయాగమ, నిశ్వాసాగమ, స్వాయంభువాగమ, అనలాగమ, వీరాగమ, రౌరవాగమ, మకుటాగమ, విమలాగమ, చంద్రజ్ఞానాగమ, బింబాగమ, [1]ప్రోద్గీతాగమ, లలితాగమ, సిద్ధాగమ, [2]సంతానాగమ, సర్వోక్తాగమ, పారమేశ్వరాగమ, కిరణాగమ, వాతులాగమంబు లనియెడు ఇరువైయెనిమిది దివ్యాగమంబులు.

మఱియు నెట్లనిన— కామికాదిక్రమంబున సదాశివుని సద్యోజాతముఖంబున నైదును, వామదేవముఖంబున నైదు, అఘోరముఖంబున నైదును, తత్పురుష ముఖంబున నైదును, ఈశానముఖంబున నెనిమిదియును జనియించెను. అందు కామికాదిసుప్రభేదాంతం బగు పది యాగమంబులు శివభేదంబు లనంబడు. మఱియు విజయాదివాతుళాంతం బగు పదునెనిమిది యాగమంబులు రుద్రభేదం బనంబడు. ఆశివరుద్రులవలన నాగమంబు లవతరించిన క్రమం బెట్లనిన— సద్యోజాత ముఖంబువలన [3]కామికాగమంబు మొదట ప్రణవున కుపదేశింపంబడియె, నతని వలన త్రికళులును, నతనివలన హరుండును నెఱింగె. యోగజంబును మొదట సుధాఖ్యుండును, అతని(వలన) బహువ్రుడు నతనివలన విభువును నెఱింగె. చింత్యాగమంబును మొదట దీప్తుండును అతనివలన ...యుండును అతనివలన నంబిక వినియె. కారణాగమంబును మొదట కారణాఖ్యుండును, అతనివలన శర్వుండును, అతనివలన ప్రజాపతియు వినియె. అజితాగమంబును మొదట శివుండును, అతని వలన నచ్యుతుండును వినియె.

మఱియు వామదేవముఖంబున దీప్తాగమంబును మొదట నీశుండును, అతనివలన త్రిమూర్తియు, నతనివలన హుతాశనుం డెఱింగె. సూక్ష్మాగమంబును మొదట సూక్ష్ముండును, అతనివలన వైశ్రవణుండును, అతనివలన సుప్రభంజనుం

---

1. ప్రోధితాగమ 2. శాంతానాగమ 3. కామికాగమంబును మొదట ప్రణవుం డుపదేశింపబడియె.

డెటింగె. సహస్రాగమంబును మొదట కాలరుద్రుండును, అతనివలన భీమ రుద్రుండును, అతనివలన ధర్ముండును నెటింగె. అంశుమానాగమంబును మొదట నంబువును, అతనివలన నుగ్రుండును, అతనివలన నౌరసుం డెటింగె. సుప్రభేదాగ మంబును మొదట దశేశుండును, అతనివలన విఘ్నేశ్వరుండును, అతనివలన శశియును నెటింగె.

ఇవ్విధంబున దశశివభేదంబులు మటియు నఘోరముఖంబున విజయాగ మంబును మొదట రుద్రుండును, అతనివలన (న)నాదియును, నతనివలన పరమేశుండును నెటింగె. నిశ్వాసాగమంబును మొదల మదయుండును, అతనివలన గిరిజ యెటింగె. స్వాయంభువాగమంబును మొదట నిధనేశుండును, అతనివలన స్వయంభువు నెటింగె. అనలాగమంబును మొదట వ్యోముండును, అతనివలన హుతాశనుండును నెటింగె. వీరాగమంబును మొదట తేజుండును, అతనివలన ప్రజాపతియు నెటింగె.

మటియు తత్పురుషముఖంబున రౌరవాగమంబును మొదట బ్రహ్మణే శుండును, అతనివలన నందికేశ్వరుండును నెటింగె. మకుటాగమంబును మొదట ఛపాఖ్యుండును, అతనివలన మహాదేవుండును నెటింగె. విమలాగమంబును మొదట సర్వాత్మకుండును, అతనివలన వీరభద్రుండును నెటింగె. చంద్రజ్ఞానాగ మంబును మొదట ననంతుండును, అతనివలన బృహస్పతియు నెటింగె. బింబాగ మంబును మొదట బ్రశాంతుండును, అతనివలన [1]దధీచియు నెటింగె.

మటియు నీశానముఖంబున ప్రోద్గీతాగమంబును మొదట శూలియు, నతనివలన గవచాఖ్యుండును నెటిగె. లలితాగమంబును మొదట మలయుండును, నతనివలన లలితుండును నెటింగె. సిద్ధాగమంబును మొదట నింద్రుండును, అతనివలన చండీశ్వరుండును (నెటింగె). సంతానాగమంబును మొదట వసిష్ఠుం డును, అతనివలన వైశంపాయనుండును నెటింగె. సర్వోక్తాగమంబును మొదట సోముండును, అతనివలన నృసింహుండును నెటింగె. పారమేశ్వరాగమంబును మొదట దేవి యెటింగె. కిరణాగమంబును మొదట దేవపిత్రుండును, నతనివలన

1. దధచియు

సంవర్ధకుండును నెఱింగె. వాతులాగమంబును మొదట శివరుద్రుండును, అతని వలన మహాకాళుండును నెఱింగె. ఇవ్విధంబున అష్టాదశరుద్రభేదంబులు.

మఱియు నిరువదెనిమిది యాగమంబులు నొకటిగా గూడిన గ్రంథసంఖ్య యెట్లనిన— రెండు శంఖంబులు, నొకపద్మంబును, నొకయర్బుదంబును, పందొమ్మిది కోటులును ముప్పదెనిమిదిలక్షలును. నలువదినాలుగుసహస్రంబులునుం గల గ్రంథసంఖ్య గలిగిన దగుచు నూటతొంభైయారుభేదంబులుం గలిగియుండును.

ఆభేదంబు లెట్లనిన— ఉత్తర, భైరవోత్తర, నారసింహంబు [1]లనుచు కామికాగమంబు త్రిభేదం బై యుండు. వీణాశిఖోత్తర, తారతంత్ర, సౌత్యాగమ శాంతాభ్యాగమ, ఆత్మయోగంబు లనుచు యోగజాగమం బైదుభేదంబు లై యుండు. సుచింత్యాగమ, సుభగాగమ, వామతంత్ర, పాపనాశక, సర్వోద్భవ, అమృతాగమంబు లనుచు చింత్యాగమం బారుభేదంబు లై యుండు. కారణతంత్ర, పావనతంత్ర, దౌర్గ్యతంత్ర, మహేంద్రతంత్ర, భీమతంత్ర, మారణతంత్ర, ఈశానతంత్రంబు లనుచు కారణాగమంబు సప్తభేదంబు లై యుండు. ప్రభూతాగమ, పరోద్భూతాగమ, పార్వతీతంత్ర, పద్మసంహిత లనుచు అజితాగమంబు నాలుగు భేదంబు లై యుండు. అమేయాగమ, అప్రమాగమ, ఆస్యాగమ, అసంఖ్యాగమ, అమితౌజసాగమ, ఆనందాగమ, మాధవోద్భూతాగమ, అద్భుతాగమ, అమృతాగమంబు లనుచు దీప్తాగమంబు నవభేదంబు లై యుండు.

సూక్ష్మసంహిత యనుచు సూక్ష్మాగమం బొక్కభేదం బై యుండు. అతీతాగమ, అమలాగమ, శుద్ధాగమ, అప్రమేయాగమ, ఖ్యాతిభానాగమ, ప్రబుద్ధాగమ, విబుధాగమ, హస్తాగమ, అలంకారాగమ, సుబోధాగమంబు లనుచు సహస్రాగమంబు దశభేదంబు లై యుండు. విద్యాపురాణ, భాస్వరాగమ, నీలలోహితతంత్ర, ప్రకరణాగమ, భూతతంత్ర, ఆత్మాలంకార, కాశ్యపాగమ, గౌతమాగమ, మహేంద్రాగమ, బ్రహ్మాగమ, వాసిష్ఠాగమ. ఈశానోత్తరంబు లనుచు అంశుమానాగమంబు ద్వాదశభేదంబు లై యుండు. *విజయతంత్ర, ఉద్భవతంత్ర, సౌమ్యతంత్ర, అఘోరతంత్ర, మృతపాశకతంత్ర, కుబేరేశతంత్ర,

---

1. అనియెడు కామికాగమంబున త్రిభేదంబులై యుండు. *సుప్రభేదాగమ విభాగంబులు పేర్కొనబడలేదు.

విమలతంత్ర, మహాఘోరతంత్రంబు అనుచు విజయాగమం బెనిమిది భేదంబు లై యుండు. నిశ్వాస, ఉత్తరనిశ్వాస, నిశ్వాసముఖోదయ, [1]నిశ్వాసకారిక, ఘోర సంహిత, సుసౌఖ్య, గుహ్యంబు అనుచు నిశ్వాసాగమం బెనిమిది భేదంబు లై యుండు. స్వాయంభూత, ప్రజాపతిమత, పద్మతంత్రం [2]బని స్వాయంభువాగమంబు త్రిభేదం బై యుండు. [3]ఆగ్నేయం బనుచు అనలాగమం బొక్కటే భేదం బై యుండు.

ప్రస్తరతంత్ర, ప్రస్ఫురతంత్ర, ప్రబోధతంత్ర, బోధకతంత్ర, అమోహ తంత్ర, మోహసముయతంత్ర, శకటతంత్ర, శాకటీయకతంత్ర, హాలతంత్ర, లేఖన తంత్ర, భద్రతంత్ర, వీరతంత్రంబు అనుచు వీరాగమంబు పదమూఁడు భేదంబు లై యుండు. కళాదహన, రౌరవోత్తర, కౌమార, కాళ, మహాకాళ, ఇంద్రాగమంబు అనుచు రౌరవాగమం బారు భేదంబు లై యుండు. మకుట, మకుటోత్తరంబు అనుచు మకుటాగమంబు రెండు భేదంబు లై యుండు. అనంతభాగాగమ, ఆక్రాంతాగమ, హృద్వహాసాగమ, అలిప్రతాగమ, అద్భుతాగమ, మారణ తంత్రంబు అనుచు విమలాగమం బారు భేదంబు లై యుండు. స్థిరసంహిత, స్థాణుసంహిత, [4]మహాత్సంహిత, నందిసంహిత, నందికేశ్వరసంహిత, ఏకపాద పురాణ, శంకరాగమ, నీలభద్రతంత్ర, శివభద్రాగమ, [5]కళాభేదాగమ, శ్రీముఖాగమ, శివశాసనాగమ, [6]శివశేఖరాగమ, దేవీమతం బనుచు చంద్ర జ్ఞానాగమంబు పద్నాల్గు భేదంబు లై యుండు. చతుర్ముఖతంత్ర, మలయతంత్ర, మహాయోగ, తపోభాగ, అప్రతిబింబాగమ, అర్థాలంకార, వాయవ్యతంత్ర, కౌపికతంత్ర, కుతుపినికర, తురావృత్త, తులాయోగ, కుట్టిమతంత్ర, వర్గశేఖర, మహావిద్య, మహాసౌరంబు అనుచు బింబాగమంబు పదిహేను భేదంబు లై యుండు. కవచాగమ, వరాహతంత్ర, పింగళమత, పాశబంధసంహిత, దండధర తంత్ర, కుశతంత్ర, ధనుధారిణ, శివజ్ఞా, విజ్ఞాన, ఆయుర్వేద, ధనుర్వేద, సర్పదంష్ట్రవిభేదన, సంగీత, భరత, ఆలోద్యంబు అనుచు [7]పోద్గీతాగమంబు షోడశభేదంబు లై యుండు. లలిత, లలితోత్తర, కౌమారతంత్ర, విఘ్నే శ్వరాగమంబు అనుచు లలితాగమంబు నాలుగుభేదంబు లై యుండు. సారోత్తర,

---

1. విశ్వావిశ్వాసకారిక 2. బను 3. ఆజ్ఞేయం 4. మహాంతసంహిత 5. కళభేదాగమ 6. శివరేఖరాగమ
7. ప్రోద్యతాగమంబు

దేవేశోత్తర, శాలభేద, శశిమండలంబు లనుచు సిద్ధాగమంబు నాలుగు భేదంబు లై యుండు. లింగాధ్యక్ష, అనాధ్యక్ష, శంకరతంత్ర, మహేశ్వరాగమ, అసంఖ్య తంత్ర, అనిలాగమంబు, ద్వంద్వాగమంబు లనుచు సంతానాగమంబు సప్త భేదంబు లై యుండు. *మాతంగతంత్ర, పద్మాగమ, పౌషర, సుప్రయోగ, హంసాగమ సామాన్యాగమంబు లనుచు పారమేశ్వరాగమంబు సప్తభేదంబు లై యుండు. గరుడాగమ, నైరుతాగమ, నీలాగమ, [1]బుడాగమ, భానాగమ, వైక్రమాగమ, బుద్ధాగమ, ప్రబుద్ధాగమ, కాలతంత్రంబు లనుచు కిరణాగమంబు నవభేదంబు లై యుండు. వాతుళ, ఉత్తరవాతుళ, కాలజ్ఞాన, ప్రరోచిత, సర్వాగమ, సర్వాష్టాగమ, శ్రేష్ఠాగమ, నిత్యాగమ, శుద్ధాగమ, మహానాగమ, విశ్వాగమ, విశ్వాత్మకాగమంబు లనుచు వాతుళాగమంబు ద్వాదశభేదంబు లై యుండును.

మఱియు నీసకలాగమంబులయందును క్రియాపాద, చర్యాపాద, యోగపాద. జ్ఞానపాదంబు లనియెడు నాల్గు పాదంబులును; పతి, కుండలిని, మాయ, పశు, [2]పాశ, దీక్ష లనియెడు షట్పదార్థంబులును, గురుముఖంబున నిర్గతం బగు జ్ఞానం బనెడు, ప్రత్యక్షాది పదార్థరూపజ్ఞేయం బనెడు, లింగార్చనాలక్షణం బగు అనుష్ఠేయం బనెడు, భస్మధారణాత్మకం బగు అధికృతం బనెడు, శివమంత్ర రూప సాధనం బనెడు, శివసమానతా ముక్తిరూపసాధ్యం బనెడు షట్పదార్థంబులును ప్రతిపాద్యంబు లై యుండును. మఱియు నందు మొదట క్రియాపాదంబున నాత్మకు పశుత్వక్షయంబును, [3]శివత్వాభివృద్ధియు, నిత్యకర్మాధికారిత్వంబులును సంపాదించుటయే లక్షణం బై శివుని క్రియాశక్తిరూపం బగునది దీక్ష యగు. ఆదీక్షావిశేషయుక్తం బగు అనాదిశైవ, ఆదిశైవ, మహాశైవ, అనుశైవ, అవాంతరశైవ, అంతరశైవంబు లనియెడు సప్తశైవభేదంబులు.

అందు శివుండే అనాదిశైవుండు. శివుని పంచవక్త్రంబులవలన దీక్షితు లగు కౌశికాదిఋషీశ్వరులు ఆదిశైవులు. ఆఋషివంశంబు లై దీక్షితు లైన ద్విజులు మహాశైవులు. శివసంస్కారు లగు క్షత్రియు లనుశైవులు. శైవదీక్షా సంపన్ను లగు శూద్రులు అవాంతరశైవులు. శివదీక్షాయుక్తు లగు అంబష్ఠకులాలాదులు

---

*సర్వోక్తాగమవిభాగము లివ్వబడలేదు. 1. రిక్షాగమ 2. పాశు 3. శివత్వాభివృత్తియు

[1]అవరశైవులు. దీక్షాన్వితులు గాని జాతివారులు అంతరశైవు లనంబడును. మఱియు నాశైవము వామ, దక్షిణ, మిశ్ర, సిద్ధాంతంబు లనుచు నాలుగు విధంబు లై యుండును. అందు శక్తిపరం బైనది వామం బనంబడు. భైరవపరం బైనది దక్షిణం బనంబడు. సప్తమాతృపరం బైనది మిశ్ర మనంబడు. పరశివపరం బైనది సిద్ధాంత మనంబడును.

శైవలక్షణనిరూపణము - సామాన్యశైవలక్షణము

మఱియు నాశైవంబులందు ముఖ్యంబు లగు సామాన్యశైవ, మిశ్రశైవ, శుద్ధశైవ, వీరశైవంబు లనుచు చతుర్విధంబులు. అందు నెవ్వం డగునే నొకండు శ్రీవిభూతిధారణమంత్రంబువలన శుద్ధాత్ముం డై స్వయంభులింగంబం దైనను, దేవదానవఋషిమానవాది [2]ప్రతిష్ఠితంబును నైనను గని నమస్కారప్రదక్షిణ పూజాదికంబులను యథాశక్తి సేయుచును, శివభక్తజనవాత్సల్యంబును, శివపూజారతియును, శివార్చనంబును, శివార్థం బగు వ్యాపారంబును, శివకథాశ్రవణంబును, శివధ్యానంబును, శివానుకూలతయు, పరమసాత్వికంబు లనియెడు అష్టవిధభక్తి యుక్తుం డై యుండు, నతండు సామాన్యశైవుం డనంబడు.

మిశ్రశైవలక్షణము

మఱియు పీఠస్థశివలింగపూజతోఁగూడ విష్ణు, అంబిక, షణ్ముఖ, విఘ్నేశ్వర, సూర్యు లనియెడు నీపంచపూజలవలనను తక్కిన బ్రహ్మేంద్రాదిదేవతారాధనలను నాయామంత్రంబులచే జేయుచును, శివుండు సర్వాత్మకుం డనియెడి బుద్ధివలనను, విష్ణ్వాదిదేవత లెల్లను శివభక్తు లనియెడు భావనవలనను, సమానభక్తి యుక్తుం డగు నతండు మిశ్రశైవుం డనంబడు.

మహాశైవలక్షణము

మ(ఱి)యు ననాదిశైవుం డగు సదాశివుని సద్యోజాతాదిపంచముఖంబుల వలన దీక్షితు లగు [3]కాశ్యప, భరద్వాజ, అత్రి, గౌతము లనియెడు ఆదిశైవ గోత్రసంభవుం డైన యతండు మహాశైవుం డనంబడు.

---

1. ప్రవరశైవులు 2. ప్రతిష్ఠితరంగంబునైననుగను 3. కౌశిక

శుద్ధశైవలక్షణము

శుద్ధశైవుండు, వేదాగమ, పురాణేతిహాస, సూత్రభాష్యాది సకలశాస్త్ర సంపన్నుండై స్థూలసూక్ష్మకారణంబు లనియెడు శివలక్షణంబులను, శుద్ధ మిశ్రసంకీర్ణంబు లనియెడు శివస్వరూపంబులును, శివాకర్షణాదిసకలదేవతాకర్షణంబులును, లింగప్రతిష్ఠ మొదలగు సమస్తదేవతాప్రతిష్ఠలును, లింగస్థాపనాది సర్వదేవతాస్థాపనంబులును, నిత్యోత్సవ, మాసోత్సవ, రథోత్సవాదిక్రియలును, పుష్ప, గంధ, మధు, ఇక్షు, నారికేళ, క్షీర, రజనీచూర్ణ, సర్పి, తైల, జల, వనంబు లనియెడు శివుని యేకాదశ[1]విధోత్పాదనంబుల లెస్స విచారంబు సేయుచు; మఱియు సూర్యునివలన ఆరోగ్యాదులును, ఇంద్రునివలన సౌభాగ్యాదులును. అగ్నివలన నైశ్వర్యాదులును, యమునివలన [2]పితృయాగాదులును. వాయు(వు)వలన జలాదులును, దుర్గవలన విజయాదులును, సరస్వతివలన వాక్సిద్ధ్యాదులును, లక్ష్మివలన సంపదాదులును, షణ్ము(ఖుని)వలన నిష్టసిద్ధ్యాదులును, చంద్రునివలన కీర్తిచిత్తశుద్ధ్యాదులును, బ్రహ్మవలన బ్రాహ్మణ్యశాంత్యాది సద్గుణంబులును, విష్ణు(వు)వలన దేవయానము(ము)క్త్యాదులును, విఘ్నేశ్వరుని వలన కార్యసిద్ధిగురుభక్త్యాదులును, గురువువలన శ్రవణాదిజ్ఞానసాధనంబులును, పార్వతి వలన సంపదయు, శివునివలన భోగజ్ఞానమోక్షాదు లెల్ల సకామనిష్కామ క్రియాభేదంబులవలన సిద్ధింపుచుండు నని పరామర్శ సేయుచు (నుండును.)

విభూతిలక్షణాదులు

మఱియు నాసమస్తశైవక్రియలయందు శ్రీమద్విభూతిధారణంబు ముఖ్యంబగుటంజేసి తద్విధానంబును శుద్ధశైవుం డెఱుంగవలయును. అందు సద్యోజాతాది పంచబ్రహ్మ, పృథివ్యాదిపంచభూత, నివృత్త్యాదిపంచకళలచే క్రమంబున కపిల వర్ణం బగునది నంది, కృష్ణవర్ణం బగు(నది) భద్ర, రక్తవర్ణం బగునది సురభి. శ్వేతవర్ణం బగునది సుశీల, చిత్రవర్ణం బగునది సుమన; ఇవ్విధంబున కృశాంగాది దోషంబులు లేక సలక్షణంబు లగు పంచధేనువు(లు) పెట్టిన [3]నట్టి సుదినంబున దుర్గంధాదిదోషంబులు లేని గోమయంబులయందు ప్రణవపూర్వకం బగు సద్యో

---

1. విధోత్సాహనంబున 2. పితృయాగాదులును 3. నవి సుదినంబగు

జాతాదిపంచబ్రహ్మమంత్రక్రమంబున బట్టి; గ్రహణ, కబళ, శోషణ, దహన, శోధనంబు లనియెడు పంచక్రియలవలన, విభూతి, భసిత, భస్మ, క్షార, రక్ష లనియెడు పంచవిభూతులు క్రమంబున దహింపఁబడి, ఐశ్వర్యకారణత్వంబువలనను, సర్వావభాసకత్వంబువలనను, సర్వాఘభర్త్సనత్వంబువలనను, అపత్సంహారకత్వంబువలనను, భూతాదిభీతిరక్షణత్వంబువలనను ఆయానామధేయంబుల గలిగి జగద్ధితార్థం బై యుండును.

ఆసమస్తభసితంబులు నెట్లనిన— కల్ప, అనుకల్ప, ఉపకల్ప, అకల్పంబు లను నాలుగు విధంబు లై యుండును. అందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు అగ్నిహోత్రజనితం బగు విభూతి యోగ్యం బగు. గృహస్థాశ్రములకు విరజానలాగ్నిజోపాసనాగ్నిజనితం బగు భస్మంబు యోగ్యం బగు. బ్రహ్మచారులకు సమిద్ధాగ్నిజనితం బగు భస్మంబు యోగ్యం బగు. శూద్రులకు శ్రోత్రియాగారపచనాగ్నిజనితం బగు భస్మంబు యోగ్యం బగు. తక్కిన జాతులకు దావాగ్నియం దుత్పన్నం బగు భస్మంబు యోగ్యం బగు. యతులకు నీచెప్పిన సమస్తభసితంబులును యోగ్యం బగు. అత్యాశ్రములకు స్మశానభస్మంబు యోగ్యం బగు. సమస్త జనులకును దేవాలయస్థిత భసితంబు యోగ్యం బై యుండు.

విభూతిస్నాన, ఉద్ధూళన, ధారణ విధానము

మఱియు నావిభూతికి స్నాన ఉద్ధూళన ధారణంబు లన త్రివిధంబు లై యుండు. అది యాచరించు నతండు మొదట హస్తపాదప్రక్షాళనంబు చేసి శుచిస్థలంబున స్వస్థాసనంబునం గూర్చుండి ప్రాణాయమత్రయం బాచరించి యనంతరంబున భస్మస్నానంబు సేసెద నని సంకల్పించి; మఱియు దృఢం బగు చూత బిల్వ అశోక శిలావస్త్రాదులచే(రా)జితంబైన యాధారంబునయందు సుస్థిరం బైన విభూతి కురంగముద్రచే సద్యోజాతాదిపంచబ్రహ్మమంత్రపూర్వకంబుగ గ్రహించి వామహస్తంబున ధరియించి నమస్కారమంత్రంబు లుచ్చరించి యనంతరంబున [1]దక్షిణహస్తంబుచే మూసి దక్షిణోరువందున (ను)ంచి మూలమంత్రంబు సప్తవారంబు జపియించియైనను లేకున్న 'నగ్నిరితి'యనునది మొదలుగా గల మంత్రంబుల

1. దక్షిణహస్తంబున

నైనను అభిమంత్రించి, మఱియు 'మానస్తోకేతి' మంత్రంబున నెత్తి శిరో ముఖ హృదయ గుహ్య పాద సర్వాంగంబు లనియెడు నారు స్థలంబులయందు నాయా మంత్రోచ్చారణంబుచే క్రమంబున నీశానాదిపంచబ్రహ్మప్రణవమంత్రంబులచే సృష్టి స్థితిసంహారక్రమం బెఱింగి సంప్రోక్షణంబు సేయుట స్నానం బనంబడును.

వెండియు నాశిరస్సు మొదలగు ఆరు స్థానంబులయందును ఆయామంత్రోచ్చారణంబుచే గ్రమంబున నైదువేళలు, నాలుగువేళలు, యెనిమిదివేళలు, పదుమూఁడువేళలు, తొమ్మిదివేళలు అనులేపనంబుసేయుట యుద్ధూళనం బనంబడు. మఱియు బ్రాహ్మణులకు చతురాశ్రమములకు సర్వాంగోద్ధూళనంబు; క్షత్రియులకు ముఖవ్యతిరిక్తంబుగా సర్వాంగోద్ధూళనంబును; వైశ్యులకు లలాటమాత్రోద్ధూళనంబును; శూద్రులకు ధారణమాత్రంబు విహితంబు.

మఱియు సుశీతళం బగు మంత్రోదకమిశ్రితవిభూతిని, మూలమంత్రత్ర్యాయుషమంత్ర త్ర్యంబకమంత్రంబుల నుచ్చరింపుచును, శివమూర్తిధ్యానయుక్తంబుగ త్రిపుండ్రస్థానధారణస్థానంబులందు ధరించవలయును. ఆస్థానంబు లెయ్యేవి యనిన— మూర్ధ, లలాట, కర్ణద్వయ, నేత్రద్వయ, ఘ్రాణ, ముఖ, బాహుద్వయ, భుజద్వయ, మణిబంధద్వయ, స్తనద్వయ, వక్ష, ఉదర, పార్శ్వద్వయ, నాభి, మేఢ్ర, పాయు, పృష్ఠ, ఊరుద్వయ, జానుద్వయ, జంఘాద్వయ, పాదద్వయంబు లనియెడు ముప్పదిరెండు స్థానంబులు. మఱియు శిరస్సు, ఫాల, కర్ణయుగ్మ, ఓష్ఠద్వయ, కంఠ, బాహుయుగ, భుజద్వయ, మణిబంధద్వయ, హృదయ, అపసనాభు లనియెడు షోడశస్థానంబులు. మఱియు మస్తక, అళిక, గ్రీవ, బాహుద్వయ, హృదయ, నాభి, పృష్ఠంబు లనియెడు యెనిమిది స్థానంబులు. మఱియు శిరస్సు, లలాట, శ్రోత్రద్వయ, కంఠ, భుజద్వయ, వక్ష, పృష్ఠ, నాభి, స్కంధంబు లను [1]నేకాదశస్థానంబులు ముఖ్యంబు లై యుండును.

అందు సితపద్మాసనాసీనుండును, శుద్ధస్ఫటికసంకాశుండును, కపర్దియును, చంద్రకళావతంసుండును, ప్రసన్నవదనుండును, నీలగ్రీవుండును, క్షౌమాంబరుండును, సర్పాభరణుండును, మృగధక్కావరాభయకరకమలుండును, సర్వలక్షణసంపన్నుం డగు సదాశివుని దలంచి; పరమాత్మ, శివ, మహేశ్వర, రుద్ర, శ్రీకంఠ

1. యేకదశ

శంభు, ఈశ్వర, మహాదేవ, పశుపతి, శంకర, వృషభధ్వజ అనుచు [1]సముత్తరంబుగా నుచ్చరించి, శిరస్సు మొదలగు షోడశస్థానంబుల క్రమంబున త్రిపుండ్రంబు ధరియించుట ధారణం బనంబడును. మఱియు నాలలాటమందు త్రిపుండ్రధారణంబు దక్షిణకరంమధ్యమానామికాంగుష్ఠంబు లను అంగుళీత్రయంబు నైన అనులోమవిలోమంబుగ నైనను, కాక ప్రకారాంతరంబున అకారం బనామిక, ఉకారంబు మధ్యమ, మకారంబు తర్జని యను భావన నైనను, మధ్యాంగుళిత్రయంబుచే అగ్నిత్రయ, అక్షరత్రయ, గుణత్రయ, లోకత్రయ, ఆత్మత్రయ, వేదత్రయ, కాలత్రయ, రుద్రేశ్వరసదాశివు లనియెడు దేవతాత్రయాత్మ(క)ం బనియెడు అనుసంధానపూర్వకంబుగ త్రిరేఖలు షడంగుళప్రమాణంబు నేత్రయుగ్మప్రమాణం బై లలాటాంతంబుగ, కఠిన, మలిన, వక్ర, భిన్న, దూర, రేఖ లనియెడు నారు దోషంబుల బొరయక, నయ, శుభ్ర, సమ, సాంద్ర, సమీప, భిన్నంబు లను ఆరులక్షణంబుల గలిగియుండ ధరింపవలయును.

విభూతిధారణనియమాచులు

అందు బ్రాహ్మణులకు ఆరంగుళప్రమాణంబులు, క్షత్రియులకు నాలుగంగుళప్రమాణంబు(లు), వైశ్యులకు రెండంగుళంబులు, శూద్రుల కేకాంగుళప్రమాణంబు లివ్విధంబున త్రిపుండ్రంబు(లు) ధరియింపుట ధారణం బనంబడు. మఱియు గృహస్థులు, స్త్రీలును త్రిసంధ్యలందును జలమిశ్రం బగు విభూతినే ధరియింపవలయు. యతీశ్వరు లెల్లప్పుడును జలమిశ్రంబు లేక ధరియింపవలయు. మఱియు వానప్రస్థులును, కన్నికలును, దీక్షాహీనులును మధ్యాహ్న పర్యంతమున్న జలమిశ్రవిభూతి, సాయంకాలంబున జలరహితవిభూతి ధరియింపవలయు.

ఇవ్విధంబున స్నాన, ఉద్ధూళన, ధారణక్రమంబుచే విధ్యుక్తంబుగ ధరియింపుటయు శిరోవ్రతం బనియును, పాశుపతవ్రతం బనియును నామధేయంబులం బడసి దోషరోగాదిభీతుల తొలంగించి భోగమోక్షప్రదం బగు నని సకలవేదాగమపురాణంబుల ప్రసిద్ధం బై యుండు ననియును, [2]సమస్తమైన మునిదేవతు లందఱును మహావిశిష్టం బని ధరియించుటవలనను; రక్షణార్థ

1. నామోత్తరంబుగా 2. సమస్తమున

మంగళార్థ, పవిత్రార్థ, పాపహరార్థం బగు ననియును, బ్రాహ్మణాదివర్ణంబుల వారును, బ్రహ్మచర్యాద్యాశ్రమంబులవారలును, సాంఖ్యాదిమతాభిమానులును, సర్వదా శ్రీమద్విభూతిధారణంబే సేయుదు రని నిశ్చయించి, మఱియు నిర్విధంబున భస్మధారణానంతరంబున రుద్రాక్షధారణంబు కర్తవ్యం బగుటంజేసి తద్విధానంబు శుద్ధశైవం డెఱుంగవలయును.

రుద్రాక్షధారణవిధానము

అందు [1]త్రిపురదహనసమయంబున నీక్షించిన చంద్రసూర్యాగ్నిరూప లోచనత్రయంబువలని జలబిందువులందు గ్రమంబున శుభ్రవర్ణంబు షోడశవిధంబు లగు, రక్తవర్ణంబులు ద్వాదశవిధంబు లగు, కృష్ణవర్ణంబులు దశవిధంబు లగు రుద్రాక్షలు తమ నామోచ్చారణ, దర్శన, స్పర్శన, ధారణమాత్రంబువలన నుత్తరోత్తరాధిక్యం బగు పుణ్యంబుల నిచ్చుటంజేసి [2]లోకోపకారార్థం బై జనియించిన రుద్రాక్షలు సరంబులు గ్రుచ్చుటకై యేయేముఖంబు లున్నతంబు లవి ముఖంబులు; నిమ్నస్థానంబులు పృష్ఠంబులు; ముఖంబుల యెన్నిక నెఱుంగుటకు [3]రేఖలే ముఖంబులు. ఆమణుల మూలంబు బ్రహ్మ, నాళంబు విష్ణువు, ముఖంబు రుద్రుండు, కేసరంబులు సకలదేవతలును. [4]ఈసల్లక్షణంబుల బరీక్షించి మఱియు ప్రక్షాళనాదివిధులచే సరంబులు గూర్చి, మఱియు స్నానాది విధులచే శుచి యై కూర్చుండి, సమస్తపాపక్షయార్థంబునకై, శివజ్ఞానసిద్ధికినై ధరియించెద నని సంకల్పించి, మఱియు శిఖకు నొక్కముఖం బగు రుద్రాక్ష యొక్కటియును, శిరస్సునకు రెండు మూఁడు పది ముఖంబులమణులు మూఁడు, మూర్ధంబునకు పదనొకండుముఖంబులవి ముప్పైయారు, కర్ణంబులకు నైదు నేడు పది ముఖంబులవి యొక్కటొక్కటియు, కంఠంబునకు యెని(మి)ది ముఖంబులమణులు ముప్పైరెండు, ఉదరంబునకు నాల్గుముఖంబులమణు లేభై, బాహుద్వయంబునకు పదుమూఁడుముఖంబులవి పదహారుపదహారును, మణిబంధ యుగంబునకు తొమ్మిదిముఖంబులమణులు పండ్రెండుపండ్రెండును, యజ్ఞో పవీతంబునకు పదునాల్గుముఖంబులమణులు నూటయెనిమిదియును, ఉదర

---

1. త్రిపురదహనలాసనసమయంబున 2. లోకోపకారంబై 3. రెఖతె 4. ఈసల్లక్షణంబుగ

బంధంబునకు నేముఖంబులమణు లైనను యాభై నాలుగును, నాయామంత్ర పూర్వకంబుగ ధరియి పవలయును. ఇవ్విధంబున క్రమంబున నాయాముఖంబులు దొరకకుండిన మఱి యేముఖంబున నైనను నాయాస్థానంబుల సంఖ్య తప్పక ధరియించవలయును.

రుద్రాక్షమాహాత్మ్యము

మఱియు [1]ఏకముఖమణి పరమశివుండు, బ్రహ్మహత్యాదిపాతకంబుల దహించి సర్వసిద్ధులు నొసంగును. రెండుముఖంబులమణి ఈశ్వరేశానులు, గోవధను బరిహరింపుదురు. త్రిముఖంబులయవి అగ్ని, స్త్రీహత్యను దహించును. చతుర్ముఖంబులమణి చతుర్ముఖుండు, [2]పురుషవధను తొలఁగంజేయును. పంచముఖంబులమణి సదాశివుండు, అభక్ష్యభక్షణాదిదోషంబుల నివర్తించును. షణ్ముఖంబులమణి షణ్ముఖుండు, బ్రూణహత్యాదిపాతకంబుల చెఱుచును. సప్తముఖంబులమణి అనంతుండు, గోవధ సువర్ణస్తేయాది కలుషంబులు దెగ టార్చును. అష్టముఖంబులమణి విఘ్నేశ్వరుండు, సమస్తపాతకంబుల చెఱిచి సర్వవిఘ్నంబుల నివారించి పరమపదవి నొసంగును. నవముఖంబులమణి భైరవుండు, సకలకల్మషంబు(ల)ను బాపి భుక్తిముక్తుల నొసంగును. దశముఖంబులమణి మాధవుండు, భూతభేతాళమారిగణబ్రహ్మరాక్షసపన్నగాదిభీతులం దొలంగించును. ఏకాదశముఖంబులమణి ఏకాద(శ)రుద్రులు, అశ్వమేధాదిపుణ్యంబుల నొసంగుదురు. ద్వాదశముఖంబులమణి ద్వాదశాదిత్యులు, అగ్నిచోరవ్యాఘ్రాదిబాధల తొలంగింతురు. త్రయోదశముఖంబులమణి మహేశ్వరుండు, మాతృపితృవధ లాదియగు దుష్కృతుల విదారించి రసరసాయనవాద[3]వశ్యాదుల ఫలింపజేయును. చతుర్దశముఖంబులమణి మనువులు సకలదేవతా[4]పూజ్యం బని యెఱింగి యేకముఖమణి మొదలుగాగల చతుర్దశముఖమణిపర్యంతంబును "ఓం [5]హ్రాం లాం ఓం హ్రీం హ్రూం హ్రాం శ్రీం హేం మం వం క్షోం జాం పుం" అనెడు క్రమంబున నామంత్రపూర్వకంబుగా ధరియింపవలయును. ఆరుద్రాక్షంబుల బ్రాహ్మణాదు లందఱును సంధ్యావందనాదికిృయలయందు సర్వథా ధరియింపవలయు నని నిర్ధారించి మఱియు నివ్విధంబున భసితరుద్రాక్షధారణనిష్ఠుం డగు శుద్ధశైవుండు పంచాక్షరాదిమంత్రజపవిధుల నెఱుంగవలయును.

---

1. ఏకముఖమణియు 2. పురుషవధయు 3. వశ్యాదులుఫలించును 4. పూజ్యత్వంతబని 5. హాం

పంచాక్షరాదిమంత్రజపవిధానము

అందు మొదట సిద్ధ సాధ్య సంసిద్ధ అనియును, మంత్రసిద్ధిసూచకం బగు మాతృకాచక్రోద్ధరణంబును, కూర్మచక్రోద్ధరణంబును, సకలమంత్రాత్మకం బగు లింగోద్ధరణంబును, మంత్రజనస్థానం బను మహాచక్రోద్ధరణంబును, మంత్రార్చనాధికరణం బగు యంత్రోద్ధరణంబును, మంత్రానుసంధానాశ్రయం బగు ఘటోద్ధరణాదుల బరీక్షించి; మఱియు శుద్ధప్రాసాద, మూలప్రాసాద, తత్త్వప్రాసాద, ఆదిప్రాసాద, ఆత్మప్రాసాదంబు లనియెడు సృష్టిరూపపంచశివ మంత్రంబులును, మోక్షాభివృద్ధికామ్యశాంతికపౌష్టికంబు లనియెడు పంచసదాశివ రూపస్థితిమంత్రంబులును, సృష్టిస్థితిసంహారంబు లనియెడు మహేశ్వరరూప త్రివిధసంహారమంత్రంబులును, శాకల్యప్రణవ, శాంభవప్రణ(వ), సౌఖ్యప్రణవ, సాదస్యప్రణవ, సాయుజ్యప్రణవంబు లనియెడు పంచప్రణవమంత్రంబు లగు మూలపంచాక్షరి, స్థూలపంచాక్షరి, సూక్ష్మపంచాక్షరి, మాయాఖ్యపంచాక్షరి, ప్రాసాదపంచాక్షరి యనంబడు పంచపంచాక్షరమంత్రంబులును, శివాస్త్ర, క్షురితాస్త్ర, పాశుపతాస్త్ర, వ్యోమాస్త్ర, అఘోరాస్త్రంబు లనియెడు పంచాస్త్రమంత్రంబులును, సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానంబు లనియెడు పంచబ్రహ్మమంత్రంబులును, గాయత్రి, మృత్యుంజయ, దక్షిణామూర్తి, నీలకంఠ, శరభ, వీర, విఘ్నేశ్వర, విశాఖ, విద్యేశ్వర, బ్రహ్మ, విష్ణు, సూర్య, భైరవాది మహామంత్రంబులును; దుర్గా, శారద, లక్ష్మి, గౌరి, భువనేశ్వరి, అన్నపూర్ణేశ్వరి, అశ్వారూఢ, త్రిపురాంబికాది మహాశక్తి మంత్రంబులును; సిద్ధ, శారద, శక్తి, శాబర, మేరుతంత్ర, శాకినీతంత్ర, కూచిమార తంత్ర, కల్పతంత్రాది సిద్ధమంత్రంబులును, ఆంధ్రద్రవిడాది లౌకికదేశభాషా మంత్రంబులును వేరువేరుగా వివరించి తెలిసి; మఱియు నామంత్రంబుల హృదయ శిరస్సు శిఖా కవచ నేత్ర అస్త్రంబు లనియెడు షడంగంబులు క్రమంబున నమః, స్వాహా, (వ)షట్, హుం, (వౌ)షట్, [1]ఫట్ అనియెడు షట్పల్లవ ప్రయోగంబులును, శుభ్రపీతరక్తస్ఫటికశ్యామకృష్ణంబు లనియెడు క్రమంబున హృదయాది అంగవర్ణంబులును పంచాంగమంత్రంబులకు నేత్రపల్లవంబులు విడువవలయు ననియును, అంగహీనమంత్రంబులకు అంగంబు కల్పించవచ్చు

1. భట్

నని నిశ్చయించి, మఱియు నామంత్రిషట్పల్లవంబులయందు కోపోపశాంతి పూజాదులకు హృదయపల్లవంబును, హోమవశ్యాదులకు శిరఃపల్లవంబును, లాభాలాభాదులకు శిఖాపల్లవంబును, ఛేదనమారణప్రీతినాశాదులకు కవచపల్లవంబును, మోహనోద్దీపనపుష్టివిజయాదులకు నేత్రపల్లవంబును, విఘ్నగ్రిహోచ్చాటనాదులకు అస్త్రపల్లవంబును మంత్రాంత్యంబున ప్రయోగించవలయు నని విధించి; మఱియు వాతుల శారదాతిలక మంత్రదేవతాప్రకాశిక ప్రపంచసార ఆకాశభైరవాది మంత్రశాస్త్రోక్తమహాచక్రగతం బగు మాతృకలం దిగిచి మంత్రంబు నుద్ధరించుట జననం బగు. వెండియు నామంత్రాక్షరంబుల గణన యెంచి కరవీరంబులచే వాయువునం దిడుట బోధనం బగు. మఱియు నామంత్రాక్షర సంఖ్యల నెంచి అశ్వత్థపల్లవంబులచే మంత్రాక్షరంబులకు మంత్రోదకంబులు (నిడుట) అభిషేకం బగు. మఱియు నామంత్రంబును మన బున స్మరియించి 'తారవ్యోమాగ్నిమనుయుక్ దండిర్జ్యోతిర్మనుర్మత' యనెడు గ్రంథార్థం బగు జ్యోతిర్మంత్రంబుచే శివమంత్రి త్రికమంత్రంబుల మలత్రియంబును దహించుట విమలీకరణం బగు. మఱియు నాజ్యోతిర్మంత్రంబుచే మంత్రితం బగు కుశోదకంబునం దామంత్రాక్షరంబుల ప్రత్యేకంబు సంప్రోక్షణంబుసేయుట సంప్రోక్షణం బగు. తిరుగ మంత్రంబునకు మంత్రోదకంబుచేత తర్పింప తర్పణం బగు. మఱియు 'తారమాయారమాయాగో మనోర్దీపనముచ్యతే' అనెడు గ్రంథార్థం బైన దీపనం బగు. మీద జపించుటకునై మంత్రంబును ప్రకటంబుసేయక సేయు గుప్తం బనెడు దశసంస్కారంబుల విచారించి; మఱియు నాసకలమంత్రంబులయందు ముఖ్యం బగు ప్రణవంబు పరప్రణవం బనియును, అపరప్రణవం బనియును నిటు ద్వివిధం బై యుండును.

ప్రణవవివేకము

అందు పరప్రణవంబు నాద్యం బగు సత్యజ్ఞానాదిలక్షణంబులు గల పరబ్రహ్మంబును జెప్పును. మఱియు నపరప్రణవంబు వాచకం బగు శబ్దరూపం బై బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివులు అధిదేవత లగు రక్త శుక్ల కృష్ణ జ్యోతి స్ఫటికంబు లనియెడు పంచవర్ణక్రమంబులు గల అకార, ఉకార, మకార, బింబు, నాదంబు లనియెడు పంచాక్షరాత్మకత్వంబుచే తారక, దండక, కుండలా

కార, అర్ధచంద్రాకార, దర్పణాకార, జ్యోతిరాకారంబు లనియెడు నాళు రూపంబులం గలయది ఓంకారం బనియును, బ్రహ్మం బనియును, జ్ఞానం బనియును, శివాత్మకం బనియును, సర్వాత్మకం బనియును, సర్వవిద్యాబీజం బనియును. తేజోబీజం బనియును ముక్తిబీజం బనియును, నిష్కళం బనియును, నాదం బనియును, నాదాది యనియును. హృన్నాదం బనియును, వేదాది యనియును, వేదభూమి యనియును, మంత్రప్రాణం బనియును, బ్రహ్మస్వరూపం బనియును, ఆత్మమంత్రం బనియును, ఇవిమొదలుగా గల పర్యాయనామంబులు గల దగుచు నుండు.

మఱియు నామంత్రసిద్ధ్యర్థంబునకునై జపప్రారంభంబున స్నానాదివిధి యుక్తుం డై బ్రహ్మారణ్యనదీతీరాదిశుచిస్థలంబున నాసీనుం డై, బ్రహ్మావృతంబు నాశ్రయించి ప్రాఙ్ముఖోదఙ్ముఖుం డై, స్వస్థానంబున నుండి ప్రాణాయామత్రయం బాచరించి, మఱియు నామంత్రంబునకు బ్రహ్మ ఋషి, దైవీ గాయత్రి ఛందస్సు, పరమశివుం డధిదేవత, అకారంబు బీజంబు, ఉకారంబు శక్తి, మకారంబు కీలకంబు, మోక్షార్థం బగు జపంబున వినియోగం బనుచు, [1]మొదలు స్మరించి వెండియు నామంత్రంబున కరన్యాసంబు సేసి కరద్వయంబుల అంగుష్ఠాదికనిష్ఠాంతం బగు నంగుళుల నాదిమధ్యాంతపర్వంబులయందు ప్రత్యేకబిందుయుక్తం బగు అకార ఉకార మకారంబుల న్యాసంబుసేసి, మఱియు బిందుయుక్తప్రణవంబును సర్వాంగుళులయందు న్యాసంబుసేసి, వెండియు నాప్రణవంబుచే కరతలకరపృష్ఠంబుల సమ్మార్జనం బొనర్చి, యివ్విధంబున కరన్యాసానంతరంబున నాభిహృదయ మూర్ధంబుల గ్రమంబున బిందుయుక్తం బగు అకార ఉకార మకారంబుల న్యాసం బొనర్చి, వెండియు మూర్ధాదిపాదాంతంబుగ బిందుసహితప్రణవన్యాసంబు సేయుచు, ఇవ్విధంబున కరన్యాస అంగన్యాసం బొనర్చిన యనంతరంబున "ఓం భూరగ్న్యాత్మనే హృదయాయ నమః" యనుచు దక్షిణకరచతురంగుళులచే హృదయస్పర్శనంబువలన స్వహృదయస్థితమంత్రదేవతకు నమస్కరించి, మఱియు "ఓం భువః వాయ్వాత్మనే శిరసే స్వాహా" యనుచు దక్షిణకరాంగుళచతుష్టయంబున శిరస్సున నున్న మంత్రదేవతాస్పర్శనంబుచే నందు గల పరమచంద్రా

---

1. మోదులు

మృతంబును నిజమూలాగ్నియందు కరగించి, మఱియు "ఓం సువః సత్యాత్మనే శిఖాయై వషట్" అని శిఖయందున్న ఊర్ధ్వజ్వలనస్వభావపరమశివచైతన్యంబును ఊర్ధ్వాంగుష్ఠముష్టిచే అధఃకరించి, మఱియు "ఓం మహః బ్రహ్మాత్మనే కవచాయ హుం" అనుచు అధోముఖశివచైతన్యంబును తనశరీరంబునందలి ప్రతిరోమకూపంబులయందు విజృంభించునట్లు కరద్వయతర్జనులచే వజ్రకవచంబున నిరోధించి, మఱియు "ఓం జనః జ్ఞానాత్మనే నేత్రత్రయాయ వౌషట్" అనుచు దక్షిణకరమధ్యమాంగుళిత్రయంబున నేత్రస్పర్శనంబుచే నాపరమశివచైతన్యంబును సర్వత్ర స్ఫురించునట్లభివ్యక్తంబు చేసి, "ఓం తపః సత్యం సత్యాత్మనే అస్త్రాయ ఫట్" అనుచు బాహుమూలంబులయందు అంగుష్ఠతర్జనులచే ధ్వని బుట్టునట్లుగా అస్త్రం బొనర్చి, మఱియు పూర్వాదిదశదిక్కులయందు రక్షణార్థంబుకొరకు పరమశివచైతన్యరూపం బగు నా యస్త్రంబును ఇంద్రాదిలోకపాలకహస్తంబులందుంచి, మఱియు "ఓం భూర్భువస్సువః అస్త్రాయ ఫట్" అనుచు నాదిక్పాలకులకు అన్యోన్యసంబంధంబు సేయవలయు, నీషడంగపల్లవార్థం బెల్లను సకలమంత్రంబులకును సమానం బగు నిది బ్రహ్మకవచం బనంబడును. ఈబ్రహ్మకవచంబు ధరియించినాతండు బ్రహ్మాస్త్రకాలదండవజ్రాయుధాదులచే నభేద్యుం డగు. సురనరాదులచే పూజ్యుం డగు.

ప్రణవన్యాసము

మఱియు నీక్రమంబున కరన్యాస దేహన్యాస అంగన్యాసంబులు సేసిన యనంతరంబ జగం బెల్లను తప్తాయఃపిండంబునుంబోలె ప్రణవజ్యోతివ్యాప్తం బనియెడు అనుసంధానంబుచే నైనను, కాక తనమూలాధారాద్యఖిలచక్రభేదినియగు సుషుమ్నానాడిమధ్యగతవిద్యుల్లేఖాత్మకబిందుచింతనయం దైనను, లేక మఱియు హృత్కమలకర్ణికాగ్రసోమసూర్యాగ్నిమండలత్రయమధ్యంబున మహేశధ్యానయుక్తంబుగ నైనను, పదిలక్షల జపంబుచే పురశ్చరణంబు సేసిన యనంతరంబ ప్రణవమంత్రంబు సిద్ధించి, మఱియు సకలపాపక్షయంబును, సత్కర్మసిద్ధియును, అష్టమహైశ్వర్యంబులును, సమస్తవిద్యలును [1]యథేష్టంబుగ నిచ్చుట సత్యం బని యెఱింగి యనంతరంబున ఆమంత్రంబులలోన ఆత్మప్రసాదం

1. యథేష్టంబుల

బనునదియే సర్వాత్ములయందు రేచకపూరకంబు లనెడు ప్రాణాపానరూప రవిచంద్రులతో గూడి దేహం(బు) వహింపుచు హంసః సోహం బను నివ్విధం బగుచు జీవమంత్రం బనియును హంసమంత్రం బనియును అజపాగాయత్రి యనియును నామధేయంబులం గలిగియు, ప్రాణాయామమంత్రపూర్వకం బై మీఁద నామంత్రి బునకు హంస ఋషి, అవ్యక్తగాయత్రి ఛందస్సు, పరమహంస దేవతా, బిందుయుక్తహంకారంబు బీజంబు, స్వాహా అను శక్తి, సోహం బను కీలకంబు, పరమహంసప్రసాదార్థం బగు జపంబు వినియోగంబు లని స్మరించి, మఱియు "హాం సాం సూర్యాత్మనే అంగుష్ఠాభ్యాం నమః. హం సీం సోమాత్మనే తర్జనీభ్యాం నమః, హం సూం నిరంజనాత్మనే మధ్యమాభ్యాం నమః, హం సైం నిరాభాసాత్మనే అనామికాభ్యాం నమః, హం సౌం అవ్యక్తాత్మనే కనిష్ఠికాభ్యాం నమః, హం సః అతనుసూక్ష్మాత్మనే కరతలకరపృష్ఠాభ్యాం నమః" అనుచు కరన్యాసం సేసి, అనంతరంబున క్రమంబున హృదయాదికరాంతం బగు షడంగంబులయందు నాయాపల్లవంబుల గూడి అంగన్యాసంబు సేసి, మఱియు హృత్కమలకర్ణికామధ్యంబున శ్వేతవర్ణుండు, పరశుమృగవరదాభయకర యుగళుండును, సర్వలక్షణసంపన్నుండును నగు నుమాపతిధ్యానయుక్తంబుగా శ్రీగురూపదేశంబువలన అరుణోదయసమయంబున నా యజపామంత్రజపంబు సూర్యోదయాది సూర్యోదయాంతం బగు దిన మొక్కంటికి నిరువై యొక్క వేయునార్నూరు నూరుసంఖ్య యగును.

అవియు ఆధారాదిబ్రహ్మరంధ్రాంతం బగు సప్తచక్రమండలంబులయందు గ్రమంబున నాధారచక్రంబు మొదలుగా శ్రీగణేశుని కారునూరును, బ్రహ్మకు నారువేలును, విష్ణువుకు నారువేలును, శివున కారువేలును, జీవాత్మకు వేయును, పరమాత్మకు వేయును, శ్రీగురువులకు వేయును "అజపాగాయత్రీమంత్రజపం నివేదయామి" యని సమర్పించి, ఇవ్విధంబున జపంబు సేయు నతండు సమస్త పాతకంబులవలన నివృత్తుం డై ఆయురారోగ్యంబుల భోగమోక్షంబుల బొందు నని [1]నిర్ధారణంబు.

---

1. నిర్ధారించి

పంచాక్షరవిధానము

మఱియు నామంత్రంబులయందు మూలపంచాక్షరం బొక్కటియే ముఖ్యం బై విద్య యనియును, శివం బనియును, శైవం బనియును, శివహృదయం బనియును, సూత్రం బనియును పర్యాయనామంబుల గలిగి వేదాగమపురాణంబుల ప్రసిద్ధం బై సూక్ష్మమంత్రం బైనను వటబీజంబునుంబోలె మహార్థంబు గలిగి సకలశివభక్తులకు తానే జపించ యోగ్యం బై ప్రణవపూర్వకం బగు భూతాదిసకలపంచవర్ణాత్మకం బై నకారాదియకారాంతం బగు ఆ రక్షరంబులు గలిగి నిష్కామజపంబున భుక్తిముక్తిప్రదం బైన పంచాక్షరమంత్రంబును మొదట శ్రీగురుముఖంబున నర్ఘసమేతంబుగ నెఱింగి యథాశక్తి గురుదక్షిణ యొసంగి, మఱియు నా శ్రీగురుని యాజ్ఞవలన నామంత్రంబు సిద్ధించుకొఱకు మునుపు జెప్పిన శుభమాసాదివిధుల నెఱింగి, మఱియు జలస్నాన భస్మస్నానాదు లాచరించి తన దేహబలం బెఱింగి, శాకమూలఫలక్షీరాదిమితాహారి యై మఱియు నక్షరంబున కొకలక్ష జపంబుగా నారు లక్షలు జపంబునకు దిన మొక్కంటికి పండ్రెండువేల జపంబు సేయువాఁడై, పాలు నెయ్యిచే నైనను పాలాశకుసుమంబుల నైనను వెయ్యి హోమంబును, లక్ష తర్పణంబును పురాణోక్తిం జేయవలయును. అట్లు గాదైనను కల్పోక్తం బగు నిరువదినాలుగు లక్షజపం బైనను పూర్వోక్తసంఖ్యాక్రమంబున హోమతర్పణంబు లొనర్చి బ్రాహ్మణభోజనంబు [1]సేయవలయును.

ఇవ్విధంబున పురశ్చరణ సేసిన యనంతరంబున దినం బొక్కంటికి నూటయెనిమిది యైనను, యిన్నూటయాభై యైనను, యిన్నూ రైనను, మున్నూ రైనను, వెయ్యైనను, పండ్రెండువే లైనను, సంఖ్యానియమపూర్వకంబుగ నిత్యజపంబు సేయవలయును. అందు లోపం బైన తజ్జపఫలంబు రాక్షసు లపహరింతు రని యెఱుంగవలయును. మఱి యిందు పురశ్చరణ సేయక సంఖ్యానియమంబున దేహాంతపర్యంతముగా సేయుట నిత్యజపం బగు. అది కనిష్ఠం బగు. పురశ్చరణంబు సేసి విడుచుట మధ్యమ మనంబడు. పురశ్చరణ సేయు పిమ్మట సంఖ్యానియమపూర్వకంబుగ ప్రాణాంతంబుగా సేయుట పురశ్చరణపూర్వకనిత్యజ(ప)ంబు.

---

1. సేయుట

ఇది యుత్తమం బని విభాగించి, వెండియు మంత్రజపప్రారంభంబున ప్రాణాయామత్రయం బాచరించి, మఱియు నామంత్రంబునకు వామదేవుండు ఋషి, పంక్తి ఛందస్సు. సదాశివుం డధిదేవత, ప్రణవంబు బీజంబు, ఉమా శక్తి, ఉదాత్తస్వరంబు, శ్వేతవర్ణంబు, భోగమోక్షార్థం బగు జపంబు(న) వినియోగం బని స్మరించి; మఱియు పిండబ్రహ్మాండంబులయందు భూమ్యాది యత్నాంతం బగు నారును గ్రమంబున నకారాదిప్రణవాంతం బగు నక్షరాత్మకం బని యనుసంధానంబు సేసి, మఱియు నామంత్రంబుచే కరన్యాసంబు సేసి యందు కరద్వయాంగుష్ఠాదికనిష్ఠాంతంబుగా యకారాదినకారాంతం బగు ప్రత్యేకబిందుసమేతంబుతో మంత్రబీజంబు లొక్కంటికి బిందుసమేతంబుగా ప్రణవద్వయంబు నాద్యంతంబునందు గూర్చి యాయంగుళ్యాద్యగ్రపర్యంతంబుగా జేయుట సృష్టిన్యాసం బనంబడు.

మఱియు కనిష్ఠాద్యంగుష్ఠాంతంబుగా నకారాది యకారాంతం బగు వర్ణంబుల నాక్రమంబున నాయంగుళ్యగ్రంబున నాదిపర్యంతమును జేయుట సంహారన్యాసం బనంబడు. మఱియు అంగుళ్యాదితర్జన్యంతంబుగా శికారాది నకారాంతం బగు నక్షరంబుల నాయంగుళిమధ్యంబుచే నాద్యగ్రపర్యంతంబుగా జేయుట స్థితిన్యాసం బనంబడు. మఱియు నాయంగుళుల పర్వంబు మంత్రాక్షరంబు [1]లారీతి నుత్పత్త్యాదిభేదంబుల నెఱింగి న్యాసంబుసేయుచు, మఱియు ప్రత్యేకాంగుళులయందును సంపుటీకరించి ప్రణవన్యాసంబు సేసి, మఱియు నాకరద్వయంబు (నాయాచతు)రంగులంబులనె నా(యా)యంగుష్ఠంబుచే నంగుష్ఠంబున నాయాతర్జనిచే న్యాసంబుసేసి, మఱియు కరతలద్వయంబు నకు బిందుయుక్తప్రణవత్రయంబుచే వామకరంబు దక్షిణకరంబుచేతను దక్షిణకరంబు వామకరంబుచేతసు నాకరంబుల ననులోమవిలోమంబులుగ సమ్మార్జనంబుసేయుట సృష్టిన్యాసం బనంబడు. విలోమంబుగ సమ్మార్జనంబు సేయుట సంహారన్యాసం బనంబడు. ఇవ్విధంబున కరన్యాసంబు సేసి తదనంతరంబున దేహన్యాసంబునందు మూర్ధ, ముఖ, కంఠ, హృదయ, గుహ్యా, పాదంబులయందు క్రమంబున ప్రణవాదియకారాంతంబుగ ప్రత్యేక

1. లాలితి

బిందుసమేతం బగు మంత్రాక్షరంబుల బిందుయుక్తప్రణవద్వయసంపుటంబుగా సేయుట సృష్టిన్యాసం బనంబడు. మఱియు నాక్రమంబుననే పాదాదిమూర్ధ పర్యంతంబుగాను ప్రణవాదియకారాంతంబుగా సేయుట సంహారన్యాసం బనంబడు.

హృదయ, గుహ్య, పాద, మూర్ధ, ముఖ, కంఠంబులయందు క్రమంబున ప్రణవాదిమకారాంతంబుగా సేయుట స్థితిన్యాసం బనంబడు. మఱియు సర్వ మంత్రంబులచే శిరసాదిసర్వాంగంబును న్యాసంబు సేయవలయును. మఱియు నంగన్యాసంబునందు కనిష్ఠాంగుష్ఠయోగంబున హృదయంబును, అనామికాంగుష్ఠ యోగంబున మూర్ధంబును, మధ్యమాంగుష్ఠయోగంబున శిఖా, కరద్వయ తర్జనులచే కవచంబును, దక్షిణకరమధ్యాంగుళిత్రయంబుచే నేత్రంబును, దక్షిణ చతురంగుళులచే వామకరతలంబున తాళత్రయంబుచే నస్త్రంబును, ప్రణవాది యకారాంతం బగు నక్షరంబులచే పూర్వోక్తక్రమంబున నాయాపల్లవార్ధంబుల వెలింగి చేయుటయు సృష్టిన్యాసం బనంబడు. మఱియు మంత్రవర్ణభేదంబులు లేక అస్త్రాదిహృదయాంతంబుగా సేయుట సంహారన్యాసం బనంబడు. మఱియు కవచాదశిఖాంతంబుగా జేయుట స్థితిన్యాసం బనంబడును. మఱియు నీశానాది సద్యోజాతాంతంబుగా జేయుట సృష్టి, సద్యో(జాతా)ది ఈశానాంతం బగునది సహారంబు. అఘోరాదితత్పురుషాంతం బగునది స్థితిన్యాసం బనంబడు.

ఈపంచబ్రహ్మన్యాసంబులచే కర దేహ అంగత్రయంబులందు జయ (సిద్ధియ)నంతరంబున బూర్వాది ఊర్ధ్వాంతం బగు పంచదిక్కులయందు నకారాది యకారాంతం బగు నక్షరంబుల నాక్రమంబుననే స్థాపింపవలయు. మఱియు నంగుష్ఠతర్జనులచే ధ్వని పుట్ట దశదిక్కులయందు నస్త్రపల్లవంబుల బ్రయోగింప వలయు. మఱియు యకారాదినకారాంతంబు సృష్టిమంత్రం బనంబడు. నకారాదియకారాంతంబు సంహారమంత్రం బనంబడు. శికారాదిమకారాంతంబు స్థితిమంత్రం బనంబడు. అందు స్త్రీశూద్రులు ప్రణవంబులేక నమోంతంబుగా స్థితిమంత్రంబు జపంబు సేయవలయు. ఆజపంబు సేయునప్పుడు సాంబశివు నైనను, సదాశివమూర్తి నైనను, తాండవాకారం బైనను, ధ్యానంబు సేయుచుండవలె నని నిర్వహించి; మఱియు క్రమంబున పురశ్చరణంబు సేయకే

సకలాంగికం బై బిల్వవృక్షంబు నాశ్రయించి యొక్కదినంబుననే అనంతజపం బై సకలమంత్రంబులకు పురశ్చరణ యగు ననుచు నీశ్వరగీతలు మొదలైన పురాణంబుల చెప్పంబడుట కారణంబుసేసి, ఆపురశ్చరణచే సిద్ధం బగు పంచాక్షర మంత్రంబు పర్వతాగ్రంబున నొకలక్ష జపంబుసేసిన ఆయురభివృద్ధి యగు; మహానదీతీరంబున రెండులక్షల జపంబుసేసిన ఆయురభివృద్ధి యగు. దూర్వంబులు, తిలలు, [1]అమృతవల్లి(మొద)లగు తీగల పదివేలు మంత్రించి హోమంబుసేసిన ఆయురభివృద్ధి యగు. అశ్వత్థంబును ముట్టికొనుచు రెండులక్షల జపంబుసేయ నపమృత్యుపరిహారం బగు. ప్రతిశనివారంబులందున అశ్వత్థంబును రెండుహస్తంబుల బట్టి నూటయెనిమిది జపంబుసేసిన అపమృత్యు తొలంగును. ఆదిత్యాభిముఖుం డై లక్ష జపం బొనర్చి అర్కకుసుమంబుల నూటయెనిమిది హోమంబుసేయ సకలవ్యాధులు హరించును. ఒకమాసపర్యంతంబుగ ప్రతిదివసంబును నుదయసమయంబున నూటయెనిమిదిమారులు ఉదకం బభిమంత్రించి లోనికిం గొన కుక్షిరోగంబు హరించును. పాలాశకుసుమంబుల పదివేల హోమంబుసేయ సర్వవ్యాధిహరణం బగు. నదీతోయపూర్ణకుంభంబు ముట్టుకొని పదివేల జపం బొనర్చి యా[2]జలంబున స్నానంబుసేసిన సకలవ్యాధినివృత్తి యగు. చంద్రసూర్యగ్రహణంబులయందు సముద్రగామి యగు నదియందు ఉపవాసనియతుం డై కూర్చుండి గ్రహణాదిగ్రహణాంతంబుగ [3]బ్రాహ్మీరసంబు నూటయెనిమిదిమారు లభిమంత్రించి లోనికిం గొన నిహమందుననే సర్వశ్రుతిపారంగతుం డగు. ప్రాతఃకాలంబు స్నానంబుసేసి నిత్యక్రియాసంపన్నుం డై పాలాశపత్రమందు విభూతి నైనను, ఆజ్యం బైనను, పంచగవ్యంబున నైనను నించి హస్తంబుచే మోచి వెయ్యాన్నెనిమిది జపంబుసేసి లోనికిం గొన సకలవిద్యాసంపన్నుం డగు. బిల్వచ్ఛాయ నాశ్రయించి పదివేల జపంబుసేసి ఆబిల్వఫలపత్రకుసుమంబు(ల)చే హోమంబుసేయ సకలైశ్వర్యసమృద్ధి యగు. ఛిద్రంబులు లేని పాలాశకుసుమంబుల పదివేల హోమంబుసేసిన సర్వలక్షణసంపన్నుం డగు పుత్రుండు (కలుగును). ఆపాలాశకుసుమంబుల వెయ్యాన్నెనిమిది హోమంబు సేసిన నక్షత్రగ్రహపీడానివారణం బగు. స్నానంబుసేసి జపంబుసేసి ఘృతంబుచే నూటయెనిమిది హోమంబుసేసిన స్వప్నశాంతి యగు.

---

1. అమరవెల్లిలగు 2. జపంబున 3. బ్రహ్మి

సంఖ్యాఫలము

చంద్రసూర్యగ్రహణంబులయందు శివలింగపూజ విధియుక్తంబుగ చేసి ఆలింగసన్నిధియందు పదివేల జపంబుసేసిన సర్వసిద్ధి యగు. ప్రతిదినంబును పదనొకండుమూట్లు అన్నం బభిమంత్రించి భుజించిన కృత్రిమంబులు తొలంగును. మఱియు నామంత్రం బెట్లనిన— నూటయెనిమిదిజపంబుచే నిత్యకర్మలోప నిషిద్ధాన్నస్వీకారదోషం బోరయును. పదివేలు అధికం బగు లక్ష జపంబువలన మహాపాతకంబును తొలంగును. ఏభైయయిదు వేలు జపంబున పాతకంబుల నివారించును. ఇరువదియేడువేలున్నేనూరు జపంబువలన నుపపాతకంబులం బరిహరించును. అయిదువేలు జపంబునం దధిపాతకంబులం బోమొత్తును. తత్వంబునకు నొక్కొక్కలక్షసంఖ్య నిరువదేనింటిని నిరువదేనులక్ష జపంబుసేసిన భూమ్యాది పంచవింశతితత్వంబులం బారించును. ఏనూరులక్షల జపంబువలన సర్వకారణం బగు నీశ్వరత్వంబు నొసంగు. నూరులక్షల జపంబువలన రుద్రత్వంబు నొసంగు. ఎనుబదిలక్షల జపంబువలన విష్ణుత్వంబు నొసంగు. అరువదిలక్షల జపంబువలన బ్రహ్మత్వంబు నొసంగు. ఇరువదినాల్గులక్షల జపంబువలన విరాడాత్మత్వంబు నొసంగు. లక్ష జపంబువలన దీర్ఘాయు వగు. మఱియు నాపంచాక్షరమంత్రంబును వాయుజయుం డై యర్ధరాత్రియందు పదివేలజపంబు సేసిన నాదసిద్ధి యగు. తత్సంఖ్యాజపక్రమంబుననే బ్రహ్మసిద్ధి యగు. ఆలస్యంబు లేక వాయుజయుం డై మధ్యరాత్రియందు లక్ష జపంబుసేసిన సర్వాంధకారనివర్తకం బగు బిందుదర్శనం బగు. మధ్యరాత్రియందు వాయుజయుం డై లక్ష జపంబులు సేసిన సర్వసిద్ధులు గలుగు ననుచు, నివి మొదలగు వినియోగంబు విధించి, మఱియు నీపంచాక్షరాదిసకలమంత్రప్రారంభంబున [1]శుభ(మాస)వాస(రా)ది విధిక్రమంబుల విచారింపవలయును.

మాసతిథివారనక్షత్రాదుల ఫలము

అందు చైత్రమాసంబున దుఃఖం బగు, వైశాఖమాసంబున రత్నలాభంబు, జ్యేష్ఠంబున మృత్యు వగు, ఆషాఢంబున బంధునాశంబు, శ్రావణంబున పూర్ణా

---

1. శుభవాసాది

యువు, భాద్రపదంబున ప్రజాహానియు, [1]ఆశ్వయుజంబున శుభంబు, కార్తికంబున సర్వసిద్ధి, మార్గశిరంబున మాంగల్యంబు, పుష్యంబున హాని యగు, మాఘంబున బుద్ధివృద్ధి, ఫాల్గుణంబున సకలాభీష్టసిద్ధులు నగు నని మాసంబులు నిర్ణయించి; మఱియు మేషాది మీనాంతం బగు పండ్రెండు రాసులయందు మేష, మిథున, సింహ, తుల, ధను(స్సు), కుంభంబు లారురాసులును అశుభంబులు, తక్కినరాసులు శుభంబు లనుచు రాశిఫలంబులు నిర్ణయించి; మఱియు పాడ్యమి, చతుర్థి, షష్ఠి, అష్టమి, నవమి, చతుర్దశి, పున్నమ, అమావాస్య లనియెడు నియ్యెనిమిదియును అశుభంబులు, తక్కిన తిథులను శుభంబు లనుచు తిథుల ఫలంబులు నిర్ణయించి; మఱియు ఆదిత్య, మంగళ, శనివారంబు లశుభంబులు, తక్కినవి శుభంబులు.

మఱియు నక్షత్రంబులయందు మఖ, మృగశిర, హస్త, స్వాతి, మూల, అనూరాధ, రోహిణి, రేవతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర లనియెడు పదునొకండును శుభంబులు, తక్కినవి అశుభంబులు. మఱియు యోగంబులయందు విష్కంభ, శూల, గండ, అతిగండ, వ్యాఘాత, వజ్ర ధృతి, ధ్రువ, వైధృతి, వ్యతీపాత, పరిఘ లనియెడు నేకాదశయోగంబులు అశుభంబులు, తక్కినవి శుభంబులు. మఱియు కరణంబులయందు శకుని, చతుష్పాత్, నాగవ, కింస్తుఘ్న, వణిక్, భద్ర లని యారును అశుభంబులు, తక్కినవి శుభంబులు. మఱియు శుభతిథియందు శ్రీయును, శుభవారంబున నాయువు, శుభనక్షత్రంబున పాపక్షయంబు, శుభయోగంబున రోగనివృత్తి, శుభకరణంబున కార్యసిద్ధి యగుటంజేసి మంత్రజప ప్రారం(భం)బునందు నివియెల్ల [2]విచారించవలయును.

జపమాలికావిధానము

మఱియు నామమంత్రజపంబునకు మొదట జపమాలిక సంపాదింపవలయును. అందు నుత్తరోత్తరగుణవిశిష్టం బగు మాలికలలోపల నంగుళులయం దైనను, కాకున్న నాయ గుళులయందు మధ్యమ అనామికలు రెంటి నడిమధ్యరేఖలు రెండును మేరువుగా, తక్కిన మఖ్యాంగుళుల అగ్రరేఖలం దొడిగి ప్రదక్షిణంబుగ పది రేఖల నంగుష్ఠాగ్రంబుచే ముట్టిముట్టి సేయుట నిత్యకర్మాదులకు, శంఖమణిమాలిక

1. ఆశ్వీజంబున 2. విచారించవలయునని యంగీకరించి

ఐశ్వర్యాదులకు, స్ఫటికమణిమాలిక మోక్షాదులకు, పద్మాక్షమాలిక పుష్టిసౌఖ్యాదులకు, పుత్రజీవమణిమాలిక పుత్రపశుధాన్యాద్యభివృద్ధులకు, ప్రవాళమణిమాలిక వశ్యధనధాన్యసౌభాగ్యముక్త్యాదులకు, ముక్తామణిమాలిక సర్వవిద్యాదులకు, మాణిక్యమణిమాలిక లోకవశ్యస్త్రీవశ్యాదులకు, మరకతమణిమాలిక శత్రుజయాదులకు, కుశగ్రంథిమాలిక పాపక్షయవిద్యాభివృద్ధులకు, సువర్ణరజతమణిమాలికలు శ్రీకామ్యకర్మాదులకు, మాతృకాక్షరమాలిక వాక్సిద్ధ్యాదులకు, పాదరసమణిమాలిక పూర్వోక్తసకలకార్యంబులకు, రుద్రాక్షమాలిక భోగమోక్షంబులకు నని యంగీకరించి;

జపమాలికామణుల సంఖ్యాఫలము

మఱియు నారుద్రాక్షమాలికయందు మేరుశూన్యం బగు పదునొకండుమణుల మాలికవలన నేకాదశరుద్రప్రీతియును, పదిహేనుమణుల మాలికవలన [1]నభిచారక్రియయును, నిరువైయైదుమణుల మాలికవలన ముక్తియు, నిరువైయారుమణుల మాలికవలన ధనవృద్ధియు, నిరువదేడుమణుల మాలికవలన సర్వార్థసిద్ధియును, నిరువైయెనిమిదిమణుల మాలికవలన పుష్టియు, ముప్పదిమణుల మాలికవలన నర్థలబ్ధియు, ముప్పదిరెండుమణుల మాలికవలన జయలక్ష్మియు, నేబదిమణుల మాలికవలన కామ్యకర్మప్రవృత్తియు, నేబదినాల్గుమణుల మాలికవలన సర్వసిద్ధియు, నూరుమణుల మాలికవలన క్షిప్రసిద్ధియు, నూటయిదుమణుల మాలికవలన భోగమోక్షంబులును, నూటయెనిమిదిమణుల మాలికవలన భుక్తిముక్తు లగును.

జపమాలికామణుల ప్రమాణము – తంతులక్షణము

అనుచు నొడంబడి; మఱియు నామాలికలకు ఆమలకప్రమాణంబు లగు మణులు ఉత్తమంబులు. బదరీఫలప్రమాణంబులు మధ్యమంబులు. చణకప్రమాణమణులు కనిష్ఠంబు లగును. అందు అతిస్థూల, అతిసూక్ష్మ, భిన్న, లఘు, వ్రణ, కంటక, జీర్ణ, పూర్వధారణాదిదోషంబులు లేక; దృఢ, వృత్త, సువర్ణ, దృష్టి, ప్రీతి మొదలగు సల్లక్షణంబులుగల మణులచే నాయామాలికలకు సువర్ణ,

1. నభిచారక్రియయును

రజత, తామ్ర, సీసంబులు మొదలగు కమ్ములచే నైనను, పంచవర్ణంబులు గల పట్టునూలున నైనను, తెల్లని దూదిప్రోఁగుల నైనను, వాటియందు నవీనం బగు పవిత్రం బైన సూక్ష్మం బగు ప్రోఁగు లిరువదియేడుగ నెంచి సమభాగంబున ముప్పిరి గూడినది యుత్తమం బగు. ఇరువదియొక్కప్రోఁగు ముప్పిరి గూడినయది మధ్యమం బగు. పదిహేను ముప్పిరిగూడినది కనిష్ఠం బగు.

జపమాలికానిర్మాణప్రకారాదులు

అనుచు నెఱింగి; మఱియు నాసూత్రము పట్టినది మూలం బగు, పురిగూడినయది యగ్రం బగు, అదియు సుగంధలేపనాదుల సంస్కారంబు చేసి. మఱియు ప్రక్షాళనాదుల పరిశుద్ధంబై, స్థూలం బగు నామణుల సూత్ర మూలంబున సూక్ష్మం బగు మణుల నగ్రంబున గోపుచ్ఛాకారంబుమంబోలె సరంబు గట్టి, ముఖముఖంబులు సంయోగించి, మఱియు మణిమణు లొరయ కుండ రెండుచుట్లు ముడివేసి బిగియించి, మఱియు మూలాగ్రంబులు నొకటి గూడి మాలికాగణసంఖ్యకు వేరుగా నొకటి మేరువుగా జేసి బిగించి జపమాలిక నొనర్చి, యనంతరంబున శ్రీగురుహస్తంబుచే పంచగవ్యపంచామృతంబుల నభిషేకం బొనర్చి, మఱియు జలస్నానగంధపుష్పాక్షతాదుల ప్రత్యేకం బొక్కొక్కమణి నంటి యంటి [1]సమంత్రకంబుగ నర్చించి దండనమస్కారాది విధుల గురూపదిష్టంబులుగ జపమాలిక వడసి, తాను సదా జపంబుసేయునది మొదలుగా మాలికకు జలకుసుమంబులచే నర్ఘ్యంబు శుక్తిముద్రచే మంత్ర సహితంబుగా నొసంగి, మఱియు నాజపమాలిక స్థూలాదిసూక్ష్మాంతంబుగా జపియించుట యుత్పత్తిస్థితి యగు, [2]స్థూలాదిసూక్ష్మాంతంబుగా జపియించుట సంహారం బని యెఱింగి; పరదృష్టిగోచరంబు గాకుండునట్లుగ శీఘ్రంబునుం గాక మందంబునుం గాక ప్రత్యేకమణి యొక్కొక్కటిగా మంత్రోచ్చారణంబు సేయునప్పుడు [3]ప్రమాదవశంబున మాలిక పతనంబైన మంత్రహాని యగుటం జేసి, వెండియు నామొదటియట్ల ప్రారంభించి మేరువు నుల్లంఘించక జప కాలంబుల జపంబుజేసి యనంతరంబున శుచిప్రదేశంబున నునుచుట, ఇది

1. సమంత్రకంబున 2. "సూక్ష్మాదిస్థూలాంతంబుగా" యనియుండదగునేమో: 3. ప్రమదావశంబున

జపమాలికాలక్షణంబు. మఱియు గృహగోష్ఠ, నదీతీర, సముద్రతట, గిరి, పుణ్యాశ్రమ, దేవాలయాదులు జపక్రియలకు ఉత్తరోత్తరవిశేషస్థానంబులు. అందు జలసన్నిధి, దీపసన్నిధి, సూర్యసన్నిధి, శివసన్నిధులు జపంబునకు ఉత్తరోత్తరవిశిష్టంబు లగును. మఱియు పూర్వాభిముఖంబుచే వశ్యంబును, దక్షిణాభిముఖంబున నభిచారంబును, పశ్చిమంబున ధనలాభంబును, ఉత్తరంబున శాంతియును, ఆగ్నేయ బున నాకర్షణ బును, నైఋతియందు విద్వేషణంబును, వాయవ్యంబున నుచ్చాటనంబును, ఈశాన్యంబున మోక్షసిద్ధి యగును.

ఆసనభేదఫలము-జపకాలనిషిద్ధంబులు-అంగలక్షణ, న్యాసనియమాదులు

అని విచారించి, మఱియు వంశాసనంబున దరిద్రంబును, పాషాణాసనంబున వ్యాధియును, భూమ్యాసనంబున దుఃఖంబును, మంత్రహానియు, దారుకాసనంబున దౌర్భాగ్యవ్యాధులును, తృణాసనంబున యశోహానియు, పల్లవాసనంబున చిత్తభ్రాంతియు, కృష్ణాజినంబున జ్ఞానసిద్ధియు, వ్యాఘ్రచర్మాసనంబున మోక్షలక్ష్మియు, వస్త్రాసనంబున వ్యాధినివృత్తియు, చిత్రకంబళాసనంబున సకలసౌఖ్యంబున గల్గును. అని నిశ్చయించి; మఱియు నభిచారక్రియకు కృష్ణవస్త్రాసనంబును, వశ్యాదిక్రియలకు రక్తవస్త్రాసనంబును, శాంత్యాదిక్రియలకు శుభ్రవస్త్రాసనంబును, సర్వార్థసిద్ధులకు చిత్రకంబళాసనంబు ముఖ్యంబై యుండు.

మఱియు నెనుబదినాల్గు యాసనంబులలో సిద్ధాసన, పద్మాసన, స్వస్తికాసన, వీరాసన, గోముఖాసన, సుముఖాసనంబులు జపకర్మంబులకు యోగ్యంబు లగు నాసనంబు లని యెఱింగి సుస్థిరాసనుండై, మఱియు వాహనంబును, మంచంబును, శిరోవస్త్రంబును, కుప్పసంబును, దిగంబరంబును, ముక్తకేశంబును, అశుచిత్వంబును, బహుభాషణంబును, ఆవులింతయు, తుమ్ము, తూగిడుటయు, నీచప్రాణిదర్శనంబును, క్రోధంబును, వ్యాకులంబును, నివిమొదలగునవి జపకాలంబున కారానివగుట నెఱింగి; నిర్వికారంబున కాష్ఠమౌనంబున సమగ్రీవశిరశ్శరీరి యై మనోదృష్టు లేకాగ్రతచే ధ్యానముద్రాసమన్వితుండై, మఱియు భస్మరుద్రాక్షాభరణగురుపాదస్మరణపూర్వకంబుగ, మఱియు కనిష్ఠ, అనామిక,

అంగుష్ఠంబు ల(మ) నంగుళీత్రయంబులచే వామదక్షిణనాసాపుటంబులు బట్టి బ్రహ్మాధిదైవతం బగు ప్రణవాది యైన అకారంబును చింతింపుచు, ఇడయందు పవనంబు తన శక్త్యనుసారంబు పూరించి, మఱియు విష్ణ్వధిదేవత యగు ప్రణవమధ్యం బైన ఉకారంబును ధ్యానింపుచు నాపూరించిన వాయువును అందే కుంభించి, మఱియు రుద్రాధిదేవతాత్మక మగు ప్రణవాంతం బైన మకారంబును స్మరింపుచు నాకుంభించిన వాయువును మెల్లనే పింగళయందు రేచించి, మీఁద నామంత్రక్రమంబున వెండియు పింగళయందు పూరించి యుదరంబున కుంభించి ఇడయందు రేచించి, ఇవ్విధంబున ప్రాణాయామ [1]త్రయంబు సేసి, మఱియు సకలమంత్రంబులకు సాధారణం బగు ఋషి, ఛందస్సు, దేవత, బీజంబు, శక్తియు, కీలకంబును, స్వరంబును, సువర్ణంబును, స్థానంబును. అక్షరంబును, కళయు, తత్వంబును, అర్థచింతనాదు లనియెడు అంగంబులయందు ముఖ్యం బగు మంత్రప్రథమద్రష్ట యగు ఋషిని మస్తకంబున మంత్రాక్షరసంఖ్యారూపం బగు ఛందస్సును ముఖంబున, మంత్రవాచ్యం బగు నధిదేవతను హృదయంబున, మంత్రదేవతానామవర్ణవిశేషం బగు బీజంబు నాభియందును, మంత్రసిద్ధిప్రదం బగు కుండలిన్యాదిశక్తియును గుహ్యాంబున, మంత్ర విఘ్ననివర్తకం బగు [2]కీలకంబును పాదంబున, వేఱె, మంత్రరక్షకు లగు ఉమా విఘ్నేశ్వరుల స్తోత్రంబులయందును, వామదక్షిణభుజంబులయందును, ఋష యే నమః యనుచు నిక్రమంబున చతుర్థ్యంతనమస్కారపూర్వకంబుగ నాయాస్థానంబుల నంటి యంటి స్మరింపుచు, మఱియు నామంత్రంబులచే కరన్యాస దేహన్యాస అంగ న్యాసంబు లనియెడు న్యాసత్రయంబుల ఉత్పత్తిస్థితిసంహార భేదంబులును పూర్వోక్త క్రమంబున నెఱింగి విస్తరింపవలయు, నందు గృహస్థులకు ముత్తయిదువులకు విధవలకును స్థితిన్యాసంబు యోగ్యంబు, బ్రహ్మచారికి ఉత్పత్తిన్యాసం బర్హంబు, వానప్రస్థయతులకు సంహారన్యాసంబు యుక్తంబు.

అంగుళీనియమము - దేవతాపర్ణనిధుమము

మఱియు అంగుష్ఠంబువలన మోక్షంబును, తర్జనిచే శత్రుహానియును మధ్యాంగుళిచే నర్థసిద్ధియు, అనామికచే శాంతియును, కనిష్ఠంబుచే రక్షణంబును

1. మంత్రంబు 2. కీలకంబగు

నగును. అందు మధ్యాంగుష్ఠయోగంబున మాలిక ధరించి జపంబుసేయుట కనిష్ఠం బగు. తర్జన్యంగుష్ఠయోగంబున జపించుట మధ్యమం బనంబడు. అనామికాంగుష్ఠ యోగంబున జపించుట ఉత్తమం బనంబడును. మఱియు నిందు మధ్యాంగుష్ఠంబుల వలన వాచకజపం బగు. తర్జన్యంగుష్ఠయోగంబున నుపాంశుజపం బగు. అనామికా మధ్యమాంగుష్ఠంబులచే మానసజపం బనంబడు. పరశ్రుతిగోచర మగునట్లు ఉచ్చరింపుట వాచకం బనంబడు. స్వశ్రుతిగోచరంబుగ నోష్ఠస్పందనమాత్రంబుగ నుచ్చరింపుట ఉపాంశు వనంబడు. మంత్రవాక్యార్థచింతన సేయుట మానసం బనంబడు. అందు వాచకజపంబు క్షుద్రకార్యవినియోగంబు. ఉపాంశుజపంబు సకలసిద్ధులకును, మానసజపంబు మోక్షంబునకని నియమించి; మఱియు నామమంత్రంబుల వాచ్యవాచకసంబంధం బెఱింగి యనంతరంబున పంచబ్రహ్మషడంగంబులు ప్రథమావరణంబు, అనంతాద్యష్టవిశ్వేశ్వరులు ద్వితీయావరణంబు, ఉమాచండీశ్వరులు నందికేశ్వరమహాకాళభృంగిరిటిగణపతివృషభషణ్ముఖు లనియెడు అష్టగణేశ్వరులు తృతీయావరణంబు, ఇంద్రాద్యష్టలోకపాలకులును బ్రహ్మవిష్ణువులు చతుర్థావరణంబు. వజ్ర, శక్తి, దండ, ఖడ్గ, పాశ, అంకుశ, గదా, త్రిశూల, చక్ర, పద్మంబు లనియెడు దశాయుధంబులు పంచమావరణం బగు. బ్రాహ్మ్యాద్యష్టమాతృకలు షష్ఠావరణంబు, అష్టవసువులు సప్తమావరణంబు, ఏకాదశరుద్రులు అష్టమావరణంబు, ఆదిత్యాది నవగ్రహంబులు [1]నవమావరణం బగుటంజేసి పంచాక్షరాదిమంత్రాధిదేవతల నావరణ సహితంబుగ నైనను, నిరావరణంబుగ నైనను ధ్యానంబు జేసి జపింపవలయును.

మూర్తిధ్యానఫలము

ఆధ్యానంబునందు అభిచారగ్రహోచ్చాటనాదులకు కృష్ణవర్ణంబును, వశ్యాదులకు రక్తవర్ణంబును, ముక్త్యాదులకు శుక్లవర్ణంబుగా ధ్యానంబు సేయవలయు. మఱియు నామమంత్రాధిదేవతాధ్యానక్రమమందు మంత్రాధిదేవతకు అఘోరాది ఘోరమూర్తి యనియును, సదాశివాదిమిశ్రమూర్తి యనియును, సాంబశివాది శాంతమూర్తి యనియును త్రివిధమూర్తులు గలవు. అందు అఘోరమూర్తి ధ్యానంబువలన శీఘ్రంబున పాపరోగరిపుక్షయంబు లగు. మిశ్రమూర్తిధ్యానంబు వలన చిరకాలంబునకు సద(ల)క సిద్ధ్యాదులు గలుగు. శాంతమూర్తిధ్యానంబువలన

1. నవావరణం

చిరకాలంబుగాక శీఘ్రంబున శాంతిప్రజ్ఞాదులు గలుగు నని యెఱింగి ధ్యానంబు సేయవలయు. ధ్యానరహితంబుగా సేయుటయు గర్భజపం బగును. ఆధ్యాన యుక్తంబుగా జేయుట సగర్భజపం బగును. అందులోపలను గర్భంబుకంటె సగర్భంబు కోటిగుణితం బని యెఱింగి యనుసంధించి, మఱియు నామంత్రంబులకు ఆత్మగర్భం బనియును, శివగర్భం బనియును, శక్తిగర్భం బనియును గర్భత్రయం బులు గలవు. అందు ఆత్మగర్భం బైన ఫలియించ నసమర్థం బై యుండు. శివగర్భం బైన నపుంసకం బగు. శక్తిగర్భం బైన భుక్తిముక్తిప్రదం బగు, ననుచు నీక్రమంబు నెఱింగి, ఇవ్విధంబున విధ్యుక్తంబుగ జపంబుసేసి జపసమాప్తి యగు ననంతరంబున పూర్వోక్తం బగు విధికి విపరీతం బగు ప్రాణాయామత్రయంబుచే మొదటియట్ల ఋషిఛందోదేవతాదుల స్మరించవలయును అని విధించి; మఱియు నీమంత్రాది సకలక్రియలను గురూపదేశంబువలన నభ్యాసంబు సేయ సర్వార్థసిద్ధి యగు, లేకున్న యుక్తిశాస్త్రంబున ననుష్ఠింపరా దని దృఢంబు గైకొని యనంతరంబున, ఇవ్విధం బున భసితరుద్రాక్షధారణపంచాక్షరమంత్రవిధానసిద్ధుం డగు శుద్ధశైవునకు శివార్చ నంబె కర్తవ్యం బగు, నది యెట్లనిన—

శివార్చనావిధానము

మూలాభిషేచనంబున తరుశాఖోపశాఖాదికంబు లెల్లను ప్రబలం బగు చందం బున, ప్రాణోపహారంబుచే సకలేంద్రియసమూహంబు లెల్లను పరిపోషణం బగు విధంబున, శివార్చనం బొక్కటిచే నఖిలదేవతాసంతుష్టి యగుటంజేసి, చంద్రసూర్య మండల వహ్ని గంగాస్థండిలకలశపుస్తకసాలగ్రామాదిపూజాస్థానంబులలో లింగా ధిష్ఠానంబె విశేషం బగు నని, బ్రహ్మదేవుండు శిలామయలింగంబును, విష్ణు వింద్రనీలమయలింగంబును, ఇంద్రుండు రత్నమయలింగంబును, కుబేరుండు సువర్ణ మయలింగంబును, విశ్వేదేవతలు రజతమయలింగంబును, వాయువు ఇత్తిళిమయ లింగంబును, అష్టవసువులు కాంస్యమయలింగంబును, అశ్వినీదేవతలు మృణ్మయ లింగంబును, వరుణుండు స్ఫటికమయలింగంబును, అగ్ని అన్నమయలింగంబును, సూర్యుండు తామ్రమలింగంబును, చంద్రుండు ముక్తాఫలలింగంబు, నక్షత్రంబులు బహువర్ణలింగంబులు, బుధుండు మణిమయలింగంబు, శుక్రుండు [1]కర్పూరలింగంబు

1. కర్పోన్న

మంగళుండు విద్రుమలింగంబు, బృహస్పతి మాణిక్యలింగంబు, శని తామ్రలింగంబు, సప్తర్షులు [1]కుశగ్రంథిలింగంబులు, ధ్రువుండు నీలమణిలింగంబు, మార్కండేయుండు స్థాణుపాషాణలింగంబు, వసిష్ఠు(ం డు) దర్భమయలింగంబు, సనత్కుమారాది యోగులు నవనీతపాషాణలింగంబు, నాగంబులు ప్రవాళమయలింగంబు, రాక్షసులు అయోమయలింగంబులు, పిశాచులు త్రపుమయలింగంబు, గుహ్యకులు త్రిలోహమయలింగంబు, (దిక్పాల)కులు వజ్రమయలింగంబు, మన్మథుండు ప్రసూనమయలింగంబు, లక్ష్మి సరస్వతి శచీ మాతృకాదిమహాశక్తులు నానామయలింగంబులును, ఇవ్విధంబున శివలింగార్చనంబువలన తమతమ పదంబులయందు సుఖస్థితి నుండుటం జేసి, మానవులును స్వయంభులింగ, బాణలింగ, చలలింగ, సంకీర్ణలింగ, ప్రాణలింగంబులనియెడు పంచవిధలింగంబులయందు తమతమ శక్త్యనుసారంబున నర్చనాతత్పరులు గావలయు నని యంగీకరించి ;

శివపూజాభేదము—శుద్ధిలక్షణము

మఱియు నాశివపూజావిధికి దేశకాలస్థానప్రయోజనాదులచే తాంత్రికవైదికం బనియెడు ద్వివిధపూజాభేదంబులచే అంతశ్శౌచబాహ్యశౌచంబు లనియెడు ద్వివిధశౌచంబులవలనను, శోషణ, దాహన, ప్లావనక్రియలవలనను, ఆత్మశుద్ధి, [2]స్థానశుద్ధి, ద్రవ్యశుద్ధి, లింగశుద్ధి, మంత్రశుద్ధు లనియెడు పంచశుద్ధులవలనను [3]విస్తరింపుచు, అందు శౌచాచమనస్నానభస్మరుద్రాక్షధారణకవచమంత్రశాధ్యాసన్యాసాదిరచనంబులు సేయుటయు ఆత్మశుద్ధి యనంబడు. సమ్మార్జనానులేపన[4]వర్ణకగంధపుష్పధూపదీపాదినిర్మాల్యోపకరణంబులచే [5]చౌకంబు నలంకరింపుట [6]స్థానశుద్ధి యనంబడు. జలగంధాక్షతపుష్పాదుల నిరీక్షించి భస్మమంత్రోదకంబులచే సంప్రోక్షణంబు సేయుట ద్రవ్యశుద్ధి యనంబడు. అనామికామధ్యమాంగుళీమధ్యంబున, తర్జన్యంగుష్ఠమధ్యంబున యుగపత్పుష్పంబులు గ్రహించి "చండీశ్వరాయ నమః" యనుచు మొదట నిర్మాల్యవిసర్జనంబు సేసి, లింగపీఠంబును నిర్మలో(ద)కంబులచే ప్రక్షాళనంబు సేయుట లింగశుద్ధి యనంబడు. సకలపూజార్థంబునకై "ఓం నమశ్శివాయ స్వాహా" యనుచు నుచ్చరింపుట మంత్రశుద్ధి యనంబడు; ననుచు నంగీకరించి ;

---

1. కుశల్మగ్రంథిలింగంబు 2. స్నానశుద్ధి 3. విస్మరింపుచు 4. వర్ణక 5. చౌకంబక నలంకరింపుట 6. స్నానశుద్ధి

ముద్రికాభేదంబులు

మఱియు నస్త్రముద్ర, చక్రముద్ర, మహాముద్ర, శోధనీముద్ర, సంహార ముద్ర, పంచముఖీముద్ర, సురభిముద్ర, ద్రవ్యముద్ర, ముకుళికాముద్ర, పద్మముద్ర, శశకర్ణముద్ర, శక్తిముద్ర, బీజముద్ర, శాంతిముద్ర, ఆవాహనముద్ర, మనో(హా)ర ముద్ర, ధ్వజముద్ర, లింగముద్ర, గాయత్రీముద్ర, కాలకంఠముద్ర, శూలముద్ర, నమస్కారముద్ర, యోనిముద్ర, విచ్ఛోటనముద్ర, ఆచ్ఛాదనముద్ర, సంహారముద్ర లనియెడు సకల[1]ముద్రాలక్షణంబుల గురూపదిష్టంబున నెఱింగి; ఆయాయోగ్య క్రియలయందు ప్రయోగింపవలయు.

పీఠలక్షణము

మఱియు కూర్మ, అనంత, సింహ, విమల, యోగాదిపీఠంబులయందు ముఖ్యం బగు సింహాసనంబునకు శ్వేతరక్తపీతశ్యామవర్ణంబులు గల సింహాకారం బగు ధర్మజ్ఞానవైరాగ్యైశ్వర్యంబు లనియెడు నాలుగువిధంబులకు క్రమంబున ఆగ్నే యాదిక దిక్కుల పాదచతుష్టయంబులు, [2]రజోవృత్తిప్రభా(వ)రూపం బగు అధర్మ,అజ్ఞా న, అవైరాగ్య, అనైశ్వర్యంబు లనియెడు నాలుగింటికి క్రమంబున పూర్వాదిమహా దిక్కుల పాదచతుర్విధంబులును, మీఁద నణిమాదులు పూర్వాద్యష్టదిక్కుల దళం బులు, వామాదిసర్వభూతదమనాంతం బగు రుద్రులు పూర్వాద్యష్టదిక్కుల కేసరం బులు, వైరాగ్యంబు మధ్యకర్ణిక, వామాదిమనోన్మన్యంతం బగు నవశక్తులు పూర్వాదిమధ్యాంతం బగు కర్ణికాబీజంబులు; మఱియు నందుమీఁద అగ్ని రవి శశి మండలత్రయంబులు; అందుమీఁద తమోరజస్సత్వగుణంబులు; ఆమీఁద జీవాత్మ అంతరాత్మ పరమాత్మలు; ఆటమీఁద ఆత్మతత్వ, విద్యాతత్వ, శివతత్వంబులు. ఇవ్విధంబున నా[3]వృతం బగు సింహాసనంబును పరికల్పించి;

షట్క్రియలు

మఱియు నా యాసనాగ్రమందు శివలింగంబునకు ఆవాహన, ఆస్థాపన, సన్నిధాపన, సన్నిరోధన, సమ్ముఖీకరణ, అవకుంఠనం బనియెడు క్రియ లొనర్చి,

---

1. ముద్రాలక్షణంబు లనియెడు 2. రాజవర్త 3. నావృత్తంబగు

మఱియు పూజాప్రారంభాదిగా పూజాసమాప్తిపర్యంతంబును క్షాళనపాత్రజలం బుచే నడుగడుగుకు ముట్టి ముట్టి సకలక్రియలును నీశ్వరార్పణంబు సేయవలె నని యెఱింగి ;

పాద్యద్రవ్యాదులు

మఱియు నదీతటాకకూపంబులయందు స్వాదుమిశ్రలవణం బగు క్రమంబున నుత్తమమధ్యకనిష్ఠంబు లనియెడు పూజాయోగ్యంబు లగు నుదకభేదంబులును, ధవళసర్షప, కుసుమ, దూర్వా, కోష్టు, లామజ్జ, కర్పూరంబు లనియెడు నారు పాద్యద్రవ్యంబులును; కుశాగ్ర, తిల, ధవళసర్షప, యవ, క్షీరంబు లనియెడు [1]షడర్ఘ్యద్రవ్యంబులును; ఫల, కచోర, కర్పూర, కోష్టు, కుంకుమ, యేలంబు లనియెడు షడాచమనీయద్రవ్యంబులును; పంచగవ్యపంచామృతంబులును, గోధూమ చూర్ణ, ముద్గచూర్ణ, గంధాద్యుద్వర్తనద్రవ్యంబులును, మందోష్ణాదిస్నానోదకంబు లును, గంధోదక, పుష్పోదక, స్వర్ణోదక, రత్నోదక, మంత్రోదకంబు లను మహా స్నానోదకంబులును, విధినయశుభ్రాదిగుణయుక్తభసితంబును, పట్టదేహాంగశుభ్ర చిత్రాదిసువస్త్రంబులును, సువర్ణరజతపట్టసూత్రాదియజ్ఞోపవీతంబులును, కిరీటాద్యా భరణంబులును, చందన, అగరు, కస్తూరి, కర్పూర, తమాల, కుంకుమ, లామజ్జ కోష్టంబు లనియెడు అష్టవిధగంధంబులును; యవ, సర్షప, ధవళసర్షప, తిల, తండుల, ముక్తాఫలాద్యక్షతలును, శుభ్ర, రక్త, కృష్ణవర్ణంబుల క్రమంబుల నంద్యావర్త, కమల, నీలోత్పలాది సాత్త్వికరాజసతామసపుష్పంబులును, దూర్వా, తులసి, బిల్వాది పత్రజాలంబులును; శ్వేతాగరు, కృష్ణాగరు, గుగ్గులు, శ్రీగంధ, లాక్ష, బిల్వఫల, ఘృత, మధు, సజ్జరస, కర్పూరంబు లనియెడు [2]దశాంగధూపంబులును; తైలవర్తి ఘృత కర్పూరంబు లనియెడు దీపసాధనంబులును; (శుద్ధాన్న) హరి ద్రాన్న, పరమాన్న, ముద్గాన్న, దధ్యన్న, గుండాన్నంబు లనియెడు [3]షడ్విధా న్నాదినైవేద్యంబులును, పూగపర్ణకర్పూరచూర్ణాది తాంబూలద్రవ్యంబులును, సంపాదించి యీపరమపవిత్రద్రవ్యంబులచే సేయుచ నుపచారంబులందు త్రివిధోప చార, పంచోపచార, అష్టోపచార, దశోపచార, షోడశోపచార, చతుర్వింశత్యుప చార, ద్వాత్రింశత్యుపచారంబులు గలవు.

---

1. పంచద్రవ్యంబులే పేర్కొనఁబడియున్నవి 2. దశాంగళ 3. పంచవిధాన్నంబులే యిట పేర్కొనబడి యున్నవి

ద్వాత్రింశత్యుపచారంబులు

అందు ఆవాహన, ఆసన, పాద్య, అర్ఘ్య, ఆచమనీయ, స్నాన, వస్త్ర, యజ్ఞసూత్ర, భూషణ, గంధ, అక్షత, పుష్ప, ధూప, దీప, నైవేద్య, శ్రీముఖవాస, నీరాజన, దర్పణ, ఫలార్పణ, తాంబూల, ప్రదక్షిణ, నమస్కార, స్తోత్ర, పురాణ పఠన, ఛత్ర, చామర, తాళవృంత, శయ్యా, సంగీత, నృత్య, వాద్య, ఆత్మా రోపణం బనియెడు ద్వాత్రింశదుపచారంబులు సమంత్రకంబుగా నొనరించి; మఱియు నీసమస్తపూజాద్రవ్యంబులు లేక జలమాత్రపుష్పమాత్రంబులచే నర్చించిన నాసకలసాంగకం బగు నర్చనకు సమానం బగుటం జేసి యర్చనకు శ్రద్ధాభక్తులే ముఖ్యం బై యుండు.

నవవిధభక్తి

ఆభక్తియు నీశ్వరవిషయం బగు శ్రవణ, కీర్తన, స్మరణ, పాదసేవన, అర్చన, వందన, దాస్య, సఖ్య, మాత్మనివేదనం బనియెడు నవవిధంబు లగుట యెఱింగి; ఇవ్విధంబున పీఠస్థశివలింగబహిరంగపూజల విస్తరించి; మఱియు నిహలోకఫలంబుల నిచ్ఛయించునతం డైనను, పరలోకఫలంబుల కామించునతం డైనను, సకలజనంబులకు హితం బగునట్లు సేయునతం డైనను, బాహ్యద్రవ్యంబు లచే నివ్విధంబున శివలింగపూజ సేయవలయు నని నిశ్చయించి; మఱియు నిష్కాముకుం డగు మోక్షాధికారి కభ్యంతరంబందు ముఖ్యం బై జ్ఞానమయం బగు పూజయే కర్తవ్యం బగును.

అంతరంగపూజావిధానము

ఆపూజోపచారంబులయందు ఉపచారంబులచే నుపచార్యం బగు దేవతా గణంబుల నారోపించి సేయుం దగును. అది యెట్లనిన— మొదట నంతరంగంబున శివధర్మం బను కందంబును, సుజ్ఞానం బను నాళంబును, అష్టైశ్వర్యంబు లను దళంబులును, రుద్రేశ్వరాదు లను కేసరంబులును, వైరాగ్యం బను కర్ణికయునుం గలిగి చంద్రప్రభామయం బై వెలిఁగెడు హృదయకమలసోమసూర్యాగ్ని మండలత్రయమధ్యంబున సత్తనెడి దివ్యమూర్తివలనను, చిత్తనెడు దేహకాంతి

వలనను, ఆనందం బనియెడు లావణ్యంబువలనను తత్పరికల్పితంబ గు నాభరణాయుధాదులవలనను, అలంకృతం బై స్ఫటికఘటంబులోపలి సుస్థిరం బగు దీపంబునుంబోలె లోపలయును వెలుపలయును నొక్క తెఱంగున వెలుంగుచు నుండు నీశ్వరుని భావించి; మఱియు సర్వాధారం బీశ్వరుం డను బుద్ధియే యాసనం బగు, పరమాత్ముండు పరిపూర్ణుం డను మతి యావాహనంబు, జగం బెల్ల నీశ్వరుని శ్రీపాదంబు లనియెడి తెలివి పాద్యంబు, సుఖాంబుధి శంభుం డను బుద్ధి యర్ఘ్యంబు, పరమపవిత్రస్వరూపం బభవుం డను తెలివి యాచమనీయంబు, నిత్యనిర్మలుండు శంకరుం డను ఉపలబ్ధి స్నానంబు, జగం బెల్ల నతిక్రమించియున్న శుద్ధవిద్య వస్త్రంబు, త్రిగుణాతీతం బగు జ్ఞానంబు యజ్ఞోపవీతం బగు, చైతన్యంబె జగదలంకారం బనియెడు ప్రతిభ యాభరణం బగు, శుద్ధచిచ్ఛక్తి యనులేపం బగు, కారుణ్యం బక్షత లగు, ప్రణవాత్మసత్యవచనంబు పుష్ప బగు, విషయ వాసనాపాయంబు ధూపం బగు, జగద్వ్యాప్తి చేపట్టి యుజ్వలించు పరంజ్యోతి దీపం బగు, జగం బెల్లను కబళీకరించుకొ(ని)యున్న ఆత్ముండు నిత్యతృప్తుం డను సంవిత్తు నైవేద్యం బగు, త్రిగుణంబులు లోఁగొని నిల్చిన జ్ఞప్తి తాంబూలం బగు, సోహంభావం బగు వృత్తియే ప్రదక్షిణం బగు, సమస్తతత్వంబుల నతిక్రమించి నిల్చిన నిజంబు నమస్కారం బగు, శివైక్యస్థితి విసర్జనం బగు ననియెడి యుపచారంబులచే నంతఃపూజ యగు నని సంతసిల్లుచును;

పరార్థపూజాలక్షణం-శుద్ధశైవలక్షణోపసంహారము

మఱియు నివ్విధంబున హృత్కమలకర్ణికామధ్యంబునందు నిష్టలింగంబును సింహాసనంబునందు చేయం దగిన యాత్మార్థం బగు పూజాభేదంబులవలనను, గ్రామనదీతీరాదిక్షేత్రంబులయందు దేవదానవాదులచే ప్రతిష్ఠితంబు లగు లింగంబులయందు చేయంబడిన పరార్థపూజలను విడువ కాచరించిన యాపరార్థ పూజయందలి యీశ్వరావరణం బగు, వృషభ, భాస్కర, వీరభద్ర, మాతృక, స్కంద, క్షేత్రపాల, బ్రహ్మ, విష్ణు, రుద్రు లనియెడు దేవతల వారివారి స్థానక్రమంబు లెఱింగి యారాధింపుచు వేరె స్థాపితం బగు అన్యదేవతాభజనంబుల త్యజించి; తన యిష్టలింగంబు ప్రమాదవశంబున చోరాదులచే నపహరింపఁబడి తిరిగి తనకు లభించకున్న సమయంబున లక్ష యఘోరమంత్రజపంబుచే శుద్ధాత్ముం డై యనంతరంబున ఆచార్యునివలన విధ్యుక్తప్రకారంబుగా శివలింగంబును

బడసి వ్రతనియమాదిలోపంబులైన యష్టోత్తరశతగాయత్రీజపంబుచే షడ్విశుద్ధి వడసి, మఱియు పరమపవిత్రం బగు శివపాదోదకస్వీకారంబును, శివప్రసాదార్పిత సేవయు, శివప్రసాదాంబుపానంబును, [1]శివనిర్మాల్యదళకుసుమధారణంబును, సద్బ్రాహ్మణులు మొదలగు విశిష్టులకు కర్తవ్యం బగు. తక్కిన పాపాత్ములకును పాషండులకును శాపదగ్ధులకును శివసంస్కారహీనులకును నాస్తికులకును, వేదబాహ్యులకును యోగ్యంబు గాదని పరిభావించి, ఇవ్విధంబున సకలసత్క్రియలవలన నిర్మలాంతఃకరణుం డై యుండునతండు శుద్ధశైవుండు.

వీరశైవలక్షణము

మఱియు నాపరమేశ్వరనిర్మితం బగు జగత్తంను చరమశరీరి యనంబడి, సమస్తశైవులలోపల విశిష్టుం డై యితరశైవులయట్ల క్రియాబహుళంబుచే నల్పఫలంబులం బడయక, అల్పక్రియచే ననంతఫలంబులం బొందునతం డగుచు; స్నానభోజననిద్రాజాగరణమలమూత్రవిసర్జనకాలంబులయం దశుచిభావంబునం బొరయక, సదా లింగాంగసంబంధి యై లింగభోగోపభోగి యై తనయిష్టలింగంబునందు ఆవాహనవిసర్జనక్రియలం జేయని యతండును, త్రికాలలింగార్చనాసక్తుండును, లింగలోపవ్రతలోపంబులయందు ప్రాణత్యాగపర్యంతంబె కాక వేరొక్క ప్రాయశ్చిత్తంబు లేని యతండును, గురునింద, శివనింద, జంగమనింద, ప్రసాదపాదోదకభస్మధారణనింద, శివాగమ శివక్షేత్ర శివాచారనిందల సైరింపని యతండును, విష్ణ్వాదిదేవతల గణింపనియతండును, బాహ్యంబునందు శివలింగలాంఛనంబు లేని భవులగూడి ఏకాసన శయన యాన సంపర్క సహభోజనాదులు లేనియతండును; అనృత, అస్థిరవాక్య, వంచన, పంక్తిభేద, ఉదాసీన, నిర్దయ లనియెడు నా రంతరంగంబులు గల [2]యవసంస్కారంబులు లేనియతండును, శివమాహేశ్వరులం గనునప్పుడే లేచి యెదుర చనుటయు వారలం గూడి తిరుగుటయు వారియెడల ప్రియవచనంబులు బల్కుటయు గద్దియవెట్టి అన్నపానాదులు సమర్పించుటయు నిట మొదలగు ముక్తిసోపానసప్తకక్రమయుక్తుండును నై; జాతిసూతక, జననసూతక, ప్రేతసూతక, ఉచ్ఛిష్టసూతక, రజస్సూతకంబు లనియెడు పంచసూతకంబులు లేనియతండును నై; లింగాచార, సదాచార,

1. శివనిర్మాల్య 2. భవి

భృత్యాచార, శివాచార, గణాచారంబు లనియెడు పంచాచారనిష్ఠుండై; దాసత్వ, వీరదాసత్వ, భృత్యత్వ, వీరభృత్యత్వ, సమయాచారత్వ, సకలావస్థత్వంబు లనియెడు సజ్జనషడ్విధసజ్జనత్వయుక్తుం డై, దేశకాలకల్పితాదిలౌకికాచారంబుల మీరి స్వతంత్రశీలుం డై, శివాత్మలకు భేదభ్రాంతి లేనియతండును నగుచు నుపనిషద్వాక్యజనితవిద్యయందు రమించెడు శైవులం గూడి తత్సంజ్ఞ గలయతండును నై జగత్పూజ్యుం డగునతండు వీరశైవుండు.

త్రివిధవీరశైవలక్షణములు

మఱియు నావీరశైవుండు క్రియాభేదంబువలన సామాన్యవీరశైవుం డనియును, నిరాభారివీరశైవుం డనియును, విశేషవీరశైవుం డనియును త్రివిధం బై యుండు. అందు శ్రీగురు(రు)హస్తమస్తకసంయోగంబువలన, విభూతిపట్టంబువలనను, శివమంత్రోపదేశంబువలనను, లింగాంగసంగి యై హస్తమస్త(క)కంఠకక్షవక్షస్థలాదులయందు శివలింగధారి యై ఏకకాలంబున నైనను త్రికాలంబున నైనను లింగార్చనాసక్తుం డగుచు గురులింగభసితంబులయందు భక్తియుక్తుం డై యుండునతండు సామాన్యవీరశైవుండు.

వివిధదీక్షావివేకము

మఱియు శాంతిదాంత్యాదిసాధనసంపన్నుం డగు శ్రీగురు(వు)వలన శాసనీయుం డగు కతన శిష్యుం డగు నతండు శుభకాలదేశాదుల పరీక్షించి, మఱియు [1]నాచారసాంప్రదాయశుద్ధుం డై సకలసద్గుణసహితుం డై శ్రీగురువునుం జేరి యాగురు వనుమతివలన, శివపూజాపరాయణు లై కీర్తిమయు లగు నలుగురు ఋత్విక్కులను స్నానధవళాంబరాభరణగంధపుష్పాదులచే నలంకరించి, శ్రీగురువాక్యాజ్ఞచే తా నారాత్రియందు క్షీరాహారి యై, ప్రభాతసమయంబున దంతధావనం బొనర్చి మంగళస్నానం బాచరించి, ధవళాంబరంబు ధరియించి, భసితోద్ధూళనంబు చేసి, త్రిపుండ్రధారణంబు విస్తరించి, రుద్రాక్షమాలికాధరుం డై సువర్ణాభరణంబుల నలంకృతుం డగుచు; మఱియు నాచార్యు సమీపంబునకు వచ్చి భక్తియుక్తులచే అష్టమంత్రపూర్వకంబుగ వినయవినమితుం డై, సువర్ణపుష్పాదులచే విత్తానుసారంబున గురుపూజ యొనర్చి, మఱియు గంధపుష్పాదుల

1. నాచార్య

ఋత్విక్కుల పూజించి యనంతరంబున శ్రీగురుముఖ్యసకలశివమహేశ్వరులకు విభూతి[1]విత్తంబులు సమర్పించి, మఱియు ఖనన, దహన, శోధన, సంప్రోక్షణ, మర్దన, లేపంబు లనియెడు షట్కర్మంబులును, సారణ, కారణ, తళిర, తోరణ, కుసుమసర, విసరఫలావళి, ధూపధూమపరిశోభితమనోహరం బగు మంటపంబున గోచర్మమాత్రభూమి చౌకం బొనర్చి; గోరోచన, గోమయ, గోమూత్ర, గోఘృత, గోదధి, గోక్షీరంబు లనియెడు షట్సమ్మార్జనంబు లొనర్చి; మఱియు నాచౌకమధ్యంబున ప్రవాళ మౌక్తిక శుభ్రపాషాణ సువర్ణ శ్వేతాభ్రక తండులాదిచూర్ణంబుల నష్టదళకమలంబు రచియించి, మఱియు నం దావృతం బగు శంఖచక్రశూలడమరుకపరశుఘంటికాఛత్రచామరవృషభచరణాదివిచిత్ర[2]వర్ణంబులు నెరపుచు, నందుపై తిలజీరకగోధూమతండులమాషంబు లనియెడు పంచధాన్యంబు లైనను, కేవలతండులమాత్రం బైనను, ద్వాత్రింశత్యంగుళప్రమాణంబు చతురశ్రం బొనర్చి, తదుపరిభాగంబున తీర్థాంబుపూర్ణం బగు సువర్ణాదినవీన పంచకలశంబులు పూర్వదక్షిణపశ్చిమోత్తరమధ్యక్రమంబున నాచార్యుండు స్థాపించు నాకలశంబుల వేరువేరె నూతనవస్త్రంబులు గట్టి నవపంచతంతువులు పరివేష్టనం బొనర్చి సువర్ణాదుల నాకలశంబులలోపల నుంచి; మఱియు నామ్రపల్లవదూర్వాంకురక్రముకకుసుమనాగవల్లీదళాదుల నాకలశంబుల నలంకరించి, అనంతరంబున పూర్వాదిదిక్కుల నున్న కలశంబుల క్రమంబుల సద్యోజాతవామదేవాఘోరతత్పురుషేశానంబు లనియెడు పంచబ్రహ్మాత్మకం బని భావించి, మఱియు నాకలశమధ్యంబున పరమశివుని భజియించి, తదనంతరం బగ్రాసనంబున పూర్వాభిముఖుం డై పరశివసంజ్ఞకుం డగుచు నాసీనుం డగు ఆచార్యుండు మధ్యకలశంబును, తక్కినపూర్వాదినాలుగు కలశంబులు క్రమంబున, రేవణాసిద్ధ, మరుళసిద్ధ, రామయదేవ, పండితారాధ్యు లనియెడు ఆచార్యసాంప్రదాయకు లగు వేరువేరె మఠపీఠాసనాదిలక్షణలక్షితు లగు నాయాఋత్విక్కుల అర్ఘ్యగంధపుష్పాక్షతాదులచే శ్రీమత్పంచాక్షరీమంత్రపూర్వకంబుగ భజియింపుచు ననంతరంబున తనశరీరార్థప్రాణాదులు సద్గురువునకై నివేదనం బొనర్చి, సాష్టాంగదండంబు లొనర్చి. శ్రీగురు ననుమతంబున నుత్తరాభిముఖుం డై శ్రీగురుదక్షిణాభిముఖంబున చౌకసన్నిధియందు స్వస్తిక మండలంబుమీఁద పద్మాసనాసీనుండును ఋజుకాయుండును, నాసాగ్రనిరీక్షణలో

1. విద్యంబులు 2. వర్ణంబులు

చనుండును, ముకుళితకరకమలుండును శివమంత్రోచ్చారణశివధ్యానాదిలక్షణయుక్తుండై కూర్చున్న శిష్యుని శ్రీగురువులు తనకృపావలోకనంబున నిరీక్షించి యనంతరంబున సకలమహేశ్వరాశీర్వాదనాదంబులు చెలంగ మంగళవాద్యధ్వని ముసుంగుకొన ఆచార్యాదిఋత్విక్కులు తమతమకలశంబులు క్రమంబున నెత్తి, మఱియు నాకలశోదకంబులు దూర్వాంకురంబులచే గురువర్యుండా శిష్యుని [1]శిరస్సున సంప్రోక్షించి, మఱియు నాకలశంబులు యథాస్థానంబున నునిచి. మఱియు నాక్రమంబున నాకలశోదకంబులు మొదటియట్లు దూర్వాంకురంబులచే శిష్యుమస్తకస్థలంబున త్రికాలం బఘమర్షణస్నానం బొనర్చి యనంతరంబున నాచార్యుండు శిష్యుని లలాటస్థానంబున శివమంత్రంబుచే నభిమంత్రితం బగు శ్రీమద్విభూతి ధరియింపఁజేసి, విధినిర్మితం బగు దుర్గిపులం దుడిచివైచి, కాయశుద్ధ్యాత్మశుద్ధ్యాదులు జేసి, కలాన్యాసమంత్రన్యాసాదుల నిస్తరించి. అణ్వాదిమలత్రయంబుఁ జెరిచి శుద్ధాత్మునిం జేసి శ్రీగురువులు తన దక్షిణహస్తంబున గంధాక్షతపుష్పాదుల శివమంత్రంబున నర్చించి, మఱియు నాతేజోమయం బగు శివహస్తంబున శిష్యుని మస్తకస్థలంబున మూలమంత్రోచ్చారణంబుచే నునిచి యాశిష్యమస్తకస్థలంబున నధిష్ఠేయం బగు క్రియాశక్త్యాత్మక బిందు వనెడు పీఠంబునం గూడి లింగలక్షణచిచ్ఛక్తి యనెడు కరణయుక్తుండై యధిష్ఠాత యగు పరమశివుని నాహ్వానంబుసేసి సంయోగించి లింగప్రతిష్ఠ యొనర్చి, మానసపూజచే విస్తరించి, యనంతరంబున ఆచార్యుండు తనకరకమలంబులు మొగిచి యచ్చటనే సదా సన్నిహితుండవై యుండు మనుచు నీశ్వరునకు విన్నపంబు చేసి యుంచుటయే వేధాదీక్ష యనఁబడు.

మఱియు ప్రణవపంచాక్షరీమంత్రంబు నాశిష్యుని దక్షిణకర్ణంబున మంత్రోచ్చారణంబున నామంత్రంబు ఋషిఛందోదేవతాములం దెలుపుట మంత్రదీక్ష యనంబడును. మఱియు నామంత్రాను[2]సంధాత యగు శిష్యుని మస్తకస్థితం బగు జ్ఞానక్రియాత్మలింగంబును శ్రీగురువులు తనభావమనోదృష్టులకు యథాక్రమంబున నాకర్షించి యాదృష్టిపై స్ఫటికసువర్ణశిలారత్నాదిలింగంబుల యందు, లింగాధిక్యం బైన మృత్యువును, శక్త్యాధిక్యంబువలన దరిద్రంబును లింగశక్తిసమత్వంబున భోగమోక్షంబులు నగు;

---

1. మస్తశిరస్సున 2. సంధాతృవగు

పంచసూత్రంబులు

ఆలింగవృత్తంబు చుట్టిన సూత్రంబును గోముఖాంతంబునకు లింగమస్తకంబునకు సూత్రించి సరిగని, మఱియు నాసూత్రంబుచే శక్తి యథఃపీఠంబు ప్రమాణించి, అథఃపీఠసూత్రితం బగు సూత్రంబు పీఠాదిలింగమస్తకాంతంబుగ హావణించి, మఱియు నాసూత్రార్థంబున గోముఖంబు గొలిచి సమానం బ్రెఱింగి యివ్విధంబున పంచసూత్రంబులు గల పీఠలింగంబు లొక్కజాతిశిలాదులైన కాంతిమయం బగు లింగస్థలంబున తీర్థంబు పంచగవ్యభసితమిశ్రోదకంబులచే పరిపూరితం బగు త్రివిధకుంభంబులలో నొక్కరాత్రి ప్రత్యేకంబుగ నష్టోత్తరశతపంచాక్షరమంత్రంబు నభిమంత్రించి, అవగాహంబు జేసి, మఱియు నాలుగవరాత్రియందు ఆపంచకలశస్థానంబునకు నుత్తరభాగంబున భూమిపరిశుద్ధి యొనర్చి, అష్టదళపద్మంబు లిఖించి, మఱియు నేడుమూళ్లకొలది యగు నవీనవస్త్రం బాపద్మంబు మీఁద నొకమూరకొలదిచే నాచ్ఛాదించి, యందుపై నొక్కయంగుళదట్టంబున పచ్చని పసరున అష్టదళపద్మంబు లిఖించి, ఆవస్త్రంబు పఱచి, వెండియు నందుపై తిలలచే నష్టదళకమలంబు లిఖించి, ఆవస్త్రంబు పొదిగి, మఱియు నందుపై గోధుమల నష్టదళపద్మంబు నిర్మించి, యావస్త్రంబు మూసి, మఱియు నందుపై వ్రీహులు నించి యష్టదళపద్మంబు రచియించి, యావస్త్రంబు మూసి, మఱియు నందుపై తండులంబులు పఱచి యందుపై నష్టదళపంకజంబు వ్రాసి, యావస్త్రంబు నావరించి, మఱియు నందుపై చూత, బిల్వ, ఆమలక, కుశ, అపామార్గంబు లనియెడు పంచపత్రంబులు విస్తరించి, ఆవస్త్రంబు నాచ్ఛాదించి, అటమీఁద నేడవమూర యగు వస్త్రము పరికల్పించి, యామీఁద లింగంబు గోముఖంబుత్తరభాగంబుగా నునిచి, యనంతరంబున సీత్కారప్రాణాయామంబుచే సహస్రమూలమంత్రంబు జపింపుచు నాలింగస్థానంబునకు మాతృకాన్యాస కళాన్యాసమంత్రన్యాసాదులచే ప్రాణప్రతిష్ఠ యొనర్చి, మఱియు కలశోదకంబులచే నభిషేకం బొనర్చి, అష్టవిధార్చన సేసి, ఇవ్విధంబున ము(ను)పే పరిశుద్ధి వడసి యుండిన లింగస్థలంబును ఆచార్యుండు తనవామకరస్థలంబునకు విజయంబు సేయించుకొని, మఱి యందు పూర్వోక్తదృష్టిస్థితశివకలాప్రతిష్ఠ యొనర్చి యాశిష్యుని "అయం మే హస్తో భగవా" ననెడు శ్రుతిసిద్ధం బగు వామహస్తపీఠం

బున నాలింగంబును గోముఖ వామభాగం బగునట్లు సంస్థాపించుట క్రియాదీక్ష యనంబడును.

ఆజ్ఞాదీక్షాది సప్తసాంగికశివదీక్షా లక్షణము

మఱియు శ్రీ గురువులు శిష్యునిం బిలిచి వత్సా! నీప్రాణలింగం బిది, తత్త్వాతీతం బగు పరవస్తు విది, ఇదే హరిబ్రహ్మాదులు కానని నిజతత్వంబు, ఇది నీవు నిమిషార్ధం బైనను నీశరీరంబువలన వియోగంబు గాకుండునట్లుగా ధరింపుము, త్రికాలమును తప్పక యర్చింపుము, లింగార్పితంబు గానిది యొకటైనను స్వీకరింపకుండుము, సకలభోగమోక్షంబు లెల్లను నీకు కైవసం బయ్యె నని విశ్వసింపుము, సర్వక్లేశంబులు విడువుము, నిత్యసుఖి వగుము, [1]నిత్యసుఖి వగుము. (అని) శ్రీగురువు తన యాజ్ఞను శిష్యునియందు ప్రతిపాదించుట ఆజ్ఞాదీక్ష యనంబడు. పురాతనసమయాచారంబునకు సదృశంబుగా జేయుట యుపమాదీక్ష యనంబడు. స్వస్తికం బను మండలంబుపై శిష్యుని కూర్చుండ నియమించి మంత్రన్యాసాదు లొనర్చి మంత్రశరీరి యనిపించుట స్వస్తికారోపణం బనంబడు. పంచకుశోదకంబులచే శిష్యునకు స్నపనంబు సేయుట కలశాభిషేకం బనంబడు. ఆగమోక్తస్థానంబులయందు తత్తన్మంత్రంబులచే విభూతిధారణంబు సేయించుట విభూతిపట్టం బనంబడు. ఆచార్యుండు శిష్యునకు నిచ్చుటకై మునుపు లింగంబు నర్చించి శిష్యునికిం జూపుట లింగాయతనం బనంబడు. ఆగురు విచ్చిన లింగంబును శిష్యుండు సావధానంబున నుత్తమాంగాదిస్థానంబుల ధరియించుట లింగస్వాయత్తం బనంబడు. ఇవ్విధంబున శాస్త్రోక్తక్రమంబుచే సాంగికం బగు శివదీక్షవలన లింగాంగసంబంధి యగు విశేషవీరశైవుని పూర్వశివలింగపూజాక్రమం బెట్లనిన—

వీరశైవుని పూర్వశివలింగపూజావిధానము

శ్రేష్ఠులగువార లెయ్యది యాచరింపుదు రయ్యదియే లోకులు ననువర్తింపుదురు. అట్లుగావున జగత్తు కుపదేశం బగు నట్లుగావున తాను నిత్యనిర్మలుండైనను మంత్రన్యాసాదిసకలసాంగికంబుగ శివలింగార్చన సేయునప్పుడు మొదట "ఓం హాః అనంతశక్తిధామ్నే జ్యోతిరూపాయ శివాస్త్రాయ ఫట్" అనెడు మం

1. నిత్యసుఖివగుము, సత్యలింగాయతలింగస్వాయత్తం బగుచు సప్తవిధంబులై యుండునందు శ్రీగురువు

త్రంబుచే మనశ్శుద్ధి నాచరించి, మఱియు "ఓం అపో వా ఇదం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణా వా ఆపః పశవ ఆపోఽన్నమాపోఽమృతమాపస్సమ్రాడాపో విరాడాపః స్వరాడాపః ఛందాంస్యాపో జ్యోతీంష్యాపస్సత్యమాపస్సర్వా దేవతా ఆపో భూర్భువస్స్వరాప ఓం" అనెడు మంత్రాభిమంత్రిత మైన ఉదకంబుచే కరచరణ ముఖప్రక్షాళనంబు చేసి, మఱియు "సర్వజ్ఞాయ నమః" అనే మంత్రంబు నుచ్చరిం పుచు నాపూజాగృహంబున ప్రవేశించి, మఱియు "ఓం హ్రాం పృథివ్యాత్మనే నమః నివృత్తికలాయై నమః" అనెడి మంత్రంబుచే స్థానశుద్ధి యొనర్చి, త్ర్యంబక మంత్రంబుచే పూర్వోత్తరముఖంబున సుఖాసీనుండై, "ఓం హ్రాం ఈశానాయ నమః" అనెడి మంత్రబుచే దక్షిణకరమధ్యమానామికాంగుష్ఠంబుల శ్రీమద్విభూతి త్రివిచి, మీద వామహస్తాంగుష్ఠాది అంగుళులచే నాచ్ఛాదించి, యకారాది నకారాంతం బగు పంచాక్షరి నుచ్చరింపుచు నావిభూతి నుంచి, మఱియు—

శ్లోకం. "పునాతీదం జగత్సర్వం త్రిపుండ్రాత్మా సదాశివః।
ఐశ్వర్యప్రాప్తిబీజాయ తస్మై శ్రీభస్మనే నమః॥" అనే మంత్రంబుచే

నాభసితంబునకు నమస్కరించి, మీఁద దక్షిణకరంబుచే నాచ్ఛాదించి దక్షిణోరువందు నునిచి, "ఓం నమః శివాయ" యనెడు మూలమంత్రంబుచే నేకాదశవారం బభిమంత్రించి యైనను "అగ్నిరితి భస్మ, వాయురితి భస్మ, జలమితి భస్మ, స్థలమితి భస్మ, వ్యోమేతి భస్మ, మన ఏతాని చక్షూంషి భస్మాని" యనెడు మంత్రంబుచే నైనను నభిమంత్రించి, "మానస్తోకేతి" మంత్రంబుచే నెత్తి, మఱియు నావిభూతి "ఓం హ్రాం యం ఈశానాయ నమః" అని శిరస్సున, "ఓం హ్రీం వాం తత్పురుషాయ నమః" అని ముఖంబున, "ఓం హూం శిం అఘోరాయ నమః" అని హృదయంబున, "ఓం హ్రీం మం వామదేవాయ నమః" అని గుహ్యంబున, "ఓం హ్రాం (నం) సద్యోజాతాయ నమః" అని పాదంబున సర్వాంగంబున ప్రోక్షణంబు చేసి శుద్ధాచమనంబు చేసి, విభూతి త్రివిచి యామూల మంత్రంబున పదనకొండుమా ట్లభిమంత్రించి యాభసితంబుచే "ఓం హ్రాం ఈశానాయ నమః" అని అయిదుమాట్లు శిరస్సున, "ఓం హ్రీం తత్పురుషాయ నమః" అని నాల్గుమాట్లు ముఖంబున, "ఓం హూం అఘోరాయ నమః" అని యెనిమిదిమాట్లు హృదయంబున, "ఓం హ్రీం వామదేవాయ నమః" అని పదుమూఁడు మాట్లు గుహ్యప్రదేశంబున, "ఓం హ్రాం సద్యోజాతాయ నమః" అని

వచాదిసర్వాంగంబు నుద్ధూళనంబు నేసి; మఱియు సాభిసితంబు జలమిశ్రంబు చేసి పూర్వోక్తమూర్ధలలాటాదిస్థానంబులయందు త్ర్యాయుషమంత్రంబును త్ర్యంబక మంత్రంబును జపించుచు త్రిపుండ్రధారణంబు చేసి, మఱియు "ఓం ఈశానస్సర్వ విద్యానాం శశినే నమః మూర్ధ్ని, ఓం ఈశ్వరస్సర్వభూతానాం అంగదాయై నమః పూర్వమూర్ధ్ని, ఓం బ్రహ్మాధిపబ్రహ్మా జ్యేష్ఠాయై నమః దక్షిణమూర్ధ్ని, ఓం శివో మే అస్తు మరీచ్యై నమః వామమూర్ధ్ని, ఓం సదాశివోం జ్వాలిన్యై నమః పశ్చిమమూర్ధ్ని, ఓం తత్పురుషాయ విద్మహే శాంత్యై నమః పూర్వవక్త్రే, ఓం మహాదేవాయ ధీమహి విద్యాయై నమః దక్షిణవక్త్రే, ఓం తన్నో రుద్రః ప్రతిష్ఠాయై నమః వామవక్త్రే, ఓం ప్రచోదయాత్ నివృత్త్యై నమః పశ్చిమవక్త్రే, ఓం ఈశానవక్త్రాయ నమః ఊర్ధ్వవక్త్రే, ఓం అఘోరేభ్యః తమసే నమః హృదయే, ఓం థఘోరేభ్యో మోహాయై (నమః) కంఠే, ఓంఘోర అక్షయాయై (నమః) దక్షిణాంసే, ఓం ఘోరతరేభ్యో కనిష్ఠాయై నమః వామాంసే, ఓం సర్వేభ్యః సర్వ మృత్యవే నమః నాభౌ, ఓం శర్వేభ్యో మాయాయై నమః జఠరే, ఓం నమస్తే రుద్ర అభయాయై నమః పృష్ఠే, ఓం ఋూభ్యో జ్వరాయై నమః వక్షసి, ఓం వామ దేవాయ నమో రజాయై నమః గుహ్యే, ఓంజ్యేష్ఠాయ నమో రజాయై నమః లింగే, (ఓం) రుద్రాయ నమో రక్త్యై నమః దక్షిణోరౌ, ఓం కాలాయ నమః వామోరౌ, ఓం కామాయై నమః దక్షిణజానుని, ఓం బలక్రియాయై నమః దక్షిణ జంఘాయాం, ఓం బుద్ధ్యై నమః వామజంఘాయాం, ఓం బలకార్యా యై నమః దక్షిణస్ఫిజి, ఓం ప్రథమాయ నమః వామస్ఫిజి, ఓం సర్వభూతదమనాయ నమః ఓం మనమోహిన్యై నమః దక్షిణపార్శ్వే, ఓం ఉన్మనాయ నమః వామపార్శ్వే, ఓం సద్యోజాతం ప్రపద్యామి సిద్ధ్యై నమః దక్షపాదే, (ఓం) సద్యోజాతాయై నమః ఇంధిన్యై నమః వామపాదే, ఓం భవే నమః ధృత్యై నమః దక్షిణకరే, ఓం అభవే నమః వామకరే, ఓం అనాదిభవే నమః మేధాయై నమః ఘ్రాణే, ఓం భజస్వ మాం కాంత్యై నమః శిరసి, ఓం భవ స్వ ధాయై (నమః) (దక్షిణ) బాహౌ, ఓం ఉద్భవాయ (నమః) వామబాహౌ," అనుచు నివ్విధంబున నకలన్యాసంబునేసి, మఱియు "(ఓం హ్రాం) సర్వజ్ఞశక్తిధామ్నే హృదయాయ నమః, ఓం హ్రీం తృప్తిశక్తిధామ్నే శిరసే స్వాహా, ఓం హ్రూం అనాదిబోధ శక్తిధామ్నే శిఖాయై వషట్, ఓం హ్రైం స్వతంత్రశక్తిధామ్నే కవచాయ

హుం, ఓం హ్రౌం అలుప్తశక్తిధామ్నే నేత్రత్రయాయ వౌషట్, ఓం హ్రః అనంతశక్తిధామ్నే అస్త్రాయ ఫట్," ఇవ్విధంబున షడంగన్యాసంబు సేసి; మఱియు "ఓం హ్రాం ఈశానాయ నమః శిరసి, ఓం హ్రీం తత్పురుషాయ నమః ముఖే, ఓం హ్రూం అఘోరాయ నమః హృదయే, ఓం హ్రైం వామదేవాయ నమః గుహ్యే, ఓం హ్రౌం సద్యోజాతాయ నమః పాదయోః" ఇవ్విధంబున పంచ బ్రహ్మన్యాసం బొనర్చి, మఱియు మూర్ధ, లలాట, కంఠ, హృదయ, నాభులయందు క్రమంబున యకారాదినకారాంతంబుగ పంచాక్షరన్యాసంబు సేసి యనంతరంబున రుద్రాక్షపుంజంబును వస్త్రమం దునిచి, "ఓం హ్రూం స్రూం రూం జ్రాం రూం ప్రాం ఝ్రూం శ్రీం మం క్షాం క్షం క్షౌం హ్రూం నమః" యనెడి మంత్రంబున నభిమంత్రించి, వెండియు

శ్లోకం. "రుద్రాక్షః పృథుబీజాయ భూతిసంభూతిహేతవే ।
నేత్రత్రయాయ రుద్రాయ నమో లోకహితార్థినే॥" అనెడు మంత్రంబుచే

నమస్కరించి; మఱియు శిఖాశిరోమూర్ధ్ని కర్ణద్వయకంఠహృదయబాహుద్వయ మణిబంధద్వయయజ్ఞసూత్రస్థానోదరంబులయందు క్రమంబున "ఓం సదాశివాయ నమః, ఓం వహ్నిసూర్యసోమాధిపాయ నమః, ఓం షట్త్రింశత్తత్త్వాత్మకాయ పరమశివాయ నమః, ఓం సోమాయ నమః, (ఓం) త్ర్యంబకకళాత్మనే శ్రీకంఠాయ నమః, ఓం శ్రీకంఠాదిమూర్త్యాత్మకాయ శ్రీసర్వజ్ఞాయ నమః, ఓం సుఖాసనాదిషోడశమూర్త్యాత్మకాయ శ్రీకంఠాయ నమః, ఓం శ్రీసోమకళాత్మకాయ శ్రీవిశ్వేశ్వరాయ నమః, ఓం ద్వాదశాదిత్యాయ శ్రీమహాదేవాయ నమః, (ఓం) కేశవాదిత్యాధిపాయ ఉమాపతయే నమః, ఓం శతరుద్రవిద్యేశ్వరాత్మకాయ శ్రీవిశ్వేశ్వరాయ నమః, ఓం [1]చతుష్షష్టికలోపేతయుక్తాయ ఓం హ్రీం జననస్థానభూతయే సర్వాత్మనే సర్వకాలరూపాయ ఉమాపతయే నమః" అనెడు మంత్రంబుచే పూర్వోక్తసంఖ్యాక్రమంబున రుద్రాక్షమాలికలు ధరియించి; మఱియు—

1. చతుష్షష్టికలోపేతంయుక్తాయాం

1. శివాయ నమః
2. రుద్రాయ నమః
3. పశుపతయే నమః
4. నీలకంఠాయ నమః
5. మహేశ్వరాయ నమః
6. హరికేశాయ నమః
7. విరూపాక్షాయ నమః
8. పినాకినే నమః
9. త్రిపురాంతకాయ నమః
10. శంభవే నమః
11. శూలినే నమః
12. మహాదేవాయ నమః

అనియెడు ద్వాదశమంత్రోచ్చారణంబుచే పుష్పాంజలి సమర్పించి; మఱియు పరమశివుండు నిత్యనిష్కళుం డైనను [1]భక్తహితార్థంబుగా ఘృత కాఠిన్యంబునుంబోలె మూర్తిత్వంబుచే నుపచారంబు సేయించుకొన [2]యోగ్యుం డగు గావున నాలింగమూలంబు లందు పాదంబులును, లింగాగ్రంబున ముఖంబును, లింగపార్శ్వంబున భుజంబులును, లింగంబువెనుక పృష్ఠాదులును భావించి, మఱియు "ఓం హ్రైం తత్పురుషాయ నమః" అనెడు మంత్రంబుచే స్వాభిముఖంబు సేసి; మఱియు నాలింగంబునకు ఓం హ్రాం సద్యోజాతాయ నమః పాద్యం స్వాహా, ఓం హ్రీం వామదేవాయ నమః ఆచమనీయం స్వాహా, ఓం హ్రూం అఘోరాయ నమః అర్ఘ్యం స్వాహా, అనుచు పాద్యాదుల నొసంగి; మఱియు— ఓం హ్రాం సద్యోజాతాయ నమః గోమూత్రం స్వాహా, ఓం హ్రీం వామదేవాయ నమః గోమయం స్వాహా, ఓం హ్రూం అఘోరాయ నమః క్షీరం స్వాహా, ఓం హ్రైం తత్పురుషాయ నమః దధి స్వాహా, ఓం హ్రౌం ఈశానాయ నమః ఘృతం స్వాహా, ఇవ్విధంబున లింగంబునకు పంచగవ్యాభిషేకంబు చేసి. మఱియు "ఆప్యాయేతి" మంత్రం(బు)చేతను క్షీరాభిషేకం బొనర్చి, యటమీద సద్యోజాతమంత్రంబుచే జల స్నానం బొనర్చి, "దధిక్రావ్ణేతి" మంత్రంబుచే దధిస్నానం బాచరించి, వామదేవ మంత్రంబుచే జలాభిషేకం బొనర్చి, "శుక్రమసి" మంత్రంబుచే ఘృతస్నానం బాచ రించి, యటమీఁద అఘోరమంత్రంబున జలస్నానం బొనర్చి "మధువాతారుతేతి" మంత్రంబుచేత మధుస్నానం బాచరించి, తత్పురుషమంత్రంబుచే జలస్నానం బొనర్చి, గాయత్రిచే "ఓం శర్కరయా స్నపయామి" అని శర్కరాస్నానం బొనర్చి, ఈశానమంత్రంబుచే జలస్నానం బొనర్చి, ఇవ్విధంబున పంచామృతాభి

---

1. భక్త 2. యొనయోగ్యుండగు

షేకానంతరంబున గోధూమచూర్ణాదికంబులచే లింగంబున కుద్వర్తనం బొనర్చి మందోష్ణ(వా)రిచే నభిషేకం బాచరించి; మఱియు "ఓం హ్రౌం ఈశానాయ నమః" యనుచు గంధోదకంబు నొసంగి, "ఓం హ్రైం తత్పురుషాయ నమః" అని పుష్పోదకం బిచ్చి, "ఓం హ్రూం అఘోరాయ నమః" అని స్వర్ణోదకం బిచ్చి, "ఓం హ్రీం వామదేవాయ నమః" అని రత్నోదకం బిచ్చి, "ఓం హ్రోం సద్యోజాతాయ నమః" అని మూలమంత్రోదకంబు నివేదించి; "ఓం హ్రోం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః" అనెడి శివాంగ మంత్రంబుచే తిలాభిషేకం బొనర్చి, మఱియు తీర్థోదకం బొనర్చి, మఱియు నా తీర్థోదకంబు చేతనే శ్రీరుద్రపంచబ్రహ్మకూచిరుద్రపురుషసూక్తంబులచే మహాభిషేకం బొనర్చి, "ఓం హ్రోం హృదయాయ నమః" యనుచు అర్ఘ్యపాద్యాచమనీయంబు లొసంగి, అంగుష్ఠానామికలచే విభూతి జలమిశ్రంబు చేసి, "ఓం హ్రైం తత్పురుషాయ నమః" అనుచు నావిభూతి లింగంబునకు సమర్పించి, ఓం హ్రాం హృదయాయ నమః వస్త్రం స్వాహా, ఓం హ్రీం కవచాయ హుం ఉపవీతం స్వాహా, ఓం హ్రీం వామదేవాయ నమః గంధం స్వాహా, ఓం హ్రః అస్త్రాయ ఫట్ అక్షతాన్ స్వాహా, ఓం నమః శివాయ పుష్పం స్వాహా, అనుచు నామమంత్రంబులచేత తత్తద్ద్రవ్యంబులు సమర్పించి; మఱియు నాపుష్పంబులచేతను అంగుష్ఠమధ్యమానామికలచేతను

హరాయ నమః పాదౌ పూజయామి
శంభవే నమః గుల్ఫౌ పూజయామి
శుభాయ నమః జానునీ పూజయామి
సర్వనివాసాయ నమః ఊరూ పూజయామి
సర్వాశ్రమాయ నమః కటిం పూజయామి
సర్వరక్షాయ నమః జఘనం పూజయామి
దిగ్వాససే నమః మధ్యం పూజయామి
[1]అక్షమాలినే నమః నాభిం పూజయామి
సర్వేశ్వరాయ నమః కుక్షిం పూజయామి

1. నక్షమాలినే

ఉమాకాంతాయ నమః వక్షః పూజయామి
నీలకంఠాయ నమః కంఠం పూజయామి
త్రిపురారిణే నమః బాహూన్ పూజయామి
శంకరాయ నమః [1]కరాణ్ పూజయామి
క్రతుఫలదాయినే నమః ముఖం పూజయామి
నాగహారాయ నమః నాసికాం పూజయామి
సోమసూర్యాగ్నిలోచనాయ నమః [2]నేత్రాణి పూజయామి
కపాలినే నమః లలాటం పూజయామి
ఫణికుండలాయ నమః కర్ణౌ పూజయామి
గంగాధరాయ నమః జటాః పూజయామి
సోమశేఖరాయ నమః శిరః పూజయామి
శుభదాయినే నమః సర్వాంగాణి పూజయామి

అనుచు అంగపూజ చేసి యనంతరంబున,

ఓం హ్రాం హృదయాయ నమః
ఓం హ్రీం శిరసే స్వాహా
ఓం హ్రూం శిఖాయై వషట్
ఓం హ్రైం కవచాయ హుం
ఓం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం హ్రః అస్త్రాయ ఫట్

అనియెడు షడంగంబులును, "ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః" యనెడు శివాంగమంత్రంబులును, "హా, హ్రౌం హాం హోం హాంసః" అనెడు పంచప్రాసాదమంత్రంబులును, "నమః శివాయ" అనెడు పంచాక్షరీమంత్రంబును, "ఓం నమః శివాయ'' అనెడు మూలపంచాక్షరీమంత్రంబును, "ఓం హ్రాం హ్రీం నమః శివాయ'' అనెడు స్థూలపంచాక్షరీమంత్రంబును, "ఓం హ్రీం (నమః) శివాయ" యనెడు సూక్ష్మపంచాక్షరీమంత్రంబును, "ఓం హ్రూం నమః శివాయ" యనెడు మాయాపంచాక్షరీమంత్రంబును, "ఓం హ్రాం హ్రీం హ్రూం నమః శివాయ" యనెడు ప్రాసాదపంచాక్షరీమంత్రంబును,

1. కరౌ. 2. నేత్రాణి.

"ఓం హ్రాః అనంతశక్తిధామ్నే జ్యోతిరూపాయ శివాస్త్రాయ ఫట్" అనెడు శివాస్త్రమంత్రంబును, "ఓం అం ఈం ఊం వ్యోమవ్యాపినే వ్యోమాస్త్రాయ ఫట్" అనెడు వ్యోమాస్త్రమంత్రంబును, "ఓం శ్లీం పశు హుం ఫట్" యనెడు పాశుపతాస్త్రమంత్రంబును, "ఓం చిచ్ఛిఖచిచ్య దిశు కృతక్షురికాస్త్రాయ ఫట్" అనెడు క్షురికాస్త్రమంత్రంబును, "ఓం స్ఫుర స్ఫుర ప్రస్ఫుర ఘోరతరతనురూప ఛట ఛట ప్రచట కహ కహ వమ వమ ఖాతయ ఖాతయ అఘోరాస్త్రాయ హుం ఫట్" యనెడు అఘోరాస్త్రమంత్రంబును లింగమధ్యమం దనుసంధానంబు చేసి; మఱియు అకార ఆకారంబులు క్రమంబున మూర్ధలలాటంబులు, ఇకార ఈకారంబులు నేత్రంబులు, ఉకార ఊకారంబులు శ్రోత్రంబులు, ఋకార ౠకారంబులు కపోలంబులు, ఌకార ౡకారంబులు నాసాపుటంబులు, ఏకార ఐకారంబులు ఊర్ధ్వాధరోష్ఠంబులు, ఓకార ఔకారంబులు దంతపఙ్క్తులు, [1]అం అః కారంబులు శిరోముఖంబులు, కకారాది పంచాక్షరంబులు దక్షిణపంచహస్తంబులు, చకారపంచకంబు వామపంచహస్తంబులు, టకారాదిపంచకం, తకారాదిపంచకంబులు దక్షిణవామపాదంబులు, పకారం బుదరంబు, ఫకారబకారంబులు దక్షిణవామపార్శ్వంబులు, భకారంబు స్కంధంబు, మకారంబు హృదయంబు, యకారాదిసప్తకంబు సప్తధాతువులు, హకారంబు ఆత్మ్మండు, క్షకారంబు పూజకుల జన్మాదిరిపువిషయం బగు క్రోధం బగు నని లింగమధ్యమందు మాతృకాక్షరన్యాసంబు స్మరించి; మఱియు నాలింగమధ్యంబున కలాన్యాస మంత్రన్యాసంబులు దలంచి, మఱియు "ఓం హ్రాం నేత్రత్రయాయ వౌ షట్ ధూపం స్వాహా" యనియెడు మంత్రబున ధూపంబు విసరి, "ఓం హ్రైం కవచాయ హుం దీప స్వాహా" యనుచు నీరాజనాదిదీపంబులు వెలుగించి, "ఓం శివాయ నమః" యనుచు పరమాన్నాదినైవేద్యంబులు పతాకముద్రచే నిమ్పించి; మఱియు నటమీఁద "ఓం నమశ్శివాయ పానీయం స్వాహా, ఓం హ్రాం హృదయాయ నమః ఆచమనం స్వాహా, ఓం నమః శివాయ అనులేపనం స్వాహా, ఓం హ్రైం తత్పురుషాయ నమః తాంబూలం స్వాహా, హ హ్రహ్రాం హాం హాం హంసః అభరణం స్వాహా" అని తత్తన్మంత్రంబులచే నాయావస్తువులు నివేదించి; వెండియు

1. అం అః

"ఓం నమశ్శివాయ దర్పణం స్వాహా" యనుచు ఛత్రచామరాధులు సమర్పించి, మఱియు లౌకికవైదికాదిస్తోత్రంబులు పఠించి, వెండియు–

భవాయ దేవాయ నమః
శర్వాయ దేవాయ నమః
ఈశానాయ దేవాయ నమః
పశుపతయే దేవాయ నమః
రుద్రాయ దేవాయ నమః
ఉగ్రాయ దేవాయ నమః
భీమాయ దేవాయ నమః
మహతే దేవాయ నమః

అనుచు నీయష్టమంత్రంబుల నష్టపుష్పంబులు సమర్పించి; మఱియు పూర్వోక్త(క్రమ)ంబున శివాయ నమః యనునది మొదలగు ద్వాదశమంత్రంబులచే పుష్పాంజలి యొసంగి, యటమీఁద త్ర్యంబకమంత్రంబుచే మంత్రపుష్పంబు సమర్పించి, మఱియు దక్షిణకరాంజలిచే పుష్పోదకంబు లిచ్చి, చతురంగుళంబులు కుంచనంబు చేసి "పూజాం తర్పయామి" యనుచు నా(పు)ష్పోదకంబులను తనపాదమూలంబుకడను కనిష్ఠాంగుళిచే విసర్జనంబు చేసి, ఇవ్విధంబున పూజా సమాప్తి సేయంగవలయును.

మఱియు నావిశేషవీరశైవుండు తనకు శ్రీగురునివలన నుపదేశం బగు వేదపురాణాగమసారం బైన పురాతనమార్గం బగు సర్వోత్కర్షషట్స్థలమందు భక్తి కర్మక్షయ నిర్మలమతి విచార దర్పణ క్షయ సమ్యగ్జ్ఞానంబు లనియెడు నీయారుఫలక్రమంబులు గల్గునట్టి భక్త మాహేశ్వర ప్రసాద ప్రాణలింగ శరణ ఐక్య లనియెడు షట్స్థలంబులును; పృథివ్యాపస్తేజోవాయ్వాకాశాత్మ లనియెడు షడంగంబులును; చిత్తమనోబుద్ధ్యహంకారజ్ఞానభావంబు లనియెడు ఆరు హస్తంబులును; కర్మసాదాఖ్య కర్తృసాదాఖ్య మూర్తసాదాఖ్య అమూర్తసాదాఖ్య మహాసాదాఖ్యంబు లనియెడు [1]ఆరు సాదాఖ్యంబులును; క్రియాశక్తి,

1. సాదాఖ్యంబు లైదే పేర్కొనబడియున్నవి

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, ఆదిశక్తి, పరాశక్తి, చిచ్ఛక్తు లనియెడు ఆరు శక్తులును; ఆచారలింగ, గురులింగ, శివలింగ, జంగమలింగ, ప్రసాదలింగ, మహాలింగంబు లనియెడు షడ్విధలింగంబులును; నివృత్తి, ప్రతిష్ఠా, విద్యా, శాంతి; శాంత్యతీత, శాంత్యతీతోత్తరంబు లనియెడు ఆరు కళలును; ఘ్రాణ, [1]జిహ్వా, నేత్ర, త్వక్, శ్రోత్ర, హృదయంబు లనియెడు ఆరు ముఖంబులును; గంధ, రస, రూప, స్పర్శ, శబ్ద, పరిణామంబు లనియెడు ఆరు పదార్థంబులును; శ్రద్ధాభక్తి, నిష్ఠాభక్తి, అవధానభక్తి, అనుభవభక్తి, ఆనందభక్తి, సమరసభక్తు లనియెడు షడ్విధభక్తులును; చేపట్టినందుల నాచరింపుచో మొదట భక్తిస్థలమం దాచారాది షడ్విధలింగంబు లొక్కొక్కక్రియాభేదంబుచే నొక్కొకటి మూటిలెక్కను పదునెనిమిది యగు, నది యెట్లనిన—

ఆచారాదిలింగభేదంబులు

సదాచార, నియతాచార, గణాచారంబు లనుచు ఆచారలింగంబు త్రివిధంబు. వారివారియందు ఏదైనా నేమొక తర సన్మార్గంబుచే సకలశరణులకు సంతోషంబుసేయుట సదాచారం బనంబడు. భక్తిచే తా బట్టిన యాచారంబు ప్రాణాంతంబుగా నడుపుట నియతాచారం బనంబడు. శివమాహేశ్వరనిందకుల శిక్షించెద ననుట గణాచారం బనంబడు.

మఱియు దీక్షా, శిక్షా, స్వానుభవం బనుచు గురులింగంబు త్రివిధంబు. అందు ఆగమోక్తవిధానంబుచే కుండలమండలాదిరచనంబులును, షడధ్వశుద్ధ్యాదులు నుం జేయుట దీక్ష యనంబడు. జంగమంబే లింగం బనియెడు నివిమొదలగు సమ్యగ్జ్ఞానంబు సత్పురుషులవలనం గలుగుట శిక్ష యనంబడు. పూర్వజన్మ సంస్కారబలంబున భక్తిజ్ఞానాదికంబులు తానే కనిపించుట స్వానుభవం బనంబడు.

మఱియు నిష్టలింగ, ప్రాణలింగ, తృప్తిలింగంబు లనుచు శివలింగంబు త్రివిధంబు. అందు శ్రీగురుశివదీక్షచే నుండుట ఇష్టలింగం బనంబడు. దేహగుణ వ్యాపుల విడిచి శివలింగస్వరూపంబునందు మనం బట్టియుండుట ప్రాణలింగం

---

1. జింహ్మ

బనంబడు. సకలావస్థలయందును శివలింగంబుతో (న)నన్యభావంబు గలిగి యుండుట తృప్తిలింగం బనంబడును.

మఱియు స్వయంలింగ, చరలింగ, పరలింగం బనుచు జంగమలింగంబు త్రివిధంబు. అందు శివలాంఛనంబు ధరియించి తానే లింగం బని యెఱింగి బాహ్యాకర్మపరిత్యాగంబువలన సదానందుఁడై యుండుట స్వయంలింగం బనంబడు. శివలింగంబుతో సర్వేంద్రియంబులు నేకంబై భేదభ్రాంతి తిరుగ పుట్టక నిజానందంబువలన స్వేచ్ఛావిహారంబు చేయుట చరలింగం బనంబడు. స్థావర జంగమాదిసకలంబున కధిష్ఠాత తానై యుండుట పరలింగం బనంబడును.

మఱియు శుద్ధ, సిద్ధ, ప్రసిద్ధ మనుచు ప్రసాదలింగంబు త్రివిధంబు. అందు గురుభుక్తశేషంబు శుద్ధం బనంబడు. లింగభుక్తశేషంబు సిద్ధం బనంబడు. జంగమభుక్తశేషంబు ప్రసిద్ధ మనంబడును. మఱియు పూర్వసకలకర్మగుణంబుల పరిత్యజించి కామాదుల విడిచి లింగానతిబుద్ధి యుండుట శుద్ధం బనంబడు. శివజ్ఞానోదయం బగు(ట) సిద్ధం బనంబడు. శివోఽహంభావనిశ్చలితం బగుట ప్రసిద్ధ మనంబడును.

మఱియు పిండజలింగ, అండజలింగ, బింద్వాకాశలింగం బనుచు మహాలింగంబు త్రివిధంబు. అందు దేహమే గుడి, ఆత్మయే లింగం బనియెడు నిశ్చయంబు పిండజలింగం బనంబడు. భూమి పీఠంబు, ఆకాశంబు లింగం బనియెడు వికల్పరహితభావనయందు అండజలింగం బనంబడు. ఆకాశంబు తనయందును తా నాకాశంబందును అన్యోన్యవ్యాప్తిసేయు ననుసంధానంబు బింద్వాకాశలింగం బనంబడు.

మఱియు భక్తుడు ఆచారాదిషడ్విధలింగంబులయందు వర్తనాభేదం(బు)ల వలన ఆఱారు గాను ముప్పైయాఱు విధంబులై యుండు. అది యెట్లనిన—

ఆచారలింగమోహియు, ఆచారలింగ[1]భక్తుండును, ఆచారలింగపూజకుండును, ఆచారలింగవీరుండును, ఆచారలింగప్రసాదియును, ఆచారలింగ పాణియు ననుచు ఆచారలింగంబందు షడ్విధంబును; అందు ఆచారహీను లగు

1. భుక్తుండును.

స్త్రీపుత్రాదుల త్యజించి నిర్మోహి యై యుండుట ఆచారలింగమోహి యనంబడు. శివాచారంబునకు విరుద్ధం బగు తనపూర్వాచారం(బు) విడిచినది ఆచారలింగ [1]భక్తుండు. అన్యదేవతాభజనం బుడిగి లింగార్చనాతత్పరుండు ఆచారలింగపూజకుం డగు. తన ఆచారలింగంబు ప్రాణపర్యంతం బైనావిడువనియతండు ఆచారలింగ వీరుం డనంబడు. విధినిషేధసంకల్పరహితుండు ఆచారలింగప్రసాది. శివనింద లాలించనియతండు ఆచారలింగప్రాణి యనంబడును.

మఱియు తల్లితండ్రులయందు మోహంబు విడిచి గురువులయందు ప్రీతిగల యతండు గురులింగమోహి యగు. బంధువులయం దుపచారంబు విడిచి గురువులయం దనురాగి గురులింగభక్తుండు. వేరొక్కపూజ నొల్లక గురుభజన సేయునది గురులింగపూజకుండు. అన్యమార్గంబు త్యజించి గురూక్త మార్గంబు గలది గురులింగవీరుండు. [2]గుర్వాజ్ఞావశగతుండు గురులింగప్రసాది. అన్యసేవ త్యజించి గురుసేవకుం డగు నతండు గురులింగప్రాణి యనంబడును.

మఱియు అన్యమోహాకారంబు లేనియతండు శివలింగమోహి. అన్యదైవ నిరాకరణుండు శివలింగభక్తుండు. అన్యదైవభజనరహితుండు శివలింగపూజకుండు. పుణ్యతీర్థరహితుండు శివలింగవీరుండు. సుఖదుఃఖసముండు శివలింగప్రసాది యగును.

మఱియు తనపూర్వాచారంబు త్యజించుట జంగమలింగమోహి యగు. జాతికులాభిమానంబు త్యజించిన జంగమలింగభక్తుండు. అన్యదైవార్చన త్యజించుట జంగమలింగపూజకుండు. అర్థప్రాణాదులు జంగమంబున కొసంగి తిరుగ మోహింపనియతండు జంగమలింగవీరుండు. జంగమంబులకు భోజ్యద్రవ్యం బిచ్చికాని తా(ను) భుజించనియతండు జంగమలింగప్రసాది యగు. జంగమ లింగంబు సాక్షాచ్ఛివుం డను విశ్వాసంబు జంగమలింగప్రాణి యగును.

మఱియు అన్యరుచి యెఱుంగనియతండు ప్రసాదలింగమోహి యగు. పూర్వాహారంబులు విడిచిన యతండు ప్రసాదలింగభక్తుండు. అన్యజనస్నేహ దానప్రతిగ్రహాదులు లేనియతండు ప్రసాదలింగపూజకుండు. అన్యద్రవ్యత్యజనంబు

1. భుక్తుండు 2. గర్వాజ్ఞ

ప్రసాదలింగవీరుండు. జీవహింసలేనిది ప్రసాదలింగప్రసాది. ఆత్మనిగ్రహంబు లేనిది ప్రసాదలింగప్రాణి యగును.

మఱియు లోకవృత్తాంతంబు తలంచనియతండు మహాలింగమోహి యగు. అన్యభక్తి లేనియతండు మహాలింగ[1]భక్తుండు. అజ్ఞానసంగరహితుఁడు మహాలింగ పూజకుండు. ఉత్పత్తిస్థితిలయాలకు చింతించనియతండు మహాలింగవీరుండు. పంక్తిభోజనంబు విడిచినయతండు మహాలింగ ప్రసాది. బాహ్యార్చనాదులు త్యజించి అంతరంగనిష్ఠుండు మహాలింగప్రాణి యగును.

విశేషవీరశైవలక్షణము

ఇవ్విధంబున షట్స్థలభేదోపభేదంబులు విచారించి వర్తించు నందు పిండాది జ్ఞానశూన్యాంతం బగు ఏకోత్తరశతస్థలక్రమం బై యుండు. అందులో మొదట అంగస్థలంబులు నలుబైనాలు గెంచి లింగస్థలంబులు ఏఁబదియేడు యెంచిన వందులలోను అంగస్థలంబులు నలుబదినాలుగున్ను భక్త్యాది ఐక్యాంతం బగు అంగస్థలంబులు ఆఱింటికి క్రమంబున + + + అయివుండును. మఱియు నాలింగస్థలంబు లేఁబదియేడును ఆచారాది మహాలింగాంతం బగు ఆరు లింగ స్థలంబులకు ప్రమాణించి విభాగించి క్రమంబున భక్త్యాద్యైక్యాంతం బగు ఆరు లింగస్థలంబుల తనత్రయంబులమీద లింగత్రయానుగుణ్యాం బై వర్తింపుచుండు; నని యివ్విధంబున లింగాంగస్థలకుళసంబంధవిచారంబుచే గురులింగజంగమంబులకు తనుమనోధనవంచనలు లేనియతండును నై సదాచారసంపన్నుం డై భక్తిస్థలం బునుం గనుంగొనియుండునతండు విశేషవీరశైవుండు.

నిరాబారివీరశైవలక్షణము

మఱియు గృహాదిసర్వసంసారసౌఖ్యంబులు విడిచి విద్యయే సతి, సంతోషంబు సుతుండు, వీరాగమం బను బంధుండు, క్షమ పరిచారకుండు, శాంతి సఖుండు, భక్తి తల్లి, ఆచారంబు తండ్రి, సత్యంబు సుతయు, శ్రద్ధ కోడలు, మైత్ర్యాదులు పౌత్రులు, జ్ఞానం బను దేహంబు, విచారంబను క్షేత్రంబు, అహింస దాసి, అస్తేయంబు దాసుండు, ధర్మంబు వాహనంబు, దమమను ఆచార్యుండు, ముక్తి యను

1. భుక్తుండు

దేశంబు, ఇది మొదలగు పరమార్థకుటుంబి యై; కంథా, దండ, కమండలు, భిక్షాపాత్ర, భస్మఘుటిక, ఇవి మొదలగు బాహ్యాపంచముద్రలును ఆయామంత్రపూర్వకంబుగా ధరియించి;

అనంతరంబున సమతయే కంథయు, జ్ఞానం బను దండంబును, దమం బను కమండలువు, వైరాగ్యం బను భిక్షాపాత్ర, క్షమ యను భస్మఘుటికయు గలిగిన యతండును నై; కొప్పు, జడలు, ముండంబును, అజివల్కలు, దిగంబరాది విచిత్ర శివవేషంబుల స్వీకరించి, నియతం బగు భిక్షాహారంబు గొనుచు, భస్మోద్ధూళన త్రిపుండ్రధారణ శివలింగార్చన శివమంత్రజప శివధ్యాన స్థలకుళవిచార లింగాంగ సంయోగాది జ్ఞానక్రియాసంపన్నుం డై, రస, రసాయనవాద, వశ్య, జ్యోతిష, క్రయవిక్రయాది లౌకికవ్యవహారంబులు విడిచి వనితాదివిషయవిరక్తుండై, మఱియు భవారణ్యమధ్యం బను లోభపంకంబునం బడక, యింద్రియంబు లను రిపుసంఘంబు లెక్కసేయక, మోహం బను పిశాచభయంబు లేక, క్రోధం బనియెడు వ్యాఘ్రంబునకు చిక్కక, మమత యను సర్పభీతినిం బొరయక, మదనుం డను చోరునకు లోనుగాక, మదం బను నంధకారంబందు కనుచెదఱక, తాపత్రయంబు లను గుంటలం బడక, విషయంబు లను కంటకంబుల మెట్టక, అసూయ యను లతచే కట్టబడక, అహంకారం బను మడుగున మునుంగక, సర్వావధానుండై జంగమస్థలాంగంబు గైకొని సంచరించునతండు నిరాబారివీరశైవుండు.

ఆశ్రమచతుష్టయము — బ్రహ్మచారిలక్షణము

మఱియు షట్స్థలజ్ఞాని యగు వీరశైవుం డుత్తముం డనుచు క్రియాపాదంబున బ్రతిపాదింపబడును. మఱియు చర్యాపాదంబున ప్రాయశ్చిత్త, పవిత్రారోపణ, ఉమామహేశ్వరలక్షణ, స్కందనంద్యాదిగణేశ్వరలక్షణ, జపమాలికాలక్షణ, సకలాశ్రమలక్షణాదుల బ్రతిపాదించును. అందులోపలను ఆశ్రమధర్మంబులు పురాణాగమాదిరీతిని ప్రతిపాదించెద నది యెట్లనిన—

దధీచి, గౌతమ, అగస్త్య, దూర్వాసు లనియెడు ఋషిచతుష్టయంబునకు క్రమంబున అనుమతం బగు బ్రహ్మచారి, గృహస్థ, (వానప్రస్థ) యతులు చతు

రాశ్ర(మ)ము. అందు శిఖా, యజ్ఞోపవీత, కటిసూత్ర, [1]శుభ్రవస్త్ర, కృష్ణాజిన, పాలాశదండ, [2]భస్మధారణాదుల సూత్రోక్తమంత్రప్రకారంబున ధరియించి, ఏక కాలస్నానంబును, త్రికాలసంధ్యావందనంబును, పితృమాతృసేవయును, బుధ మైత్రియు, గురుదేవతాభక్తియు, విద్వజ్జనోపాస్తియు, పత్రపుష్పగ్రహణంబును, అగ్నికార్యంబును, నిత్యనైమిత్తికాదికర్మంబు(లు)ను, తాంబూలచర్వణరహితం బును, కామక్రోధాదిరహితంబునుం గలిగి; బ్రహ్మక్షత్రియవైశ్యులయం దైనను భిక్షాన్నంబు దెచ్చి యాభిక్షాన్నంబు శ్రీగురున కు సమర్పించి, వెండియు తదను మతంబున పూర్వోత్తరముఖంబున గూర్చుండి ప్రాణాగ్నిహోత్రంబు మొదలుగా యథేష్టంబుగ భుజియించి, వేదాధ్యయనతత్పరుం డై లౌకిక వైదిక ఆధ్యాత్మి కాది శాస్త్రాభ్యాసం(బు) సేయుచు జితేంద్రియాది సద్గుణసంపన్నుం డై; గాయత్రీబ్రహ్మచారి, ప్రాజాపత్యబ్రహ్మచారి, వైదికబ్రహ్మచారి, నైష్ఠికబ్రహ్మ చారి యనుచు నాల్గువిధంబుల నుండు నతండ బ్రహ్మచారి యనంబడును

గృహస్థలక్షణము

మఱియు నాబ్రహ్మచర్యాశ్రమంబున [3]వేదాధ్యయనంబు సేసి తనకు వైరాగ్యం(బు) బుట్టిన వానప్రస్థాశ్రమంబు నైనను, యత్యాశ్రమం బైనను స్వీక రించి సంచరింపవలయు. కాక రాగయుక్తుం డగునేని ఆచార్యుని యాజ్ఞావలన బ్రహ్మచర్యాశ్రమంబు విడిచి స్వజాతియందు వివాహం బై ధర్మపత్నీసహితంబుగ సకలధర్మంబు లాచరింపుచు శిఖాయజ్ఞోపవీతవేణుదండకటివస్త్రబహిర్వాసంబులు ధరియించి, ప్రాతఃకాలంబుల శివస్మరణంబు సేయుచు, నిర్జనప్రదేశంబున మౌనాది విధులచే మలమూత్రవిసర్జనంబు చేసి, గుదగుహ్యంబుల మృత్తికాజలంబు(ల)చే దుర్గంధనివృత్తికై శౌచంబు లొనర్చి, అపామార్గాదిదంతకాష్ఠంబులచే దంత ధావనం బొనర్చి, ఆచమనంబు చేసి, స్నానంబు చేసి, ఇవ్విధంబున మలస్నానానం తరంబున త్రికాలంబులు విధిస్నానంబు తప్పక, త్ర్యంబకమంత్రమూలమంత్రం బు(ల)చే క్రమంబున భస్మోద్ధూళన త్రిపుండ్రధారణం బొనర్చి, రుద్రాక్షమాలికల మస్తకాదిస్థానంబులయందు విధ్యుక్తంబుగా ధరియించి, ప్రాణాయామమంత్రంబు విస్తరించి, యనంతరంబున సాంఖ్యాయనసగోత్రం బగు శ్వేతవర్ణప్రణవపూర్వకం

---

1. శుభవస్త్రి 2. భస్మధారణాదులచే 3. వేదాధ్యయనం అభ్యసించి

బగు భూరాదిసప్తవ్యాహృతులం గల తదాదిచతుర్వింశత్యక్షరంబులచే మెఱసి, విశ్వామిత్రుం డను ఋషియును, గాయత్రి యను ఛందస్సు, రవి యను దేవతయు; శివుం డధిదేవతగా మెఱసి, వెండియు నాసప్తవ్యాహృతులకును చతుర్వింశత్యక్షరంబులకును వేరువేరుగా ఋషిఛందోదేవతావర్ణముద్రాన్యాసాదిసాంగికంబుగ పరమశివుండే తనకు అర్థంబుగా గల్గి, నిత్యంబును ప్రాతఃకాలంబున వెయ్యి జపంబుగా నిరువదినాల్గులక్ష(ల) జపంబు చేసి, నాలుగువేలు ఆజ్యాహుతుల కల్పోక్తప్రకారపుటశ్చరణంబుచే జపంబు చేసి, యనంతరంబున వేరువేరుగ క్షీరాది హోమసంఖ్యానియతం బగు జపంబులచే సకలసిద్ధిప్రదంబుగాను, మఱియు ఋగ్యజుస్సామవేదంబు లనియెడు త్రిపాదంబులు, పూర్వదక్షిణపశ్చిమోత్తరఊర్ధ్వాధస్సు లనియెడు [1]ఆరు దిక్కులను, ఆకాశంబు కుక్షియును, లోపలి అష్టాదశపురాణంబులు నాభి, జగంబు శరీరంబు, వేదాంతశాస్త్రంబు సూక్ష్మశరీరంబు, శిక్షాదులు అంగరోమంబులు, ధర్మంబు హృదయంబు, ఛందస్సులు స్తనంబులు, న్యాయ సాంఖ్యంబులు కర్ణద్వయంబులు, అగ్ని ముఖంబు, జ్యోతిస్సులు నయనంబులు, వ్యాకరణ శిక్ష కల్ప నిరుక్త జ్యోతిషంబు లనియెడు నైదు శిరంబులు, బ్రహ్మ మూర్ధయు, రుద్రుండు శిఖయు, విష్ణువు ఆత్మయు, ఈశ్వరుం డంతరాత్మయు, మీమాంస లక్షణంబు, అథర్వణంబు చేష్టలుగా గల్గిన వేదమాత యగు గాయత్రి యెట్లనిన—

ఉదయకాలంబునందు నాభిస్థానంబున రక్తపద్మాసనంబందు రక్తవర్ణరక్తవస్త్రాభరణగంధమాల్యాదులచే నలంకృతం బగుచు చతుర్ముఖద్వాదశలోచనంబులును, దండకమండలు అక్షమాలికా సుర(భిధారణ)వామదక్షిణకరచతుష్టయంబులును, హంసవాహనంబును, ఋగ్వేదమయం బై రజోగుణంబువలన బ్రహ్మాధిదేవత యనంబడి, గాయత్రీ బ్రాహ్మీ యను పేర ప్రకాశించి కర్మజ్ఞానార్థంబు(న)కై ధ్యానంబు సేయ యోగ్యం బగు నని యనుసంధించి;

మఱియు మధ్యాహ్నకాలంబున హృదయస్థానశ్వేతపద్మాసనంబునందు శ్వేతవర్ణశ్వేతవస్త్రాభరణమాల్యగంధాదిలేపనంబు(ల)చే నలంకృతం బై, ఏకముఖ, ద్విలోచనంబులును, చక్రాక్షమాలికా[2]సురభిధారణవామదక్షిణకరచతుష్టయంబు

1. ఆరు కుక్షలను 2. సురుభు

లును, గరుడవాహనంబును, యజుర్వేదమయం బై [1]సత్వగుణాధిక్యంబుచే విష్ణ్వధిదేవత యనం బరగి సరస్వతీ వైష్ణవీ యను నామధేయంబున కర్మజ్ఞానార్థంబునకై ధ్యానంబుసేయ యోగ్యం బనుచు చింతింపుచు;

మఱియు సాయంకాలంబున భ్రూమధ్యకృష్ణపద్మాసనంబునందు కృష్ణ (వస్త్రకృష్ణ)వర్ణాభరణగంధమాల్యాదుల నలంకృతం బై, ఏకముఖత్రిలోచనంబులును, శూలాక్షమాలికాకమండలు[2]సురభులు గల వామదక్షిణకరచతుష్టయంబులును, వృషభవాహనంబును సామవేదమయంబును [3]నగుచు, తమోగుణాన్విత యై రుద్రాధిదేవత యనం బరగి, సావిత్రీ మాహేశ్వరీ యను పేర కర్మజ్ఞానక్రియార్థంబునకై ధ్యానంబుసేయ యోగ్యం బనుచు మననంబుచేసి;

ఇవ్విధంబున గాయత్రీమంత్రంబు విధ్యుక్తమార్గంబునం జేసి, మఱియు శివలింగార్చనంబు శుద్ధశైవోక్తక్రమంబునం జేసి, మఱియు జ్యోతిష్టోమ, రాజసూయ, పుత్రకామేష్టి, కాతిర్యాగ, అగ్నిహోత్రాది యజ్ఞంబుల వివేకించి; అగ్ని, ఇంద్ర, అధ్వర్యు, ఉద్గాతృ, హోతృ, మైత్రావరుణ, ప్రతిష్ఠాతృ, పోతృ, [4]నేష్ట లనియెడు నివిమొదలగు ఋత్విక్కులతో గూడి; మీ(న)కుశ, తురగవాల, విశ్వామిత్రతృణ, దూర్వంబు లనియెడు నాల్గు దర్భలును, గంధపుష్పాజ్యపాత్రాదియజ్ఞసాధనంబులు సంగ్రహించి; మఱియు చతురశ్ర, త్రికోణాకార, అర్ధచంద్రాకార, త్రికోణ, వృత్త, షడశ్ర, పద్మాకార, అష్టకోణాకారరూపాది అష్టవిధంబుల నుత్తమం బగు కుండస్థలంబులును, మధ్యమంబు లగు స్థండిలస్థలంబులును, కనిష్ఠంబు లగు శుభస్థలంబులును, అనియెడు స్థానత్రయంబునందు వేదిక యూపస్తంభాది రచనల పచరించి, యందు యోగ్యంబగు నాసనంబున గూర్చుండి ప్రాణాయామం బొనర్చి, యజ్ఞంబు చేసెద నని సంకల్పించి, యనంతరంబున మథితాగ్ని యైనను [5]శ్రోత్రియాగ్ని యైనను అశ్వత్థపాలాశాది యోగ్యం బగు కాష్ఠంబులచే నాయామంత్రపూర్వకంబుగ దక్షిణాగ్ని గార్హపత్యాగ్ని ఆహవనీయాగ్ను లనియెడు అగ్నిత్రయాత్మకంబుగ సంగ్రహించి, ధూమ్రార్చి, ఊష్మా, జ్వలినీ, జాలినీ, విస్ఫులింగినీ, సుశ్రీ, స్వరూప, కపిలా, హవ్యకవ్యవాహా యనియెడు దశకళావృతం బగు నగ్నిమండలమధ్యంబున, రెండు శిరంబులును, చతుశ్శృంగంబులును, కపర్దంబును. చంద్రకళయును,

1. సత్వగుణాదిత్యంబు 2. సురభు 3. గనుచు 4. నేష్టలనియెడు 5. శ్రోత్రాగ్నియైనను

త్రినేత్రంబులును, యజ్ఞసూత్రంబును, త్రిమేఖలయును, త్రిపాదంబులును, వామ భాగస్థితస్వాహాశక్తియును, శక్తి, అగ్ని, స్రుక్, స్రువంబులం గల దక్షిణకరచతుష్టయంబులను; తోమర, తాళవృంత, ఘృతపాత్రలం గల వామహస్తత్రయంబును, రక్తాంబరరక్తగంధాదులచే నలంకృతుం డగుచు వెలుంగు, శివాగ్నిమూర్తి [1]యను స్మరించి అగ్నిదేవుని హారిణవర్ణ గగనవర్ణ రక్తవర్ణ కృష్ణవర్ణ శుక్లవర్ణ బహువర్ణ అతిరక్తవర్ణంబు లగు యేడు జిహ్వలకు క్రమంబున సమిధ, సర్షప, అశ్వత్థ, ఘృత, గోక్షీర, అన్న, తిల లనియెడు సప్తాహుతులచే ప్రమాణించి, యజ్ఞపూజా యోగ్యంబు లగు దేవతల విషయీకరించి, హవ్యకవ్యాదిభేదంబుల నెఱింగి, ఆయామంత్రపూర్వకంబుగ నొసంగి, విధ్యుక్తంబుగ నివ్విధంబున విస్తరించి; వేదాధ్యయనరూపంబు బ్రహ్మయజ్ఞంబు, (హోమాదిరూపంబు) దేవయజ్ఞంబు, అతిథి పూజారూపంబు మనుష్యయజ్ఞంబు, పితృతర్పణరూపంబు పితృయజ్ఞంబు, భూత బలిరూపంబు భూతయజ్ఞంబు, ఇవ్విధంబున పంచమహాయజ్ఞంబుల నడుపుచు; ఋతుకాలంబులు మీరక సంతానార్థంబునకై వేదమంత్రస్మరణంబువలన స్వస్త్రీ సంభోగసుఖ మై, గురుయాత్ర, దేవయాత్ర, తీర్థయాత్ర అనియెడు నిందులకై ద్రవ్యార్జనంబు సేయుచు, ఆత్మార్థంబునకుం గాక దేవతార్థ, యజ్ఞార్థ, భిక్షార్థంబునకై పాకయత్నంబుసేయుచు, తా నేకకాలం బైనను ద్వికాలంబుల నైనను ముష్టిమాత్రం బగు కబళంబు(లు) ముప్పదిరెండు భోజనంబుసేయుచు, సర్వభూతదయయును, సత్యవచనంబును, పరోపకారంబును, పుణ్యకర్మానుష్ఠా(నా)ది సహితుం డై, వార్తవృత్తి, [1]మయూరవృత్తి, వన, సన్యాసి యనుచు నీనాల్గు విధంబుల నుండునతండు గృహస్థాశ్రమి యనంబడును.

గృహస్థానుష్ఠేయకర్మవివేకము

వెండియు నాగృహస్థుండు సేయ దగిన కర్మంబు లెయ్యవి యనిన— నిత్య నైమిత్తిక ప్రాయశ్చిత్త కామ్య నిర్మలంబు లనుచు పంచవిధంబు లై యుండును. అందు సంధ్యావందనాదులు నిత్యకర్మంబులు. శుభకాలదేశాదికంబుల చేసెడు విధంబులు నైమిత్తికకర్మంబులు. బ్రహ్మహత్యాదిదోషపరిహారక్రియలు ప్రాయశ్చిత్త

1. యయారవృత్తి 2. యునుస్మరించి

కర్మంబు(లు). యాగాదులు కామ్యకర్మంబులు. ఈశ్వరోపాసనంబులు నిర్మల కర్మంబు లనంబడును.

మఱియు నానిర్మలకర్మం బెట్లనిన— తపఃకర్మజపధ్యానజ్ఞానంబు లను అయిదు విధంబులు. అందు దోషపరిహారంబునకై శరీరబాధాత్మకత్వంబుచే కష్టంబు లగు తప్తకృచ్ఛ్ర, మహాతప్తకృచ్ఛ్ర, శీతకృచ్ఛ్ర, పాదకృచ్ఛ్ర, ప్రాజాపత్యకృచ్ఛ్ర, పరాఘకృచ్ఛ్ర, దేవకృచ్ఛ్ర, యాచకకృచ్ఛ్రాదు లగు కృచ్ఛ్రంబులను; పక్షమాసాదుల యందు అన్నంబు హెచ్చించి తగ్గించికొనుట మొదలైనవి లక్షణంబు లగు చాంద్రాయణంబులు; అందు యవచాంద్రాయణ, పిపీలికచాంద్రాయణ, ఋషిచాంద్రాయణ, శిశుచాంద్రాయణ, యతిచాంద్రాయణాది చాంద్రాయణంబులను; ప్రాజాపత్యాదివ్రతంబులను ధర్మార్థంబుకై శరీరశోషణసేయుట తపం బనంబడు. బాహ్యాభ్యంతరసాధనంబులచే సగుణనిర్గుణాదీశ్వరార్చనంబులు కర్మం బనంబడు. ప్రణవాదిమంత్రంబులచే సాంగికంబుగ నుచ్చరించుట జపం బనంబడు. హృత్కమల కర్ణికామధ్యంబునందు ఈశ్వరచింతసేయుట ధ్యానం బనంబడు. ప్రత్యగాత్మపరమాత్మలకు ఐక్యవిచారంబు జ్ఞానం బనంబడు.

మఱియు నాగృహస్థుండు తన కులగురుదేవతారాధనంబుల విడువక చేయవలయు. తల్లితండ్రుల వాక్యంబులు మీరక యుండవలయు. స్త్రీపుత్రమిత్రబాంధవాదులయందు వినయవంతుం డై యుండవలయు. సతీసుతుల నతిక్రమించనీయక ఆజ్ఞచే నేలవలయు. తపోవిద్యాసంపన్నులకు యథాశక్తి నొసంగవలయు. పథశ్రాంతు లగు నతిథులకు సత్కారంబు సేయువలయు. మిథ్యావ్యసని గావలయు. సంపద వచ్చినప్పుడు కుసుమంబునుంబోలె మృదుహృదయుండు గావలయు. [1]విపద్దశ వచ్చినప్పుడు శిలయుంబోలె కఠినచిత్తుం డై యుండవలయు. వృక్షాదులంబోలె పరోపకారంబు సేయువలయు. సర్వంబును దైవాధీనం బనుచు నలసభావంబున నుండక పురుషప్రయత్నంబుచే నుద్యోగంబు సేయువలయు. పరగుణంబులు అణుమాత్రం బైనను పర్వతోపమానంబుగ నుతింపవలయు. నిజగుణాతిశయంబులు మఱువవలయు. దూరం బైనను తనకు సుఖంబు గలచోట నుండవలయు. తనకు బాధ యగుచోటు విడువవలయు. లోకాపవాదంబుల భీతి గలుగవలయు. కరణేం

1. విపద్యస

ంద్రియనిగ్రహాసమర్థుండు గావలయు. పగ ఉత్తరముఖంబును రాత్రి దక్షిణముఖం బునుగా మలమూత్రంబులు విడువవలయు. శౌచంబు సేయుచో మౌనంబును, పూర్వదక్షిణపశ్చిమముఖుం డై సూర్యస్వరంబుచే భోజనంబుసేయవలయు. ఉత్తర ముఖంబుగా చంద్రస్వరంబున భోజనవర్జ(న)ంబును, అసాక్షిభోజనంబు గారాదు. తామ్రపాత్రక్షీరపానంబు గారాదు. లవణంబుతోగూడి(న) క్షీరంబు నిషిద్ధంబు. కాంస్యపాత్రమందు నారికేళజలం(బు) కారాదు. వామహస్తంబున పానంబు కారాదు. తర్జనియందు దంతధావనం(బు) గారాదు. పశ్చిమోత్తరశిరంబుగా శయ నంబు, దివామైథునం(బు), దివానిద్ర, దాసీవేశ్యల సంగమంబులు గారాదు. మర ణావస్థ యైనను "దేహి" యని యొకరి నడుగరాదు. "దేహి" యన్నవారికి "నాస్తి" యనరాదు. తనకు ప్రాప్తియైనది రాకపోదు, ప్రాప్తిలేనిది రాదు [1]అని భాగ్యక్షయం బైనగాని ద్రవ్యసంపదలు తీరవు గావున త్యాగభోగంబులు విడువ రాదు. ధనక్షయంబును, ద్రవ్యార్జనంబును, గృహచ్ఛిద్రంబును, తన యవమానం బును బ్రకటింపరాదు. సూపకారుని, కవీశ్వరుని, వైద్యుని, మర్మజ్ఞుని కోపింపరాదు. ఒకరియిండ్లకు పిలువక పోరాదు. వేసట పుట్టిన వార్తలు చెప్పరాదు. ఆత్మస్తుతి పర నిందలు గారాదు. శివారామశివక్షేత్రంబులయందు మలమూత్రంబులు విడువరాదు. పంచసూతకంబులు విడువరాదు. లౌకికాచారంబు మీరరాదు. జాతిసంకరంబులు సేయరాదు. లోకవార్తల నుపేక్షించరాదు. దాసీభృత్యుల [2]నశనభేదంబుల నొప్పించరాదు. తృణాంబుశయనస్థలాదులవలన గోరక్షకు వేసరరాదు. దీర్ఘ ద్వేషంబు గారాదు. చేటగాలియు, చీపరకట్టపుడుకలు తాకరాదు. దుర్జనుల గూడరాదు. తనుధనవనితాదుల గూడినప్పుడు దృఢానురాగంబు సేయరాదు. ఖ్యాతిలాభార్థంబుగా పూజాదికంబులు సేయరాదు. ఇవిమొదలైనవి యెల్లను గృహస్థులకు విహితాచారంబులు.

వానప్రస్థలక్షణము

మఱియు నాగృహస్థునికి విరక్తి జనియించి వానప్రస్థాశ్రమంబు నైనను యత్యాశ్రమం బైనను స్వీకరింపవలయును. అందు వానప్రస్థాశ్రమం బెట్లనిన— సతీసమేతుం డైనను లేక వనితాదిగృహభారంబు పుత్రుని వహింపజేసి సర్వసంగ

1. లని 2. నశనాభేదంబుల

పరిత్యాగంబు జేసి పోవుసమయంబున, తపఃకార్యసిద్ధ్యర్థంబుకొఱకునై, [1]ఉత్తరాయణ శుక్లపక్ష శుభవార శుభముహూర్తంబు విచారించి, వారశూల దోషంబులు పరిహరించి చుంచెలుక, గర్దభంబు, గౌళియు వామభాగంబునను, వృషభరంకెయు, హరిణభారద్వాజంబుల తడయ్యును, పాల, [1]గరుడ, నక్క వామభాగంబున నరుగుటయు, బకవాయసంబులు తీర్చుటయు, ఇవిమొదలు శుభశకునంబు లెఱింగి; వక్ర, తైలాభ్యంగన, సర్ప, ధూమ్రాగ్ని, ఏకవిప్ర, ఛిన్ననాసికా, శివద్విజ, ఆర్ద్రవస్త్రధర, కార్పాస, కాష్ఠభారి, సూతకి, విధవ, శూన్యఘటాదు లనియెడు దుర్దర్శనంబు(లు) లేక; కన్నిక, ఆవు, భేరి, శంఖ, దధి, [2]ఫుల్లకుసుమ, ప్రకాశాగ్ని, అందోళికా, ఛత్ర, విప్రద్వయ, హయ, గజ, వృషభ, సురాభాండ, [3]మత్స్యద్వయ, బద్ధాన్న, వేశ్యాస్త్రీ, మాంసఖండ, శుభవార్తా, పూర్ణకుంభాదు లనియెడు శుభదర్శనంబు(లు) గలిగి; దూరప్రయాణంబునకు చంద్రస్వరంబును, సమీపప్రయాణంబునకు సూర్యస్వరంభను నెఱింగి, గృహంబు వెలువడి పుణ్యవనప్రదేశం బగు నందు పర్ణశాల నైయెనను వృక్షాశ్రమం బైనను గైకొని. జటాధారణయజ్ఞోపవీతకృష్ణాజినంబులు గూడి, నఖరోమంబులు త్యజింపక, సకలనిషిద్ధంబులు విడిచి, గ్రామంబులలో అన్నంబు వేడక, శాకకందమూలఫలాదులు షోడశకబళంబులు భుజియింపుచు, కామక్రోధాదులు విడిచి, ద్రవ్యప్రతిగ్రహంబు లేక, త్రికాలస్నానం బాచరింపుచు, భస్మోద్ధూళనధారణంబు క్రమంబున త్ర్యంబకమంత్రమూలమంత్రంబు(ల)చే జేయుచు, గాయత్రీజపంబును, శివార్చనయు, అగ్నిహోత్రంబును, పంచమహాయజ్ఞంబు(ల)ను, యమాద్యష్టాంగంబుల గూడి కృచ్ఛ్ర, చాంద్రాయణ, ఉపవాస, పయఃపాన, గోమయభక్షణ, వాయుసేవ, పర్ణాశన, నిరాహార, భూశయన, శీతోష్ణాదిద్వంద్వతితిక్షలు గలిగి; మూలాధారాదిస్థానంబులయందు నున్న కాలాగ్ని, బడబాగ్ని, పాషాణజాగ్ని, వైద్యుతాగ్ని, సూర్యాగ్ని యనంబడు సూక్ష్మబిందురూపపంచాగ్నిధ్యానయుక్తుం డై; వెలువల నిదాఘకాలాగ్ని, సూర్యాతపాగ్ని, రవికాంతాగ్ని, దావాగ్ని, ఉదరాగ్ని, యనియెడు పంచాగ్నిమధ్యంబున నేకపాదస్థితి మొదలగు నుగ్రతపం బాచరింపుచు; ఔదుంబర, వైఖానసక, ప్రక్షాళిని, పౌర్ణిమ యనుచు చతుర్విధంబుల నుండు (నతండు) వానప్రస్థుండు.

---

1. గరుడ 2. ఫుల, కుసుమ 3. మత్సద్వయ, బధాన్న

యతిలక్షణము — కుటీచకలక్షణము

మఱియు వానప్రస్థునికి వైరాగ్యంబు జనియించి యత్యాశ్రమంబు గైకొనవలయును. అది యెట్లనిన— కుటీచక, బహూదక, హంస, పరమహంస లనియెడు నాల్గువిధంబు లై యుండును. అందు శిఖాయజ్ఞోపవీతుండై త్రిదండక మండలు భిక్షాపాత్ర కాషాయవస్త్రంబునుం గలిగి, త్రికాలంబునను భస్మోద్ధూళన, త్రిపుండ్రధారణ, రుద్రాక్షాభరణ, శివలింగార్చన, గాయత్రీజపంబును, స్వజాతియం దైనను తనపుత్రబంధువులం దైనను భిక్షాన్నంబు భుజియించి సుఖంబున నుండ నతండు కుటీచకుండు.

బహూదకలక్షణము

మఱియు శిఖాయజ్ఞోపవీతయుక్తుండై గోవాలరచితరజ్జుసంబంధం బగు త్రిదండంబు ధరియించి మృత్పాత్ర, కాంస్యపాత్ర, దారుపాత్రయం దొకటి స్వీకరించి, కంథాకౌపీనాచ్ఛాదనకృష్ణాజినఛత్రపాదుకలును, సూచియు, చిక్కంబును, యోగపట్టయు నివిమొదలగు(నవి) కలిగినయతం డగుచు భస్మోద్ధూళన, ధారణ, రుద్రాక్షాభరణ, శివలింగార్చన సావిత్రీజపంబులు సంధ్యలయందునుం జేయుచు వేదాధ్యయనంబులు విడిచి శివధ్యానతత్పరుం డై, [1]ఏకాన్నంబు నొల్లక, బంధుపుత్రాదిగృహంబులు చొరక, అన్యం బగు గృహంబు లేదుయిండ్లను భిక్ష సేయుచు నుండునతండు బహూదకుండు.

హంసలక్షణము

మఱియు శిఖాయజ్ఞోపవీతంబులు విసర్జించి, వేణుదండం బొక్కటి ధరియించి, కమండులు, మృత్పాత్ర, పాణిపాత్ర, కంథా, కౌపీనాచ్ఛాదన బహిర్వాసంబు గలిగి, భస్మోద్ధూళన ధారణ రుద్రాక్షాభరణ శివారాధనలు త్రికాలసంధ్యలయందును నాచరింపుచు, నేకకాలభిక్షాన్నంబు గొనుచు, [2]అజిహ్వా, షండక, పంగు, అంధక, బధిర, ముగ్ధ లనియెడు షడ్గుణయుక్తుండై, వనితాదివిషయంబులు కామించుట, తలంచుట, కొనియాడుట, వినోదించుట,

1. ఏకానంబువల్లక 2. అజింహ్మ

చూచుట, పలుకుట, రతికి గై సేయుట, నొడంబడుట, కూడుట, ఇవిమొదలుగా గల అష్టమైథునంబుల బరిత్యజించి, అధ్యాత్మచిత్తుండై యుండునతండు హంసుండు.

పరమహంసలక్షణము

మఱియు శిఖాయజ్ఞోపవీతంబులును నిత్యకర్మాదులును దండకమండలు మొదలగు పరికరింబు(లు) త్యజించి, కంథాకౌపీనపాణిపాత్రాది వస్తువులను శీతాదిబాధాపరిహారార్థంబుగా స్వీకరించి, మఱియు దివ్యస్నాన, వారుణస్నాన, వాయవ్యస్నాన, మానసస్నాన, ఆగ్నేయస్నానంబు లనియెడు పంచవిధ స్నానంబులయందు ఆగ్నేయం బను భస్మస్నానంబు సకలస్నానంబులలో విశేషంబు గావున వేదసిద్ధం బగుటయును, నేయాశ్రమంబున నుండిన త్యజింపరాదు. కాబట్టి 'అగ్నిరిత్యా'ది మంత్రంబులచే భస్మోద్ధూళన ప్రణవపూర్వకం బగు హంసమంత్రత్రిపుండ్రధారణంబు చేసి, రుద్రాక్షధారణ శివలింగార్చనలు విధ్యుక్త యాచరింపుచు త్రికాలంబులయందును షట్ప్రాణాయామంబులును, అష్టోత్తర శతప్రణవజపంబును, యేకాంతవాసంబును, స్వస్థానంబున కూర్చుండి యాధారశక్తి సమాధినిష్ఠుండై, మాధుకరంబు, అసంకౢప్త, ప్రాక్షణిత, అయాచిత, తాత్కాలికం బను పంచవిధభిక్షంబులు యెట్లనిన— ఏకకాలంబున ఏకభిక్షాన్నం బైనను, మాధుకరభిక్షాన్నం బైనను, అత్యాహారంబును అనాహారంబునుం గాక యోగాను గుణ్యంబుగ భోజనంబు సేయుచు, గురూపాస్తివలన నాత్మజ్ఞానాభ్యాసి యై స్నానశౌచసత్యానృతకామక్రోధాదులు విడిచి [1]చాతుర్మాస్యంబు లాచరిం పుచు, తనపూర్వాశ్రమాచారంబులు విడిచి యుత్తరాచారంబునందు నిష్ఠ గల యతండు పరమహంసుండు.

అతివర్ణాశ్రమిలక్షణము

మఱియు అతివర్ణాశ్రమి యెట్లనిన— సూర్యోదయంబునకు మొదలిది ఖద్యోత, విధునక్షత్ర, విధుచంద్ర యనుచు నిర్విధంబున వేరువేరుగ లక్షించు కొనుచున్న ప్రకాశాంతరంబులు నాసూర్యోదయం బగునప్పుడే తా మాసూర్య

1. చాతుర్మాస్యయాచరింపుచు

దీప్తియం దంతర్భావ మగు చందంబునుంబోలె, జ్ఞానోత్పత్తికి మునుపు భిన్న భిన్నంబు లై యభిమానింప యోగ్యంబు లగు చతురాశ్రమంబుల గలుగు ధర్మంబులవలన నంతఃకరణశుద్ధుం డై యనంతరంబ సాధనచతుష్టయసంపన్నుం డై గురూపదేశంబువలన వేదోక్తం బగు జీవపరైక్యవిషయంబువలన సమ్యగ్జ్ఞాని యై యనంతరంబున నాజ్ఞానంబునకు వేరొక్క అతిశయంబు లేదు గావున తనకొక యాశ్రమాభిమానంబు లేక విధినిషేధాతీతుం డై సర్వాశ్రములయందును తానే పూజ్యుం డై జీవన్ముక్తుం డనియును, అవధూత యనియును, స్థితప్రజ్ఞుం డనియును, గుణాతీతుం డనియును, భగవద్భక్తుం డనియును బ్రాహ్మణుం డనియును నీనామధేయంబుల గలిగి చరియించునతండు అతివర్ణాశ్రమి యనంబడును.

శైవవిభేదములు – చర్యాపాదోపసంహారము

మఱియు నివ్విధంబున పూర్వోక్తసకలశైవులు వర్ణాశ్రము లందఱు, శుద్ధశైవు లనియును, తాంత్రికశైవు లనియును, శుద్ధతాంత్రికు లనియును, వైదికతాంత్రికు లనియును, జ్ఞానక్రియాభేదంబు(ల)వలన నాలుగువిధంబు లై యుండు(దురు). అందు అధికారు లై యుండువారలయందు తంత్రవాసన లేని వైదికనిష్ఠులే శుద్ధవైదికు లనంబడు(దురు). వేదస్మృతు లీరెంటివలనను ప్రీతియుక్తు లగువారు తాంత్రికవైదికు లనంబడు(దురు). వేదవాసనలేక తాంత్రికైకనిష్ఠు లగువారు శుద్ధతాంత్రికు లనంబడు(దురు). తంత్రవేదోభయప్రీతు లగువారు [1]వైదికతాంత్రికు లనంబడు(దురు). మఱియు నాయధికారులకు మార్గ సంకరంబు గానియట్లు వేమవే రగు ప్రతిపాదకంబు లెట్లనిన— సూతసంహిత పారాశర పురాణాదులు శుద్ధవైదికప్రతిపాదకంబు లగు, శివరాఘవసంవాద వాయవ్యసంహితాదులు తాంత్రికవైదికప్రతిపాదకంబు లగు, శైవపాశుపతసోమలాకుళంబు లను శాస్త్రాంతరంబులు శుద్ధతాంత్రికప్రతిపాదకంబు లగు, శివసిద్ధాంతాదులు వైదికతాంత్రికప్రతిపాదకంబు లనుచు చర్యాపాదంబున చెప్పంబడు; నిది చర్యాపాదంబు.

---

1. తాంత్రికవైదిక

యోగపాదవివేకము

మఱియు యోగపాదం బెట్లనిన, వివరించెద— నాయోగపాదంబునందు శ్రీకంఠేశ్వరునివలన నుపదేశం బైన, శ్వేత, సదావ, దమన, సహోత్ర, కంక, లోకాక్షు, జనిషత్య, దధివాహ, వృషభ, ఉగ్ర, సుబోలక, గౌతమ, వేదశిర, గోకర్ణ, గుహావాస, శిఖండి, జటామాలి, [1]అట్టహాస, దారుక, లాంగులి, మహాకాయ, శూలి, దండి, ముండి, సహిష్ణు, సోమశర్మ, అకులిశ లనియెడు అష్టావింశతి యోగాచార్యులైన మునీశ్వరు లది యెట్లనిన— ఒకరొకరికి నలుగురేసి శిష్యులు గల రది యెట్లనిన— శ్వేతశిఖాదిగర్గమిత్రకరిష్యాంతం బగు నూటపండ్రెండు శిష్యులం గూడి భసితాక్షు యోగదండ యోగపట్టాదులచే నలంకృతులై, ఏకశిఖ, బహుశిఖ, పంచశిఖ, కేశపాశ, ముండంబులు గలవార లగుచు శాంతతేజోమయులై యుండుదు రివి యోగాచార్యలక్షణంబులు.

మఱియు [2]నీశ్వరునియందు చిత్తైక్యత్వలక్షణం బగు యోగంబు లెట్లనిన— మంత్రలయహఠరాజయోగంబు లనుచు నాల్గుభేదంబులును, మృదు వనియును, మధ్యముం డనియును, అతిమాత్రుం డనియును, అతిమాత్రతరుం డనియును చతుర్విధక్రమంబుచే నామంత్రాదియోగాధికారులును, మఱియు నానాల్గు యోగాదిక్రమంబుచే ప్రణవహంసాదిమంత్రవిధులును, దశనాద దశబింధు లక్షణంబులును, యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధు లనియెడు సగుణనిర్గుణరూపంబులై(న) అష్టాంగయోగవిధులును; అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, క్షమ, ధృతి, దమం, ఆర్జవం, మితాహారంబు, శౌచంబు లనియెడు యమదశకభేదంబులును; తపస్సు, సంతోషం, ఆస్తిక్యం, దానం, శివపూజ, వేదాంతశ్రవణంబు, లజ్జ, మతి, జపంబు, వ్రతంబు లనియెడు (ని)యమదశభేదంబులును; మఱియు యమాదిభేదంబుల లక్షణంబు లెట్లనిన—

యమాదిదశకలక్షణంబులు

యజ్ఞార్థం బగు పశుహింస యొక్కటియే కాక తక్కినసకలంబులయందును సకలప్రాణులకును క్లేశంబు పుట్టించకయుండుట అహింస యనంబడు. గురుదేవతాప్రయోజనంబెడలంగాక తనకు వచ్చిన ఆపద్భీతులయందు బొంకకయుండుట సత్యంబు. శౌచంబుచే నైన బలాత్కారంబుచే నైన పరద్రవ్యంబు

1. అష్టహాస 2. నీశ్వరుండందు

లపహరింపకయుండుట అస్తేయం బనంబడు. వనితావిలాసంబున్నుం గనియును వినియును మనోవాక్కాయంబులచే మాతృభావంబున నుండుట బ్రహ్మ చర్యం బనంబడు. పరు లొనరించెడి అపకారంబు(ను) సహించుట క్షమయనంబడు. అర్థసుతాది[1]ప్రాప్త్యప్రాప్తులచే హర్షశోకంబుల బొందకయుండుట ధృతి యనంబడు. రోగాదులచే పీడితు లగు [2]శత్రుమిత్రాదుల రక్షింపుట దమంబు. సుఖదుఃఖంబులయందు బుద్ధి చలించకయుండుట ఆర్జవంబు. అల్పముం గాక అధికముం గాక యోగానుగుణ్యంబుగ భోజనంబుసేయుట మితాహారంబు. స్వదేహమలవిమోచనార్థం బై మృత్తికాజలంబులచేతనున్ను, మనోమలహరణార్థం బై ధ్యానాదులం జేయుట శౌచంబు.

(ని)యమదశకలక్షణంబులు

నే నెవ్వండు? నాకు నీసంసార మేల? యిది యేవిధంబున బిరగడ యగు ? ననుతలంపు తప స్సనంబడు. తనకు దొరికినమాత్రనికి సంతోషించి యుండుట సంతోషంబు. పుణ్యాపాపస్వర్గనరకాదులు కలవని తెలియుట ఆస్తిక్యంబు. తాను సంపాదించిన ద్రవ్యము దేశకాలపాత్ర మెఱింగి సేయుట దానంబు. స్మరణస్తుతిభజనలచే మనోవాక్కాయంబులందు దృఢం బగుట శివపూజ యనంబడు. వేదాంతవిచారంబుసేయుట (వేదాంత)శ్రవణం బనంబడు. లౌకిక వైదికవిరోధమార్గంబులయందు చిత్తంబు ప్రవేశింపకుండుట వ్రతం బనంబడును[3].

ఆసనభేదంబులు

మఱియు స్థిరనిశ్చలాత్మకంబు లగు ఆసనభేదంబు లెట్లనిన— సిద్ధాసన, స్వస్తికాసన, సింహాసన, వశ్యాసన, శూలాసన, సుఖాసన, సర్వతోభద్రాసన, గోముఖాసన, గరుడాసన, మయూరాసన, మత్స్యాసన, ముద్గాసన, మండూకాసన, మృగాసన, నాగాసన, కుక్కుటాసన, కూర్మాసన, కుంజరాసన, కాష్ఠాసన, క్రౌంచాసన, ఖడ్గాసన, కామదహనాసన, యోన్యాసన, వ్యాఘ్రాసన, వైణికాసన, వస్త్రాసన, వాసవాసన, వీరాసన, వరాహాసన, పర్యంకాసన, పద్మాసన, పదాసన, పశ్చిమార్ధాంకాసన, త్రిపదాసన, హస్తికర్ణాసన, హైమాసన, అర్ధాసనాదు లనియెడు యెనబదినాల్గు ఆసనభేదంబులు.

1. ప్రాప్తాప్రాప్తులచే 2. శత్రుమిత్రాదులయందు 3. లజ్జ, మతి, జపంబుల లక్షణంబు లిట పేర్కొనబడలేదు

ప్రాణాయామవిధివివేకము

మఱియు శరీరజనితవాయునిరోధలక్షణం బగు ప్రాణాయామవిధి యెట్లన్నను— మొదట ప్రాకార, వేదిక, కూప, అల్పద్వార, అరంధ్రవితాన సకలబాధారహితత్వాది సల్లక్షణయోగమంటపరచనాప్రకారంబు(లు)ను, కుశ కృష్ణాజినాదియోగగృహోపకరణంబులును, తైలపిణ్యాకాదులు యోగీశ్వర నిషేధద్రవ్యంబులు, ముద్గపటోలకగోధూమాదిస్వీకారద్రవ్యంబులును గల్గి, యనంతరంబున ప్రాణాయామప్రారంభమందు శ్రీగురువిఘ్నేశ్వరసరస్వతీ భైరవాదిదేవతాపూజలును; సకలమనుష్యులకు దేహప్రమాణంబు తొంబదియాఱు అంగుళంబులు; అందు గుదమేఢ్రమధ్యంబు చతురంగుళంబులు, తన్మధ్యంబు దేహమధ్యం బనంబడు. అది మూలాధారం బనియును, అగ్నిస్థానం బనియును నామధేయంబులం గల్గి, త్రికోణాకారంబై తప్తసువర్ణకారతిమయం బై యుండు.

వెండియు నందు తొమ్మిది యంగుళంబుల యున్నతంబును చతురంగుళ విస్తారంబును గల్గి కుక్కుటాండాకారం బై నాడీకందం బుండు. తన్మధ్యంబు నాభి యనంబడు. ఆనాడీకందంబునకు రెండంగుళంబుల దిగువ కుండలీస్థానం బగు, నందు కుండలీసర్పంబు అష్టప్రతిరూపంబు(ల)చే సప్తకుటిలాకృతి యై నాడీ కందమధ్యంబున సుషుమ్నానాడీద్వారంబు తన ముఖంబుచే గప్పుకొని నిద్రితం బై యుండు. మఱియు నానాడీకందంబు ద్వాదశాంగుళంబుల పొడగగు నాళంబునం గల పత్రాష్టకంబు(మధ్యంబున) చతురంగుళవిస్తారంబును కదళీకుసుమంబునుం బోలి యధోముఖం బై పూర్వహృదయకమలం బుండును. అందు హంసం బగు జీవుండు ప్రారబ్ధకర్మవశుం డై, వాలాగ్రశతభాగుం డై, అందున నిలిచి సూక్ష్ముం డై, మనస్సనే నడపున విహరింపుచు నుండు.

మఱియు నానాడీకందంబుననుండి జాలసూత్రంబునుంబోలె మీదు కింది పార్శ్వంబులం గూడి మనఃప్రాణాదిదశవాయుసంచారమార్గంబు లనంబడి, డెబ్బదిరెండువేల నాడులలో ముఖ్యం బై చతుర్దశనాడులు గలవు. అందు ఈశ్వరుం డధిదేవత యగు సుషుమ్నయు మస్తకాంతంబుగా నుండు. విష్ణు వధి దేవత యగు ఇడయు వామనాసాపుటాంతంబుగా నుండు. బ్రహ్మ అధిదేవత

యగు పింగళయు దక్షిణనాసాపుటాంతంబుగా నుండు. ఇంద్రుం డధిదేవత యగు గాంధారి వామనేత్రాంతంబుగా నుండు. దిక్కధిదేవత యగు పూషయు దక్షిణ నేత్రాంతంబుగా నుండు. చంద్రుం డధిదేవత యగు శంఖిని వామకర్ణాంతంబుగా నుండు. ప్రజాపతి యధిదేవత యగు పయస్విని దక్షిణకర్ణాంతంబుగా నుండు. విరా డధిదేవత యగు సరస్వతి జిహ్వాంతంబుగా నుండు. పావకుం డధిదేవత యగు విశ్వోదరి జఠరాంతంబుగా నుండు. భూమి యధిదేవత యగు కుహు మేఢ్రాంతంబుగా నుండు. వరుణుం డధిదేవత యగు యలంబుష పాయ్వంతంబుగా నుండు. సూర్యుం డధిదేవత యగు యశస్విని దక్షిణపాదాంగుష్ఠాంతంబుగా నుండు. వరుణుం డధిదేవత యగు [1]హస్తిజిహ్వ వామపాదాంగుష్ఠాంతంబుగా నుండు. వాయు వధిదేవత యగు వారుణి పర్వాంగగామిని యై యుండును. అనుచు శరీరాభ్యంతరనాడీచక్రవిచారంబువలనను;

మఱియు నానానాడీశోధనక్రమంబులును, రేచకపూరకకుంభకంబులును, తనజానువును దక్షిణహస్తంబుచే ప్రదక్షిణంబు సేయుట [2]త్రుటికాలప్రమాణం బగుటంజేసి, షోడశాదిమాత్రాదినియమంబులును, తనులాఘవదీపనజఠరాగ్నివర్ధనాదినాడీశుద్ధిచిహ్నంబులును; సూర్యభేదన, ఉజ్జాయి, సీత్కార, శీతళ, భస్త్రిక, భ్రమర, మూర్ఛ, కేవలంబు లనియెడి అష్టకుంభ(క) ప్రకారంబులును; మూలబంధ, ఉడ్డియాణబంధ, జాలంధరబంధంబు లనియెడు బంధత్రయంబులును; ప్రాకృత వైకృతంబు లగుచు ద్వివిధంబు లగు రేచక, పూరక, కుంభక, ఉత్కర్ష, [3]అపకర్ష, శూన్య, ఉత్క్రాంతు లనియెడు సప్తప్రాణాయామలక్షణంబులును, స్వేదకంపనదేహోత్థానంబు లనియెడు క్రమంబున కనిష్ఠమధ్యమోత్తమ ప్రాణాయామ[4]సిద్ధిసూచకంబు లగును.

యమాద్యష్టాంగయోగఫలవివేకము

మఱియు పశ్చిమద్వారగమనంబును, బ్రహ్మాదిగ్రంథిభేదంబును, శిరో మధ్యగతచంద్రామృతసేవనాదిక్రమంబులును, మఱియు నీప్రాణాయామంబుచే పాపక్షయరూపశాంతియు, అజ్ఞాననివృత్తిరూపప్రశాంతియు, జ్ఞానప్రకాశరూప

1. అస్తిజుంహ 2. త్రుటికాల 3. ఉపకర్ష 4. సిద్ధసూచకంబులగును

దీప్తియు, బుద్ధినిర్మలరూపప్రసాదంబు లనియెడు చతుర్విధసిద్ధులునుం గలిగి యుండు ననియును; మఱియు బాహ్యకర్మపరిత్యాగంబుచే చిత్తం బంతర్ముఖంబు చేయుటయే లక్షణం బగు ప్రత్యాహారానేకభేదంబులును; మఱియు పరమశివుం డనియెడు శుభాశ్రయంబునందు చిత్తస్థాపనలక్షణంబు లగు ధారణాలక్షణంబు లగు భూధారణాదిబహుప్రకారంబులును; మఱియు విషయాంతరంబులకుం బోక శివచింతాప్రవాహరూపం బగు నానావిధధ్యానంబులును; ధ్యేయవస్తువందు మనోనిశ్చలాత్మకం బగు జ్ఞాతాజ్ఞాతాదిభేదంబులును; మఱియు నణిమాద్యనేక సిద్ధిభేదంబులును; ఆలస్య, వ్యాధి, ప్రమాద, స్థానసంశయ, అనవస్థ, అశ్రద్ధ, భ్రాంతిదర్శన, దుఃఖ, దౌర్మనస్య, విషయలోలుపత్వంబు లనియెడు దశయోగ విఘ్నంబులును; లయవిక్షేపకషాయంబు లనియెడు దోషత్రయంబులును; ఆయావిఘ్నదోషోపశాంతిప్రకారంబులును; [1]యమాద్యష్టాంగయోగంబులలో మొదట [2]యమాదినాలుగంగంబులు బాహ్యంబులు, ప్రత్యాహారాదిచతురంగంబులు అంతరంగంబులు; అందు అహింసాద్యవాంతరాంగంబులు గల యమంబునకు వైరత్యాగాదులును, తపఃస్వాధ్యాయాద్యవాంతరాంగంబులు గల నియమంబులకు నభిమతదేవతాసందర్శనాదులును, స్వస్తికాదిభేదంబులు గల యాసనంబులకు దేహంబునం దారోగ్యాదులును, రేచకాదిసప్తభేదంబులు గల ప్రాణాయామంబునకు సకలదోషనివృత్త్యాదులును, ఇంద్రియంబుల నంతరంగంబునకు నాకర్షణంబు సేసెడు ప్రత్యాహారంబునకు వైరాగ్యలక్షణవహ్నిచే తత్తద్విషయవర్గ దహనంబును, శుభాశ్రయంబందు చిత్తబంధనరూపధారణంబునకు పాపక్షయాదులును, సగుణనిర్గుణధ్యానంబునకు అనీశ్వరత్వనివృత్త్యాదులును, జ్ఞాతాది సమాధికి ప్రజ్ఞాప్రతిష్ఠలే ఫలం బనుటయు; మఱియు నాయష్టాంగయోగంబులలో [3]యమాద్యష్టాంగాభ్యాసులు కనిష్ఠులు, ఆసనాదిషడంగాభ్యాసులు మధ్యములు, ప్రత్యాహారాదిచతురంగాభ్యాసు లుత్తములు, [4]ధ్యానసమాధ్యభ్యాసు లుత్తమోత్తము లను అధికారభేదంబులు.

నిర్గుణాష్టాంగయోగలక్షణము

మఱియు దేహేంద్రియాదివైరాగ్యంబు యమంబు. పరమాత్మాభిరతి నియమంబు. సర్వవస్తువులయందు ఉదాసీనబుద్ధి ఆసనంబు. ఇంద్రియనిరోధంబు

1. యామాద్యష్టాంగ 2. యామాది 3. యమాద్యష్టంగంభ్యాసులు 4. ధ్యానసమాధ్యమాభ్యాసులు

విషయవిముఖత్వంబు. ప్రత్యాహారంబు, స్వాత్మనిష్ఠ ధారణ యగు. బ్రహ్మంబే తా ననుట ధ్యానంబు. ఎఱుకయుం గాక మఱపునుం గాక సంవిన్మాత్రావభాసంబు సమాధి యనంబడు; నిది నిర్గుణాష్టాంగయోగలక్షణంబు.

యోగపాదోపసంహారము

మఱియు నాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞ లనియెడు షట్చక్రంబులును, క్రమంబున నందులకు దేహమధ్య లింగ నాభి హృదయ కంఠ భ్రూమధ్యంబు లనియెడు అరు స్థానంబులును, క్రమంబున చతురస్ర అర్ధచంద్రాకార త్రికోణ షట్కోణ వృత్త విచిత్రంబు లగు నానాకారంబులును, పృథివ్యాదిమానసాంతం బగు నారు భూతంబులును, క్రమంబున పీత సిత రక్త నీల స్ఫటిక మాణిక్యంబు లను అరు వర్ణంబులును, క్రమంబున [1]చతుర్దళ అష్టదళ దశదళ ద్వాదశదళ షోడశదళ ద్విదళంబులుం గల ఆరు కమలంబులును, వాసాంత, బాలాంత, డఫాంత, కఠాంత, అకారాది విసర్గాంత, హకారక్షకారంబు లనియెడు నారు వర్ణదళాక్షరంబులును, నకారాదిప్రణవాంతం బగు నారు కర్ణికాక్షరంబులును, విఘ్నేశ్వరాదిపరమాత్మాంతం బగు నారధిదేవతలును; అటమీఁద బ్రహ్మరంధ్రచక్ర, శిఖాచక్ర, పశ్చిమచక్రంబు లనియెడు చక్రత్రయంబులును, మస్తక, శిఖ, శిఖాంతం బగు స్థానత్రయంబులు, సహస్రదళ, త్రిదళ, ఏకదళంబు లనియెడు పద్మత్రయంబులును, జ్యోతిర్వర్ణ, మహాజ్యోతిర్వర్ణ, అప్రదర్శ్యవర్ణంబు లనియెడు వర్ణత్రయంబులును, అక్షరాత్మకనాద, అనక్షరాత్మకనాద, నిశ్శబ్దనాదంబు లనియెడు [2]నాదత్రయంబును, అంతరాత్మ, పరమాత్మ, పరబ్రహ్మ లనియెడు అధిదేవతాత్రయంబును, సోమసూర్యాగ్నిమండలత్రయ సాన కాంతిప్రకారంబును, బాహ్యమధ్యమాంతర్లక్ష్యంబు లనియెడి లక్ష్యత్రయంబును, గుణరహితాద్యాకాశపంచకంబును, పూర్వమధ్యోత్తర బు లనియెడు తారకత్రయంబును, షణ్ముఖిముద్రాదిశాంభవీముద్రాంతం బగు ముద్రాభేదంబులును, ఉన్మని మనోన్మని సహజావస్థాక్రమంబులును, విక్షిప్త, గతాయాత, సునిష్ఠ, సులీనత లనియెడు మనోవృత్తిచతుష్టయంబును, బాలోన్మత్తపిశాచంబు లనెడి యోగుల చిహ్నత్రయంబును, ఇవిమొదలగు(నవి) యెల్లను యోగపాదంబు నందు ప్రతిపాద్యంబు లగు నిది యోగపాదంబు.

---

1. చతుర్దళ 2. నాదశత్రయంబును

జ్ఞానపాదవివేకము- పతిపశుపాశవివేకము

మఱియు జ్ఞానపాదంబునందు పతి పశు పాశంబు లనియెడు [1]త్రిపదార్థంబులు ప్రతిపాద్యంబు లై యుండు, నందు అనాదినిర్మలచిద్ఘనైకత్వంబువలన సృష్టిస్థితి సంహారతిరోభావానుగ్రహంబు లనియెడు పంచకృత్యకర్తృత్వంబులు తన కసాధారణధర్మంబులుగా గలయది పతిపదార్థం బనంబడు. మఱియు నాసృష్ట్యాది పంచకృత్యంబుల వివరంబు లెట్లనిన–

సృష్టి

కరణకర్తృత్వ, సంకల్పకర్తృత్వ, సన్నిధానకర్తృత్వంబు లనియెడు త్రివిధకార్యకర్తృత్వంబులలో కులాలాదులనుంబోలె వికారాత్మకం బగు కారణ కర్తృత్వంబును విడిచి, మఱియు సంకల్పం బనియెడు స్మరణవిశేషం బెట్లనిన– విశ్వకర్మాదులకై వడి అజ్ఞతాదిదోషయుక్తం బగు సంకల్పకర్తృత్వంబును 'నేతి' వాక్యంబులచే ద్రోచి, యటమీఁద కుముదకమలమధూచ్ఛిష్టమృత్తి(క)ల సంకోచ వికాసద్రవశుష్కంబు లనియెడు క్రమవిషమవికారంబులకు నిర్వికారుం డగు సూర్యునిచందంబున సన్నిధానకర్తృత్వయుక్తుం డనంబడి, బింద్వధికారావస్థోపాధి వలన నీశ్వరసంజ్ఞ గల పరశివుని సకలకార్యోత్పాదకం బగు వ్యాపారవిశేషంబు సృష్టి యనంబడును.

స్థితి

మఱియు నాత్మలకు పరమానందోత్పాదక మగుచోట [2]భోగావస్థను చేసెడి బిందూపాధివలన సదాశివనామధేయంబు గల పరశివునికి సమస్తజగత్పాల నాత్మకకృత్యవిశేషంబు స్థితి యనంబడును.

సంహారము

మఱియు సంసారదుఃఖితు లగు పశువిశ్రమార్థంబునకై శివుని నియామక శక్తివలన సకలతత్వభువనాదికార్యవర్గసంకుచితం బై లయావస్థ సేసెడు బిందూ పాధివలన నీశ్వరసంజ్ఞకుం డగు శివుని వ్యాపారవిశేషంబు సంహారం బనంబడును.

1. త్రిపదార్థప్రతిపాదకంబులై యుండును 2. భోగావస్థను

తిరోభావము

మఱియు సర్వాత్మల భోగసాధనం బగు బిందూపాధివలన కర్మానుసారంబున నాయాతత్త్వభువనాదులయందున నున్న భోగంబు లణఁగునప్పుడు వామనామధేయంబు గల పరశివుని కృత్యవిశేషంబు తిరోభావం బనంబడును.

అనుగ్రహము

మఱియు నిశ్శేషం బై నష్టం బగు నందులకు యోగ్యం బగు మలపరిపాకానుసారంబువలన నత్యంతనాశపరిణామవిశేషంబున కుపయోగం బగు తనకార్యవర్గంబు గర్భి(తా)కారంబునకు నభిముఖం బగు బిందూపాధివలన లభ్యం బగు నిరధికరణ, సాధికరణ, శివధర్మిణీ, లోకధర్మిణీ, నైష్ఠికీ, సద్యోనిర్వాణ, అసద్యోనిర్వాణ, [1]క్రియావతీ, [2]జ్ఞానవతీ, చాక్షుషీ, [3]స్పార్శికీ, మాంత్రికీ, వాచకీ, శాస్త్రీ, [4]యాగికీ, హౌత్రికీ యను నివిమొదలగు దీక్షాద్వారంబువలన ఈశసంజ్ఞికుం డగు శివుని [5]సౌమ్యతారూపవిశుద్ధాత్మాభివ్యక్తికారణం బగు వ్యాపారవిశేషంబు అనుగ్రహం బనంబడును. ఇవ్విధంబున అనాదిసంసిద్ధం బగు పంచకృత్యంబు(లు) తన కసాధారణధర్మంబుగా గల యదియు ప్రథమపదార్థం బనంబడును.

మఱియు ననాదిమలరుద్ధజ్ఞానక్రియాశక్తియుక్తచైతన్యంబు పశు వనంబడును. ఆపశువుకు మల, మాయ, కర్మంబు లనియెడు పాశత్రయంబు గలదు. తత్సంబంధంబున సకలుం డగుచు, మలకర్మంబు లనియెడు పాశద్వయసంబంధంబువలన ప్రళయకాలుం డనియును, మలైకపాశబంధంబువలన విజ్ఞానకేవలుం డనియును, త్రివర్గం బై యుండును. అందు సకలవర్గంబులు పక్వత్రిపాశు లనియును, అపక్వత్రిపాశు లనియును, రెండుదెఱంగు లై యుండును. అందు పక్వత్రిపాశులలో కలామస్తకంబం దున్న మండలేశ్వరు లెనమండ్రును, గుణమస్తకంబం దున్న [6]క్రోధాధీశాదు లెనమండ్రును, సూక్ష్మతన్మాత్రవర్గంబునం దుండి శతరుద్రులకు కర్త యగు వీరభద్రుండును, గుణతత్త్వంబందు నుండి బ్రహ్మవిష్ణ్వాదులకు కర్త యగు శ్రీకంఠేశ్వరబ్రహ్మాండరక్షకు లగు శతరుద్రు లనియెడు నూటపదునెనిమిదియును, పరశివుండు తానే నిరధికరణదీక్షచే మంత్రే

---

1. కృయావతి 2. జ్ఞానావతి 3. స్వార్శికి 4. యోగికి 5. సౌమ్యతా 6. క్రోధదేశాదులైన

శ్వరులం జేసి అయాకృత్యాధికారులై యుండ నియమింప వార లెల్లను దేహాయుక్తు లై యుండియు మాయాదేహవశంగతులు గాక సర్వజ్ఞు లై పతిపదార్థం బనంబడుచు నుండుదురు.

మఱియు సపక్వత్రిపాశులలో కొందరు విషయమూర్ఛితులకై వడి మల నిరోధంబువలన కేవలావస్థాయుక్తు లై యుండి, య టమీఁద శివుని కలాయోగభోగ కర్మక్షయమలపరిపాకాదిక్రమయోగంబులం బడసి మోక్షంబున నాసక్తియు, సంసారంబున జుగుప్సయు, శివభక్తులయందు భక్తియు, గురూపాప్తి శివాగమంబుల యందు విశ్వాసంబును మొదలగు చిహ్నంబులు గల శక్తినిపాతకముయొక్క మంద మందతర తీవ్ర తీవ్రతరంబు లనియెడు భేదపరీక్షవలన శివుండు గురుమూర్తి నధిష్ఠించి సేసెడు సాధికరణదీక్షాక్రమంబుచే శివసమానరూపమోక్షంబును బొందుదురు.

మఱియు నాయపక్వత్రిపాశులలో తక్కినవారలు కర్మఫలభోగాధిక్యంబుచే నివ్విధంబున ముక్తులం జేయుటకై శివుండు నానాయోనిభేదంబుల నుంచి కించిద్జ్ఞత్వ కించిత్కర్తృత్వంబు(ల)చే సుఖదుఃఖమోహంబులు గలవార లగుచు నాయాదేహు లనిపించి, యందు సమయాంతరదీక్షావిశేషంబుచే పశుత్వైకదేశంబు తొలంగించి, శివత్వైకదేశాభివ్యక్తి పుట్టించి, మాయాపాశ విమోచనంబుచే మలకర్మంబు లనియెడు పాశద్వయయుక్తులై ప్రళయానలసంజ్ఞ గలవార లగుచు నుండుదురు.

రెండియు నాప్రళయానలులు పక్వపాశద్వయు లనియును, అపక్వపాశ ద్వయు లనియును ద్వివిధంబు లై యుండుదురు. అందు పక్వపాశద్వయులు పరశివుని నిరధికరణదీక్షాసామర్థ్యంబుచే నిజమోక్షంబునుం బొందియుండు రందురు. మఱియు నాయపక్వపాశద్వయులు పుర్యష్టకదేహాయుక్తు లై కర్మా ధీనంబువలన నాయాభువనజదేహసంబంధు లగుదురు. వారలలో లోకపాలాష్ట కులును, గుహ్యకాష్టకులును, ఆదిగుహ్యాష్టకులును, గుహ్యాద్గుహ్యాష్టకులును, పవిత్రాష్టకులు ననంబడు పంచాష్టకులు మంత్రమహేశ్వరుం డగు ననంతేశ్వరుని వలన యనుగ్రహంబు వడసి భువనాధిపతు లై యుందురు. మఱియు నాపక్వపాశ ద్వయులు విజ్ఞానయోగసన్న్యాసంబువలన కర్మక్షయం బై మీద పాశబంధంబుచే

దర్శనాంతంబునకు ముక్తి[1]సాధనం బనందగిన మాయాతత్త్వ శుద్ధవిద్యాతత్త్వ ద్వయాంతరాళంబున కైవల్యపదంబున నిల్చి విజ్ఞానకేవలసంజ్ఞులై యుండుదురు.

మఱియు నావిజ్ఞానకేవలులవలన విశిష్టపరిపాకతారతమ్యంబువలన శివసంప్రాప్తనిరధికరణదీక్షాతిశయంబువలన విద్యావిద్యేశ్వరసదాశివాదిభేదంబుల నుత్తరోత్తరం బగు నధికావస్థలం బరిగ్రహించి, పరముక్తులనుంబోలె దుఃఖలేశంబులు లేక నిరతిశయసమస్తైశ్వర్యానందాస్వాదనంబు సేయుచు, ననంతరంబున నాభోగంబులయందు విరక్తి బుట్టి ప్రయోజ్యకర్తృత్వాయాసంబులు విడిచి, సకలైశ్వర్యోత్కృష్టం బగు తత్త్వాతీతసర్వాభివ్యక్తసర్వికల్పకశివసమానలక్షణజ్ఞానక్రియాశక్తియుక్తపరముక్తు లనం బరగియుండుదు; రిది ద్వితీయపదార్థంబు.

మఱియు ననాదివలన శివశక్త్యుం దధిష్ఠితం బై పశుజ్ఞానక్రియాశక్తిని తిరస్కరించికొని యుండుటే పాశపదార్థం బనంబడును. మఱియు నాపాశంబు మలమాయాకర్మబిందు వనియును తిరోధానం బనియును పంచవిధంబులై యుండును. అందు పశువుల చైతన్యప్రకటతయందు నిలిపి మాయాబీజాంకురంబునకు సాధనం బగు తనచే నాత్మలకు భోక్తృత్వంబుల నాపాదించి తానొక్కటై యుండుటంజేసి ప్రత్యగాత్మల నావరించియున్న యనేకశక్తియుక్తంబై తనపరిపాకవశంబున సంప్రాప్తం బగు దీక్షావిశేషంబువలన తొలంగదగిన యాశక్తిసహితం బనిపించి; అజ్ఞాన, అవిద్య, ఆవృతి, అంజన, [2]అశుద్ధి, అణవ, అనిర్మల, మృత్యు, మూర్ఛ, తిరస్కార, పశుత్వంబు లనియెడు నివి మొదలగు పర్యాయనామంబులుం గలిగి; మోహ, మహామోహ, మిశ్ర, తామిస్ర, అంధతామిస్ర లనియెడు సప్తావస్థలం గల కూటస్థ, అనాది యగు పాశవిశేషంబులే మల మనంబడును.

మఱియు కించిద్జ్ఞత్వ కించిత్కర్తృత్వ భోగలోలుపత్వా ద్యనేకవైషికధర్మంబునకు ననుగుణం బగు పరిణామయుక్తకార్యవర్గంబును జనింపుట కుపాదానకారణం బనంబడి, కర్మపాశముతో గూడి తొలంగగల యాగంతుకపాశం బనంబడుచును, గ్రంథి, మూలప్రకృతి, మోహిని, మూలోపాదాన, కులాత్మికి, పాశతత్త్వప్రధానకారిణి, సూక్ష్మశక్తి, శ్యామ, అశివ, అవ్యక్తి, ఆధారభూమి,

---

1. స్థానంబునం 2. అశద్ధి

అశ్రద్ధ, అపరవిద్య, జ్ఞానవ్యంజకి యనంబడు నివిమొదలగు పర్యాయనామంబులు గల దగుచు, ఏకత్వ, జడత్వ, పరిణామత్వ, మోహత్వ, కలాదికారణత్వ, వస్తురూపత్వ, సూక్ష్మత్వ, కర్మాశ్రయత్వ, సవికల్పకజ్ఞానయుతేశ్వరతత్వాశ్రయ సదేహానంతేశ్వరప్రేర్యత్వాదిధర్మవిశిష్టం బనంబడి నిత్యవ్యాపకం బై యున్న పాశవిశేషంబు మాయ యనంబడును.

మఱియు నామాయకు కర్మాశ్రయప్రేమ యెట్లన్నను— సకలాత్ములుం జేసెడు సుకృతదుష్కృతరూపకర్మంబే క్రమంబున ధర్మ, జ్ఞాన, ఐశ్వర్య, వైరాగ్యంబు లనియెడిది; అధర్మ, అజ్ఞాన, అనైశ్వర్య, అవైరాగ్యంబు లనియెడి అష్టభావాత్మకత్వంబుచే బుద్ధిగుణంబు లనంబడి, అపూర్వం బనుపేర సంస్కరించి యుండును. ఆగుణంబులలో ధర్మాదిచతుష్టయంబులు సాత్వికంబులు. అధర్మాది త్రయంబులు తామసంబులు. నాలుగవ అవైరాగ్యంబు రాజసం బనంబడును.

ధర్మాదిగుణవివేకము

మఱియు నాగుణంబు లెట్లనిన— సాంసిద్ధికం బనియును, వైనైకం బనియును, ప్రాకృతం బనియును త్రివిధం బై యుండును. అందు ఇష్టాపూర్తాది ధర్మసంస్కారంబులు దేహపతనానంతరంబున వెండియు జన్మాంతరంబందు మోదంబును, సంస్కారంబును, తానె యుద్భోధ(క)ంబుగా గలయది సాంసిద్ధిక మనంబడును. మఱియు దేహత్యాగంబువెనుక పునర్జన్మమందు లోకబుద్ధి గురు శాస్త్రాదులయం దాయాసంస్కారానుసారం బగు గుణంబులం దొప్పుట వైనైక మనంబడును. మఱియు స్వప్నమూర్ఛాదులయందు నెచ్చరిక గలయతనికి యథోచితసంస్కారం బలనడునట్లు వర్తమానదేహమందుననే ఆయాగుణాభివ్యక్తి యగుటయే ప్రాకృతం బనంబడును.

మఱియు వాటియందు సాంసిద్ధికం బగు ధర్మంబువలన వశ్యాదులును, జ్ఞానంబువలన ధర్మపరిజ్ఞానసంబంధంబులును, ఐశ్వర్యంబువలన విఘ్నసమూహానివృత్త్యాదులును, వైరాగ్యంబువలన భోగపరిత్యాగాదులును, అధర్మంబువలన భోగాసక్తులును, అజ్ఞానంబువలన తిరస్కారాదులును, అనైశ్వర్యంబువలన విఘ్నాదులును, అవైరాగ్యంబువలన జన్మాంతరంబులునుం గలుగుచుండు.

మఱియు [1]వైనైక(ప్రాకృతంబు అగు ధర్మంబు(ల)వలన స్వర్గాదులును, జ్ఞానంబువలన ముక్త్యాదులును, ఐశ్వర్యంబువలన అష్టసిద్ధ్యాదులును, వైరాగ్యంబు వలన ప్రకృతిలయాదులును, అధర్మంబువలన తిర్యగ్యోనిజన్మంబులును, అజ్ఞానంబు వలన నరకభయాదులు, [2]అనైశ్వర్యంబువలన విఘ్నాదులు, అవైరాగ్యంబువలన బంధాదులునుం గలుగును. ఇవ్విధంబున సకలకర్మసంస్కారంబు లెల్లను బుద్ధి యం దుండును.

బుద్ధి యెట్లన్నను— ప్రళయంబునందు మాయయం దడంగుటంజేసి యాసంస్కార మందుండి కాలాంతరంబున [3]ఫలియింపకుండుటంజేసి మా(య)యే కర్మాశ్రయం బగుట యర్థంబు. మఱియు. మనోవాక్కాయంబు లనియెడు త్రికరణంబు(ల)వలన జనియించి సుఖదుఃఖాద్యనేకగుణంబులకు కారణం బగు ధర్మాధర్మరూపంబువలన విచిత్రం బై [4]ఉత్క్షేపణ, అవక్షేపణ, అకుంచన, ప్రసారణ, గతు లనియెడు పంచవ్యాపారసంబంధంబు లై; ఉత్పాద్య, ప్రాప్య, వికార్య, సంస్కార్యంబు లనియెడు చతుర్విధఫలంబులం గలయవి యనంబడి; జాతిప్రద, ఆయుఃప్రద, భోగప్రదం బై, అధ్యాత్మాదిత్రివిధసాధనం బనం బరగి, సురనరతిర్యగాదియోనిప్రాప్తినియమ బులయం దనుగుణం బగు కలాదిమాయా కార్యంబులు జనియింపించుటకు సహకారి యై బీజవృక్షన్యాయంబున ప్రవాహానాది యగు పాకవిశేషంబు కర్మ మనంబడును.

మఱియు నీకర్మంబులకు భోగప్రదత్వంబు గలుగంగ నాభోగలక్షణం బెట్లనిన— చక్షురాదీంద్రియంబులే బాహ్యావనితాదివిషయంబుల ప్రకాశింప నందుల నున్న గుణదోషంబుల బరామర్శంబు సేయునది మనస్సు. మఱియు బుద్ధి యెట్లనిన— విషయంబుల నిశ్చయింపుచు తానే సుఖదుఃఖరూపంబుచే పరిణమించి సౌఖ్యాదోర్భోగ్య మనిపించంగా వాటిని [5]కలోత్ఫలితచైతన్యం బగు నాత్మందు విద్య యనెడు అంతఃకరణంబులచే కని మీద నహంకారం బను కరణంబుచే "నేను సుఖిని, నేను దుఃఖిని" యనుచు అధ్యాసవలన నాభోగ్యరూపబుద్ధిని నెఱుంగు టయే భోగం బనంబడును. మఱియు నత్యంతవిశిష్టాధికారులకు మాయాకర్మంబులు సోకమింజేసి నిరంతరం బగు నిరతిశయసుఖానుభవలక్షణ భోగసాధన కార్యజాతం

1. వైనిక 2. అయిశ్వర్యంబువలన 3. ఫలియింపకుండుటంజేసి 4. ఉపేక్షణ. అపేక్షణ 5. కలోద్భలిత

బులు జనియింపుటకు నుపాదానకారణంబై మలక్షయంబున తొలంగఁగల యాగంతుకపాశ మనఁబడి మహామాయ, కుటిల, కుండలి, క్రియాశక్తి, పరనాద, పరబిందు, పరిగ్రహాశక్తి, పరవిద్య, శబ్దతత్త్వ, శబ్దబ్రహ్మ, శుద్ధమాయ, శివతత్త్వ, షడధ్వబీజ, శివలింగపీఠ, మంత్రపీఠ, వ్యోమ, విద్యాశక్తి, వాగీశ్వర, అనాహత, అఘోష, అవాక్కు, బ్రహ్మంబు లనియెడు నివిమొదలగు పర్యాయనామంబులుం గలది యనఁబడి, క్షకారంబుమొదలగు యాభైయొక్కవర్ణాధ్వకును, శివాయ నమో నమః అనియెడునవి మొదలగు నెనభైయొక్క పదాధ్వకును, హృదయాయ నమః అనెడిమొదలగు నేకాదశమంత్రాధ్వకును, పృథివ్యాదిశుద్ధాశుద్ధరూపషట్త్రింశత్తత్త్వాధ్వకును, కాలాగ్ని మొదలగు అనేకభువనాధ్వకును, నివృత్త్యాది పంచకలాధ్వకును; మఱియు వైఖర్యాదిచతుర్విధవాక్కులకును, ఆధారపరిణామ రూపంబుచే కారణంబై, నిర్వికల్పకజ్ఞానోపేతుం డగు పరశివుం డనియెడు అశరీర కర్తృకం బగు పరిపూర్ణపరంజ్యోతిస్వరూపం బైన పాశవిశేషంబు బిందు వనంబడును.

పరాపశ్యంత్యాదివాగ్వివేకము

మఱియు నాబిందువు చతుర్విధవాక్కులకు కారణం బెట్లనిన- పర, పశ్యంతీ, మధ్యమ, వైఖరి యనియెడు చతుర్విధవాక్కులయందు నెవండైనా నేమి యొకవక్తయొక్క మూలాధారమందు సూక్ష్మనాదస్వరూపంబుచేత [1]ధ్వని తానేకరసంబై సమస్తంబునకు కారణంబై యున్న సరస్వతి పర యనంబడు. వెండియు నదే నాభిస్థానమందు మయూరాండరసగతపాదపక్షాద్యవయవంబులుం బోలె, అర్థవాచకవర్ణక్రమంబులు లేక, నిర్వికల్పకంబై యుజ్వలింపుచుండు వాణియే పశ్యంతీ యనంబడు. వెండియు నదే హృదయస్థానమందు పదార్థంబుల వాచకవర్ణానుసంధానరూపంబుచే ప్రాణవృత్తితో గూడకే సవికల్పకంబై యున్న వాణి మధ్యమ యనంబడు. మఱియు నదే ఉరః, కంఠ, జిహ్వామూల, తాలు, ఓష్ఠ, దంత, నాభి, శిరంబు లనియెడు నెనిమిదిస్థానంబులందు ప్రాణవాయుసంబంధం బగుట నందు బుట్టిన అవర్ణ, వర్ణ, బీజ, లింగ, మాతృక, శుద్ధగ యనంబడిన పర్యాయ సంజ్ఞ బట్టిన ప్రత్యేకవర్ణాధిదేవతాఫలంబులం గల స్వరవ్యంజనంబు లనియెడు యేఁబదియొక్కయక్షరాభివ్యక్తిచే "ఇది ఘటం బిది పటం" బనుచు పల్కెడు పర శ్రవణగోచరంబై సకలసంసారవ్యాపారంబునకు కారణం బగుటవలన ముఖ్య(సం) బంధరూపం బగు వాణియే వైఖరి యనంబడును.

---

1. నని

మఱియు వాటియందు బాహ్యంబున నొక్కటియు నభ్యంతరంబున మూడును వర్తింపుచుండును. అందులలో మునుపు చెప్పంబడిన శుద్ధాధ్వవర్తులకు పర యను నాదసంజ్ఞగల కారణవాక్కే ముఖ్యం బై యుండు. మిశ్రాధ్వవాసుల యందు పశ్యంతీ మధ్యమ యనుచు రెండు బిందుసంజ్ఞలగల సూక్ష్మవాక్కులు వర్తింపుచునుండు. అశుద్ధాధ్వస్థితులే వైఖరి యనియెడు వర్ణసంజ్ఞగల స్థూల వాక్కులచే వ్యవహరింపుచు నుండుదురు. మఱియు నందు వృక్షాదులకు పరయును, సర్పాదులకు పశ్యంతియును, మనుష్యులకు వైఖరియును ప్రధానం బై యుండు.

శబ్దశక్తివివేకము

మఱియు నావైఖరీరూపశబ్దసమూహంబు వాచకం బనియును, లాక్షణికం బనియును, [1]వ్యంజకం బనియును త్రివిధం బై యుండును. అందు వృద్ధసంకే(తి)తం బై "ఇది ఘటం బిది పటం" బను ముఖ్యార్థగోచరం బగు శబ్దాదికంబు వాచకశబ్ద మనంబడు. "తొట్ల కూస్తుంది" అనే పట్టున అచేతనం బగు తొట్ల కూయ నెఱుంగదు, తత్సంబంధి యగు మాణవకుండే కూసె ననుచు అన్యార్థమును తోఁపసేసెడి శబ్దాదికంబు లాక్షణికశబ్దం బనంబడు. "సూర్యుం డస్తంగతుం డాయె" ననేపట్టున సుకృతాపేక్షచే దేవపూజ సంధ్యావందనాదులు సేయవలయు ననుచు వేరొక్క యర్థంబు సూచించెడు శబ్దాదికంబు [2]వ్యంజకశబ్దం బనంబడును.

మఱియు నిందు ఘటాదిసకలవిషయంబుల వాచ్యవాచకసంబంధసంకేత లక్షణసవిల్పకజ్ఞానం బెట్లనిన— మొదట నిర్వికల్పకత్వంబువలన సకలవస్తువుల యథార్థ[3]గ్రాహకుం డై సర్వజ్ఞుండైన పరమేశ్వరప్రసాదంబువలన అనంతేశ్వరాదులకుం గలిగె; మఱియు నతనివలన శతరుద్రాదులకుం గలిగె, శతరుద్రాదులవలన బ్రహ్మాదులకుం గలిగె, బ్రహ్మాదులవలన దేవతలకు గల్గె, దేవతలవలన ఋషులకు గలిగె, ఋషులవలన అస్మదాదిపితృపితామహులకు గల్గె, (పితృ)పితామహులవలన అస్మదాదులకు సిద్ధించె, ననుచు నెఱుంగవలయు. ఇవ్విధంబు(న) చెప్పంబడిన మలాదిచతుర్విధపాశంబు లచేతనంబు లైనందువలన తమతమవ్యాపారంబులయందు తామే ప్రవర్తింప నెఱుంగమింజేసి, ఆయాపాశానుగ్రహలక్షణం బగు నాయాపాశ వ్యాపారానుసారం బైన శివశక్తివిశేషంబు తిరోధానం బగు; నిది తృతీయపదార్థ

1. వ్యంజనం బనియును 2. వ్యంజనశబ్దం 3. గ్రాహకుండే

వివేకంబు. మఱియు నీప్రకారంబున జెప్పినవి మొదలగు నసంఖ్యాతంబై యవాంతర భేదయుక్తం బగు పత్యాదిపదార్థప్రతిపాదకం బగు నిది జ్ఞానపాదం బనంబడును.

ఉపసంహారము

ఇవ్విధంబున క్రియాపాదంబు మొదలగు నాలుగుపాదంబుల ప్రవర్తకంబైన శివాగమశ్రవణ, పఠన, గ్రహణ, మనన, నిదిధ్యాసనంబులచే నుత్పన్నంబైన [1]ఆత్ముండు యథార్థజ్ఞానదృఢత్వంబువలన పుట్టిన సమస్తప్రాకృతమాయాబైందవ భోగ(ని)స్పృహాలక్షణపర వైరాగ్యబలంబుచే షడధ్వాతీతుం డైన శివసామ్యుం డగు నను నిశ్చయంబు గలయతండు చరమకృతార్థుం డని చెప్పుట శైవసిద్ధాంత విస్తారంబు.

ఇతి శ్రీపరమహంసపరివ్రాజకాచార్యవర్య పరమానందతీర్థయతికృతౌ
వివేకచింతామణౌ శైవసిద్ధాంతనిర్ణయో
నామ ద్వితీయః పరిచ్ఛేదః.

శ్రీగురుభ్యో నమః

---

1. ఆత్మని

వివేకచింతామణి

(తృతీయఖండము)

వివేకచింతామణి

పరమానందతీర్థవిరచితము

తృతీయఖండము

బ్రహ్మాండలక్షణము

హేతవే జగతామేవ సంసారార్ణవసేతవే ।
ప్రభవే సర్వవిద్యానాం శంభవే గురవే నమః ॥

నమః పరమశాంతాయ సచ్చిదానందమూర్తయే ।
శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రాయ పరమాత్మనే ॥

పరమానందయతీంద్రో [1]బోధకతత్త్వం స్వయం నిబధ్నాతి ।
శ్రద్ధామిహ విందధ్వం సక్తిర్యద్యస్తి ముక్తికాంతాయామ్ ॥

ఇట్లు శైవాగమసిద్ధాంతనిర్ణయంబు ద్వితీయఖండంబున నుపన్యసించి యిప్పుడు తృతీయఖండంబున నజాండభువనప్రపంచరచనాదికౌతుకంబులు వివరించెద, అది యెట్లనిన— పూర్వోక్తబిందుకార్యం బగు వర్ణాదికలాంతం బైన షడధ్వవిచారం బైన యాగమంబులయందు ప్రసిద్ధం బైనం+++ వాటిలో తత్త్వాధ్వభువనాధ్వలు రెండును, మీగడ, పాలు, చక్కెర తేనె యొక్కటిగా గూడి యతిమధురం బైనట్లు ఆగమపురాణసమ్మతిం గూడి చెప్పెద; నది యెట్లనిన—

పంచీకరణవివేకము

శివ, శక్తి, సదాశివ. ఈశ్వర, విద్య, కాల, నియతి, కల, విద్య, రాగ, పురుష, ప్రకృతి, గుణ, బుద్ధి, అహంకార, చిత్త, శ్రోత్ర, త్వక్కు, నేత్ర, జిహ్వా, ఘ్రాణ, వాక్కు, పాణి, పాద, పాయు, గుహ్యా, శబ్దతన్మాత్ర, స్పర్శతన్మాత్ర, రూపతన్మాత్ర, రసతన్మాత్ర, గంధతన్మాత్ర, ఆకాశ, వాయు, వహ్ని, జల, భూము

---

1. బోధతత్వస్వయంబధ్నాతి

లనియెడు ముప్పైయారు తత్వంబులు, వాటి సృష్టిక్రమ, స్వరూప, సిద్ధి, గుణ, కర్మ, ప్రయోజనాదివిస్తారంబు లాగమంబులయందు విచారంబు సేయందగినది. అందు మొదట [1]శివాదివిద్యాంతం బగు నైదు తత్వంబులు బిందుమయం బై శుద్ధాధ్వ యనంబడుచు విజ్ఞానకేవలు లనియెడి యాత్మవర్గంబునకు శరీరాదిభోగసాధనంబు లై యుండును.

మఱియును కలాదిప్రకృత్యంతం బగు నేడు తత్వంబులు మాయావికారంబు లై మిశ్రాధ్వ యనంబడి [2]ప్రళయానలు లనియెడి యాత్మవర్గంబునకు శరీరాదిభోగసాధనం బై యుండును. మఱియు నాగుణాదిభూమ్యంతం బగు నిరువదినాల్గు తత్వంబులు ప్రకృతికార్యం బై యశుద్ధాధ్వ యనంబడి సకలు లనియెడు నాత్మవర్గంబునకు భువనాదిభోగసాధనంబు లై యుండును. మఱియందు [3]కాలాదిభూమ్యంతం బగు ముప్పైయొక్క తత్వంబు లెట్లనిన— స్థూల సూక్ష్మభేదంబుచే ద్వివిధంబున నుండును. అందులో భూత తన్మాత్ర కర్మేంద్రియ జ్ఞానేంద్రియ అంతఃకరణ గుణ ప్రకృతి కలాదికంబు లనియెడు నెనిమిది వర్గంబు లై వేరువేరే పుర్యష్టకశరీర మనంబడి సృష్టిమొదలు ప్రళయాంతంబు గాగ నైనను, కాక మోక్షాంతంబుగా నైనను చెడకుండి తమతమ వ్యాపార (ప్రా)ముఖ్యంబుచే పిశాచ, యక్ష, రాక్షస, గుహ్యక, [4]ఇంద్ర, బ్రహ్మ, సోమ, [5]ప్రాజాపత్య, పశు, పక్షి, సర్ప, మృగ, వృక్ష, మనుష్యు లనియెడు చతుర్దశసృష్టియోగ్యు లగు ప్రత్యగాత్ములకు భోగసాధనంబు లై యుండును.

మఱియు తక్కిన స్థూలరూపంబులు భువనంబున కాధారం బై యుండు, నది యెట్లనిన— పరమేశ్వరప్రేరణవలన బ్రహ్మ పృథివ్యాది స్థూలపంచభూతంబులొక్కొక్కటి రెండుగా భాగించి మఱియు నందులో నొక్కొక్కభాగంబు మహాభూతంబులుగా నిలిపి, తక్కిన యొక్కభాగంబు రెండురెండుగా పంచి, మీద నాభాగద్వయంబులో మొదటిమొదటి భాగంబును నాలుగునాలుగుగా పంచి, వెండియు నాలుగునాలుగు భాగంబుల తమతమ ద్వితీయద్వితీయ భాగంబులో గలయక, తక్కిన ద్వితీయద్వితీయభాగంబుల నొక్క(టి)నొక్కటి గూర్చి(న) నిరువదేను భాగంబు లగును. అది యెట్లనిన-ఆకాశద్వితీయభాగంబు

---

1. శివాంత 2. ప్రళయాకలు 3. కలాది 4. ఐంద్ర్య 5. ప్రజాపత్య

జ్ఞాత యనంబడు, అనిలద్వితీయభాగంబులో గలసిన మన స్సగు, అ(న)లద్వితీయ భాగంబులో గలసిన బుద్ధి యగు, వారిద్వితీయభాగంబున గలసిన చిత్తం బగు, భూమిద్వితీయభాగంబులో గలసిన అహంకారం బగు. ఇవ్విధంబున అంతఃకరణం బులు ఆకాశపంచీకరణంబు లనంబడును.

మఱియు వాయుద్వితీయభాగంబు వ్యానవాయు వనంబడు, ఆకాశద్వితీయ భాగంబు(న) గూడినది సమానవాయువు, వహ్నిద్వితీయభాగంబునం గూడినది ఉదానవాయువు, జలద్వితీయభాగంబున గూడినది అపానవాయువు, భూమి ద్వితీయభాగంబునం గూడినది ప్రాణవాయువు. ఈ యైదు మారుతంబులును వాయుపంచీకరణం బగును.

మఱియు అగ్నిద్వితీయభాగంబు నేత్రం బనంబడు, వ్యోమద్వితీయ భాగంబులో గలసిన శ్రోత్రం బగు, సమీరద్వితీయభాగంబునం గలసిన త్వ క్కగు, సలిలద్వితీయభాగంబులో గలసిన జిహ్వయగు, పృథివీద్వితీయభాగంబునం గలసిన ఘ్రాణం బగు. ఇట్లు అయిదు జ్ఞానేంద్రియంబులు అగ్నిపంచీకరణం బగును.

మఱియు సలిలద్వితీయభాగంబు రస మనంబడు, గగనద్వితీయభాగంబునం గలసిన శబ్దం బగు, పవనద్వితీయభాగంబునం గలసిన స్పర్శం బగు, పావకద్వితీయ భాగంబునం గలసిన రూపం బగు, ధరణీద్వితీయభాగంబునం గలసిన గంధం బగు. ఇట్లు అయిదు విషయంబులును జలపంచీకరణంబు లగును.

మఱియు పృథ్వీద్వితీయభాగంబు పాయు వనంబడును, అంబరద్వితీయ భాగంబునం గలసిన వాక్కగు, పవనద్వితీయ భాగంబునం గలసిన పాణి యగు, అగ్నిద్వితీయ భాగంబునం గలసిన పాద మగు, ఉదకద్వితీయభాగంబునం గలసిన గుహ్యం బగు. ఇ య్యైదు కర్మేంద్రియంబులు భూమిపంచీకరణంబు లగును.

బ్రహ్మాండోత్పత్తిక్రమవివేకము

ఈ క్రమంబున పంచీకృతభూతంబులవలన బ్రహ్మాండం బగును. ఆబ్రహ్మాండంబందు కాలాగ్ని మొదలగు భువనంబులు; భువనంబునందు అండజ,

స్వేదజ, ఉద్భిజ్జ, జరాయుజ, మంత్రజంబు లనియెడు నైదు యోనిభేదంబుల యందు. వీటిలోన నవలక్షలు మనుష్యజాతికి, పదునాలుగులక్షలు దేవజాతికి, పదిలక్షలు జలచరప్రాణులకు, పదిలక్షలు బహుపాదజాతికి, పదిలక్షలు సర్పాదులకు, పదిలక్షలు ఖేచరజన్ములకు, ఒకలక్ష భూతచరాచరజీవులకు, ఇరువదిలక్షలు స్థావరజాతికి, ఈ క్రమంబున సంఖ్యాభేదంబులవలన నెనుబదినాలుగులక్షల జీవరాసుల స్థూలశరీరంబు లుదయింపుచుండును. మఱియు నాస్థూలశరీరమందు ననే పృథివ్యాదిభూతంబులు పంచీకరించి యుండును. అందు అస్థిచర్మాది పంచకంబులు పృథివి, మూత్రరక్తాదిపంచకంబు లప్పు, క్షుధాతృష్ణాదిపంచకం బగ్ని, ధావనచలనాదిపంచకంబు వాయు(వు), కామక్రోధాదిపంచకం బాకాశం(బు), ఇవ్విధంబున జెప్పంబడిన తత్వంబులు పుర్యష్టకం బైన సూక్ష్మశరీర భువనజనితంబు లగు దేహంబులలో తత్వంబులే సమస్తజీవులకును భోగాశ్రయం బై [1]సాధారణంబు లనిపించుకొనుచు నుండును. మఱియు సూక్ష్మశరీరంబులు వేరువే రొక్కజీవుల భోగంబులకు సాధనంబు లై యసాధారణంబు లనిపించుకొనుచు నుండును. స్థూలదేహంబులు నన్యోన్యజీవులకు భోగసాధనంబు లై సాధారణంబు లనిపించుకొనుచు నుండును.

బ్రహ్మాండభువనలక్షణము

మఱియు బ్రహ్మాండభువన(ంబు)ల లక్షణంబు లెట్లనిన — పంచీకరించిన మూలపృథివీతత్వదశాంశైకదేశంబునందు నొకకోటియోజనమందం బై సువర్ణమయం బగు నంచు గలదై యొక యర్బుదయోజనస్థూలం బగుచు శతకోటి యోజనప్రమాణవిశాలోన్నత మైన లోపల గల యాకారంబున నుండును బ్రహ్మాండంబు, ఆబ్రహ్మాండంబును బ్రహ్మదేవుండు మధ్యమంబున సమానం బగు కోడిగ్రుడ్డువలె కొప్పెరయాకారంబుచే రెండు చిప్పలు చేసి తా నందులో ప్రవేశించి, మఱియు కరండాకారంబుగా నమర్చి, మొదటియట్ల దృఢంబుగా లోపల విచిత్రంబు లగు భువనరచనలు చేసెను. అందువలన బ్రహ్మాండం బనంబడెను. ఆబ్రహ్మాండాధోభాగం బగు చిప్పలోపలి చుట్టునందు ఘనగంభీరం బగు వారి పూరితం బై యుండును.

1. సాధాకరణంబు.

ఆధారశక్తి - కూర్మ-దిగ్గజ - మహానాగ-మహాశేష - కాలాగ్నిరుద్ర వివేకము

అందు విశ్వకర్మనిర్మితదివ్యసింహాసనంబుపై జలస్తంభకత్వంబుచే మెఱసెడి యాధారశక్తి యెట్లున్నను-హిరణ్మయశరీరంబును, ఏకవక్త్రత్రిలోచనంబులును, (పాశాంకుశక) లక్షోత్పలవామదక్షిణకరచతుష్టయంబునుం గలిగి, శివధ్యానంబుచే నిశ్చలాత్మయై యుండును. ఆశక్తిమస్తక (ంబున విశాలం)బగు హేమకమలంబునుం బోలె శతకోటియోజనవిశాలంబున సువర్ణమయకూర్మం బుండు. ఆకూర్మంబు వెన్నున ఇం(ద్రాద్యష్ట)దిక్కుల క్రమంబున నైరావత, పుండరీక, వామన, కుముద, అంజన, పుష్పదంత, సార్వభౌమ, సుప్రతీక మనియెడు నష్టదిగ్గజంబు లెట్లనిన-అభ్రయును, కపిలయును, పింగళయును, అనుపమయును, తామ్రపర్ణియు, శుభవతియు, నంగనయును, అంజనావతియును ననియెడు తమతమస్త్రీలతోఁ గూడి భూమిని వహింపుచు నుండును. అందుకు స్తంభాకారంబులచే మెడలు వంచి తమతమ పడిగలచే [1]నాయింద్రాగ్ని మొదలగు నెనిమిది దిక్కుల భూముల క్రమంబున వహించి; అనంత. తక్షక, వాసుకి, శంఖపాల, పద్మ, కర్కోటక, క్రోడ, కాళంబు లనియెడి అష్టమహానాగంబు లుండును.

మఱియు నాకూర్మంబు నడువీఁపునందు పరమైశ్వర్యసంపన్నుం డై మెఱసెడి మహాశేషుం డెట్లనిన-ఒక్కటొక్కటి ముప్పదివేలు యోజనంబుల వెడల్పును గల సహస్రఫణంబులచే నొప్పుచున్న యా గజ, ఫణి, మహాశేషు లనియెడు వీర లొండొరు లాహారసమయంబున తొలంగియుండుటవలన భూమి క్రుంగియుండును. మఱి(యు) నివ్విధంబున [2]గజమస్తకఫణిమహాశేషఫణంబుల మీద కోటియోజనదళంబు గలిగి అతివిశాలం బై సర్వాధారం బగు సువర్ణమయ భూమి యనిపించి యుండు. అందుకు మీఁదను కిందున నింద్రాదిదశదిక్కులయందు క్రమంబున సేవ, ప్రశ్న, అనంత, ఈశ్వర, పింగళ, కాల, క్రోధేశ, జలద, బల, ధనద, శంకరు లనియెడు (ఏకా)దశలోకేశ్వరుల భువనమధ్యంబునం దేకాదశ భువనం బనంబడి, కాలాగ్నిరుద్రభువనం బైదుకోటియోజనవిశాలంబున నుండు. తన్మధ్యప్రదేశంబున నుండెడు మందిరం బందు రెండుకోట్లయోజనవిశాలంబును, కోటియోజనంబుల పొడవునుం గలిగి నానారత్నఖచితం బగు దివ్యసింహాసనా

1. నాయింద్రియాగ్ని 2. గజసమస్తక

గ్రంబునందు వెలుంగెడు కాలాగ్నిరుద్రుం డెట్లనిన—మహాతేజోమయుం డై కోటియోజ(న)దీర్ఘుం డై రక్తవర్ణం బగు శరీరంబును, కరాళవదనచతుష్టయంబును, దీర్ఘశ్మశ్రువులును, ద్వాదశనేత్రంబులును, ఖడ్గ, ఖట్వాంగ, పాశ, బాణ, వరంబులుం గల దక్షిణపంచహస్తంబు(లు)ను, శూల, అంకుశ, దండ, ధనుః, అభయంబులుం గల వామకరపంచకంబునుం గలిగి తా నూర్ధ్వముఖుం డై యుండు జగత్సంహారం బగునప్పుడు. మిగిలినప్పుడు అధోముఖుం డై తనకు సమానం బగు కోటిరుద్రావృతుం డై యుండును. ఆతని జ్వాల దశకోటి యోజనాంతం బై వ్యాపించియుండును. ఆజ్వాలయొక్క ధూమంబు అయిదుకోటియోజనాంతం బై యుండును. మఱియు నందుమీఁద యముని యాజ్ఞాసీమం బై ప్రత్యేకంబు తొంబదిలక్షల యోజనంబుల యంతరంబు గల భూమి గలిగి, ముప్పదిమూఁడు పట్టణంబుల మధ్యంబుల నొక్కొక్కలక్షయోజన అవకాశంబు గలిగి, పాపాత్ముల వేదనకొఱకు కల్పితంబు లగు నరకలోకం బుండు.

నరకలోకవివేకము

రౌరవాది ద్వాత్రింశత్సంఖ్యానరకంబు లుండు, నది యెట్లనిన— నాలుగు భాగంబుల రెండురెండుగా నెంచి నరక, మహానరక, రాజనరక, రాజరాజేశ్వర నరకంబు లనంబడియుండును. అందు రౌరవ, ధ్వాంత, శీత, ఉష్ణ, సంతాప, అంబుజ, మహాంబుజ, కాలసూత్రంబు లనియెడు(నివి) నరకంబులు మఱియు సూచీముఖ, కాల, ఖడ్గ, క్షురధార, అంబరీషక, తప్తాంగార, మహాదాహ, సంతాపంబు లనియెడు నివి మహానరకంబులు. మఱియు లాక్షాప్రలేప, మాంసాద, నిరుచ్ఛ్వాస, సనిశ్వాస, యుగ్మాద్రిపిహితశాల్మలి, లోహప్రదీప, క్షుత్పిపాస, క్రిమికులంబు లనియెడు నివి రాజనరకంబులు. లోహస్తంభ, విణ్మూత్ర, వైతరణీనది, తామిస్ర, అంధతామిస్ర, కుంభీపాక, సరౌరవ, మహాపథానుగ, వీచు లనియెడునవి రాజరాజేశ్వరనరకంబులు.

మఱియు నా నరకంబులయందు రౌరవ, తమ, మహారౌరవ, శీత, ఉష్ణంబు లనియెడు నైదు మంత్రినరకంబులయం దావృతం బై ఘోరం బనియెడి రాజనరకం బుండు. సుమదన, సుతీక్ష్ణ, పద్మ, సంజీవన, శతమహాసనంబు లనియెడి మంత్రి నరకంబులచే పరివేష్టింపంబడి (మహా)ఘోరం బనియెడు రాజనరకం బుండు. విలోమ,

సుభీమ, కటంకట, [1]తీవ్రవేగ, కరాళంబు లనియెడు నైదు మంత్రినరకంబులచే పరివేష్టింపంబడి యతిఘోరం బనియెడు రాజనరకం బుండు. వికరాళ, ప్రకంప, పద్మ, సువక్త్ర, కాలంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి యఘోరం బనియెడు రాజనరకం బుండు. ప్రవర్ధన, సూచీముఖ, అసునేమి, సంపీడన, బాధకంబు లనియెడు నైదు మంత్రినరకంబులు పరివేష్టింప ఘోరం బనియెడు రాజనరకం బుండు. కుంభీపాక, సుపాక, ప్రముఖ, దారుణ, అంగారంబులనియెడు నైదు మంత్రినరకంబులచే నావరించి తరళతారం బను రాజనరకం బుండు.

దహన, అస్రూర్ధ్వాద, తీక్ష్ణాయసుండశకుని, పూయప్రహ్లాద, మహాసంవర్తకంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి భయానకం బనియెడు రాజనరకం బుండు. క్రతు, పూతిమాంస, తప్తజతులేప, ద్రవత్రపు, [2]ఉద్వాసంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి కాళరాత్రి యనియెడు రాజనరకంబుండు. [3]నిరుచ్ఛ్వాస, సుదీర్ఘ, కూటశాల్మలి, అరిష్ట, సుమనంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి భయోత్కటం బనియెడు రాజనరకం బుండు. వాన, ప్రహా, రుష, సుప్రవాహా, మేషంబులనియెడు నైదు మంత్రినరకంబులం గూడి చండం బను రాజనరకం బుండు. మఱియు [4]శృగాల, శల్య, సింహ, గజానన, వ్యాఘ్రంబు లనియెడు నైదు మంత్రి నరకంబులం గూడి మహాచండం బను రాజనరకం బుండు. శునక. సూకర, జల, మేష, ఆవికం బను నైదు (మంత్రి) నరకంబులం గూడి చండకోలాహలం బనియెడు రాజనరకం బుండు.

ఉగ్ర, వృకాస్య, గ్రహ, కుంభి, నక్రంబు లనియెడు నైదు మంత్రినరంబులం గూడి ప్రచండం బను రాజనరకం బుండు. [5]సర్ప, కూర్మ, వాయస, గృధ్ర, ఉలూకంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి పద్మం బను రాజనరకం బుండు. జలూక, మహావ్యాఘ్ర, మర్కట, కర్కట, గంధకంబు లనియెడు నైదు మంత్రి నరకంబులం గూడి మహాపద్మం బనియెడు రాజనరకం బుండు. పూతివక్త్ర, రక్త, పూతి, మృత్తిక, కణధూమంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి భీమనరకం బనియెడు రాజనరకం బుండు. తుషాగ్ని, క్రిమిసంఘ, అమేధ్య, అప్రతిష్ఠ, మూత్రంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి భీమభీషణం బనియెడు రాజనరకం బుండు. మలభక్షణ, ఆత్మభక్షణ, రుధిరాంబుపాన, సర్వ

1. తీవ్రవేగ. 2. ఉద్వాసంబు. 3. నిరుశ్వాస. 4. నగల, శల్ల. 5. సర్పక

క్షణ, సుదారుణంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి కరాళం బనియెడు రాజనరకం బుండు. సంకట, విశంకట, సువిశాల, లిట, వికటంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి వికరాళం బను రాజనరకం బుండు. అంబరీషక, కటి, తప్తలోహశయన, వైతరణీనది, కష్టంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి వజ్రం బను రాజనరకం బుండు. అసితాళవన, అసతి యంత్ర, అస్థిభంగప్రపీడన, తిలయంత్ర, ఇక్షుయంత్రంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి త్రికోణం బను రాజనరకం బుండును. మహాచూర్ణ, దలసం చూర్ణ, కూటవేష్టప్రమర్దన, తప్తలోహమయ, తప్తతైలంబు లనియెడు నైదు మంత్రి నరకంబులం గూడి పంచకోణం బను రాజనరకం బుండు.

పర్వత, యుగళపర్వత. క్షురధార, మూత్రకూప, విష్ఠాకూపంబు లనియెడు నైదు మంత్రినరకంబులంగూడి సుదీర్ఘం బనియెడు రాజనరకం బుండు. క్షారకూప, అంధకూప, శాతనముసల, ఉలూఖలయంత్ర, శిలాశకటంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి వర్తుళం బనియెడు రాజనరకం బుండు. లాంగూల, తాలపత్ర, అసిగహన, మశకమందిర, మోహనంబు లనియెడు నైదు మంత్రి నరకంబులం గూడి సప్తభౌమం బను రాజనరకం బుండును. వస్త్రిభంగ, [1]తప్తశూల మయ, తప్తగుడ, బహుదుఃఖజ, మహాదుఃఖజంబు లనియెడు నైదు మంత్రినరకం బులం గూడి యష్టభౌమం బను రాజనరకం బుండును. శాల్మల, సకల, హాలాహల, విరూప, సరూపంబు లనియెడు (నైదు) మంత్రినరకంబులం గూడి దీప్తం బను రాజనరకం బుండు. యమానగ, ఏకపాద, విపాద, తీవ్ర, అచిరతనంబు లనియెడు నైదు మంత్రినరకంబులం గూడి మాయాఖ్యం బగు రాజనరకం బుండును. ఇవ్విధం బున నిరువదియెనిమిది రాజనరకంబులందు నొక్కొక్కటి నాయకనరకంబుల వలన ననేకపరివారనరకంబులచే నావృతం బై తీవ్రవేదనారూపంబు లగుచు నుండునని నిశ్చయంబు.

నరకహేతుభూతపాపవివేకము — పాపపురుషలక్షణము

మఱియు నానరకప్రాప్తికి హేతుభూతంబు లగు పాపంబు లెట్లనిన— బ్రహ్మహత్య యనెడు శిరంబును, సువర్ణస్తేయం బనియెడు భుజద్వయంబును,

1. తప్తశూలమయ

సురాపానం బనియెడు హృత్ప్రదేశంబును, గురుతల్పకం బనియెడు జఘన యుగంబును, పాతకంబు లనియెడు సంగప్రత్యంగంబులును, ఉపపాతకాదు లనియెడు రోమంబులును, నీలదేహంబును, భయంకరవదనంబును, యెఱ్ఱ మిడిగుడ్లును, [1]బుంజురు వెంట్రుకలును, కర్కశమీసంబులును, ఫలకయు, ఖడ్గంబునుం బట్టి [2]నరకముఖయోగంబునుం గలిగి భయంకరమూర్తియై జీవుల వామకుక్షియందు నిలిచి, మనోవాక్కాయంబు లనియెడు త్రికరణంబులయందు మహాపాతకం బనియును, అతిపాతకం బనియును, ప్రాసంగికం బనియును, పాతకం బనియును, ఉపపాతకం బనియును, జాతిభ్రంశకరం బనియును, సాంకీర్ణం బనియును, అపాత్రీకరణం బనియును, మలావహం బనియును, ప్రకీర్ణం బనియును దశవిధపాతకంబులను బోధింపుచుండును.

నరకహేతుపాపవర్గీకరణము

మఱియు వాటియందు బ్రహ్మహత్య, సురాపాన, సువర్ణస్తేయ, గురు తల్పగమన, వత్సరైకతత్సంయోగంబు లనియెడు నివి మహాపాతకంబులు. మాతృపుత్రీగమనంబును, భగినీపుత్రభార్యాదిగమనంబును, బ్రహ్మవిష్ణ్వాదిమూర్తి స్థానపతనాదు లనియెడు నివి అతిపాతకంబులు. క్షత్రియసూతకీగర్భిణీబంధు వధయును దేవబ్రాహ్మణతపోధనభూవిహరణంబును, శ్వశురరాజస్త్రీగమనంబును, కూటసాక్షిత్వాదులు ప్రాసంగికం బను పాతకంబులు. [3]మాతాసహోదరీ, మాతా సఖీ, సుతభ్రాతృపత్నీగమనంబు లనియెడు పాతకంబులు, ఆచార్యఋత్విఙ్మిత్ర స్త్రీగమనంబును, స్వస్త్రీసఖీగమనంబును, స్వగోత్రకన్యాగమనంబును, తన మఱుఁగుజొచ్చిన యంగనాగమనంబును, ఆదిత్యదుర్గాదేవతాలయపతనంబును, పాషండజనసంబంధాదు లనియెడు నివి ముఖ్యోపపాతకంబులు. బొంకును, కొండెంబును, గురునిరాకరణంబును, వేదనింద, వేదాధ్యయనత్యాగ, పుత్రోత్పత్తి త్యాగ, పితృమాతృసహోదరస్వస్త్రీపరిత్యాగ, అభక్ష్యభక్షణ, పరద్రవ్యాప హరణ, పరదారగమన, గుల్మలతావనచ్ఛేదన, అభిచారక్రియ, బ్రహ్మచర్య వర్జన, కుశాస్త్రాభ్యాస, కుశీల, కుమతిగ్రహణాదు లనియెడు నివి ఉపపాతకంబులు. సురాపాన, మహిషపురుషమైథునంబు లనియెడిది జాతిభ్రంశపాతకంబులు.

1. ఋంజురు 2. నరకముఖంయోగంబును 3. మాతాసహోదర

గ్రామారణ్యపశుమృగహింసాదులు సంకీర్ణపాతకంబులు. నిందితుల ద్రవ్యగ్రహణంబును, నిందితులకు అన్నదానంబును, దబ్బరవ్యవహారంబును, శూద్రవేదాధ్యయనంబులు అపాత్రీకరణంబు లనియెడు పాతకంబులు. వనతటాకస్థలాదిసంచరితపక్షిఘాతననిషిద్ధాన్నభక్షణాదులు మలీకరణపాతకంబులు. ఇవ్విధంబున జెప్పబడిన సకలపాతకంబులు ప్రకీర్ణకంబు లనియెడు పాతకంబులు.

మరణసూచకంబుల వివేకము

మఱియు నాపాతకంబు లతివిశేషం బైన నైహికమందుననే వర్షత్రయ, మాసత్రయ, పక్షత్రయ, దినత్రయంబులలోపలనే ఫలించి మహాదుఃఖంబుల నిచ్చుచుండు. వెండియు మరణాంతమందు మహానరకబాధల నిచ్చుటం జేసి పుట్టినవానికి మరణంబు తప్పదు గావున మరణసూచకంబు లెట్లనిన— ధ్రువుని, అరుంధతిని, చంద్రఛాయ, మహాపథంబులు గానరాకుండిన నొకవర్షంబునకు మృతి. రశ్మిరహితసూర్యుని, రశ్మిరిక్తపావకునిం గనిన పదనకొండుమాసంబులకు మృత్యువు. స్వప్నంబున నైనను, ప్రత్యక్షంబుగా నైనను, సువర్ణరజతాదుల వమనం బైన పదిమాసంబుల జీవనంబు. భూతప్రేతపిశాచగంధర్వనగరరుక్మవర్ణద్రుమాదులం గనిన తొమ్మిదినెలల బ్రతుకు. ఆకస్మికంబుగ తన్ను నతిస్థూలంబుగాను, నతికృశుండుగానున్ను, నతికృష్ణుండుగానున్ను గనిన నెనిమిదినెలల స్థితి. ఇసుకలో నైనను అడుసులో నైనను తనయడుగు ముందైనను వెనుక నైనను సగంబుగా దోచిన నేడునెలలకు దేహాలయంబు. కాకఘూకకపోతాది పక్షులు తనమస్తకంబుమీద కూర్చుండిన ఆరునెలలకు పంచత్వం బగు. ఇసుకవాన తనమీద గురిసినను, తననీడయందు కరచరణవికృతి మొదలగునవి గనినను అయిదుమాసంబులకు నాల్గుమాసంబులకు నిధనం బగు. దక్షిణదిక్కందు మేఘంబు లేని మెఱుపును నుదకంబులేని యింద్రచాపంబునుం గనిన త్రిమాస ద్విమాసంబుల నాశం బగు. నిర్మలదర్పణంబున తనశరీరంబు లేనివాం డైనను, తాం గాక అన్యపురుషాకృతిం గనినను నొకమాసంబున కాలభీతి యగు.

తనదేహంబున గౌరియగంధం బైనను, శవగంధం బైనను నింబగంధం బైనను బుట్టిన మాసార్ధంబునకు ప్రాణత్యాగం బగు. ఎడతెగక సదా కంపంబు పుట్టిన యసువియోగం బగు. స్వప్నంబున భల్లూకకపులం గూడి పథమందు తాను దక్షిణ దిఙ్ముఖుం డై చనుటం గనిన మరణసమీపం బగు. కృష్ణవస్త్రధరస్త్రీపురుషులం

గూడి దక్షిణాభిముఖుం డై నడచు(న)ట్టు స్వప్నంబునం గనిన శీఘ్రంబున న్మృత్యు వగు. స్వప్నంబున దన్ను కృష్ణాంబరధారి యై నీలఛత్రంబు బట్టుకొని దిగంబరుం డై చనుటం గనిన మృతి త్వరితం బగు. పగలందు బహునక్షత్రంబులును, రాత్రియందు నింద్రచాపంబును, రక్తవర్ణంబుగా చంద్రుని, కృష్ణవర్ణంబుగా సూర్యునిం గనిన నతిశీఘ్రంబుగా ప్రాణవియోగం బగు. చంద్రసూర్యుల మండలంబులయందు ఛిద్రంబులును, గగనంబున రక్తమాలికయుం గనిన తత్క్షణంబున శరీరపతనం బగు. స్వప్నంబున శ్మశానభస్మకేశాదులం గనిన మృత్యుసమీపం బగు. స్వప్నంబున కృష్ణవర్ణం బగు బోడితలల పురుషులచే రాతిగుండ్లచేత తాను బాధపడుట గనిన మరణంబు త్వరితం బగు. సూర్యోదయంబున దన్ను జంబుకంబు ధ్వని సేసి కరచిన శీఘ్రశీఘ్రంబున మృత్యు వగు. స్వప్నంబున తాను ముక్తకేశుం డై పాడుచును నాడుచును దక్షిణదిక్కు కరుగుటం గనిన మృత్యువు సమీపం బగు. స్వప్నంబున శ్వేతవర్ణగజాదుల దక్షిణదిక్కునం గనిన మరణంబు గొబ్బున నగు. ఉష్ట్రగర్ధభంబు(లు) గట్టిన రథారూఢుం డై తాను దక్షిణాభిముఖుం డగుచు పోవుటం గనిన శీఘ్రంబున దేహక్షయం బగు.

హితోపదేశము

ఇవిమొదలైన మరణసూచకంబులు సూతసంహితాపురాణంబులు వినియైనను ప్రత్యక్షంబుగా గనియైనను మనుష్యులు పాపకర్మంబులు సేయక శోకమోహాదులు విడిచి దృఢచిత్తులు గావలయును. అది యెట్లనిన—దేహావసానసమయంబున నెవ్వనికైనను నేయేభావంబులు దొరకును నాయాభావనారూపగతి యగుట నెఱింగి, మఱియు వారణాసి, శ్రీశైలాది మహాక్షేత్రంబుల నాశ్రయించియైనను, కాక తమతమ యాశ్రమంబులయం దైనను, శిరస్సు శ్రీపర్వతంబు, లలాటంబు కేదారంబు, ఘ్రాణభ్రూమధ్యంబు వారణాసి, కుచప్రదేశంబు కురుక్షేత్రంబు, హృదయంబు ప్రయాగ యనెడు భావనాయుక్తుం డై అన్నవస్త్ర సువర్ణదానాదికర్మయుక్తుం డై, భస్మరుద్రాక్షధారణనిష్ఠుం డై, శివపాదోదక ప్రసాదస్వీకారుం డై, శివార్చన, శివమంత్రజప, శివధ్యాన, శివజ్ఞానాదులవలన సావధానుం డై, నరకబాధ జయించి పరభోగమోక్షంబుల సర్వథా పొందవలె నని చెప్పుట హితోపదేశంబు. శ్రీరామ.

సప్తపాతాళములు

మఱియు నానరకలోకంబుల కవ్వల ముప్పదివేలు యోజనాంతంబుపై నవలక్షప్రమాణం బగు భూమి యుండును. అది యెట్లనిన— నాలుగులక్షలు న్నెనబదివేలు యోజనంబులు సువర్ణమయపుటంబు; తక్కిన నాలుగులక్షలు న్నెనబదివేలు [1]యోజనంబు లయఃపుటంబు, ఇట్లు సమభాగంబుచే స్వర్ణమయ లోహమయం బై యుండును. అందు పూర్వోక్తనరకంబు(ల) కధిపతి యగు యమునికి నవ్వల నందుకు నధికారి యగు కూశ్మాండరుద్రుం డత్యంతభీకరా కారంబువలనను, కాలానలప్రతీకాశంబువలనను, చాప బాణ ఫలక ఖడ్గ చతుష్టయంబువలనను, తనకు సమానభూతకోటివలనను శోభితుం డై యుండును. మఱియు నందుమీఁద నొక్కొక్క వేయువేయు యోజనంబులచే నుత్తరోత్తరం బై ప్రత్యేకనవసహస్రయోజనోన్నతం బగు నిరువదివేలు యోజనంబుల వెడల్పునం గలిగి మహాతల, రసాతల, తలాతల, సుతల, నితల, వితల అతలంబు లనియెడు సప్తపాతాళంబులు క్రమంబున సువర్ణ, రజత, తామ్ర, కాంస్య, లోహ, వాలుక, మృణ్మయం బగు భూములుం గల వగుచు, ప్రాకారగోపురాదివిచిత్ర రచనంబులు సకలభోగసాధనంబుల సంపన్నం బై యుండును. అందుకు బల, అతిబల, బలవాన్, బలవిక్రమ, బలేశ, బలశాలి, బలాఢ్యు లనంబడి క్రమంబున కర్త లై యుండుదురు. మఱియు నని యొక్కటొక్కటి మూఁడుమూడు ఖండంబు లై దైత్యులు భుజంగులు రాక్షసులకు నాశ్రయంబు లై యుండును. అందు శంఖకర్ణ, ప్రహ్లాద, శిశుపాలక, కర్కంధుర, హిరణ్యాక్ష, బృహద్గర్భ, బలి యనియెడువార లా సప్తలోకంబుల క్రమంబున నందందుల దైత్యపతులు. మఱియు కుటిలక, వాసుకి, కంబల, కర్కోటక, కాలింగ, దుర్ధర్ష, తక్షకు లనియెడు భుజంగంబు లందందలి భుజంగనాయకులు. వికట, లోహితాక్ష, యమ, వికటానన, కరాళ, భీమ, గీర్హ్లాద, పింగళు లనియెడు(వారు) నందందలి రాక్షసపతులు.

మఱియు నీసప్తపాతాళంబుల యందలి దైత్యభుజంగరాక్షసు లెల్లను తమతమలోకంబులయందు క్రమంబున నున్న శివ, శంభు, శంకర, నీలకంఠ,

1. యోజనంబులర్ధఃపుటంబు

ఉమాపతి, సర్వేశ్వర, నీలకంఠనామధేయంబులు గల లింగంబుల మహాభక్తిచే భజింపుచు నుండుదురు.

హాటకేశ్వరరుద్రుండు

మఱియు నందుకు మీద భూపృష్ఠాంతంబుగ నెనబదియేనిమిదిలక్షల కధికం బగు రెండుకోట్లయోజనప్రమాణంబున సప్తపాతాళంబుల కధిపతి యగు హాటకేశ్వర రుద్రుం డెట్లనిన— సహస్రయోజనవిస్తారం బగు మాణిక్యఖచితదివ్యసింహాసనంబున కోటికందర్పలావణ్యంబుచే మెఱసి, సమస్తసురసిద్ధసేవ్యమానుం డై యుండును. మఱియు నాకాలాగ్నిరుద్రాదిహాటకేశ్వరరుద్రాంతం బగు సప్తపాతాళంబుల యందును ఆయాభువనవాసుల కాయకాంతులును, రత్నాభరణప్రకాశంబులును సకలవిషయంబుల వెలింగింపుచు నుండునుంగాని, చంద్రార్కప్రకాశంబు లందులకన పేక్షితంబు లని యెఱుంగం దగును.

మఱియు నివ్విధంబునం జూడ నాబ్రహ్మాండంబున కడుగుచిప్పలోపలి వలయంబున కాలాగ్నిరుద్రభువనం బొకకోటియోజనంబు. అతని జ్వాల దశకోటి యోజనంబులు. తద్ధూమం బైదుకోటియోజనంబులు. అందుమీద నరకలోకంబు ముప్పదికోట్లున్ను రెండులక్షలయోజనంబులు. అందుమీద కూశ్మాండరుద్రభువనంబు తొమ్మిదిలక్షలును ము(ప్ప)దవేలు యోజనంబులు. అందుమీద సప్తపాతాళంబు లంతరాళసహితంబుగా వుండే పదివేలుయోజనంబులు. అందుమీద హాటకేశ్వర రుద్రభువనంబు భూపృష్ఠాంతంబుగ నెనబదియేనిమిదిలక్షాధికం బగు రెండుకోట్ల యోజనంబులు. అందుమీద మునుపు జెప్పిన భూమి కోటియోజనంబులు. ఇవ్విధంబున బ్రహ్మాండాధఃకటాహంబందలి భూమ్యంతం బగు పంచాశత్కోటి యోజనోన్నతం బగుచు నిర్ధరింపబడును. ఇది నాగలోకస్థితి నిర్ణయంబు.

భూలోకలక్షణవివేకము

ఇట్లు బ్రహ్మాండంబులో నడుగు కర్పరమందలి భువనంబులు ప్రతిపాదించిన యనంతరంబు(న) భూమివిచిత్రంబులు వివరించెద. అది యెట్లనిన— ఇట్లు పూర్వోక్తహాటకేశ్వరరుద్రభువనంబుమీద కోటియోజనదళంబు గల జంబూ

ద్వీపంబు మొదలగు సప్తద్వీపసప్తసముద్రంబులయం దనేకగిరినదీనదంబు లనవిచిత్రరచనలు గల భూలోకం బతిరమ్యం బై రంజిల్లుచుండును. అందందుకు వేరువేరు బహుకర్తలు గల రది యెట్లనిన— పూర్వమందు స్వాయంభువ, స్వారోచిష, రైవత, చాక్షుష, ఉత్తమ, మధ్యమ, వైవస్వత, బ్రహ్మసావర్ణి, విష్ణుసావర్ణి, రుద్రసావర్ణి, సూర్యసావర్ణి, అగ్నిసావర్ణి, వేదసావర్ణి, ఇంద్రసావర్ణి అనియెడు పదునాలుగురు మనువులలో [1]మొదట స్వాయంభువమనువుకు ఉత్తానపాదుండును, ప్రియవ్రతుం డను నిరువురు కొడుకులు. అందున ఉత్తానపాదునకు ధ్రువుం డను కుమారుండు గలిగెను. అతండు నక్షత్రమండలంబున కాధారత్వంబువలన నఖిలైశ్వర్యసంపన్నుం డై, ఇకముందఱ [2]చెప్పంబడు భువర్లోకాగ్రస్థితుం డై యుండును.

మఱియు నాప్రియవ్రతునకు అగ్నీధ్ర, మేధాతిథి, వపుష్మంత, ద్యుతిమంత, జ్యోతిష్మంత, భవ్య, సవరు లనియెడు నేడుగురు కొడుకులు. వారికి నాప్రియవ్రతుండు జంబూద్వీపంబు మొదలగు నేడు ద్వీపంబులు [3]పంచిపెట్టెను. మఱియు వారలలో నగ్రజుం డగు అగ్నీధ్రునికి నాభి, కింపురుష, హరి, ఇళావృత, రమ్యక, హిరణ్యక, ఉత్తరకుమార, భద్రాశ్వ, కేతుమాలు లనియెడు తొమ్మండ్రు కొడుకులు. వారి కా యగ్నీధ్రుండు తనదైన జంబూద్వీపంబును నవఖండంబులు నేసి పంచిపెట్టిన, వారివారినామధేయంబుల నుండును. అందులో మొదలు నాభి యనునతనికి వృషభుండును, ఆవృషభునకు భరతుండు(ను) కుమారుండు. ఆభరతుని పేర నిది భరతఖండం బయ్యె.

సకలప్రపంచలక్షణము — మేరువువర్ణన

ఇంక సకలప్రపంచం బెట్లనిన— పూర్వోక్తభూమి నట్టనడుమ వృత్తాకారం బై లక్షయోజనవిశాలం బై విచిత్రవర్ణభూములం గల యది జంబూద్వీపంబు. ఆమహీకాంతకు నాభిమండలంబునుం బోలె పరిశోభితం బై విచిత్రవిషయంబులం గలయది + + యనంబడును. అందు నట్టనడుమ సువర్ణమయమేరుపర్వతం బుండు. ఆమహీకాంతహృదయకమలకర్ణికాకృతిం బడసి సువృత్తం బనంబడి పదహారువేలు యోజనంబులు భూమిలో పాతును నెనభై నాలుగువేలు యోజ

1. మెదల 2. చెప్పంబడిన 3. పంచిపెట్టును

నోన్నతం బై నందువలన లక్షయోజనప్రమాణంబు గల దగుచు, మూలంబందు పదహారువేలు యోజనంబుల బటుత్వంబును, [1]స్రగంబున ముప్పదిరెండువేలు యోజనవిస్తారంబును, తొంభైయారుయోజనంబుల బలుపు గలదై యుండును. మఱియు నామేరుయుగ్రంబున బ్రహ్మకు మానవతి యను పేరంగల చతుర్దశ యోజనవిస్తారంబును, రత్నంబులకోటయు, మౌక్తికంబుల కొమ్మలును, సకల దేవతాలంకృతం బగుచు సర్వసుఖభోగపరికరాఢ్యం బగు పట్టణం బతిరమ్యం బై యుండును. అందుకు పశ్చిమభాగంబున నారాయణునకు నివాసం బగు రజత శిఖరం బుండును. మఱియు నామానవతికి దక్షిణభాగంబున పితామహునకు సుఖాశ్రయం బగు సువర్ణ[2]శి(ఖ)రం బుండును. ఆపురంబున కీశాన్యభాగంబున సర్వేశ్వరునకు నెళ వగు రత్నమయశృంగంబు జ్యోతిష్కం బను నామధేయంబున నుండు. వాటి నితంబప్రదేశంబున స్కందనందిమహాకాళగణేశాదులకు రమ్యాశ్రయంబు లనేకంబులు గలవు. అవియు బ్రహ్మేంద్రోపేంద్రప్రముఖదేవతలచే వంద్యమానం బై యుండును. మఱియు నాపురంబున శీత, అలకనంది, చక్షు, భద్ర లను నాలుగు దేవనదు లుండును. మఱియు నామేరువంతరంబున సకల [3]రత్నోజ్జ్వలం బగు యంచు లనంబడి వలయాకారంబు లైన కంకణత్రయం బొక్కొక్కటి మూడువేలు యోజనంబుల దట్టంబు గలిగి, ఇరువైయేడువేలు యోజనంబులకు నొకటికొక్కటి యంతరం బై జుట్టి యుండును.

ఇంద్రాద్యష్టదిక్పాలకులు - వారిస్థానములు - పరివారములు

మఱియు నందు నూర్ధ్వకంకణంబు పూర్వాద్యష్టదిక్కులయంచుల శిఖరంబుల యగ్రంబుల నింద్రునికి సువర్ణం బగు కోట, నీలపుకోటకొమ్మలు గలిగి యొప్పు నమరావతి; అగ్నికి కమలలోహితవర్ణంపుకోట వజ్రంబుకోటకొమ్మలచే నొప్పెడు తేజోవతి; యమునకు నంజనవర్ణంపుకోట పుష్యరాగపుకొమ్మలచే మెఱసెడు సంయమిని; నైఋతికి కృష్ణలోహితవర్ణంపుకోట మౌక్తికంబుకొమ్మలచే వెలసెడి రక్షోవతి; వరుణునకు సుధాకరవర్ణంపుకోట, వైడూర్యపుకొమ్మలుగల శుద్ధవతి; వాయువుకు పచ్చలకోట, వైడూర్యపుకొమ్మలుగల గంధవతి; కుబేరునకు నానారత్నంబులకోట, మౌక్తికంబులకొమ్మలచే రంజిల్లుచు మహోదయపురి;

---

1. స్రగంబున 2. శిరంబుండును 3. రత్నోజ్జ్వలంబగు

ఈశానునకు శుభ్రవర్ణపుకోట, రత్నంబులకొమ్మలచే నొప్పెడు యశోవతి; ఇవ్విధంబున నామధేయంబులం గల యెనిమిది పట్టణంబులు ప్రత్యేకంబుగా నారారువేలయోజనంబుల వెడలుపు గలిగియుండును.

మఱియు మేఘవిఘ్నవతి, సుందరకామవతి, సౌపర్ణి, సుమతి, కుసుమావతి యను నైదు పట్టణంబులు ఇంద్రుని యమరావతిం బరివేష్టితంబై యుండును. అందుకు క్రమంబున సుర, అప్సరస, సిద్ధ, ద్వాదశాదిత్య, సాధ్యులు నుండుదురు. మఱియును తద్వహ్ని, దైవత యను రెండుపట్టణంబులు. అగ్ని తేజోవతిం జుట్టియుండును. అందు క్రమంబున యమువిశ్వకర్మాదిదేవత లుండుదురు. మఱియు మాతృనంది, లోహిత, గుణవతి యను మూఁడుపట్టణంబులు యముని సంయమినిచుట్టున నుండు, నందు క్రమంబున పితరులు, రుద్రులు, ఏకాదశరుద్రు లుండుదురు. మఱియు పింగళ, కృష్ణావతి, సుఖావతి, గాంధారి యను పట్టణంబులు నాలుగును నైఋతి రక్షోవతి చుట్టి యుండును, నందు కర్మదేవతలును పిశాచాదులు నుండుదురు. మఱియు సిద్ధసేన, హేమసంజ్ఞ, సిద్ధవతి యను మూఁడు పట్టణంబులు వరుణుని శుద్ధవతి చుట్టున నుండు, నందు క్రమంబున భూతంబులు వసువులు విద్యాధరు లుండుదురు. మఱియు సిద్ధ యను నొక్కపట్టణంబు వాయుదేవుని గంధవతిచుట్టున నుండు, నందు కిన్నరు లుండుదురు. మఱియు గంధర్వ, చిత్ర, శుభ, ప్రమద, చిత్రవతి యను నైదు పట్టణంబులు కుబేరుని మహోదయంబుచుట్టున నుండు, నందు క్రమంబున చిత్రరథ [1]శారద తుంబురు కర్మదేవతలు గుహ్యకు లుండుదురు. మఱియు వైకుంఠ, పద్మావతి, కామశుభ యనియెడు మూఁడు పట్టణంబు(లు)ను ఈశానుని యశోవతిచుట్టున నుండు, నందు క్రమంబున విష్ణు బ్రహ్మ ధన్వంతరియు నుండురురు.

అనంతరంబున నింద్రాదిలోకపాలాష్టకు లెట్లనిన— పీత, రక్త, కృష్ణ, ధూమ్ర, శుక్ల, ధూమ్ర, సిత, శుభ్ర వర్ణంబులును; కరి, [2]తురగ, మహిష, నర, మకర (మృగ) హయ వృషభంబు లనియెడు వాహనంబులును; వజ్ర, శక్తి, దండ, ఖడ్గ, పాశ, అంకుశ, గద, శూలంబు లనియెడు నాయుధంబులునుం గలిగి యొప్పుచుండుదురు. మఱియు నాదిక్పాలకులలో కుబేరుండు పద్మ,

1. శారద, 2. తగరు

మహాపద్మ, శంఖ, మకర, కచ్ఛప, ముకుంద, కుంద, నీల, ఖర్వంబు లనియెడు నవనిధులకు నాయకుం డై ఈశ్వరునకు సఖుం డై యుండును.

నందికేశ్వరుండు

మఱియు నాఈశాన్యదిక్కునందు నీశ్వరక్షేత్రం బను నొకస్థలంబు గలదు. అందు నందికేశ్వరుం డెట్లనిన— కనకమయవర్ణశరీరంబును, ఏకముఖంబును, త్రినేత్రంబులును, చతుర్భుజంబు(లు)నుం గలిగి శ్వేతవస్త్రదివ్యాభరణగంధపుష్పాదులచే నలంకృతుం డై శూలాయుధంబు ధరియించి సనత్కుమారాది సకలశిష్యులతో గూడి శివారాధనతత్పరుం డై యుండును.

మఱియు నామధ్యకంకణంబు(న) సిద్ధ మను మునులు మహాసుఖంబున నుండుదురు. మఱియు నధఃకంకణంబునందు దనుజదివిజగంధర్వాదు లుండుదురు. మఱియు నామేరుమూలగుహాంతంబుల మరుద్గణంబు లుండుదురు.

కీలకపర్వతంబులు

అనంతరంబున నామేరుదృఢత్వంబునకై జనించిన కీలకపర్వతంబులు నొక్కొక్కటి యేఁబదివేలుయోజనోన్నతంబు లై మెఱసి యుండును. అందు శ్వేతవర్ణం బగు మందరపర్వతంబు [1]మేరువునకు పూర్వభాగంబున నుండు. పీతవర్ణం బగు గంధమాదనపర్వతంబు దక్షిణభాగంబున నుండు. నీలవర్ణం బగు విపులశైలంబు పశ్చిమభాగంబున నుండు. అరుణవర్ణం బగు సుపార్శ్వనగం బుత్తరభాగంబున నుండు. ఆనాలుగు గిరులమీద సదాశివనామధేయం బగు లింగంబులను దేవత లారాధింపుచు నుండుదురు. మఱియు మందరాదికీలకపర్వతంబుల యగ్రంబుల క్రమంబున కదంబ జంబు వటాశ్వత్థ సంజ్ఞలం గల కల్పవృక్షంబు లొక్కొక్కటి సహస్రయోజనోన్నతం బై అగ్రంబుల నొక్కొక్కటి సహస్రయోజనవిస్తారంబు లై యుండు.

మఱియు నందులలో దక్షిణభాగంబున నుండెడు గంధమాదనం బను కీల(క)పర్వతంబుమీఁద నున్న జంబూవృక్షంబునందు మహాగజప్రమాణఫలంబు

---

1. మెరపునకు

లసంఖ్యాతంబులు గల(వు.) మహాగజప్రమాణం బెట్లనిన— మనుష్యుల నన్నూరు మూళ్ల పొడ వగునట్టి ఫలంబు లాగిరిమీఁద పండి రాలిన తత్ఫలరసంబు ప్రవాహరూపం బై జంబూనది యనంబడి విశాలం బై మేరుమూలంబునం బుట్టి ప్రవహించియున్న ఇళావర్తవర్షభూమిని పదారువన్నెగల కనకమయంబు చేసి తన్ను నాశ్రయించిన సకలప్రాణుల శరీరంబులను సువర్ణకాంతిమయంబు చేయుచుండు. ఆనదివలన నైన కనకంబు దేవతల యాభరణంబులకు యోగ్యం బై యుండు.

మఱియు మందరగిరిమూలంబున నంది యను నదియును, కుబేరాదులకు క్రీడార్థం బైన చైత్రరథం బను వనంబును, హేమాబ్జమండితం బగు నరుణోదకం బను కాసారంబును, సురార్చితం బగు తత్పురుషనామలింగక్షేత్రంబునుం గలిగి యుండు. మఱియు నాగంధమాదనపర్వతమూల(ంబున) నుండు భద్ర యను నదియును, గంధర్వాదులచే నావృతం బగు నందనం బను వనంబును, మనోహరం బగు మానసం బను సరస్సును, నమరార్చితం బగు నఘోరనామలింగక్షేత్రంబునుం గలిగి యొప్పుచు నుండు. మఱియు నావిపులాద్రియధోభాగంబున సురభి యను నదియును, సురసంతతి కాస్పదం బగు వైభ్రాజం బను వనమును, రవికిరణకాంతి మయకంజరంజితం బై శీతోదకం బనియెడు [1]సరోవరంబును, దేవార్చితం బగు సద్యోజాతనామలింగక్షేత్రంబునుం గలిగి శోభిల్లుచుండును. మఱియు నాసుపార్శ్వ [2]శిఖరమూలంబున సుమన యను నదియును, పితృదేవతాసేవ్యమానం బగు ధృతిమత్తను వనంబును, సుగంధకమలాలంకృతం బై(న) భద్రకం బను కొలను(ను), విబుధార్చితం బగు వామదేవనామలింగక్షేత్రంబునుం గలిగి విరాజితం బై యుండును.

చైత్రరథాదివనవైభవవర్ణన

అనంతరంబున నాచైత్రరథాది[3]చతుర్వనమధ్యంబుల నొక్కొక్క నానా రత్నమయం బగు హర్మ్యంబులను మందారపారిజాతసంతానకల్పవృక్షహరిచంద నంబు లనియెడు నైదు దేవతరువులును, కామధేను, చింతామణి, పరుసవేది,

1. సరోజంబును, 2. శిఖరమలంబున, 3. చతర్దశ

సంజీవని, సిద్ధరసాది వస్తువులును, అమృతమయంబు లగు [1] హాటకూపతటాకనదీ కుల్యాదులును కమలకుముదకల్హారాదికుసుమంబులును, చకోరచక్రవాకహంస రాజహంసాదిపక్షివిశేషంబులును, జాతీమల్లికాకుందమధుదూత్యాదిపుష్పకల్పలతాది వితానంబులును, ఇక్షు పుండ్రేక్షు కదళీ కర్బూరకదళీ నారికేళ రక్తనారికేళ పనస భూపనస చూత మధురచూత నాగ పున్నాగ పూగ ఖర్జూర జంబీర కోవిదార మందార నింబ కదంబ చంపక కురువక కోరంటక సరళ వకుళ పాటల సాల రసాల తమాల తాల హింతాల తక్కోల పలాశ పారిజాత దాడిమీ కాంచన దేవకాంచనాది సకలసుఖమయ సర్వర్తుకం బగు తరునికరంబులును, [1]వనితల గండూషమున, జలకమాడిన, సోకిన, నగిన, చూచిన, కౌగిలించిన, పలికిన, యూర్పిసోకిన, పాడిన, ముఖప్రసన్నతగొనిన క్రమంబున కుసుమితంబు లగు నశోక వకుళ చూత నమేరు తిలక కురువక కర్ణికార సింధువార ప్రియాళుపంచకంబు లనియెడు [2]దశదోహదవృక్షజాతులును, అంకుర పల్లవ దళ కోరక కుసుమ ఫల పక్వఫల సమూహంబులును, శుక పిక మయూర మధుకర కపోత పారావత చాతక చకోర చక్రవాకాది విచిత్రపక్షినికరంబులును, మృగ కస్తూరిమృగ చమరీమృగ పురుషమృగాది సాధుమృగయూథంబులును, శైత్య మాంద్య సౌరభ్య మలయమారుతంబులునుం గలిగి మనోహరంబు లై యుండును.

మఱియు నావనంబులయందు చిత్రశాల, చంద్రశాల, శిశిరశాల, సురభిశాల, లతామంటపంబులు నుండు. వృక్షంబుల నీడలయందును, పటికపు చలువరాకట్టు చవికలయందును, శశికాంత వేదికలయందును, పులినస్థంబులయందును, తెలివిగల నదీతీరంబులయందును, క్రీడాశైలంబులయందును, పరిపరివిధంబు లగు వస్త్రాభరణ గంధమాల్యాదులచే నలంకృతు లై వినోదింపుచు క్రీడింపుచు సంచరింపుచు నుండెడు విద్యాధరాప్సరోయక్షరక్షోగంధర్వకిన్నరకింపురుషపిశాచగుహ్యక సిద్ధులు లనియెడు దేవతాభేదంబులయందును సకల సురశ్రేష్ఠులయందును నుత్కృష్టం బగు చక్కదనంబు గల మకరధ్వజ, నలకూబర, జయంత, (అ)నిరుద్ధ, భద్రదత్త, కూచిమార, పాంచాల, పల్లవ, ప్రవీణాది దేవతావిటపుంగవులును, రంభ, ఊర్వశి, తిలోత్తమ, చిత్రరేఖ, మంజుఘోష, మేనక, ఘృతాచి, పుంజికస్థల, సుకేశి

---

1. వనితల, 2. దశదోహళ

మొదలగు దేవగణికాజనంబులును, సంగీతసాహిత్యాది విద్యావినోదంబులును, మల్లమహిషాది యుద్ధంబులును, నేత్రచతురంగాది ద్యూతంబులును నివిమొదలగు నానావినోదంబులచే ప్రకాశింపుచు నుండును.

కేసరాచలములు

అనంతరంబున నామేరు పూర్వాదిచతుర్దిశలయం దున్న మందరాదికీలకపర్వత మధ్యంబులయందు కేసరాచలంబు లుండు; నవి యెయ్యవి యనిన—సిద్ధాంత, చారు కుంద, కురరి, మాల్యవంత, వైశంకంబు లనియెడు నగంబులు పూర్వభాగంబున నున్న మందరగిరికి దక్షిణదిక్కున నున్న గంధమాదనశైలంబునకు మధ్యప్రదేశంబున నుండును. త్రికూట, కురువింద, పతంగ, రుచక, నిషధ లనియెడు పర్వతంబులు దక్షిణగంధమాదన పశ్చిమవిపులాద్రిమధ్యప్రదేశంబున నుండు. శిఖావాస, వైడూర్య, కపిల, గంధమాదన, చారుధియ లనియెడు నైదు మహీధరంబులు పశ్చిమవిపులంబునకు ఉత్తరసుపార్శ్వంబునకును మధ్యప్రదేశంబున నుండును. శంఖకూట, ఋషభ, హంస, కాలాంజన, శిఖరు లనియెడు నైదు గిరులు ఉత్తర(సు)పార్శ్వంబునకును పూర్వమందరంబునకు నడుమ నుండును. ఇవ్విధంబున నిరువది కేసరాచలంబు లొక్కొక్కటి ఆరేసివేలు యోజనంబుల పొడవులు గలిగి సమస్తసురసంతతుల కా(శ్ర)యం బై యుండును.

జంబూద్వీప వివేకము

నవఖండవిచారము

మఱియు నివ్విధంబున విచిత్రరచనలం గల మహామేరువును జుట్టియున్న నవఖండ విచారం బెట్లనిన—మేరు వను కొండ నుత్తరపుదిక్కున శృంగంబు నీల శ్వేత లనియెడు సీమాగిరిత్రయంబులో(నొ)క్కొక్కటి ద్విసహస్రయోజనవిశాలంబును, దశసహస్రయోజనోన్నతంబును, నవసహస్రయోజనాంతరాళంబులు గలిగిన దగుచు పూర్వపశ్చిమలవణాబ్ధిపర్యంతము నిడుపుగల దగుచు నుండు. అగిరిత్రయంబుమీద నానావర్ణంబులు గల వృక్షంబులు గలవు. అందు క్రమంబున దేవమహేశ్వరరుద్రనామధేయంబులుగల లింగంబుల నిర్జరులు సేవింపుచు నుండుదురు.

మఱియు నామేరువు దక్షిణభాగంబున నిషధహేమకూటహిమాద్రు లనియెడు సీమాపర్వతత్రయంబు నీలాదిగిరుల యోజనప్రమాణం బగు విశాలోన్నతాంతరాళాయతంబులు గలిగియుండును. ఆగిరిత్రయంబుమీఁద విచిత్రవర్ణంబు లగు వృక్షంబులు గలవు. అందు క్రమంబున ఈశ్వర, ఈశాన, పార్వతీపతు లనియెడు నామధేయంబుల గల లింగంబుల దేవత లారాధింపుచుండుదురు.

మఱియు నామేరువునకు పూర్వపశ్చిమ దిక్కులయందు క్రమంబున నొక్కొక్కటి నవసహస్రయోజనాంతంబందు మాల్యవంత, గంధమాదనంబు లనియెడు సీమానగద్వయం బొక్కొక్కటి వేయి యోజనంబుల వెడలుపును, అయిదువేలు యోజనంబుల పొడవుం గలిగి దక్షిణోత్తరం బై పూర్వోక్త నీల నిషధంబు లనియెడు ఉత్తరదక్షిణసీమాగిరియుగంబుల న(వ)లంబించి యుండును. ఆగిరిద్వయంబుమీఁద బహువర్ణంబు లగు వృక్షంబులు గలవు. అందు క్రమంబున మహాదేవ, మహేశ్వరనామధేయంబులు గల లింగంబుల సమస్తసుర లర్చింపుచుండుదురు.

మఱియు నీవిభాగశైలాష్టకాంతరాళదేశంబులకు వర్షంబు లనియెడు నామధేయంబులు. అందులకు పూర్వోక్తం బగు ఇళావృతాదినామధేయంబుల గలవారలే కర్తలై యుండుదురు. అందు విస్తారం బెట్లనిన—మేరువునకు నుత్తర దక్షిణపూర్వపశ్చిమదిక్కులయందు క్రమంబున నున్న నీల నిషధ మాల్యవంత గంధ మాదనంబు లనియెడు సీమాగిరిచతుష్టయంబు లోపలిప్రదేశంబు ఇళావృతవర్షంబు. అది నవసహస్రయోజనవిశాలంబు గలిగి [1]చతురశ్రంబు గలిగి యుండును.

కులాచలవివేకము

అందు సితాంత, చారుకుంద, కురలీ, అచలోత్తమ, మణిశిలాద్రి, వృక్ష దంత, రుచక, బిందుమత్త, మందర, వేణుమంత, మేఘగిరి, నిషధ, దేవనగంబు లనియెడు పదమూడు కులశైలంబులు పూర్వోక్తమందరం బనియెడు కీలకపర్వతం

1. చతురశ్రమంబు

బునకు పూర్వభాగంబున నుండును. మఱియు శైల, ద్విశిఖరి, త్రిశిఖరి, ఏకశృంగి, మహాశైల, గజశైల, పిశాచశైల, పంచశైల, కైలాస, హిమవంతంబు లనియెడు దశకులపర్వతంబులు పూర్వోక్తగంధమాదనం బనియెడు కీలకపర్వతంబునకు దక్షిణ భాగంబున నుండును. మఱియు సుగంధి, శిఖి, త్రిశృంగి, పుష్పక, సుపక్ష, కంకుశైల, వైడూర్య, కపిల, భద్ర, కుముద, మధుమత్త, అంజన, మకుట, పాండుర, సహస్రశిఖరి, పారిజాతంబు లనియెడు పదహారుకులాచంబులు పూర్వోక్తవిపులం బనియెడు కీలకపర్వతంబునకు పశ్చిమభాగంబున నుండును. మఱియు శంఖకూట, మహానగ, హంసగిరి, నాకశైల, కపిలాద్రి, ఇంద్రగిరి, సానుమంత, చారుధీ, హేమకూట, నీలభద్ర, కటుశృంగ, పుష్యరాగ, మేఘపర్వత, హేమప్రభ, వరాహగిరి, మయూరనగ, చారుధీశైలేంద్రంబు లనియెడు పదిహేడు కులగోత్రంబులు పూర్వోక్త[1]సుపార్శ్వం బనియెడు కీలకపర్వతంబునకు నుత్తరపశ్చిమభాగంబున నుండును. ఇవ్విధంబున నేఁబదియారు కులాద్రులు సురసిద్ధసంతతుల కాశ్రయం బై యుండును.

ఇళావృతవర్షవివేకము

అనంతరంబున ఇళావృతవర్షంబునందు నేరువేరె రెండువేలు యోజనోన్నతం బై కనంబడియెడు నిరువదినాల్గు గిరులమీఁద మహాపట్టణంబులు గల వవి యెయ్యవి యనిన— చంద్రకాంత శుక్రపారిజాత కుముద్వతి యనియెడు నగరత్రయంబు. అందు దానవులకు నెనమన్నూరు పురంబులు. త్రికూట, చారుధీయ, సహస్రశిఖరులయందు నముచి, మహానట, మహాదంభ, అగ్నిముఖ, కాలనేమి, విరోచన, సువర్ణ, చపల, ముచుకుంద, సుకుంద లనియెడు దైత్యులకు అనంతపట్టణంబులు. శతశృంగపర్వతంబందు క్రవ్యాదులు మొదలైన రాక్షసులకు రెండులక్షల పురంబులు. సువ్రతం బనియెడు గిరియందు నీలాదిహయగ్రీవులకు తొంబదియారు పట్టణంబులు. మహానీలగిరియందు కిన్నరులకు నేనూరు పట్టణంబులు. శ్వేతోదకపర్వతమందు పాశచ, అశ్వస్కంధ, రేణుక, ఉలూక, [2]శ్వసనలు లనియెడు నివిమొదలగు [3]సుపర్వుల కైదువేలు పురంబులు. వేణుసానుగిరియందు విద్యాధరులకు నేడునూరు పురంబులు. కరంజపర్వతంబందు గంధర్వులకు ననంత

1. సపార్శ్వంబనియెడు 2. శ్వసనలు 3. సువర్ణుల

పురంబులు. వసుధారాపర్వతంబందు వసువునకు నెనిమిది పురంబులు. రత్నధారా పర్వతంబందు సిద్ధచారణులకు ననంతపురంబులు.

మేఘపర్వతంబందు అత్రి, ఆంగీరస, అగస్త్య, భార్గవ, భారద్వాజ, భృగు, వ్యాస, విశ్వామిత్ర, వసిష్ఠ, శుక, శాకల్య, సాలంకాయన, సూత, శౌనక, గాలవ, గాధ, గౌతమ, గార్గ్య, మరీచి, మతంగ, మృకండు, మండూక్య, కణ్వ, కౌశిక, కపిల, [1]కాశ్యప, కాత్యాయన, దేవల, దధీచి, దూర్వాస, దత్తాత్రేయ, జమదగ్ని, [2]జైమిని, జహ్ను, జాబాల, రోమశ, పతంగ, పతంజలి, పరాశర, పులస్త్య, సానంద, శతానంద, శ్వేతకేతామన్యులు మొదలుగాగల అష్టాశీతిసహస్రఋషీశ్వరులకు ననంతాశ్రమంబులు గలిగియుండును.

పుష్పకేతుపర్వతంబందు నారద, తుంబురు, భరత, కోలాహలాది దేవమునుల మహామందిరంబులు. హేమకూటపర్వతంబందు ద్వాదశాదిత్యుల నగరంబులు. పంచకూటపర్వతంబందు మాణిభద్ర, సురిర, పాచిక, విభాండక, ధృతరాష్ట్ర, పూర్ణభద్ర, విరూపాక్షు లనియెడి నివిమొదలగు యక్షులకు నైదుకోట్ల పట్టణంబులు. కుముదపర్వతంబందు పద్మ, మహాపద్మ, శంఖ, గుళికాదినాగంబులకు నికేతనంబులు. పారియాత్రపర్వతంబందు కుబేరునగరు. మర్యా(దా) పర్వతంబందు విఘ్నేశ్వరుని నగరు. గజోత్తుంగపర్వతంబందు మహాదుర్గనగరు. ఏకశృంగపర్వతంబందు బ్రహ్మనగరు. గిరికూటపర్వతంబందు విష్ణువునగరు. శ్రీకంఠపర్వతంబందు [3]ఈశ్వరుఁడు రాజు దానై యుండును.

దక్షిణామూర్తినగరు

మఱియు నాశ్రీకంఠగిరిసమీపంబున హేమకూటం బను గిరిలోపల వజ్ర వైడూర్యగోమేధికపుష్యరాగపద్మరాగనీలవిద్రుమమౌక్తికమరకతంబు లనియెడు నవరత్నమయంబు లైన యష్టప్రాకారంబుల మధ్యంబున ప్రణవం బను [4]మూలంబును, ఛందసాదు లనియెడు శాఖ(యు)ను, ఋగ్వేదభేదంబు లను దళంబును, యజుర్వేదభేదంబు లనియెడు పుష్పంబులును, సామవేదభేదంబు లనియెడు ఫలంబులును, అథర్వణవేద(భేద)ంబు లనియెడు ఫలరసంబులునుం

1. కాస్యప 2. జైమిని 1. ఈశ్వరునికి 2. మూలంబను

గలిగి, మఱియు యజ్ఞసమూహంబు లనియెడు శీతళచ్ఛాయ గల వటసంజ్ఞికం బగు మహాకల్పవృక్షం బుండు, నది యెట్లనిన— సహస్రయోజనవిశాలోన్నతం బై తన్మూలంబున కనకమణిఖచితదివ్యసింహాసనంబందు దక్షిణామూర్తి యెట్లనిన- అమృతమయశరీరంబును, జటామకుటంబును, చంద్రకలావతంసంబును, ఏకముఖం బును, త్రినేత్రంబులును, నీలగ్రీవంబును, సర్పయజ్ఞోపవీతంబులును, [1]నాగయోగ పట్టంబును, కటితటవిరాజితగజవ్యాఘ్రాజినంబులును, జ్ఞానముద్రాక్షసూత్రసుధా కలశపుస్తకధృతదక్షిణవామకరచతుష్టయంబులును, దివ్యగంధమాల్యాభరణాద్యలం కారంబునుం గలిగి వీరాసనాసీనుం డై [2]మోహాపస్మారంబు(ల)ను మెట్టెడు దక్షిణపాదకమలంబుచే మెఱయుచు, విచిత్రవేషధారు లగు గజాననషణ్ముఖాది గణేశ్వరులకును, నారదాదిమునిజనంబులకును, సాంఖ్యాదినానాసమయ సాధకులకును, వేదాదిసమస్తశాస్త్రంబు లుపన్యాసంబు చేసి కృతార్థులం జేయుచు నుండును.

మఱియు నివ్విధంబున సకలదేవతలకును సుఖాస్పదం బగు ఇళావృతవర్షం బందలి దివ్యదేహాన్వితు లగు జనులు సహస్రవర్ణంబు లైనందువలన మహాప్రకాశ మయం బగు మేరుపర్వతదీప్తులచేత కానంబడిన విషయవిసరంబులు గలవార లగుచు జంబు వనియెడు కల్పవృక్షఫలాహారంబువలన త్రయోదశసహస్ర వర్షాయుష్యవంతు లగుచు ఈశ్వరనామలింగపూజకు లై [3]నిత్యసుఖు లై యుండుదురు.

భద్రాశ్వవర్షవివేకము

అనంతరంబున నామేరువునకు తూర్పున నవసహస్రయోజనాంతంబున నున్న మాల్యవంతం బను సీమాగిరి మొదలుగ పూర్వలవణసముద్రావధి యగుచు చంద్రాకాంతవర్ణభూమి గలయది భద్రాశ్వవర్షంబు. అది ముప్పదిరెండువేలు యోజనంబులు గలిగి [4]చతురశ్రం బై యుండును. అందు సమస్తకులపర్వతంబు లచ్చటచ్చటం బుణ్యాదులు గలవు. ఆవర్షంబందలి శశికాంతిమయ జనులు నీలాబ్జం బనియెడు కల్పలతాఫలా(హార)ంబులవలన దశసహస్రవర్ష జీవితు లగుచు మహాదేవనామలింగార్చనాపరు లై దుఃఖవర్జితు లై యుండుదురు.

---

1. నాగయోగపట్టంబును 2. మోహాపస్మారంబును మెట్టి 3. నిత్యసుఖంబు లై 4. చతురశ్రమం బై

కేతుమాల్యవర్షవివేకము

మఱియు నామేరుపర్వతపశ్చిమంబున నవసహస్రయోజనాంతరమున నున్న గంధమాదనం బనియెడు శైలంబు మొదలుకొని పశ్చిమలవణసాగరాంతం బై హేమమయకాంతిగల భూమి గలిగినది కేతుమాల్యవర్షంబు. అది ముప్పది రెండువేలుయోజనంబులకొలఁది యై [1]చతురశ్రం బై యుండును. అందు సప్తకులగిరుల నచ్చటచ్చట జనించిన మహానదులు ఉత్తమంబులు గలవు. ఆవర్షంబందలి సువర్ణమయకాంతిగల జనులు పనస యనియెడు కల్పవృక్ష ఫలాహారంబువలన దశసహస్రాయుష్యవంతు లై మహాదేవనామలింగపూజకు లై బలవంతు లై యుండుదురు.

రమ్యకవర్షవివేకము

మఱియు నామేరువున కుత్తరభాగంబునందు నీలశ్వేతంబు లనియెడు సీమాగిరియుగళాంతరాళంబున నవసహస్రయోజనప్రమాణ[2]నీలవర్ణభూమి గలయది రమ్యకవర్షంబు. అది పూర్వపశ్చిమలవణాబ్ధిపర్యంతంబు నిడుపు గలిగియుండును. అందు సప్తకులపర్వతంబుల[3]యందందుం బుట్టిన విశాలనదులు గలవు. ఆవర్షంబందలి నీలాబ్జకాంతిగల జనులు ఇక్షు వనియెడి కల్పవృక్షరసాన్నంబువలన ద్వాదశ సహస్రవర్షాయుష్యవంతు లై దేవనామలింగపూజకు లై సదానందు లై యుండుదురు.

హిరణ్యాకవర్షవివేకము

మఱియు నాశ్వేతశృంగం బనియెడు సీమాపర్వతద్వయమధ్యంబున నవసహస్రయోజనస్థలంబు ధవళవర్ణభూమినిం గల(యది) హిరణ్యాకవర్షంబు. అది పూర్వపశ్చిమలవణాబ్ధిపర్యంతంబు నిడుపు గలిగియుండు. (అందు) [4]సప్తకుల పర్వతంబులు గలవు. అందు జనితం బగు మనోహరం బగు నదులు గలవు. ఆవర్షమందు గల జనులు చంద్రప్రభామయు లై లారుశం బనియెడు కల్పవృక్ష ఫలాహారంబువలన ద్వాదశసహస్రవర్షాయుష్యవంతు లగుచు మహేశ్వరనామలింగ పూజకు లై క్షేమంబున నుండుదురు.

---

1. చతురశ్రమం బై 2. నీలవర్ణన 3. యందుందు 4. సప్తకుల

[1]సముద్రావధి యగును. అందు గల సప్తకులగిరులం బుట్టిన సుధుచిరనదులు గలవు; ఆవర్షంబందలి హేమవర్ణంబుగల జనులు ప్లక్షం బను కల్పవృక్షఫలాహారు లగుచు [illegible]సహస్రసంవత్సరాయుష్యవంతు లై ఈశాన్యనామలింగపూజకు లగుచు సుస్థితిని [illegible] మఱియును నీప్రకారంబున [2]వర్షాష్టకంబుల నున్న జనులకు కృత యుగావస్థాకమంబున జ్ఞానాయుస్తేజోబలసంపదాదులకు వృద్ధిక్షయంబులు లేక [illegible] యుండును.

భారతవర్షవివేకము

మఱియు నాహిమాచలదక్షిణసాగర[3]పర్యంతం బగు నవసహస్ర యోజనప్రదేశంబు నానావర్ణభూమినిం గల భారతవర్షంబు. అది యెక్కుబెట్టిన ధనుర్దండాకారం బై యుండును. ఆభారతవర్షం బొక్కటియే బహుఖండంబు లై యుండును. అది యెట్లనిన— పూర్వమందు హరిశ్చంద్ర, నళ, పురుకుత్స, పురూరవ, సగర, కార్తవీర్యు లనియెడు షట్చక్రవర్తులును; గయ, అంబరీష, శశిబిందు, రంతిదేవ, పృథు, మరుత్తు, భరత, సుహోత్ర, రోమ, దిలీప, [illegible], రంతి, యయాతి, మాంధాత, భగీరథు లనియెడు పదార్గురు రాజులును తమతమస్థితికాలంబులయందు దాసీభృత్యసుతబంధువస్త్రధనధాన్యంబు లనియెడు అష్టైశ్వర్యయుక్తు లై సతీస్నానభోజనవస్త్రగంధపుష్పతాంబూల[1]శయ్య లనియెడి అష్టభోగసంపన్ను లై; తటాకధననిక్షేపబ్రహ్మస్థాపనదేవాలయవనసత్కృతిపుత్రు లనియెడి సప్తసంతానాన్వితు లనంబడి; సామభేదదానదండచతురోపాయంబులు గలవార లగుచు; [4]సంధివిగ్రహయానాసనద్వైధీభావాశ్రయంబు లనియెడు [5]షడ్గుణసమేతు లగుచు; భేదతంత్ర, పరీక్షాతంత్ర, విశ్వాసతంత్ర, వంచనాతంత్ర, మిత్రకార్యతంత్రంబు లనియెడు పంచతంత్రప్రవీణు లనం బరగి; ప్రభావశక్తి, ఉత్సాహశక్తి, మంత్రశక్తు లనియెడు శక్తిత్రయసహితు లై; క్షయ స్థాన వృద్ధి యనియెడు వర్గత్రయవిశిష్టు లై; రథగజతురగపదాతిచతురంగంబుల సమగ్రత నలంకృతు లై; విద్వాంసులును కవులు బట్టులును గాయకులును పరిహాసకులును యతిహాసకులును పౌరాణికులును నవం గల సభాసప్తాంగ పరివేష్టితు లై యుండుదురు.

---

1. సముద్రాదధిధుగు 2. వర్షాష్టకంబులనున్న 3. పరియంతంబగు 4. సంధివిగ్రహయానయాపన 5. సద్గుణ

[1]సముద్రావధి యగును. అందు గల సప్తకులగిరులం బుట్టిన సురుచిరనదులు గలవు. ఆవర్షంబందలి హేమవర్ణంబుగల జనులు ప్లక్షం బను కల్పవృక్షఫలాహారు లగుచు పంచసహస్రాయుష్యవంతు లై ఈశాన్యనామలింగపూజకు లగుచు సుస్థితిని యుండుదురు. మఱియు నీప్రకారంబున [2]వర్షాష్టకంబుల నున్న జనులకు కృతయుగాద్యనేకకాలంబున జ్ఞానాయుస్తేజోబలసంపదాదులకు వృద్ధిక్షయంబులు లేక యేకప్రకారస్థితం బై యుండును.

భారతవర్షవివేకము

మఱియు నాహిమాచలదక్షిణసాగర[3]పర్యంతం బగు నవసహస్రయోజనప్రదేశంబు నానావర్ణభూమినిం గల భారతవర్షంబు. అది యెక్కుబెట్టిన ధనుర్వాకారం బై యుండును. ఆభారతవర్షం బొక్కటియే బహుఖండంబు లై యుండును. అది యెట్లనిన— పూర్వమందు హరిశ్చంద్ర, నళ, పురువత్స, పురూరవ, సగర, కార్తవీర్య లనియెడు షట్చక్రవర్తులును; గయ, అంబరీష, శశిబిందు, రంతిదేవ, పృథు, మరుతు, భరత, సుహోత్ర, రామ, దిలీప, రఘు, రంతి, యయాతి, మాంధాత, భగీరథు లనియెడు పదార్గురు రాజులును కృతత్రేతాద్వాపరకాలంబులయందు దాసీభృత్యసుతబంధువస్త్రధనధాన్యంబు లనియెడు అష్టైశ్వర్యయుక్తు లై; సతీస్నానభోజనవస్త్రగంధపుష్పతాంబూల[1]శయ్య లనియెడి అష్టభోగసంపన్ను లై; తటాకధననిక్షేపబ్రహ్మస్థాపనదేవాలయవనసత్కృతిపుత్రు లనియెడి సప్తసంతానాన్వితు లనంబడి; సామభేదదానదండచతురోపాయంబులు గలవార లగుచు; [4]సంధివిగ్రహయానాసనద్వైధీభావాశ్రయంబు లనియెడు [5]షడ్గుణసమేతు లగుచు; భేదతంత్ర, పరీక్షాతంత్ర, విశ్వాసతంత్ర, వంచనాతంత్ర, మిత్రకార్యతంత్రంబు లనియెడు పంచతంత్రప్రవీణు లనం బరగి; ప్రభావశక్తి, ఉత్సాహశక్తి, మంత్రశక్తు లనియెడు శక్తిత్రయసహితు లై; క్షయస్థానవృద్ధు లనియెడు వర్గత్రయవిశిష్టు లై; రథగజతురగపదాతిచతురంగంబుల సమగ్రతాసలంకృతు లై; విద్వాంసులును కవులు బట్టులును గాయకులును పరిహాసకులును యితిహాసకులును పౌరాణికులును నసం గల సభాసప్తాంగపరివేష్టితు లై యుండుదురు.

---

1. సముద్రావధియగు 2. వర్షాష్టకంబులనున్న 3. పరియంతంబగు 4. సంధివిగ్రహయానయాసన 5. సద్గుణ

ఛందస్సులు

మఱియు నాసభామధ్యస్థితదివ్యసింహాసనపార్శ్వంబుల నెడతెగక గూర్చున్న మంత్రిదండనాయకసామంతులు మొదలగు సకలనియోగనికరంబులును, మఱియు నందు ఉక్త, అత్యుక్త, మధ్యమ, ప్రతిష్ఠ, గాయత్రీ, ఉష్ణిక్, అనుష్టుపు, బృహతి, పంక్తి, త్రిష్టుపు, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతు లనియెడు నిరువదియారు ఛందస్సుల నెఱింగి;

అలంకారములు

సమాసోక్తి, పర్యాయోక్తి, [1]ఆక్షేప, వ్యాజస్తుతి, ఉపమేయోపమ, అనన్వయ, అతిశయోక్తి, పరికర, అప్రస్తుతప్రశంస, రూపక, పరిణామ, సందేహ, భ్రాంతిమత్తు, ఉల్లేఖన, అపహ్నవ, ఉత్ప్రేక్ష, స్మృతి, సామ్యయోగిత, దీపక, ప్రతివస్తూపమ, దృష్టాంత, సహోక్తి, వ్యతిరేక, నిదర్శన, శ్లేష, ఉపమ, [2]వినోక్తి, అర్థాంతరన్యాస, విరోధ, విభావన, విశేషోక్తి, విషమ, ఉద్యోగ, అధిక, అన్యోన్య, కారణమాలిక, ఏకావలి, వ్యాఘాత, సూక్ష్మ, ఉత్తర, మాలా దీపక, కావ్యలింగ, అనుమాన, సార, యథాసంఖ్య, అర్థాపత్తి, పర్యాయ, పరివృత్తి, పరిసంఖ్య, వికల్ప, సముచ్చయ, సమాధి, ప్రత్యనీక, ప్రతీప, విశేష, మీలన, [3]సామాన్య, సత్య, అసంగత, తద్గుణ, వ్యాజోక్తి, వక్రోక్తి, స్వభావోక్తి, భావిక, ఉదాత్తంబు లనియెడు అరువదియై దలంకారంబులతోఁ గూడి;

కావ్యలక్షణాదులు

పుర, గిరి, ఋతు, నందన, సోమోదయ, సూర్యోదయ, సముద్ర, జలకేళి, మధుపానగోష్ఠిసంభోగ, విప్రలంభ, వివాహ, పుత్రోత్సాహ, మిత్రోత్సాహ, మంత్రి, నృపతి, దూత, మృగయానంబు లనియెడు పదునెనిమిది వర్ణనసహితంబుగను, శ్లేష, ప్రసాద, సమత, మాధుర్య, సుకుమారత, అర్థవ్యక్తి, ఉదారత్వ, ఓజస్సు, కాంతి, సమాధు లనియెడు దశప్రాణంబుల జేపట్టుచును; గౌడరీతి, వైదర్భరీతి

1. ఆపేక 2. వినయోక్తి 3. సమాన్య సత్యసంగీత

పాంచాలరీతు లనియెడు రీతిత్రయసమేతం బై; రసభావచిత్రచమత్కారంబులు చూపి; సంధి, నామ, సమాస, తద్ధిత, ఆఖ్యాత, ధాతు, అపభ్రంశ, అవ్యయంబు లనియెడి అష్టప్రకారంబులచే [1]ప్రపంచింపుచునున్న; వ్యాకరణక్రమంబులు తప్పక, అనర్థక శ్రుతికఠోర [2]వ్యవహితార్థ, అలక్షణ, సంతకేత, ప్రక్షిప్తార్థ, అసమ్మత, అపక్రమంబు లనియెడు నెనిమిది అపదోషంబులం బొరయక; ఖండిత, వ్యస్తసంబంధ, అసమ్మత, అపక్రమ, [3]ఛందోభంగ, యతిభ్రష్ట, [4]అపూర్ణ, అసత్క్రియ లనియెడు నెనిమిది వాక్యదోషంబులు లేక; శబ్దపునరుక్తి, అర్థపునరుక్తి, అర్థశూన్య, విరుద్ధార్థ, చ్యుతక్రమ, వ్యవహిత, విసంధి, నేయార్థంబు లనియెడు నెన్నిమిది శబ్దదోషంబులు బొరయక; గద్యపద్య[5]చంపువు లనియెడు త్రివిధకావ్య ప్రబంధంబుల, సంస్కృత ప్రాకృత అపభ్రంశ పైశాచికాది భాషాభేదంబులచే జెప్పెడు లాక్షణికు లయిన కవీశ్వరులును;

మఱియు తానమానంబులుఁ జూపి విశ్రమణం బెఱింగి, పదంబుల వ్యక్తి చేసి వినియెడువారి చెవులకు మృదుమధురవర్ణోచ్చారణంబులు సేయు గాయకులును; మఱియు న్యాయ, వైశేషిక, ఖండన, చింతామణ్యాది శాస్త్ర కోవిదు లయినవారలును; మఱియు మధురరససర్వ[6]నవీనరచనలం బ్రచురంబుగ వినియెడు జనుల కర్ణరసాయనంబులుగ వాగ్విభవంబులు చూపెడు వాగ్మిలును; మఱియు రతి, హాస, శోక, క్రోధ, ఉత్సాహ, భయ, [7]జుగుప్స, విస్మయ, శమంబు లనియెడు క్రమంబున శృంగారాదినవరసంబులకు బీజభూతంబు లగు స్థాయీభావంబులు దక్షిణాదినాయకహృదయంబందు స్థాయి యై యుండి, మఱియు స్వకీయమొదలగు నాయకీజనంబు లనియెడి యాలంబనవిభావంబుల వలన నంకురించి; మఱియు సింధు మందానిలాది ఉద్దీపనవిభావంబులచే ప్రకటించి; మీఁద, స్వశరీరగతంబు లై, ఆయాసకార్యంబు లైనందువలన రసానంతరభావు లగు స్తంభ, స్వేద, రోమాంచ, స్వరభేద, కంపన, వివర్ణ, [8]ఆలస్య, ప్రళయంబు లనియెడు అష్టసాత్త్వికంబులును; దరహాస కటాక్ష భ్రూవిక్షేపణాది చేష్టావిశేషంబు లనియెడు అనుభావంబులును; మతి, లజ్జ, ఆవేశ, శంక, మరణ, చపలత, హర్ష, నిర్వేద, దైన్య, స్మృతి, మోహ,

1. ప్రపంచింపుచునున్న 2. వ్యహతార్థ 3. చందోనీతి 4. మష్టది 5. చంబులనియెడు 6. సవిన 7. చిగుప్స 8. ఆశ్య

ఆలస్య, గర్వ, శ్రమ, మద, జడత్వ, జ్ఞాన, సుప్తి, ధృతి, తర్క, ఉన్మాద, బోధ, *నిద్రా, *త్రాస, భయ, విషాద, ఔత్సుక్య, అమర్ష, చిత్త, అసూయ, అవహిత్థ, ఉగ్గ, అపస్మారంబు (లనియెడు) ముప్పైమూడు సంచారిభావంబులచే పరివర్తించి; మఱియు శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, బీభత్స, అద్భుత, శాంతంబు లనియెడు నవరసావస్థలుం గలిగియుండు ననుచు లౌకికం బగు నవరసవ్యాపారపారంగతులును;

మఱియు పరమార్థం బెట్లనిన— రతి యొక్కటి ఆయా ఉపాధివిషయ భేదంబులచే నాయాస్థాయీభావాంతరసంజ్ఞలం బడసి యాయావిభావ అనుభావ సాత్త్విక సంచారిభావంబులచే నాయా శృంగారాదిరససంజ్ఞలం బడసి యుండుట యెట్లనిన— రతి యొక్కటియే కాంతాదివిషయంబు లై రాగమయవహతవలన శృంగారసంజ్ఞయును, పుత్త్రాదులవిషయం బై వాత్సల్యనామధేయంబును, మిత్త్రాదివిషయం బై స్నేహనామంబును, బంధువిషయం బై ప్రేమాహ్వయంబును, నృపగురుదేవతావిషయం బై భక్తివాచకంబును, ఆప్తవిషయం బై పరమప్రీతియు, అప్రాప్తవస్తువిషయం బై యిచ్ఛాభిధానంబునుం బడసి; మఱియు హాసితవ్య, శోచ్య, ద్వేష్య, ప్రతిభటభీషణ, [1]జుగుప్స్య, ఆశ్చర్య, [2]శామ్యాస్పదంబు లనియెడు నెనిమిది ఆలంబనవిభావంబులును క్రమంబున హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, జుగుప్స, విస్మయ, శాంతంబు లనియెడు అష్టరసంబు లగు ననుచు అలౌకికం బగు నవరసస్థితి విపశ్చితంబులును;

నాయకభేదవివేకము

ధీరోదాత్త, ధీరోద్ధత, ధీరలలిత, ధీరశాంతు లనియెడు చతుర్విధమహానాయకులును, అనుకూల దక్షిణ శఠ ధృష్టు లనియెడు నాల్గువిధంబుల శృంగారనాయకులు, శశవృషహయంబు లనియెడు ప్రమాణపురుషులును, మందవేగ, మధ్యవేగ, చండవేగంబు లనియెడు రతిపరిణతులును, మఱియు విట, విదూషక, [3]పీఠమర్ద, నాగరికు లనియెడు చతుర్విధభోగసఖులును;

---

* అవయ 1. జిగుప్సనీయ 2. శామ్యాస్పదంబు 3. పీఠమర్దన

నాయికాభేదాదివివేకము

మఱియు స్వకీయ, పరకీయ, [1]పణ్య లనియెడు నాయకీజనంబులును; జ్యేష్ఠ కనిష్ఠ లనియెడు ద్వివిధగుణవిశేషవనితామణులును, మఱియు నెనిమిది, తొమ్మిది, పండ్రెండు, యిరువది, ముప్పది, నలువది, యేబది వర్షానుక్రమంబున ముగ్ధ, జవ్వని, లేతజవ్వని నెఱజవ్వని, నిండుజవ్వని, నీటుజవ్వని, ప్రౌఢజవ్వని, నిడుజవ్వనంబులవలన; గౌరి, కన్యా, బాల, ముగ్ధ, విదగ్ధ ప్రగల్భ, [2]ఇచ్ఛాగామిను లనియెడు నామధేయంబులు గల సప్తవయోవిశిష్టకాంతామణుల్లును; [3]శ్లథ, మధ్యా, ఘన అనియెడు ఆకారయుక్తసీమంతినీమణులును; ఉత్తమ మధ్యమ జఘన్య లనియెడు త్రివిధకోపప్రసాదలక్షణలక్షితలలనామణులును; ధీర, అధీర, ధీరాధీర లనియెడు త్రివిధప్రౌఢాంగనలును; కన్య, ఊఢ లనియెడు ద్విప్రకారంబులైన పరకీయభేదవనితలును; స్వాధీనపతిక, ఖండిత, విప్రలబ్ధ, అభిసారిక, [4]వాసకసజ్జిక, గతభర్తృక, అభిసంధిక, [5]సముత్కంఠిత లనియెడు నెనిమిదియవస్థల కామినులును; మోట్టాయిత, బిబ్బోక, లలిత, లీల, కిలికించిత, విచిత్ర, విలాస, విహృత, విభ్రమ, కుట్టమిత లనియెడు దశకేళీభావవిలాసినులును; [6]హస్తినీ, శంఖినీ, చిత్తినీ, పద్మిను లనియెడు నాలుగుజాతుల స్త్రీలును; హారిణి అశ్వ యిభక లనియెడు ప్రామాణ్యాపరిమితప్రమదలును; మందవేగినీ, మధ్యవేగినీ, చండవేగిను లనియెడు రతిభేదకాంతలును; దేవసత్వ, యక్షసత్వ, గంధర్వసత్వ, [7]సర్పసత్వ, నాగసత్వ, కాకసత్వ, వానరసత్వ, మునిసత్వ, పిశాచసత్వ, రాక్షసత్వ, కిన్నెరసత్వ, ఖరసత్వ, లనియెడు ద్వాదశసత్వసతులును; మఱియు సారక, చతురిక, సహసంచారిక, దూతిక లనియెడు చతుర్విధ సఖీజనులును; అభిమానప్రీతి, విభవప్రీతి, సదృశప్రీతి, విషయప్రీతి యనియెడు నాల్గువిధంబుల ప్రీతివధూజనలును; లజ్జామోహ, విభవమోహ, కరణమోహ, నిజమోహ లనియెడు మోహచతుష్టయవిశిష్టమతులును; కూర్మమోహ, మత్స్యమోహ, మృగమోహంబు లనియెడు ఉత్తమమధ్యమాధమమోహమయులును; మఱియు పాదాంగుష్ఠంబును, అడుగును, మడిమయు, మోకాలు,

1. పుణ్యలనియెడు 2. ఇచ్ఛాగాతిలనియెడు 3. శ్లథ్వ 4. వాసకలజ్జిక
5. సముత్కయ 6. అస్తిని 7. సరసత్వ

జఘనంబును, ఫాక్కిలియును, హృదయంబును, కుచంబును, కక్షంబులు, మెడయు, స్కంధంబు, నయనంబు, వాతెర, లలాటంబు లనియెడు పంచదశ కళాస్థాన శుక్లపక్షాదితిథి యోగక్రమ విచక్షణులును; మఱియు పుష్కర, వివిధిక, దృష్టక, పీడన, వృక్షారోహణ, లతావేష్టన, తిలతండులాఖ్య, క్షీరనీర, ఊరూప గూఢ, జఘనోపగూఢ, స్తనాశ్లేష, లలాటికంబు లనియెడు ద్వాదశాలింగ నాలింగితులు(ను); మఱియు నిమిత్తిక, సద్వటిక, స్ఫురితక, భ్రాంతక, తిర్యక్కు, అతితృష్ణక, ఉత్తర, సంఘట్టక, [1]జిహ్వామేళన, [2]జిహ్వాక, అధిక, [3]జిహ్వాయోగంబు నియెడు ద్వాదశచుంబనసంభ్రములును; గోగోపగూఢ, అంకులయానక, ప్రవాళ మణి, మణిమాల, ఖండాభ్రక, మండలాకృతి, క్రోధచర్వీక, వరాహచర్వితంబు లనియెడు అష్టవిధ [4]రదనక్షతలక్షణికులును; పంచనఖయోగ, ద్వంద్వయోగ, అర్ధచంద్రిక, మండలక, మయూరపద, శశప్లుత, ఉత్పలంబు లనియెడు సప్తవిధ నఖరోపహతివిహితులును; మదనాందోళన, గుదనక్షత్ర, పూర్ణచంద్రాది నాడీ మర్మజ్ఞులును; శయ్యాతోరుకరణ, వికృతోరుకరణ, తిర్యక్కరణ, స్థితీకరణ, జగానకాద్యనేకకరణపరిణతులును; ప్రచ్ఛన్నసంభోగ, ప్రకాశసంభోగంబు లనియెడు రతికలాకుశలులును; ఆదిమధ్యాంతంబు లనియెడు రతితంత్రచాతుర్యు లు(ను); పూర్వానురాగ మనాఖ్య, ప్రవాస, కరుణాత్మకంబు లనియెడు వియోగచతుష్టయవిశిష్ట ప్రచ్ఛన్నవిప్రలంభవిదగ్ధులును; కార్శ్య, జాగరణ, సంతాప నంబు లనియెడు నవస్థాత్రయ పరీక్షకంబులును, ఉన్మదన, మదన, మోహన, సంతాపన, వశీకరణంబు లనియెడు పంచమంత్రబాణప్రవీణులును; అరవిందా శోకచూతనవమల్లి కానీలోత్పలంబు లనియెడు పంచకుసుమాస్త్రకోవిదులును; మఱియును నాపంచబాణంబులకు లక్ష్యస్థానంబు లగు మస్తక, ముఖ, పృష్ఠ, హృదయంబు లనియెడు పంచావయవంబుల క్రమంబున నొక్కటొక్కటికి రెండేసిగా బుట్టు నవి యెట్లనిన— అభిలాష, చింత, సంస్కృతి, విభుగుణనుతి, సంతాపన, క్రియాద్వేష, వికల, మౌన, మూర్ఛా, మరణంబు లనియెడు దశావస్థావిచారపరులును;

1, 3, జింహ్మ 2, జంహ్మక 3. రథనక్షతాలక్షణికులను 4, నాలుగవయవంబులే పేర్కొనబడియున్నవి

ఓంకారస్వరూపవివేకము

అనంతరంబున అకార ఉకార మకారంబు లనియెడు మూడు బీజాక్షరంబులు. అకారంబు రజోగుణాత్మకబ్రహ్మ, ఉకారంబు సత్వగుణాత్మకం బగు విష్ణువు, మకారంబు తమోగుణాత్మకం బగు రుద్రుఁడు. మఱియు నా అకారంబు వామనాసాపుట ఇడ యను చంద్రుండు, ఉకారంబు దక్షిణనాసాపుట పింగళ యను సూర్యుఁడు. మకారంబు తన్మధ్యసుషుమ్న యనియెడు అగ్ని; మఱియు నా యక్షరత్రయ బు నొకటిగా గూడి సకలదేవతామంత్రాత్మకం బగు [1]ఓంకా(ర)ం బయ్యె. మఱియు నా ఓంకారం బగు నాదంబున స్వరనిర్ఘోషనిర్ణయ ధ్వని, వాసధ్వని, కాహళధ్వని, శంఖధ్వని, మేఘధ్వని, మృదంగధ్వని, మందర ధ్వను లనియెడు దశనాదంబు లనియెడు మొదట నాభి, ఉదర, కంఠంబు లనియెడు త్రిస్థానంబులఁ బుట్టినదియే జీవనిష్టం బగు మారుతోద్గతివలన నభివ్యక్తం బై హృదయకంఠశిరస్థానత్రయ బులందు క్రమంబున మందర మధ్యమ తారకంబు లనియెడు త్రివిధస్వరభేదాత్మకం బయ్యెను.

సప్తస్వరోత్పత్తిక్రమాదివివేకము

ఆస్వరంబులవలన షడ్జాదిసప్తస్వరంబు లని పరిభాపించి, మఱియు నా సప్తస్వరోత్పత్తిక్రమమందు పరశివ, ఈశ్వర, సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశాను లనియెడు సప్తముఖక్రమంబున షడ్జ, రిషభ, గాంధార, మధ్యమ, పంచమ, నిషాద లనియెడు సప్తస్వరంబు లయ్యె. మఱియు కంఠ శిరో నాస హృదయ ముఖ తాలు పూర్వాంగంబు (ల)నియెడు స్థానంబులే షడ్జాదిజననస్థానంబులు. ఉదయ, మధ్యాహ్న, అపరాహ్ణ, [2]అస్తమయ, పూర్వరాత్రి, మధ్యరాత్రి, నిశావసానంబు లనియెడునవి షడ్జాదిస్వరోత్పత్తికాలంబులు. మయూరధ్వని, రిషభధ్వని, అజధ్వని, సింహధ్వని, కోకిలధ్వని, జాత్యశ్వధ్వని, మదగజధ్వను లనియెడు నాషడ్జాదిస్వరధ్వనిభేదంబులు. ఆర్ద్ర, పూర్వాషాఢా, రేవతీ, విశాఖ, మూల, అనూరాధ, మఖ ఇవిమొదలగునవి షడ్జాదిజన్మనక్షత్రంబులు. అమావాస్య, త్రయోదశి, పంచమి, అష్టమి, సప్తమి, తదియ,

---

1. నొంకారంబై యె 2. సప్తమయ

నవమి ఇవిమొదలగువవి. షడ్జాదిస్వరతిథులు. అంగీరస, భృగు, కశ్యప, వసిష్ఠ, నారద, అత్రి, కపిల మహాఋషులు క్రమంబున నా షడ్జాదిస్వరఋషులు. బ్రాహ్మీ, మాహేశ్వరీ, కౌమారీ, వైష్ణవీ, వారాహీ, మాహేంద్రీ, చాముండీ యనియెడు నివి షడ్జాదిస్వరాధిదేవతలు. అరుణాబ్జ, కజ్జల, హేమ, నీలోత్పల, కృష్ణ, శ్వేత, బహువర్ణంబు లనియెడు క్రమంబున నాషడ్జాదిస్వరవర్ణంబులు. షడ్జ మధ్యమ పంచమంబు (ల)నియెడు మూడును బ్రాహ్మణజాతి. రిషభ ధైవతంబు లనియెడు రెండును క్షత్రియజాతి. గాంధారనిషాదంబు లనియెడు రెండును వైశ్యజాతి. వేరే అంతరకాకలి యనియెడు స్వరంబులు శూద్రజాతి. శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, భీభత్సంబు లనియెడు క్రమంబున నా షడ్జాదిస్వరరసంబులు. ఆయుర్వృద్ధి, సౌభాగ్య, శోభన, సువర్ణ లాభ, పాపక్షయ, ఐశ్వర్య, కార్యసిద్ధు లనియెడి క్రమంబున నా షడ్జాదిస్వర ఫలంబుల నిశ్చయించి;

శ్రుతివివేకము

మఱియు గంహతి, నిష్కళా, గూఢా, నిష్కళ లనియెడు నాల్గు శ్రుతులును షడ్జస్వరంబువలన బుట్టినవి: మధుర, యావళి, యేకాక్షరి, యనియెడు నీమూడు శ్రుతులును రిషభస్వరంబునందు జనియించినవి; భృంగజాతి, పరంగిత లనియెడు నీరెండు శ్రుతులును గాంధారస్వరమున నుదయించినవి; రంజని, పూర్ణి, అలంకారిణి, వాంసి యనియెడు ఈనాల్గుశ్రుతులును మధ్యమస్వరంబున కలిగినవి; రేణుకి, లలితా, తస్తువాంసి, స్వరవాంసు లనియెడు నాలుగు శ్రుతులును పంచమస్వరంబు(న) నైనవి; భాషాంగి, వర్తకి, సంపూర్ణ లనియెడి మూడు శ్రుతులును ధైవతమున బుట్టినవి; ప్రసన్న, సర్వవ్యాపు లనియెడు నీరెండు శ్రుతులును నిషాదస్వరమున నుద్భవించినవి. ఇవ్విధంబున సప్తస్వరంబుల వలన నిరువదిరెండు శ్రుతు లాయె ననుచు *ప్రమాణించి; మఱియు స్ఫురిత,

*ఇందలి శ్రుతులకును సంగీతశాస్త్రమందలి శ్రుతులకును చాలభేదము కన్పడుచున్నది. సంగీత రత్నాకరమున బేర్కొనబడిన 22 శ్రుతులును స్రీకిందగనిన విధముగనున్నవి.

(1) తీవ్రా (2) కుముద్వతీ (3) మందా (4) ఛందోవతీ (5) దయావతీ (6) రంజనీ (7) రతికా (8) రౌద్రీ (9) రక్తి (10) క్రోధ (11) వజ్రిక (12) ప్రసారిణి (13) ప్రీతి (14) మార్జని (15) క్ష్మా (16) సందీపని (17) ఆలాప (18) మదంతిక (19) రోహిణి (20) రమ్య (21) ఉగ్ర (22) క్షోభిణీ.

ప్రమిత, దీర్ఘ, లళితోద్భవ, గురుస్త్రిత, ఉల్లాసిత, ఉల్లోలిత, కంపిత, సూక్ష్మిత, దీర్ఘిత, దీర్ఘలోలిత, లీలాచలిత, లీలాదీర్ఘ, దీర్ఘలాలిత, ప్రస్తుత, కాందిత, ఊర్జిత, క్షిప్త, హత, ఆక్షిప్త, సముల్లాసిత, కోమలంబు లని(యె)డు నిరువదిరెండు శ్రుతిగమకంబులు; కంపిత, స్ఫురిత, లీన, త్రిభిన్న, సప్తథ, ఆందోళిత, ఆహాతంబు లనెడియేడును దేశిగమకంబు లనుచు [1]నెఱుంగుచు;

రాగగీతాదుల లక్షణవివేకము

ఇవ్విధంబున చెప్పంబడిన స్వరశ్రుతిగమకంబు లని(యె)డి(వాని)యందు పుట్టిన గీతంబు లెట్లనిన— స్వర, సుస్వర, సురాగ, మధుర, అక్షర, అలంకారంబు లని(యె)డి ఆరులక్షణంబుల గలదై యుండును. ఆ రాగోత్పత్తికి షడ్జగ్రామ, మధ్యమగ్రామ, గాంధారగ్రామంబు లను గ్రామత్రయంబు గలదు. అందు గాంధారగ్రామంబు దేవలోకంబున వర్తించును. తక్కిన రెండు గ్రామంబులు మర్త్యలోకంబున వర్తించును. అందు ధైవత, నిషాదిని, షడ్జకేసరి, షడ్జదివ్యావతి, షడ్జమధ్యంబు లని(యె)డి నియ్యయిదును షడ్జగ్రామంబువలన నైన రాగంబులు. గాంధారి, రక్తగాంధారి, మధ్యమగాంధారి, దివ్యావతి, మధ్యమదివ్యావతి, పంచమగాంధారి, పంచమేంద్రి, నందయంతి, కర్మవ్యభిచారి, కౌశిక లని(యె)డు పదియును మధ్యమగ్రామంబు[2]నం దైన రాగంబులు. ఈక్రమంబున గ్రామ ద్వయంబువలన పదిహేను రాగంబులు పుట్టె నని పరికించి;

[3]మఱియును శుద్ధ, భిన్న, గౌడ, అష్టసాధారణ, సప్తసాధారణ, షట్స్వరంబు లని(యె)డు నారు జాతులందు షడ్జగ్రామ, మధ్యమగ్రామ, గౌడపంచమ, కౌశిక, సాధారణ, మాళవకౌశిక లని(యె)డు నారు శుద్ధజాతివలన నైన రాగంబులు. భిన్నషడ్జ, భిన్నతాన, భిన్నకౌశిక, మధ్యమభిన్నంబు లని(యె)డు నీనాల్గు భిన్నజాతివలన నైన రాగంబులు. గౌడపంచమ, గౌడకౌశిక, గౌడమధ్యమ లని(యె)డు నీమూడును గౌడజాతివలన నైన రాగంబులు. షడారః షడ్గరాగ, మాళవి, పంచమాళవి, కౌశిక, తక్కకౌశిక, సౌవీర, హిందోళంబు

1. నెనుంగుచు 2. నందైనరాగంబువిక్రమంబున 3. మరియునశుద్ధ

అని(యె)డు నీయెనిమిది అష్టసాధారణంబులవలన నైన రాగంబులు. [1]నర్తకి, కుంభషడ్జ, కౌశికభ్రమమాళ, పంచభ్రమమాళ, పంచమగాంధారి, రూప, సాధారణంబు అనియెడి ఏడును (సప్త)సాధారణజాతివలన నైన రాగంబులు, తక్క, సైంధవ, పంచమ, షడోవ, దేవగుప్త, గాంధారగుప్త, కౌటికగుప్త, ఉపాంగంబులని(యె)డు నీయెనిమిదియును షట్స్వరజాతియం దైన రాగంబులు. ఇవ్విధంబున నారుజాతులవలన ముప్పదియారు రాగంబు లుదయించె నని విధించి;

మఱియు రాగాంగ భాషాంగ క్రియాంగ ఉపాంగంబు లని(యె)డు నాలుగంగంబులయందు మధుమాధవి, శంకరాభరణ, హిందోళ, బంగాళ, గుండక్రియ, శ్రీరాగ, సాళగ, అభ్రపంచమ, దీపి, ఘంటారాగ, గుజ్జరి, సోమరాగ, ధన్యాసి, దేశి, దేశాక్షి, మాళవశ్రీ, వరాళి, నాగవరాళి, నాగదీపి, కర్ణాటకబంగాళంబు లని(యె)డు నిరువదియును రాగాంగంబులవలన నైన రాగంబులు. కౌశిక, వేళావళి, శుద్ధావళి, కామోది, నాట, మనోహారి, లలిత, ఆందోళి, గౌడి, సైంధవి, నాగధ్వని, ఆహారి, త్రావళి, శుద్ధాహారి, కాంభోజి, శ్రీకంఠ, దక్షిణాదిత్య, డోంబాక్రియ, గద్రాష్ట్రి, సైంధవి, పౌరాణి, భిన్నపౌరాణి, చక్రమాళి, మధుకరి, కాళింది, పుళింది, తరంగి, మేఘరంజి, కురంజి, శుద్ధవాహిని, ప్రథమమంజరి, నటనారాయణి, ఫలమంజరి, సయశోధకు లని(యె)డు ముప్పదినాల్గు భాషాంగంబులవలన నైన రాగంబులు. నీలోత్పలిని, ఏకచ్ఛవి, జోహారి, ఉత్పలిని, కనరికి, గీతి, ఛాయ, తరంగిణి, గాంధారి, కొలికి, కక్కళి, నాదోత్తరి, వసంత, భైరవి, సారంగభైరవి, గంధికామోది, సింహావళి, కౌముది, దేవాళ, నాదిత్తరి, వసంతబంగాళ, ఉపాంగంబు లని(యె)డు నిరువదిరెండు క్రియాంగంబులవలన నైన రాగంబులు. (వరాళి), సింధువరాళి, కన్నడవరాళి, ప్రథమవరాళి అని(యె)డి యీనాలుగును ఉపాంగవరాళులు. (గుజ్జరి), మహారాష్ట్రగుజ్జరి, సౌరాష్ట్రగుజ్జరి, దక్షిణగుజ్జరి యని(యె)డు నీనాలుగును సాంగగుజ్జరులు. (గౌళ), కర్ణాటగౌళ, దేశిగౌళ, తురుష్కగౌళ, మాళవగౌళ, సౌరాష్ట్రగౌళ, ద్రావిడగౌళ లని(యె)డు నియ్యేడును ఉపాంగగౌళలు. [2]ఛాయాతోడి [3]తురుష్కతోడి యీరెండును [4]తోడిఉపాంగంబులు. మలహారి, భైరవి యీరెండును

---

1. నర్తకిక 2. ఛాయాతుండి 3. తురుష్కతుండి 4. తొండి

సాళగోపాంగంబులు. గోరి, కామకీర్ణి యీరెండును నాట ఉపాంగంబులు. సాళంగనాట, ఘల్లరకురంజి యీరెండును లలితఉపాంగంబులు. కోలాహల, రామక్రియ యీరెండును రామక్రియ ఉపాంగంబులు. దేవక్రియ, త్రినేత్రకి, భూళాక్రి యీమూడును కోలాహలంబు లుపాంగంబులు. ఇవ్విధంబున చతుర్విధాంగంబున నూటారురాగంబు(లు) జనించె, నీప్రకారంబున గ్రామ జాతి యంగంబులను నీతివిధంబున నైన నూటయేఁబదియేడు రాగంబుల పరామర్శించి;

మఱియు సమస్తరాగంబులలోన రామక్రి(య), భూపాళి, వసంత, నాట, సాళంగ, బౌళి, గుజ్జరి, భైరవి, గుండక్రి(య), మలహారి, ధన్యాశి, లలిత, ఫలమంజరి, బంగాళ, దేశి, దేవగాంధారి, మేఘరంజి, కురంజి, శ్రీరాగ, ఆహరి, పాడి, గౌళ, సింధురామక్రియ, శంకరాభరణ, [1]భల్లకి, దేశాక్షి, వరాళి, రేవగుప్తి, మంగళకౌశిక, నారాయణి, ఆరభి యనియెడు నీముప్పదిరెండు రాగంబులు లోకప్రసిద్ధంబై యుండును. అందు [2]మొదలిటి యెనిమిదిరాగంబులు పురుషరాగంబులు. తక్కిన యిరువదినాల్గు రాగంబులు క్రమంబున నొక్కొక్కటికి మూఁడేసి [3]స్త్రీరాగంబు లనుచు నభ్యాసంబు సేయుచు;

మఱియు వసంతభైరవి, శాంతమలహారి, నాదరామక్రియ ఇవి రామక్రియ మిశ్రరాగంబులు. ముఖారి, హిందోళ, వసంత ఇవి వసంతమిశ్రరాగంబులు. నాట, ఆహరినాట, సారంగనాట, హంవీరనాట, గుజ్జరినాట లని(యె)డు నివి పంచవిధనాటలు. సౌరాష్ట్రగౌళ, మాళవగౌళ, కేదారగౌళ, ఛాయాగౌళ, కన్నడగౌళ, వసంతగౌళ, ప్రతాపగౌళ, మోహనగౌళ లని(యె)డు నీయెనిమిది గౌళలు సాళంగమిశ్రరాగంబులు. మేచబౌళి బౌళిమిశ్రరాగం బగు. గుమ్మ కాంబోది, తెలుగుకాంబోది యీరెండును కాంబోదిమిశ్రరాగంబులు. శోకవరాళి, వసంతవరాళి, జోనగవరాళి, పత్రవరాళి, ప్రతాపవరాళి, లక్షణవరాళి, నాగవరాళి యనియెడు నీసప్తవరాళులు, నివి మొదలగు సకలమిశ్రరాగంబుల నారసి;

మఱియు నత్యుత్తమరాగంబులయందు శుద్ధ, మిశ్ర, సంకీర్ణ భేదంబుల విభాగించి, గ్రామవర్జ్యంబుల పరీక్షించి, నేజనకంబులఁ గని, కౌద్రళ, బొంబాళ,

---

1.భల్లటి 2. మొదలివి 3. శ్రీరాగంబులనుచు

నారాట, [1]మి(శితంబు లని(యె)డు చతుర్విధసుస్వరంబుల [2]పరిధవించి, ఆళాప, భజావణి, తాయి దప్పక, నాదావతి, నందావతి, భద్రావతి, వినయావతి, భోగావతి, యనియెడు నీయైదువిధంబుల నాలాపించెడు పద(క్రమం బగు గౌడీ, విదర్భి, పాంచాలి యనియెడు రీతి(త్రయంబునుం గూడి, దరు, పరి, వికృతి, విందానం బను చతుర్విధ [3]దండెలయందు రంగు రక్తి రీతి కనిపించి, కంపిత, చించిత, అనునాసిక, శిరోద్గత, కంఠదూషణ, విక్లిష్ట, నీరస, నిష్ఠుర, నిస్సార, చిత్రాంత, (శుతివర్జిత, కాకస్వర, (ప్రయాణి, అసమాన, తాళహీనంబు లనియెడు పదిహేను స్వరదోషంబులఁ బొరయక పాడి మోహింపజేయు గాయకులును:

వాద్యవివేకము

మఱియు తంత్రి కట్టి వాయించే వీణాదికంబులు తత మనంబడును. చర్మంబు గట్టి వాయించే నావజంబు మొదలగునవి ఆనద్ధ మనంబడును. ఊది వాయించే వేణువు మొదలగునవి సుషిర మనంబడును. కంచుతాళంబులు మొదలగునవి ఘన మనంబడును. ఇట్లు చతుర్విధవాద్యభేదం బగు. కాహళ, పటహ, శంఖ, భేరీ, జయఘంటి(క) లనియెడు పంచవిధవాద్యవాదన[4]విచక్షణులును; మఱియు విపంచిక, చిత్రకి, చిత్రఘోషావళి, లకులాప్తి, కూర్మిక, కుబ్జిక, పరివాదిని, కిన్నరి, తుంబురువీణ, తిపతి, రావణహస్త, చకన, [5]వల్లకి, ఆళావని, అనావిద, [6]కాశ్యపవీణ, (బ్రహ్మవీణ, సారంగవీణ, సరవీణ, ఆకాశవీణ, అంతరవీణ, రుద్రవీణ యనియెడు నిరువదిరెండువిధంబుల తంత్రీవాద్య(క్రమ మనియెడు *దుక్కటి గీతానుగంత, (శుతానుగంత, వీణానుగంత లనియెడునవి అయిదువిధంబులై యుండును. అందుల జాతిముఖ మొదలైనవి (ప్రమాణించి ఆయారాగానుగుణంబుగ మేళవించి తంత్రులనుం బెరసి సప్తస్వరభేదంబుల నెఱింగి జన్యజనకంబు లరసి, వినియెడువారి చెవులకు చవులు పుట్ట వాయించు తంత్రీ[7]వాద్యవేదులును;

మఱియు అష్టాదశాంగుళ, సప్తదశాంగుళ, షోడశాంగుళ, పంచదశాంగుళ, చతుర్దశాంగుళ, (త్రయోదశాంగుళ, ద్వాదశాంగుళ, ఏకాదశాంగుళ, దశాంగుళ,

---

1. మి(శతంబు 2. పరికవించి 3. దండ్యలయందు 4. విచక్షణులను.
5. వెల్లకి 6. కాస్య(పవీణ *ఇట (గ్రంథపాతము గాబోలు 7. వాద్య వేద్యులను

నవాంగుళ, అష్టాంగుళ, సప్తాంగుళ, షడంగుళ, పంచీకృతాంగుళ, చతురంగుళ, త్ర్యంగుళ, ద్వ్యంగుళ, ఏకాంగుళ ప్రమాణంబు గలిగిన జాతివాస, సజాతివాస, సుకుమారికావాస, పక్షవాస, భువనవాస, శ్వేతవాస, ఆదిత్యవాస, రుద్రవాస, హరివాస, విధివాస, దిగ్వాస, ఋషివాస, కుమారవాస, అఘోరవాస, త్రిపురవాస, శివశక్తివాసంబు లనియెడి అష్టాదశవిధ వాసంబుల లక్షణంబుల నెఱింగి, ఈజాతిముఖంబుల కల మైనంబున కీలించి ఫూత్కారంబున యాలాపాలాపంబులకు వ్యాప్తిముఖం బగు నిరువదినాల్గువిధంబుల సరిగమపధని యను సప్తసప్త స్వరాక్షరంబుల నారోహావరోహంబులు మొదలగు నలువదియారు భేదంబుల నెఱింగి యాలాపించి వినుపించు భాసురతరవాగ్విలాసినులును;

మఱియు శుద్ధ, సాళంగ, సంకీర్ణ, రమణు లనుచు చతుర్విధ మృదంగంబుల మేళవించి, కత్తర బొట్టగవాది భేదంబు లనువదించి త్వంత్య, ఆలింగ్య, ఊర్ధ్వకంబు లనియెడు త్రివిధక్రమంబుల నెఱింగి పలికించెడు కడు జాణ లైన మృదంగవాదకులను; మఱియు కందావుజ, పటావుజ, కుడుపావుజ, అడావుజంబు లనియెడు నాల్గువిధంబుల యావుజంబుల వాయించెడు అవుజకారులును;

తాళవివేకము

మఱియు తకారంబు రుద్రుండు, లకారంబు పార్వతి, యయ్యుభయసంపుట మను నాదం బీశ్వరుం డగును. ఆతాళంబుల రెంటికూటమి * యనునది యొక ద్రుతం బగు, ఆద్రుతంబులు రెండు గూడ నొకమాత్ర యగు, ఆమాత్రలు రెండు గూడ గురు వగు, ఆగురువులు మూడు గూడ ప్లుతం బగు, ఒకప్లుతంబును ఆప్లుతంబున సగము కూడ నాలుగున్నర మాత్ర యగు, నది విరామమాత్ర యనంబడును. ఇవ్విధంబున మాత్రలు హెచ్చిన సూక్ష్మనిమిషార్ధమునకు వ్యంజన కాల, అతీత, అనాగత, వర్తమానంబులచే క్రియాకారంబు లేకం బై తాలోత్పత్తి యాయె ననుచు తాలోదయంబును నెఱింగి, మఱియు నాతాళంబుల కాల, మార్గ, క్రియ, అంగ, జాతి, గ్రహ, కళ, లయ, యతి, ప్రస్తారంబు లనియెడు దశప్రాణంబుల నరయుచు, మఱియు ధ్రువ, మఠ్య, రూపక, ఝంప, త్రిపుట, అట, ఏక, చచ్చపుట, చాచపుట, షట్పితాపుత్ర, చధ, ... సవ్యాచిత,

---

* ఇట గ్రంథపాత మగు కాబోలు

సమ్మిశ్రిత, యశజోబిడ, గార్హ్యాధక్క, యెడధక్క, సరకరణ, పాఠకరణ, పిండకరణ, క్రౌంచపద, కలహంస, ఆదిలలిత, మత్తమాతంగ, ఫలచక్రి, ఆస్థాన మంటప, మయమందత, యేకరస, రచ్చ, ఉత్తరపాణి, పంచపాణి, సంకృష్ట, ఖంజ, ఆఖండిత, విలంబిత, కుటిల, చతురశ్ర, ఖండ, వృద్ధ, ఉపవృద్ధ, సుభద్ర, సంగత, ప్రచ్ఛన్నాలయ, చాచిల్యాణ, గొద్దెయాణ, ధ్రువలయ, జొంబాయార, హరిణి, విషయ, విద్యాధర, మతంగ, బ్రహ్మనందన, సరస్వతీకంఠాభరణ, ఆదిమత్యయ, జంపమత్యయ, సకమత్యయ, మానమత్యయ, పూర్వకంకాణ, ప్రశస్త, కోకిల ప్రియ, సింహానందన, సింహవిక్రీడిత, సింహనాద, సప్తముద్రిక, భయాళంబు లని (యె)డు నివిమొదలగు నూటొక్క తాళం బెట్లనిన— భంగతాళ, ఉభయతాళ, విభంగతాళ, వితాళ, శుద్ధతాళ, అనుతాళంబు లని(యె)డు షడ్వర్గసంఖ్యాభేదం బై యుండునని చెప్పంబడిన భరతశాస్త్రపరిణతు లగు తాళధరులును;

నాట్యవివేకము

మఱియు నాటకంబునందు దినదినంబునకు నభినయించదగిన రసభావసం విధానఆశ్రయంబు లనియెడు ప్రబంధాంశచతుష్టయంబులం దెలిసి, ముఖ, దృష్టి, హస్త, పాదంబుల [1]యభినయ సల్లక్షణంబులు తప్పక, మీఁద ముఖరసంబె పోవంబు, నేత్రవిలాసంబు భావం బగు, పదన్యాసంబు విలాసం బగు, భ్రూవిక్షే పంబు విభ్రమం బనంబడు, నీచతుర్విధమోహనంబులు యావదియును శుద్ధదేశీ యంబు లనియెడు మార్గద్వయంబున నంగంబు గాని తాండవ నాట్య నృత్య లాస్య గుండిల పెక్కణ లచ్చణ ఆసరిపాత్ర సుపాత్ర సర్వతోభద్రంబు లనియెడు దశవిధపాత్రలం జూపి రంజింపసేయు నర్తకనర్తకీజనంబులును; మఱియు నివ్విధం బున గీతానుగుణ్యం బగు వాద్యానుసారం బగు నృత్తగీతవాద్యంబు లనియెడు తూర్యత్రయంబు మొదలగు సంభ్రమంబుల నింపు వడసి, అనంతరంబున ఆందోళన, వస్త్ర, ఆభరణ, వాహన, రాజ్య, వధూ, కర్పూర, తాంబూలంబు లనియెడు త్యాగాంగసప్తకసంయుక్తు లనం బరఁగి సమస్తసముద్రాధీశ్వరు లై ప్రజాపాల నాదిసద్గుణసంపన్ను లనం [2]దగుచు వర్ధిల్లి దశదిగ్భరితపుణ్యకీర్తివంతు లగుచు రాజ్యంబులు జేయుచుండుదురు.

---

1. యభినవ 2. దగురిల్లి

భరతఖండవివేకము

మఱియు వారలలో సగరచక్రవర్తికి అఱువదివేలు కొమారకులు. వారొక అశ్వమేధయాగంబున నాదక్షిణసముద్రంబు మొదలుగా నెనిమిదివేల యోజనంబుల వెడలుపు నరువదివేల యోజనంబుల నిడుపును నందు పూర్వపశ్చిమోత్తరావధిగా త్రవ్వి కట్టలు గట్టిన భూములలో నాసముద్రోదక(ంబు) నావరించిన నాకట్టలే పూర్వాదిగా నింద్రద్వీప, కుశద్వీప, తామ్రద్వీప, గభస్తిమద్ద్వీప, నాగద్వీప, సౌమ్యద్వీప, గంధద్వీప, వారుణద్వీపంబు లెనిమిది ద్వీపంబులైనవి. ఎల్లను ప్రత్యేకం బొక్కొక్క వెయ్యియోజనవిశాలంబులు గల వగుచు మ్లేచ్ఛాదిహీన జాతులు త్రివిధంబు(ల కాస్పదంబు) లై యుండును. మఱియు తక్కిన వెయ్యి యోజనవిశాలం బగు భూమి [1]హిమవత్పర్యంతమును కర్ణికాద్వీపం బను పేరు గలిగి బ్రాహ్మణాదిసకలవర్ణంబులకు నాస్పదంబై యుండును. అందులోపల మర్యాదాపర్వతంబు సపాదలక్షపర్వతంబుల గూడి మున్నూరుయోజనంబుల హిమజలంబులకు లోనయ్యె. తక్కిన హిమసేతుమధ్యప్రదేశంబు యేడునూరుయోజనంబులు ప్రసిద్ధంబై భరతఖండం బనంబడును.

సప్తకులగిరులలో జనించిన నదులు

అందులోపల మహేంద్ర, మలయ, సహ్య, శుక్తివంత, వృక్షవంత, వింధ్య, పారియాత్రంబు లనియెడు సప్తకులపర్వతంబులు గలవు. అందు జనియించిన నదు లెయ్యవి యనిన— త్రిసామ, ఋషికుల్య లనియెడు రెండు నదులును మహేంద్రపర్వతంబునం బుట్టె; కృతమాలిని, తామ్రపర్ణి యనియెడు రెండు నదులును మలయపర్వతంబునం బుట్టినవి; గోదావరి, భీమరథీ, కృష్ణవేణీ, కావేరి, ఈనాల్గు నదులు సహ్యపర్వతంబునం బుట్టిన యవి; తాపి, పయోష్ణ లనియెడు నీ రెండు నదులును వృక్షవంతపర్వతంబునం బుట్టినయవి*; నర్మదా; సురస, ఈరెండు నదులును వింధ్యపర్వతంబునం బుట్టిన యవి. వేధి స్మృతు లను నీరెండు నదులును పారియాత్రపర్వతంబునం బుట్టిన యవి; శతద్రు, చంద్రభాగ లనియెడు నీరెండు నదులును హిమవంతంబునం బుట్టిన వనుచు తెలియం[2]బడెను. మఱియు మలాపహారి, మణి

---

1. హిమవత్పర్యంతరమును *శుక్తివంతపర్వతంబునం బుట్టిన నదు లిట పేర్కొనబడియుండలేదు
2. బడిన

ముక్త, మందాకిని, గోమతి, గంగా, తుంగా, గండకి, కపిలా, కాళిందిని, కౌశికా, కేసరి, సరయు, సరస్వతి, సువర్ణముఖరి, శోణ, అరుణ, భద్రా, నిరంజనా, జాహ్నవీ ఇవి మొదలగు మహానదులు యేనూరును;

మహాక్షేత్రంబులు—అష్టాదశశక్తిపీఠంబులు

మహానంది మొదలగు పుణ్యతీర్థంబు లొక్కకోటియు; శ్రీశైల, సేతు, కేదార, కాశి, కాళహస్తి, కాంచి, కుంభఘోణ, కురుక్షేత్ర, కనకాచల, కకుద్గిరి, అభ్రసభా, అరుణాచల, [1]అదిగ్రామ, అగస్త్యసౌధ, వల్మీక, వృద్ధాచల, గయ, గోకర్ణ, సోమేశ్వర, జల్పేశ్వర, వేదారణ్య, శ్వేతారణ్య, గజారణ్యా, నైమిశారణ్యా, హాలాస్య, నీలకంఠ, మధ్యార్జున, పరాశరక్షేత్రాది మహాక్షేత్రంబు లరువై యెనిమిదియు;

మఱియు వారణాశియందు విశాలాక్షియు, కాంచియందు కామాక్షియు, లంకయందు శాంకరియు, కొల్లాపురియందు మహాలక్ష్మియు, జాలంధరియందు మహాదేవియు, కన్యాకుబ్జమందు కుబ్జికయు, సింహళయందు సింహికయు, చక్రవాటికయందు మాణికేశ్వరియు, పుణ్యక్షేత్రమునందు పూర్ణికాదేవియు, పరవశమందు పార్వతియు, శ్రీశైలమందు భ్రమరాంబికయు, వింధ్యాద్రియందు వింధ్యవాసినియు, కాలక్షేత్రమందు కాద్రేశ్వరియును, యోగినీపురమందు యోగినియు, ఉజ్జయినీపట్టణమందు మహాకాళియు, హిమాచలమందు భీమరూపిణియు, శ్వేతద్వీపమునందు పద్మవాసినియును, సుమేరువందు సుప్రభాదేవియు ననియెడి అష్టాదశశక్తి పీఠంబు లెట్లనిన—

బాలార్కతేజంబులును, త్రినేత్రంబులును, పాశాంకుశచాపబాణకరచతుష్టయంబులును, సర్వాలంకారంబుల మెఱసి త్రిసంధ్యలయందు తమధ్యానపూర్వకంబగు నామజాపులకు భోగమోక్షాదిసిద్ధిప్రదాయకంబులై యుండును. మఱియు నిందు అయోధ్యా మధురా మాయా కాశీ కాంచీ అవంతీ ద్వారవతీ ఈపురంబు లేడును తమ్మాశ్రయించియున్న ప్రాణులకు ముక్తిప్రదాయకంబులై యుండును.

---

1. అద్రిగ్రామ

కాశీక్షేత్రమాహాత్మ్యము

అందులోపల కాశి యొక్క పేరు వారణాశి (యని)యును కాశి యనియును అవిముక్తక్షేత్రం బనియును, అంతర్గేహం బనియును నానావిధంబులై యుండును. అందు మరణం బగు జీవులకాదిసమస్త ప్రాణులకును విశ్వేశ్వరుండు దక్షిణకర్ణంబునందు తారకబ్రహ్మోపదేశంబు చేయుటం జేసి సద్యోముక్తిప్రదం బగు వనియును, మురాభాండేశ్వరాది లింగదృష్టాంతపూర్వకంబుగా వేదాగమపురాణంబుల ప్రసిద్ధం బగుటవలన నా (కా)శి సర్వోత్కృష్టం బగు. తక్కిన యీచెప్పబడిన పుణ్యక్షేత్రంబులు కాశీమరణహేతువు ల(గుట)ం జేసి ముక్తిస్థలం బని చెప్పంబడును.

భారతవర్షమునందలి నానాదేశములు
అందలి ప్రజలు — వారి స్వభావాదికములు

మఱియు నాభారతవర్షంబందు అంగ, వంగ, కళింగ, కొంగ. లాళ, బంగాళ. చోళ, కేరళ, గౌడ, పాంచాల, శృంఖల, కుంతల, నేపాళ, మలయాళ, మాళవ, హైవ, [1]హైందవ, సైంధవ, కొంకణ, ఢేంకణ, కాంభోజ, కలహాతి, కిరాత, ముంగల, మగధ, మారుక, తురుష్క, తిరుకుత్తి, త్రికర్త, ఆర్యావర్త, భోట, మహోట. మరాట, ఆరభట, చేది, చీన, మహాచీన, పర్వక, ఖర్పర, మధ్యరాష్ట్ర. మహారాష్ట్ర, సౌరాష్ట్ర, హూణ, హాస్త్రిక, కాశ్మీర, సౌవీర, శాద్వల, పాండు, పాండ్య, పాస్నిక, యవన, ఆంధ్ర, ద్రవిడ. కర్ణాటక. అంబష్ఠ, మ్లేచ్ఛంబు లనియెడు నేబదియారు దేశంబులై యుండును. మఱియు నాభప్పన్నదేశంబు లెట్లనిన — ప్రత్యేకప్రత్యేకంబులు నగర, పట్టణ, గ్రామ, ఖేట. ఖర్వట, ద్రోణ, మండలాది గ్రామభేదంబులు(ను), స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గంబు లనియెడు రాజ్యసప్తాంగంబులును, జలదుర్గ వనదుర్గ గిరిదుర్గ కృతకావనీదుర్గంబు లనియెడు దుర్గచతుష్టయంబువలన నలంకృతంబులై; ద్వాదశయోజనంబుల కొక్కవిభాగంబు గలిగి; జాతి, రీతి, నీతి, వేష, భాషలు మొదలగు క్రియాభేదంబులు కలిగియుండు.

మఱియు నా భారతవర్షంబందలి బహువిధంబు లగు జనులు కృతాదియుగక్రమంబున జ్ఞానైశ్వర్యతేజోబలాదులచే హెచ్చుకుందులు గలవార లగుచు, కృషి,

1. హిందవ

వాణిజ్య, సేవక, యాచకాద్యనేకవ్యాపారంబులవలన సంపాదించిన కష్టాన్న భోక్త లనంబడి; అశుచి, అనిత్య, అనాత్మ, అసుఖంబులందు క్రమంబున శుచి, నిత్య, ఆత్మా, సుఖంబులనుచు మోహించి, అవిద్యా, స్మిత, రాగ, ద్వేష, అభి నివేశంబు లనియెడు పంచక్లేశంబులచే గాసిల్లి; జ్ఞానవికృతీ భావ, వర్తన వికృతీభావ, మోహనవికృతీభావంబు లనియెడు భావత్రయంబుల వలన భ్రమసి; విత్తేషణ, పుత్రేషణ, దారేషణంబు లనియెడు ఈషణత్రయంబులం జిక్కి; జాతి, వర్ణ, ఆశ్రమ, కుల, గోత్ర, నామంబు లనియెడు షడ్భ్రమలచే విభ్రాంతి జెంది; ప్రాణ బుద్ధి దేహంబులకు క్రమంబున [1]రెండురెం డగు నశన, పిపాస, శోక, మోహ, జరా, మరణంబు లనియెడు షడూర్మ్ములచే పెద్దరికంబు జెడి; తనువ్యసన, మనోవ్యసన, ధనవ్యసన, రాజ్యవ్యసన, విశ్వవ్యసన, ఉత్సాహవ్యసన, సేవకవ్యసనంబు లనియెడు సప్తవ్యసనంబులచే సిగ్గుజెడి; కుల, [2]శీల, ధన, యౌవన, విద్యా, రాజ్య, తపంబు లనియెడి యష్టభాగ్య[3]మదంబులచే మదించి; కృపా, శంకా, భీతి, లజ్జా, జుగుప్సా, కుల, శీల, గర్వంబు లనియెడి యష్టపాశంబులచే కట్టువడి; భూమి, జల, వహ్ని, వాయు, నభో, మనో, బుద్ధి, అహంకారంబు లనియెడి అష్టప్రకృతులం దగిలి; బుద్ధి, సుఖ, దుఃఖ, రాగ, ద్వేష, యత్న, ధర్మాధర్మభావంబు లనియెడు నవవిధగుణంబులచే వ్యవహరించి; అసురవాసన, దైవవాసన, లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన ఇవిమొదలగు ననేకవాసనలచే గాసిల్లి;

మఱియు [4]వ్యోమాదిభూత, శ్రోత్రాదిజ్ఞానేంద్రియ, వాగాదికర్మేంద్రియ, ప్రాణాదివాయు, మానసాద్యంతఃకరణ, కామకర్మతమంబు లనియెడు పురియష్టకంబుల సంచరించి; జ్ఞానేంద్రియ కర్మేంద్రియ చిత్త మనోహంకార విద్యా వాక్ఛక్తు లను షోడశకళలచే వికటంబు లై; జనన మరణ రాగ ద్వేష జరా రుజ మద మోహ స్వేద ఖేద విషాద నిద్రా కాంక్షా క్షుధా తృష్ణా భ్రమ చింతా క్లేశంబు లనియెడు పదునెనిమిది దోషంబులచే దూషితు లగుచు; పరదారగమన, పరద్రవ్యాపహారణ, అభక్ష్యభక్షణ, హింస లను నాలుగు కాయదోషంబు(లవ)లన చండాలాదిహీనయోనులం బుట్టుచు; అనుచితత్వ, నిష్ఠురత్వ, అసత్య

1. రెండండగు 2. చల 3. మందంబులచే 4. వేదాదిభూత

పైశున్యంబు లనియెడు నీనాల్గు వాచకదోషంబులవలన పశుపక్షిజాతంబులం బుట్టి; జనవిరుద్ధకార్యాపేక్ష, అరిష్టచింతన, అన్యసతి అన్యధనకాంక్ష లనియెడు నీ నాల్గుమానసదోషంబులచే శిలావృక్షాదిగుల్మాలై పుట్టి; దేహాభిమాన, మందమతి, అపాయ, జడభావ, నిద్రా, నిషేధకర్మ, ఆలస్య, చపలత్వాది తామసగుణంబులచే నధోలోకంబుల నాశ్రయించి; మద మాన మాత్సర్య నిష్ఠుర నిష్కరుణ కామ కపట కోప కథన కర్కశ శోక లోభాది రజోగుణంబు(ల)వలన మధ్యలోకస్థితు లగుచు; రతి, వివేక, వితరణ, వినయ, దయా, ధర్మాధర్మ, ధైర్య, నిరభిమాన, నిర్ధారణాది సాత్త్విక గుణంబు(ల)వలన నూర్ధ్వలోకంబులం బొందుచు;

మఱియు పూర్వజన్మాంతరంబునం జేసిన సుకృతదుష్కృతకర్మసంస్కార రూపంబులవలన ననేకరూపంబులచే ననేకభవంబులకు బీజభూతం బగు బుద్ధియం దున్న సంచితకర్మంబు లనియెడు కర్మంబులకు లోనౌచు; మఱియు పాపకర్మాధీనంబుచే వ్యాకులంబు గల చిత్తం బనియెడు అధ్యాత్మంబు, ఆసంచితకర్మంబులలో నొక్క దేహారంభంబుం బ్రారంభించి భోగంబుల నిచ్చెడిది [1]ప్రారబ్ధకర్మం బగును. ఆప్రారబ్ధ కర్మభోగానుభవంబునకై చేసిన పాపాదికర్మంబులు ముందరి [2]కాగామికర్మంబు లగును. ఈసంచితప్రారబ్ధాగామికర్మత్రయంబు సుడివడి పాపకర్మాధీనంబుచే వ్యాకులతగల చిత్తం బనియెడు నధ్యాత్మంబువలన పుట్టిన దుఃఖరూపం బగునది యాధ్యాత్మికం బగు. వ్యాఘ్రభుజంగాదికంబు లనియెడు నాధిభౌతికంబువలన పుట్టిన దుఃఖం బాధిభౌతికం బగు. అరిష్టవాతవర్షాదికంబు లనియెడు నాధిదైవంబు వలన బుట్టిన దుఃఖరూపం బాధిదైవికం బగును. ఈ తాపత్రయంబుచే రూపు జెడి;

మఱియు నెనుబదియొక్క విధంబు లగు వాతంబులును, అరువైనాల్గు విధంబుల పైత్యంబు(లు), నేనూటపదేను విధంబుల శ్లేష్మంబు (లు ను), వీటివలన మున్నూటఅరువదివిధంబు లగు రోగరూపదోషత్రయంబులవలన మనికి జెడి; — మతాంతరే — ఎనభై వాయువులున్ను, నలుబది పైత్యంబులును, నిరువది శ్లేష్మం బులు యీదోషత్రయంబువలన మనికి జెడి — మఱియు ఖరవాహనంబు నెక్కి యిక్షుఖండంబు పట్టి పీతవర్ణం బగు కామంబువలన గురుదారాదిగమనంబుల నపేక్షించి; మహిషవాహనంబున నెక్కి దండంబు పట్టి రక్తరూపం బగు క్రోధంబు

1. ప్రారబ్ధకర్మంబ కర్మం బగు 2. కాగామి కర్మంబులకు

వతెనే ఘటించిన ద్రవ్యంబులు చెఱచియు; మార్జారవాహనం బెక్కి సురటి బట్టి తమోరూపం బగు లోభంబువలన నిహలోకపరలోకంబుల నీగి; శుకవాహనం బెక్కి చిల్లకోల పట్టి బహువర్ణం బగు మోహంబువలన నిత్యానిత్యవివేకహీనం బగుచు; సూకరవాహనం బెక్కి యంకుశంబు బట్టి కృష్ణవర్ణరూపం బగు మదంబు వలన నీతి విడిచి, మేఘవాహనం బెక్కి ముసలంబు పట్టి మేఘవర్ణరూపం బగు మత్సరంబువలన పరగుణంబులు నిరాకరింపుచు; నివ్విధంబున మనోవికారరూపం బగు నరిషడ్వర్గంబుచే [1]పరిభవింపబడి;

మఱియు పూర్వదళంబందు పుణ్యామతియును, అగ్నిదళంబున నిద్రాలస్యంబు(లు) ను, యామ్యదళంబున క్రోధబుద్ధియును, నైఋతిదళమందు పాపకృత్యం బును, వరుణదళమందు వినోదంబును, వాయవ్యదళమందు గమనంబును, కుబేర దళమందు రతిప్రీతియును, ఈశాన్యదళమందున ద్రవ్యదానంబును, మధ్యంబున వైరాగ్యంబును, హృదయకమలాష్టగతులచే తిరిగి బడలి; లింగ, ఈశ, సూత్ర, విరాట్, రుద్ర, బ్రహ్మ, విష్ణు, విఘ్నేశ్వర, వీర, కుమార, వృష, భైరవ, మైళార, యక్ష, రాక్షస, గౌరీ, దుర్గా, లక్ష్మి, శారద, మాతృకా, యక్షిణీ, యోగి, మారి మసణి, విప్ర, క్షత్రియ, వైశ్య, గవాశ్వ, మృగ, పక్షి (సర్ప) సాలగ్రామ, పుస్తక, అశ్వత్థ, జల, పాషాణ, కాష్ఠ, మృత్తిక, చిత్ర, పాదుక, గుద్దలి, దేహళి, తృణాది బహుదేవతాభజనలవలన నానాపూజ్యపూజనానుసార(ంబున) బడసి; సకలసంసారులై యుండుదురు.

ఆయుర్వివేకము — జనిమత్కృత్యవివేకము

మఱియు భరతఖండంబునందు జేసిన [2]కర్మంబులవలన పూర్వోక్తం బగు. ఇళావృతాదివర్షాష్టకంబులయందును, మునుపు జెప్పిన ద్వీపాంతరంబులయందును స్వర్గాదిలోకంబులయందును నాయాభోగంబు లనుభవింతు ర(ను)టం జేసి ఈభరత వర్షమే కర్మభూమి, తక్కిన వెల్లను భోగభూము లై నందువలన నాభోగభూము లకు నీకర్మభూమియే కారణ మైనందువలన; మఱి యిందు సకలప్రాణులకును అకాలమరణంబు లేకుండినను విధికల్పితం బగు నాయుష్యంబు క్రిమికీటాదులకును [3]పదేనుదినంబులును, అజంబులకు పండ్రెండు వర్షంబులును, శునకంబులకు పదేను

---

1 పరిభవించి 2. కర్మఫలంబులవలన 3. పదేనుదినంబులకు.

వర్షంబులును, ఆవులకు నిరువది వర్షంబులును, లొట్టిపిట్టకు నిరువదేను వర్షంబులును, మహిషికి ముప్పది వర్షంబులును, అశ్వంబునకు ముప్పదిరెండు వర్షంబులును, గజంబునకు నూఱు వర్షంబులును, పక్షిసర్పంబులకు సహస్రవర్షంబు లాయుష్యంబులు, మనుష్యులకు శతవర్షంబులును; ఆశతవర్షంబులలోపల బాల్య, వృద్ధి, బల, నేత్ర, చర్మ, మతి, శ్రోత్ర, విషయ, ఉత్థాన, పతనంబు లనియెడు పదింటి యనుక్రమంబువలన పదివర్షంబుల కొక్కటి నష్టమైనందువల(న)ను; నిందలి వనితాదివిషయజాతంబులకు తాత్కాలికభోగహేతుత్వ, పరిణామత్వ, నీరసత్వ, అవిచారితరమణీయత్వ, క్షణభంగురత్వాదు(లు గలుగుటంజేసి) స్వప్న ప్రపంచంబుతో సమానంబులై నందువలనను; మఱి యిందున కల వి(షయం)బు లన్నియు ఇంద్రచాప, ఆవర్తవాత, సంధ్యారాగ, హిమ, నీరద, సౌదామినీ, తరంగ, జలాక్షర, వర్షోపల, బుద్బుద, దీపజ్వాలలంబోలె స్థి(రంబులు గాక) చెడుట వలనను, సర్వథా సుస్థిరంబు లేనందువలనను, కన్నులం జూచియు, చెవుల వినియును, తెలిసిన వివేకులు భరతఖండంబందు(న)నే ముందుగా (దివ్య)సుఖరూపంబు లగు దేవత్వంబు లొసంగెడు యజ్ఞంబులను, స పదలొసంగెడు దానంబులును, బ్రహ్మాదిపదవుల నొసంగెడు తపంబులును, సకలైశ్వర్యచిత్తశుద్ధుల నొసంగెడు శివాభ్యాసంబులును, మోక్షంబు నొసంగెడు సమ్యగ్జ్ఞానంబును, లెస్సగా నాచరింపవలయు నని పలుకుట సత్యసల్లాపంబులు.

మఱియు నిట్లు చెప్పబడిన భారతవర్షంబు మొదలగు నవఖండంబుల, విభాగశైలనిబుల యోజనప్రమాణక్రమంబున లక్షయోజనవిశాలంబై మనోహరంబై యుండునది జంబూద్వీపంబు.

శాకద్వీపవివేకము

మఱియు నిట్లు జంబూద్వీపలక్షణంబు వివరించి తక్కిన [1]ద్వీపంబులను అంబుధులను [2]నభివర్ణించెద నదెటనిన— నాజంబూద్వీపపరివేష్టితం బగు నందు లవణసముద్రం బొక లక్షయోజనవిశాలంబై యుండును. అది యెట్లనిన— కమఠ కర్కట జలూక జలకుంభి చక్ర నక్ర మత్స్య మకర బక భేకాదిమహాజలచర ప్రాణులు పదిలక్షజాతులకు నాశ్రయంబై, మౌక్తికమాణిక్యప్రవాళంబుల

1. ద్వీపకదంబులను 2. అభివర్ణించదగినదెట్లనిన

కుత్పత్తిస్థానం బనంబడి, ఫేనతరంగాదులవలన నతిఘోషింపుచు నుండు. మఱియు నాలవణసముద్రబాహ్యంబు నావరించి శుభ్రవర్ణం బగు భూమినిం గల శాక ద్వీపంబు రెండులక్షల యోజనవిశాలంబు గలిగి యుండును. అందుకు మేధాతిథి యనునతం డధిపతి యై యుండును. అతనికి శాంతభయ, శిశిర, సుబోధ, అనంత, శివ, క్షేమక, ధ్రువు లనియెడు నేడ్వురు కుమారకులు. మఱియు వారలకు నాద్వీపంబును నేడుభాగంబులు జేసి పంచిపెట్టిన వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండును. అందలి విభాగశైలంబు లెయ్యవి యనిన— పూర్వాదిప్రదక్షిణం బై (యున్న) గోమేధగిరి, చంద్రగిరి, నారదగిరి, దుందుభిగిరి, సుమనసగిరి, ఆలంబగిరి, వైభ్రాజగిరు లను వీటియందు జనించిన నదు లెయ్యవి యనిన— అనుతప్త, శిఖి, విపాప, త్రిదివ, క్లమహారి, అమృత, సుకృతంబు లనియెడు నియ్యేడు నదులు ఆయాఖండంబుల క్రమంబున [1]బుట్టి సముద్రగాము లగు. ఆఖండంబులం దేడింటియందును నేడేడు కులపర్వతంబులును క్షుద్రగిరినదీ వనాదిశోభనంబు లనంతంబులు గలవు. అందలి జనులు మూడు తాళంబుల యున్నతంబులు గలవార లగుచు కల్పవృక్షఫలాహారంబులచే వింశతిసహస్రవర్షా యుష్యంబుచే జరారుజలు లేక హరనామలింగపూజకు లగుచు వరమైశ్వర్యవంతు లై యుండుదురు.

మఱియు నాశాకద్వీపంబుచు ట్టావరించి క్షీరసాగరంబు రెండు[2]లక్షల యోజనవిశాలం బై యుండును. అది యెట్లనిన— అహల్య, లక్ష్మి, తారాదేవి, సుధా, సుధాంశు, సురతరు, సురధేను, చింతామణి, [3]ధన్వంతరి, ఉచ్చైశ్రవ, ఐరావతాది ముఖ్యవస్తువు లుదయించి మనోహరంబు లై యుండును. అందు దశసహస్రయోజనవిశాలం బగు కనకమణిమయమందిరంబున నారాయణుం డనంతశయనుం డై యుండు.

కుశద్వీపవివేకము

మఱియు నాక్షీరసముద్రంబు చుట్టియున్న నీలవర్ణభూమినిం గల కుశ ద్వీపంబు నాలుగులక్షల యోజనంబుల విశాలంబు. అందుకు వపుష్మంతుం డధిపతి యగును. అతనికి శ్వేత, హరిత, జీమూత, లోహిత, వైద్యుత, మానస, సుప్రభు

1. చుట్టి 2. రెండులక్షణ 3. ధన్వంత్రి

లనియెడు నేడ్గురు కొడుకులు. మఱియు వారికి నీద్వీపం బేడుభాగంబులుగా పంచిపెట్టిన వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండును. అందందలి సీమాపర్వతంబులు పూర్వాదిప్రదక్షిణంబుగా (నున్న) కుముదనగ, ఉన్నతనగ వలాహనగ, కేతునగ, ద్రోణనగ, మహిషాళనగ, కకుద్మంతంబు లనియెడు నగంబులం బుట్టిన నదులు యోగి, తోయ, వితృష్ణ, చంద్ర, శుక్ల, విమోచని, నివృత్తి లనియెడు నేడు నదులును నాయావర్షంబులయందు క్రమంబున ప్రవహించి [1]సముద్రగాము లగును. ఆఖండంబు లేడింటియందును నేడు రేడు కులాచలంబులు సామాన్యగిరి నదీ [2]నందనాదు లసంఖ్యాతంబులు గలవు. అందలి జనులు ఏకతాళ ప్రమాణోన్నతు లై కల్పవృక్షఫలాహారు లగుచు వింశతిసహస్రవర్షాయుష్యవంతు లై జరారుజలు లేక రుద్రనామలింగపూజకు లగుచు [3]నిత్యసుఖు లై యుండుదురు. అందు తాళప్రమాణం బెట్లనిన— నరుల నలువదిజాన లైదుమనుష్యులపొడగగు, నది యొక తాళప్రమాణంబు.

క్రౌంచద్వీపవివేకము

మఱియు నాకుశద్వీపంబు చుట్టి యావరించియున్న దధిసముద్రంబు నాలుగులక్షలయోజనవిశాలం బై యుండు. మఱియు నం దావరించిన కపిలవర్ణ భూమినిం గల క్రౌంచద్వీపంబు యెనిమిదిలక్షలయోజనవిశాలం బై యుండును. అందుకు జ్యోతిష్మంతుం డధిపతి. అతనికి ఉద్భేద, వేణుమంత, స్వైరద, లంబ, ధృతి, ప్రభాకర, కబలు లనియెడు నేడుగురు కొడుకులు. మఱియు వారికి [4]నాద్వీపంబు వేడుభాగంబులు చేసి పంచిపెట్టిన వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండు. వాటి సీమాపర్వతంబులు పూర్వాదిప్రదక్షిణం బగుచు విద్రుమపర్వత, [5]హేమపర్వత, ద్యుతిమంత, పుష్పవంత, కుశేశయ, రత్నపర్వత, మందరపర్వతంబు లనియెడు, నందులం బుట్టిన నదులు ధూతపాపా, శివా, పవిత్రా, సమ్మతి, ద్యుతి దంభా, మహికా, సర్వపాపహర లనియెడు నీయేడు నదులును నావర్షంబందున క్రమంబున చరియించి సముద్రగాము లగును. ఆఖం(డం)బు లేడింటియందును నేడేడు కులాచలంబులును, సాధారణగిరినదీవనాదిపరికల్పితంబు లనంతంబులు

1. సముద్రగామియగు 2. నందనాదిరచలసంఖ్యాతంబులు 3. నిత్యసంఖ్యులై
4. నాద్వీపంబులేడుభోగంబులు 5. హేమపర్వత

గలవు. ఆవర్షంబందలి జనులు త్రితాళప్రమాణోన్నతు లగుచు [1]కల్పవృక్షఫలాహారంబులవలన వింశతిసహస్రవర్షాయుష్యవంతు లగుచు జరారుజలు లేక స్థాణు నామలింగపూజకు లై సదానందు లై యుండుదురు.

శాల్మలీద్వీపవివేకము

అనంతరంబున (నా క్రౌంచద్వీపంబును) చుట్టి యావరించిన ఘృతసముద్రం బెనిమిదిలక్షలయోజనవిశాలం బై యుండు. దాని నావరించిన రక్తవర్ణభూమినిం గల శాల్మలీద్వీపంబు షోడశలక్షలయోజనవిశాలం బగును. అందుకు ద్యుతిమంతుం డధిపతి. అతనికి కుశల, మనోనుగ, వుహోష్మ, ప్రవర, అంధకార, ముని, వరిష్ఠు లనియెడు నేడ్గురు కొడుకులు. వారికి నాద్వీపం బేడుభాగంబులు సేసి పంచిపెట్టిన వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండు. వాటివాటిసీమాపర్వతంబులు పూర్వాదిప్రదక్షిణంబు లగుచు క్రౌంచనగ, వామనగిరి, అంధకారశైలం దివావృత్పర్వత, వివిధశిఖరి, పుండరీకాద్రి, దుందుభిగోత్రంబు లనియెడు వాటి యందు దేవగంధర్వు లుండుదురు. అందందు జనించిన నదులు గౌరి, కుముద్వతి, సంధ్యారాగ, మనోజవ, ఖ్యాతి, పుండరీక, పుణ్యావతు లనియెడు నేడు నదులును నాయాఖండంబుల గ్రమంబున బ్రవహించి సముద్రగాము లగు. ఆఖండంబుల యందు నేడుకులపర్వతంబులును సామాన్యగిరినదీనందనాదివిచిత్రాదులు గలవు. ఆవర్షంబందలి జనులు త్రితాళప్రమాణోన్నతు లగుచు కల్పవృక్షఫలాహారంబుల వలన వింశతిసహస్రవర్షసంఖ్యాయుష్యవంతు లగుచు జరారుజావర్జితు లై [2]భీమేశ్వర నామలింగపూజకు లగుచు [3]సుఖస్వరూపు లై యుండుదురు.

గోమేదద్వీపవివేకము

అనంతరంబున నాశాల్మలీద్వీపంబు చుట్టి యావరించిన యిక్షురససముద్రంబు షోడశలక్షయోజనవిశాలం బై యుండును. అం దావరించిన రక్తవర్ణభూమినిం గల గోమేదద్వీపంబు ద్వాత్రింశల్లక్షయోజనవిశాలం బై యుండును. అందుకు భవ్యుం డనునతం డధిపతి. అతనికి జలద, కుమారక, మరీచక, సుకర, ఉత్తమ, కౌడాకి, విశిష్టు లనియెడు నేడ్గురు కొడుకులు. మఱి వారికి నాద్వీపం బేడు భాగంబులు

1. కలవృక్ష 2. భీమేశ్వర 3. సుఖస్వరూపంబులై

చేసి పంచిపెట్టిన వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండు. వాటి సీమాపర్వతంబులు పూర్వాదిప్రదక్షిణం బగుచు నుదయాచల, జలదాచల, రైవతక, మహీధ్ర, శ్యామాద్రి, అంభోద్రి, అంబికాద్రి, రమ్యకాద్రు లని యేడు. నదులు పాపభయ, మహాపుణ్యా, కుమారి, సుకుమారి, నళిని, వేణుక, జయ లని యెడు నేడు నదు లాఖండంబులయందు క్రమంబున బ్రవహించి సముద్రగాము లగును. ఆఖండంబు లేడింటియందును నేడేడు కులగిరులును క్షుద్రగిరినదీవనాదు లనంతంబులు గలవు. ఆవర్షంబందలి జనులు త్రితాళప్రమాణోన్నతు లై కల్పవృక్ష ఫలాహారు లగుచు వింశతిసహస్రవర్షాయుష్యవంతు లై జరారుజలు లేక విశ్వేశ్వర నామలింగపూజకు లగుచు స్వస్థచిత్తు లై యుండుదురు.

పుష్కలద్వీపవివేకము

అనంతరంబున నాగోమేదద్వీపంబు నావరించిన సురాసముద్రంబు ద్వాత్రింశల్లక్ష యోజనప్రమాణవిశాలం బై యుండు. మఱియు నందు చుట్టి యావరించిన ధవళవర్ణభూమినిం గల పుష్కలద్వీపంబు చతుష్షష్టిలక్ష యోజన ప్రమాణవిశాలం బై యుండును. అందుకు సవనుం డనునతం డధిపతి. అతనికి ధాతకి, సుఖోత్కరు లనియెడు నిరువురు కొడుకులు. వారికి నా ద్వీపంబు రెండు భాగంబులు సేసి పంచిపెట్టిర వారివారి నామధేయంబుల నాయాఖండంబు లుండును. అందందు మధ్యమంబున వృత్తాకారం బగు మానసోత్తరం బను నొక పర్వతం బుండును. అందుపై యక్షరక్షోగరుడగంధర్వాదుల పట్టణంబు లనంతంబులు గలవు. ఆగిరికి ఉత్తరభాగంబు ధాతకి యనునతనిది. దక్షిణభాగంబు సుఖోత్కరుం డనునతనిది. ఆఖండద్వయంబునందును మహానదులును క్షుద్రగిరినదీనందనాది నానారంజనంబులు గలవు. ఆవర్షంబందలి జనులు త్రితాళోన్నతప్రమాణు లగుచు కల్పవృక్షఫలాహారంబుచే వింశతిసహస్రవర్షాయుష్యవంతు లగుచు జరారుజలు లేక సోమేశ్వరనామలింగపూజకు లై సుఖంబున నుండుదురు.

హిరణ్మయభూమి - లోకాలోకవివేకము

మఱియు నాపుష్కరద్వీపం బావరించి స్వాదూదకసముద్రంబు చతుష్షష్టి లక్ష యోజనవిశాలం బై సమస్తమేఘసమూహంబులకు నుదకంబు లిచ్చుచు

సకలలోకోపకారంబై యుండు. మఱియు నం దావరించి సకలదేవతాక్రీడార్థం బగు హిరణ్మయభూమి దశకోటియోజనవిశాలం బై జంఘామాత్రప్రమాణ జలమయం బై నిర్జనప్రదేశం బై యుండు. మఱియు నం దావరించి సుఖసంతతి శాస్పదం బగు సూర్యుని రథచక్రసంచరణస్థలం బనంబడిన తన దక్షిణభాగంబు నందు నాసూర్యప్రకాశప్రవేశంబుచే వెలుంగు, ఉత్తరభాగంబునందు సూర్య ప్రకాశప్రవేశంబు లేమింజేసి తమస్సు గల యందువలన లోకాలోకపర్వతం బను పేరంగల గిరియే కోటగా హిరణ్మయభూమినిం జుట్టి దశసహస్రయోజన విశాలంబును, పంచాశత్సహస్రయోజనోన్నతం బగుచు నుండును. ఆగిరిమీద నాసూర్యరథంబునకు నాతమోభూమిం గల రాక్షసవిఘ్నంబులు రాకుండునట్లుగా నింద్రాదిదిక్పాలకులు తమతమ బలంబులం గూడి కాచుకొని యుందురు. మఱియు నందు కడపట శుద్ధతమస్సునం గప్పియున్న భూమి ముప్పదియయిదు కోట్లును పందొమ్మిదిలక్షలును నలుబదివేలు యోజనప్రమాణభూమి, యందు నిశాచరు లగు రాక్షసు లుండుదురు.

గర్భోదకసముద్రంబు

మఱియు నందు కవ్వల గర్భోదకసముద్రంబు నొక్కకోటియు నిరువది లక్షలయోజనవిశాలం బై యుండును. అందు దక్షిణావర్తశంఖగిరియును తిమితిమింగిలాదిమహాజలచరంబులు(ను) గలవు. ఆతిమింగిలము లనియెడు మత్స్యంబు లొకటినొకటి వీక్షించి బెరసి సంయోగమథనంబు(లను) నాగర్భోదక సముద్రంబు గలగి మేర చెడి సమస్తద్వీపంబులు లోఁగొని జలప్రళయం బగును. అందు మధ్యంబున మహాపర్వతాకారం బగు కమఠం బొక్కటి మెలయుచు నుండును. మఱియు నందు కవ్వల బ్రహ్మాండకటాహాంతం బగు బయలు కోటి యోజన విశాలం బై యుండును. మఱియు నాక్రమంబున యోజనప్రమాణం బెంచి చూచిన జంబూద్వీపంబుమొదలగు ద్వీపంబు(ల) లెక్క యెట్లనిన- ఒకకోటియు నిరువదియేడులక్ష(ల) యోజనప్రమాణం బగు. క్షీరాదిసముద్రంబు లేడింటికి నొకకోటియు నిరువదియేడులక్ష(ల) యోజనప్రమాణం బగు. హిరణ్మయ

భూమి దశకోటి యోజనప్రమాణం బగు. లోకాలోకపర్వతంబు దశసహస్రయోజన ప్రమాణం బగును. ఆ తమోభూమి ముప్పదియయిదుకోట్లును పందొమ్మిది లక్షలును నలువదివేల యోజనప్రమాణం బగును. అందు కవ్వల గర్భాదిసముద్రం బొకకోటియును నిరువదియేడులక్షల యోజనప్రమాణం బగు. మఱియు నందుకవ్వల బయలు ఒకకోటి యోజనప్రమాణంబు.

ఇవ్విధంబున నేఁబదికోట్లును నేఁబదివేలు యోజనంబులకు నొకలక్ష యోజన ప్రమాణం బగు జంబూద్వీపంబునకు మేరుమధ్యం బగు కారణంబున మీదు యేఁబదివేలు యోజనంబులు తోసి మేరువున ంబున బ్రహ్మాండకటాహాంతం బగు భూమి పంచాశత్కోటి యోజనప్రమాణం బగును. ఈక్రమంబున మేరువుయొక్క పూర్వపశ్చిమదక్షిణోత్తరంబులు గూడ బ్రహ్మాండాయతంబు శతకోటి యోజన విశాలప్రమాణం బని నిశ్చితం బై యుండు. ఇది భూలోకస్థితినిర్ణయంబు.

భువర్లోకలక్షణము - సప్తవాయువులు - మేఘసప్తకమును

మఱియు నిక నూర్ధ్వలోకంబుల నిజంబు లెఱింగి యాశ్చర్యపడునట్లుగ వివరించెద నది యెట్లనిన- భూమినుండే ధ్రువమండలపర్యంతం బై పదిహేనులక్షల యోజ ప్రమాణం బై నది భువర్లోకంబు. అందు వాయు వాధారం బగు సమస్త మేఘంబులును, సిద్ధగంధర్వాదుల యాశ్రమంబులును, సూర్యాదినవగ్రహంబులును క్రమంబున నుత్తరోత్తరం బై యుండు నది యెట్లనిన- తద్వాయు వీభూతలంబున నుండి మీద నున్నతంబు యేఁబదియోజనపర్యంతంబు వ్యాపించి [1]భూమిలో గల యోషధులయందున్ను వ్యాపించియుండును. మఱియు నావాయువునం గలిన హాసుం డను వాయువు భూమిని వ్యాపించి సమస్తప్రాణులకును దీపనంబులు పుట్టించి దనుజగమనంబులకును పక్షుల గమనంబులకును నాధారం బై సుఖకరం బగుచు నుండు. మఱియు నావాయువులో నుదయించిన ప్రచేతనుం డను వాయువు తానొక్కొకవేళ సుడిగాలి యగుచు వీచి వృక్షంబుల విఱిచి పావకుని లేపి గ్రహంబులను దహించి సముద్రబడబాగ్నిని మట్టుపరచుచు నుండు.

---

1. భూమిలోగలకలౌషధుల

మఱియు నందుకుమీద శతయోజనాంతరంబున నున్న రేచని యను వాయువు మించువర్ణం బగు మూకం బను మేఘంబుల స్వాదూదకసముద్రంబున కైనను లవణసముద్రంబునకైనను సాగించుకొని చని యాసముద్రోదకంబుల ముంచి యెత్తి మేఘంబులలో నించి భూమినుండి మీద నున్నతంబు నూట యేఁబదియోజనాంతరంబులలో నామేఘంబులను తెప్పలనుంబోలె తేలించి తెచ్చి యాకాశమందు నొకస్థలంబున నిలిపి, మఱియు నందున్న యుదకంబును చల్లు తోలుతిత్తులరీతి చెదరజల్లి వర్షంబులుగా గురిసి, యామేఘంబుల మీఁదికి మునుపటియట్లు తేలించుకొనుచు జని గిరి వన క్షేత్ర గ్రామాది యోగ్యం బగు భూముల చాయలకు దించి తెచ్చి మునుపటిస్థలంబులనే నిల్పి యచ్చటచ్చట వానలైన యామేఘంబుల కాంతి మించు వాయు, వహ్ని, జలసంబంధంబువలన వడగండ్లై యుండును. మఱియు నాస్వాదూదకంబు, విచిత్రం బగు భూమి సంబంధంబువలన రసవిచిత్రంబు లైనట్లు లవణసముద్రోదకం బైనను నాయా బహువాసనామేఘసంపర్కంబువలనను వాయువశంబువలనను స్వాదూదకంబు లగును. మఱియు నేయేదిక్కున వర్షము కురియవల(యు)ను నందందు భూమికి పరువు నెలపొడవున నామేఘంబులు దిగి నిలుచు నని తెలియవలయు.

మఱియు నూటయేఁబదియోజనంబులకు మీద నున్నతంబు నూరుయోజనంబులు, అందులో నేచని యను వాయువు సత్త్వవహం బను మేఘంబువలనం దెచ్చిన యుదకమందు మండూక, మత్స్య, కూర్మ జలూకంబు లగు వర్షంబులును [1]దుర్దినంబులు నై యుండు. మఱియు నందపై నున్నతంబు యేఁబదియోజనాంతరమున నున్న మేఘం బను వాయువు నౌషధం బను మేఘంబువలన దెచ్చిన జలంబులు వర్షించిన భూమిజనులకు తజ్జలపానాదులవలన దుఃఖంబు లగును. మఱియు నందుపై నున్నతంబు యేఁబదియోజనాంతరమునం దున్న అమోఘం బను వాయువు మారుకంబు లను మేఘంబులవలన దెచ్చిన జలంబులు వృష్టి యై ధారుణి ప్రాణులకు ఆజలపానాదులవలన మరణంబు లగును. మఱియు నందుపై నున్నతంబు యేఁబదియోజనాంతరమునం దున్న వజ్రాంగం బను వాయువు

---

1. దుర్దినంబులు

ఫలకాహ్వాయంబు అను మేఘంబులవలన దెచ్చిన యుదకంబులు గురిసిన భూమిం గల సకలవృక్షాదు లెల్లను పల్లవకుసుమఫలభరితంబు లగును.

మఱియు నందుపై నున్నతంబు డేఁబది యోజనాంతరంబం దున్న వైద్యుతం బను వాయువు వైద్యుతంబు అను మేఘసంబంధంబువలన నైన ధ్వనులు, యెక్కడ భూమి[1]యెదురు నాభూమికి నన్నూటయేఁబది యోజనాంతర మందు పుట్టుచు నుండును. మఱియు నందుపై నున్నతంబు డేఁబది యోజనాంతరము(న) నున్న నైవతకం బను వాయువు [2]పుష్టివహం బను మేఘంబువలన దెచ్చి వర్షంబులు వర్షించిన తజ్జలపానాదులవలన పృథివి మనుజులకు పుష్టి గలిగి యుండు. మఱియు నందుపై నున్నతంబు డేఁబది యోజనాంతరము(న ను)న్న [3]సంవర్తకం బను వాయువు రోషదంబు లనియెడు మేఘంబులవలన సలిలంబులు చిలికిన తజ్జలపానాదులవలన ధారుణీప్రజలకు రోగంబులు పుట్టును. మఱియు నందుపై నున్నతంబు డేఁబది యోజనాంతరమందు పిసంవర్తం బను వాయువు క్రోధం బనియెడు మేఘంబులవలన దెచ్చి జలంబులు సోన లైన తజ్జలపానాదుల వలన భూజనంబులకు క్రోధయుద్ధంబు లగును. మఱి యావృష్టివలననే రాక్షస సంహారం బగును.

మఱియు నిదు ధూమ, జ్యోతి, సలిల, మారుతంబు లొక్కటైనది మేఘంబు. ఆమేఘంబువలన వర్షంబులు, అందు మేషాది మీనాంతం బగు పండ్రెండు రాసులును, అశ్విని మొదలగు నిరువదేడు నక్షత్రంబులును తమతమ యధికారం బులు సేయుచుండుదురు. అందులలో నొక్కొక్క నక్షత్రంబునకు నాల్గునాల్గు పాదంబు లగుచు మేషాది యగు పండ్రెండు రాసులలో నొక్కటికి తొమ్మిది పాదంబు లెంచి యిరువదేడు నక్షత్రంబులును నుండును. అందు మేషాదిరాసుల [4]యుదయంబే లగ్నంబు. ఆలగ్నంబు, శుభాశుభరూపంబువలన పూనిక యగు నక్షత్రంబులవలన దేశకాలకర్మవశంబుచే అల్పవర్షంబు లై భూజనులకు అంగాది భోగసాధనంబు లగుచు నావర్షంబు లగును. అందు సూర్యునికి వర్షకిరణధార

---

1. యెదురు 2. పుష్టివహం బగు 2. సంవర్తకం బను
4. ఉదయంబై లగ్నంబు ఆలగ్నంబు అశుభాశుభ

లిం(ద్రునియాజ్ఞను [1]నడుచుచు నుండును. ఇవ్విధంబున వాయుమేఘవృష్టిసౌదామినీ గర్జితవర్షోపలంబు లొండొంటి కధిపతు లని యెఱుంగదగును.

మఱియు నందుపై తొంబదివేలును మున్నూరు యోజనప్రమాణంబులలో నగుచు మోఘ, అమోఘ, వజ్రాంగ, [2]వైద్యుత, రైవతక, సంవర్తక, విసంవర్తకంబు లనియేడు సప్తవాయువుల యాధారంబువలన నుత్తరోత్తరం బగు విచిత్రమేఘాశ్రమంబుచే నొప్పెడు పట్టణంబులు గలవు. అది మొదట—

సప్తపవనాధారమేఘాశ్రయపట్టణంబులు

మోఘం బను పవనాధారం బాశ్రయం బగు పట్టణం బందు ముప్పదివేలు రౌద్రమూర్తు లై కామరూపులు ధూమ్యాదిసకలలోకసంచారులు షణ్ముఖు నారాధింపుచున్న పిశాచదేవతలును, ధనద, భీషణ, కాళిక, భీమరూపి, హాంసిని, పూతిని, ముక్తకేశి, హాహాశి, హారిక, రోధిని, శకుని, ధూమాశి, ఉత్తమ, పింగళి, గోకర్ణి, పంకజి, శ్రీముఖి, తాపతి, కాళరాక్షసి, నందినీ, క్రోధినీ, శాకిని, కామిని, నళిని, మహాకుంభి, వాయవి, చిక్కణి, సుగంధిని, వనదేవి, కుండని ఇవిమొదలగు దేవతలు మర్త్యలోకంబున పదిదినంబులు, పదనకొండు నెలలు, పదారు వర్షంబులు గల బాలకుల గ్రహంబు లై పట్టి బలిభోజనంబులు గొనుచుం(డు)దురు.

అందు అమోఘం బను రెండవపవనాధారం బగు మేఘాశ్రయపట్టణంబందు రుద్రునివల్ల బుట్టిన నీలాంజనఛాయ గల స్థూలకాయంబు లై గజవక్త్రసర్పాభరణంబులు గల ముప్పదిశేలకోట్లు వినాయకు లుండి మర్త్య(లోక)ంబున దుర్మార్గుల సత్కర్మఫలంబు లపహరింపుచుండుదురు.

మఱియు నందుమీద వజ్రాంగం బను తృతీయపవనాధారం బగు మేఘాశ్రయ పట్టణంబందు భిన్నాంజనకాంతియు భీమకాయంబులు గల కోటానుకోటివీరు లుం(డు)దురు. అందు (వారు) భూలోకంబున గల శ్మశానభూతభేతాళమంత్ర

1. నడుస్తున్నందుమ 2. వైద్యుక

సాధకుల ననుసరించి యుండుదురు. వారిలోకంబున గల ఘుడిగ్గాలియందును వీరుల జేసిన రాతిప్రతిమలయందును బలి గొనుచుండుదురు.

మఱియు నందుమీద వైద్యుతం బనియెడు నాలుగవ పవనాధారం బగు మేఘాశ్రయపట్టణంబునందు దేవేంద్రుని యాజ్ఞగల యప్సరస లనియెడు వీరదేవత లుండుదురు. ఈనరలోకంబున గల కర్ముల అగ్ని జల సంగ్రామ గోగ్రహణాదులయందు పరాక్రమంబుచే చచ్చిన మనుజుల నందున్న దేవకన్యక లత్యంతసంభ్రమంబున మణిఖచితవిమానంబులతో [1]కలిసి తిరిగెదరు, అది వీరస్వర్గంబు.

మఱియు నందుమీద రైవతకం బను నయిదవ పవనాధారం బగు మేఘాశ్రయపట్టణంబందు మహాసిద్ధు లుం(డు)దురు. అందు నీభూమిని కొందరు సిద్ధిప్రద మంత్రసాధకుల ననుసరించి యుండుదురు.

మఱియు నందుమీద సంవర్తకం బను [2]నారవపవనాధారమేఘాశ్రయ పట్టణంబందు మూడుకోట్ల విద్యాధరులు మహదైశ్వర్యవంతులై యుండుదురు.

మఱియు నందుమీద విసంవర్త మనియెడు నేడవపవనాధారం బగు మేఘాశ్రయపట్టణంబందు వీణాదివాదనతంత్రసిద్ధులైన పతిసంకులంబు లుండు. ఇవ్విధంబు(న) నీ సప్తపవనాధారం బగు మేఘాశ్రస్థితుల భేదంబు లగును.

దశమారుతాధారమేఘస్థానంబులు

మఱియు నందుమీద నూరుయోజనాంతరంబు నందు దశమారుతాధారంబు వలన మెఱసెడు బ్రహ్మసృష్టిం గల దశమహామేఘస్థానంబు లుత్తరోత్తరంబులై యుండును. అందు [3]మొదటి మారుతాధారంబు గల మేఘస్థానంబందు కశ్యప బ్రహ్మవలన నుద్భవించిన వేరే వృష్టి మెఱుపు వడగండ్లకు కారణం బగు దేవేంద్రుని యాజ్ఞ గల దశకోటివారిధరమేఘంబు లెట్టి దనిన— అధికదళంబులుంబోలె దొంతరలైన ఆవారిధరమేఘంబులును స్వతంత్రగమనంబు లేకుండుటంజేసి

1. కలశితిరిగిన యది వీరస్వర్గంబు 2. నారవపవనాధారాశ్రయమేఘాశ్రయ 3. మొదట

వాయువుతే సాగించి తెచ్చి పూర్వోక్తప్రకారంబున భూలోకంబున వృష్టి గురియించి గాలిపటంబుకై వడి తేలించుకొని పోయి మొదటిస్థానమందు నిలుపుచున్నుండును. ఆమేఘంబు లుండెడు ప్రథమస్థానం బీభూమికి దశసహస్రయోజనాంత మై యుండు.

మఱియు నందుమీద దశసహస్రయోజనాంత ద్వితీయమారుతాధార మేఘస్థానంబందు స్థూలకాయంబులు గల విద్యాధరులును గంధర్వులును విశాల విచిత్రగృహంబుల నుండుదురు. ఆగంధర్వులు దేవగంధర్వు లనియును, మనుజ గంధర్వు లనియును రెండుదెఱంగులై యుండు(దురు). పూర్వయుగంబందు పుణ్యపరిపాకంబువలన సృష్టిప్రారంభమందే తత్పదస్థు లగువారు దేవగంధర్వులు. సృష్టియందు మనుజులు పుణ్యాధీనంబువలన నాపదవిం జెందినవారు మనుజ గంధర్వులు.

మఱియు నందుమీద దశసహస్రయోజనాంత తృతీయమారుతాధార మేఘస్థానమందు వేరేవేరే యాకారంబులు గల వాహనాయుధాదులుం గల యగ్నికన్యక లగు బ్రాహ్మి, మాహేశ్వరి కౌమారీ, వైష్ణవీ, వారాహీ, మాహేంద్రీ, చాముండీ యను సప్తమాతృకలును, కొందఱు రుద్రకన్యకలును, సిద్ధపురుషులును, దేవి, దివ్య యోగి, ధూర్జటి, ధూమాక్షి, ధ్వంసిని, దండధారిణి, మహాయోగి, మేధిని, మారి, మారికా, సిద్ధయోగి, శాంకరీ, కుష్మాంగి, సౌధ, సర్వేశి, ప్రేతాశిని, ప్రేతభూమిణి, ప్రసాదిని, పరమేశ్వరి, క్రోధిని, కంకాళి, కాళరాత్రి, కలహప్రియ, కాకదృష్టి, కామరూపి, కాళి, కింకిని, కపాలి, కౌమారి, విరూపాక్షి, వీరభద్రా, విశ్వరూపి, విశాలాక్షి, వారాహి, వ్యాఘ్రీ, ఉగ్రీ, ఊర్ధ్వకేశి, తాటకి, తుష్టి త్రిపురాంతకి, త్రిపుండ్రధారిణి, రౌద్రి, వేతాళి, రాక్షసి, రక్తాక్షి, భయంకరి, భైరవి, ఖేసురి, భీషణి, లక్ష్మి, లంబోష్ఠి, నిశాచరి, నరభోజని, గణేశి, ఘోరా, ఈశా, యక్షిణి, అధోముఖి, ఢాకిని, చండీ, హుంకారి యనియెడు చౌషష్టి యోగినులు(ను) తమతమ నామోచ్చారణ మాత్రంబున గ్రహాదిసమస్తవిఘ్నంబు లపహరింపుచు నుండు(దురు).

మఱియు నందుమీద దశసహస్రయోజనాంతర చతుర్థమారుతాధార మేఘస్థానమందు ఖడ్గంబును, కారాచూరియు, బాకు, పిడియంబు, చేవిడియంబు,

సానకత్తి, ఈటె, కురుచయీటె, నేజం, బల్లెం, దండం, ఇనుపగుద్దియ, చక్రంబు, చిల్లకోల, వంకి, బాణంబు, పట్టిసంబు, శూలంబు, పిరంగికత్తి, సూఱి, కటారి, కిరుసు, గండ్రగొడ్డలి, పాశంబు, అంకుశంబు, జముదాడి, బల్లకోల, కెట్టాకత్తి ఇవిమొదలగు బహువిధాయుధపాణులై ఘనదేవత లుండుదురు.

మఱియు నందుమీద దశసహస్రయోజనాంతర పంచ(మ)మారుతాధార మేఘస్థానమందు ఇంద్రుని ఐరావతాదిగజంబు లుండును. మఱియు నందుమీద దశసహస్రయోజనాంతర షష్టమారుతాధార మేఘస్థానమందు ఖగేశ్వరుం డగు గరుత్మంతుం డుండును. మఱియు నందుమీద దశసహస్రయోజనాంతరం బగు సప్తమమారుతాధార మేఘస్థానమందు దేవిగంగ దశలక్ష యోజనవిస్తారంబున విచిత్రవర్ణకమలకుముదహంసాదులచే నలంకృతంబై [1]దేవతలను దర్శనస్పర్శన స్నానపానాదులవలన పావనుల జేయుచు నుండును. మఱియు నందుపై దశసహస్రయోజనాంతర అష్ట(మ)మారుతాధార మేఘస్థానమందు [2]ప్రమథగణంబులతో నందికేశ్వరుం డుండు. మఱియు నందుపై దశసహస్రయోజనాంతర నవ(మ)మారుతాధార మేఘస్థానమందు దక్షప్రజాపతి యుండు. మఱియు సమస్తమేఘాశ్రయంబులం దున్నవారల దేహకాంతి రత్నాభరణాదుల కాంతి వలన అందంద విషయప్రకాశముంగాక సోమసూర్యదీప్తుల యపేక్షలు లేక సకలంబును తెలియంబడుచుండు.

సూర్య(భువర్లోక)లోకవర్ణనము — సూర్యతత్పరివారమండలాదివర్ణనము

మఱియు నందుపై దశసహస్రయోజనాంతర దశ(మ)మారుతాధారవిమాన స్థాన మనంబడు సూర్యుని భువర్లోకం బుండును. అందు నీశ్వరుని [3]మా(నసో)ద్భవులైన వీరభద్ర, శంభు, గిరీశ, అజ, ఏకపాద, అహిర్బుధ్న్య, పినాకి, స్థాణు, పశుపతి, భవ, త్ర్యంబకు లనియెడు నేకాదశరుద్రు లుండుదురు. ధాత్రాది ప్రభాసాంతం బగు అష్టవసువులును, ద్వాదశాదిత్యులు మొదలగువారు వర్తింపు చుం(డు)దురు. మఱియు నాస్థానంబు భూమికి లక్షయోజనప్రమాణంబై

1. దేవతలకు 2. ప్రథమ 3. మా (నసో)ద్భవంబైన

యుండును. అందు నాభువర్లోకాధీశ్వరుం డైన సూర్యుండు రథారూఢుం డై మేరువు(న)కు ప్రదక్షిణంబుగా దిరిగి, భూలోకంబునకు దివారాత్రులు నడపుచుండును. అతని రథంబునకు [1]బండి యెనబదివేలు యోజనవిశాలంబును, దాని యంచు సహస్రయోజనంబుల వెడలుపును, అందుకు చీలలు అయిదును, [2]ఆబండి సహస్రయోజనంబుల దళంబును, ఆ[3]బండికి మధ్యమండలి పదివేలు యోజనంబుల దళంబును గల వజ్రవేదికయును, ఆ[4]బండి పూర్వోక్తలోకాలోకపర్వతంబుమీద నాభువరియందు తిరుగునట్లుగా చరియింపుచు నుండును.

అందు నాభిలో బ్రవేశించిన వజ్రమయం బగు నచ్చు పదియారుకోట్ల యోజనంబుల నిడుపును, అందు గల మందంబు యెనిమిదివేల యోజనంబుల ప్రమాణం బగు. గానుగరోలు యాకారంబున మేరువుండును. ఆమేరువు తిరుగణి శంఖంబున కమరియుండును. ఆయచ్చు పైపలక యంచుకు విశాలంబు రెండు వేలయోజనంబుల దట్టంబు. ఆపలకమీద అచ్చుమధ్యంబున విశ్వకర్మనిర్మితం బై విశాలోన్నతవిమానంబు నవరత్నమయస్తంభంబులను, పతాకాదివిచిత్రరచనల నత్యంతశృంగారమనోహరం బై యుండును. ఆమధ్యంబున కనకరత్నమయ దివ్యసింహాసనంబున నాసూర్యుండు తటిని, తాటిని, ధూమ్రా, మరీచి, జ్వాలినీ, రుచి, సుషుమ్నా, భోగదా, విశ్వా, బోధినీ, ధారిణీ, క్షమా యనియెడు ద్వాదశకళాన్వితుం డై, హిమకిరణంబులు మున్నూటముప్పదిమూడును, ఉష్ణకిరణంబులు మున్నూటముప్పదిమూడును, వర్షకిరణంబులు మున్నూటముప్పది మూడును, బీజభూతం బగు నమృతకిరణం బొక్కటియును, నీప్రకారంబున సహస్రకిరణసమేతంబుగ కాలక్రమాత్మకుం డై, హిరణ్మయ కేశనఖరోమంబులును, వరాభయకమలాదికరచతుష్టయంబును, కిరీటకేయూరాంగదకుండలాద్యాభరణ వస్త్రగంధమాల్యంబుల నలంకృతం బగు సింధూరవర్ణనవసహస్రయోజనదీర్ఘ శరీరంబును, సప్తవింశతిసహస్రయోజనవిశాలమండలంబునుం గూడి షట్త్రింశత్సహస్రయోజనవిశాలంబుచే వెలుంగును.

మఱియు నాసూర్యునిరథం బచ్చుకొన నున్న నొగమధ్యంబున నొక గుఱ్ఱంబును, ఆనొగయిరువంకల మూడుమూడు గుఱ్ఱంబులును నీప్రకారంబున

1, 2, 3, 4. బండి

నేడు గుఱ్ఱంబుల సర్పరజ్జువుల బిగియించి, కులాలచక్రభ్రమణంబునుంబోలె ప్రదక్షిణాకారంబుగా దిరుగుచుండును. ఆరథంబు నరుల [1]యుచ్ఛ్వాసం బొక్కటికి నిరువది యొక్క వెయ్యిన్నారునూరు యోజనంబులు నడుచును. ఘడియ ఒక్కంటికి నెనభై యేడులక్షలును నెనభై యారువేల యోజనంబులు నడుచును. ఇవ్విధంబున దివారాత్రులు గూడా నొకదినంబునకు నలభై యారుకోట్లును నరవై యేడు లక్షలును అరువై యారువేల యోజనంబులు నడుచును. ఇవ్విధంబున పగలు ఒక్కంటికి పూర్వాద్రినుండి పశ్చిమాద్రికిం బోయిన నామేరువు మఱుగై పశ్చిమాది పూర్వాంతదిగ్భాగం బెల్లను రాత్రి యగును. ఆమేరువు(న) కుత్తరభాగం బెల్లను పగ లగును. మగుడి పూర్వాద్రికిం జనిన నామేరువు మఱుగైన మేరువు(న) కుత్తరభాగం బెల్ల రాత్రి యగును. దక్షిణభాగం బెల్ల పగ లగును.

దివారాత్రుల స్వరూపవివేకము

మఱియు నిందు దివారాత్రుల స్వరూపం బెట్లనిన— ప్రథమసృష్టియందు పితామహుండు తమోమయం బగు దేహంబు ధరియించి రాక్షసుల నిర్మించి యాదేహంబు విడువ నదే మర్త్యులకు రాత్రి యగు. మఱి(యు) నాబ్రహ్మ సత్వమయశరీరమును ధరియించి దేవతల సృజియించుచు నాశరీరంబు విడిచిన నదే మర్త్యులకు దివం బగు. మఱియు నాచతుర్ముఖుండు సాత్వికతనువు స్వీకరించి పితృదేవతల సృజియించుచు నాదేహంబు విడువ నదే మర్త్యులకు సంధ్యాస్వరూపంబు. మఱియు నాబ్రహ్మ రాజసతనువు గైకొని నరుల గల్పించి యాదేహంబు విడువ నదే మనుజులకు రాత్రింటికి కౌముదీస్వరూపం బై యుండును. ఈప్రకారంబున దివారాత్రుల నడపుచు నాసూర్యుండు తన కడ్డపడిన మందేహు లనియెడు రాక్షసుల సంహరింపుచు నుండును. అంత ఘడియలు, దినంబులు, పక్షంబులు, మాసంబులు, వత్సరంబుల లక్షణంబులు మునుపే చెప్పంబడియెను.

ద్వాదశాదిత్యతత్పరివారవివేకము

ఆసూర్యుండు తిరుగునప్పుడు చైత్రాదిపంద్రెండు మాసంబులయందు క్రమంబున నొక్కరొక్క రధిపతు లగుచు నారథసింహాసనం బెక్కి [2]చరించెడు

1. యుశ్వాసం 2. చెరించెడు

ద్వాదశాదిత్యుల వారివారి సహచరుల నామధేయక్రమవర్ణనంబు లెట్లనిన— ధాత, అర్యమ, మిత్ర, వరుణ, ఇంద్ర, వివస్వంత, పర్జన్య, పూష, అంశుమంత, గభస్తిమంత, త్వష్ట, విష్ణువు లనియెడు క్రమంబున ద్వాదశాదిత్యులు. పులస్త్య, పులహ, అత్రి, వసిష్ఠ, అంగీరస, భృగు, భరద్వాజ, గౌతమ, కశ్యప, క్రతు, జమదగ్ని, కౌశికు లనియెడు ద్వాదశఋషులు క్రమంబున వారివారి గీర్తించు వారలు. వాసుకి, కంక, వీర, తక్షక, నాగ, యేలా, పుత్ర, ఐరావత, ధనంజయ, కర్కోటక, కంబళ, అశ్వతరంబు లనియెడు సర్పంబులు అరథతురగబంధాధికారులు. తుంబురు, నారద, హాహా, హూహూ, విశ్వావసు, అగ్రసేన, వసురర్చి, సర్వాసు, చిత్రసేన, ఊర్ణాహ, ధృతరాష్ట్ర, సూర్యవర్చస్సు లనియెడు ద్వాదశ గంధర్వులు పాడేవారు. కృతస్థల, పుంజకస్థల, మేనక, సహజన్య, ప్రమోచంతి, అనుమోదంతి, విశ్వాచి, ఘృతాచి, ఊర్వశి, పూర్వచిత్తి, తిలోత్తమ, రంభ లనియెడు ద్వాదశాప్సరస్త్రీలు నృత్యంబు సలిపెడువారు. [1]రథభృత్, రథౌజ, రథచిత్ర, రథశ్వ, వృత్త, అరుణ, సుషేణ, సేనజిత్, [2]తార్క్ష్య, అరిష్టనేమి, ఋతచిత్, సత్యచిత్ అనియెడు ద్వాదశ[3]గాములు క్రమంబున సారథులు. ప్రహేని, పౌరుషేయ, వద, దర్ప, వ్యాఘ్ర, క్రూర, ఆపతు్స, వార, విద్యుత్, దివాకర, బ్రహవేత, యజ్ఞవేత లనియెడు ద్వాదశరాక్షసులు క్రమంబున వారివారి మేఁగావలికాండ్లు. మఱియు నంగుష్ఠమాత్రులై సూర్యకిరణంబుల సేవింపుచు గోష్పదాంకితస్థలపరమపవిత్రోదకస్నానపానాదులు గల మహాఋషీశ్వరు లరువదివేలు వాలఖిల్యాదు లాద్వాదశాదిత్యుల సభాసదులు. మఱియు నందుమీద ధ్రువుండు ప్రవహరజ్జునుం బట్టి యారథంబు(ను) నడపుచు నుండు ననియెడిది సూర్యసిద్ధాంతంబు.

చంద్ర తత్పరివార మండలాది వివేకము

మఱియు నాసూర్యునిపై రెండులక్షల యోజనాంతరమునందు చిరలోకవాసు లగు క్రతు, దక్ష, వపుస్సు, [4]సత్యకామ, కాల, దునిరుచ, పురూరవ, ఆర్ద్రవు లనియెడు విశ్వేదేవతలతోడను, అగ్నిష్టంత మొదలగు పితృదేవతలం గూడియున్న చంద్రుం డెట్లనిన— అమృతా, మానదా, పూషా, తుష్టి, పుష్టి,

1. రథభృతు 2. తార్క్ష్య 3. గ్రాముల 4. సత్యకామ

రతి, ధృతి, శశిని, చంద్రికా, కాంతి, జ్యోత్స్న, శ్రీ, ప్రీతి, అంగనా, పూర్ణా, [1]పూర్ణామృతా, కామదాయిని యనియెడు షోడశకళాధరితుం డై, ధవళ వర్ణమయ[2]శరీరుండును సకలౌషధీశ్వరుం డై [3]రంజిల్లుచుండు. అతని రథంబునకు రజతమయశకటంబులు మూడును, నందుకు [4]ముప్పది మొల్లలును, పది యశ్వంబులు. స్ఫటికరజతమయం బగు నారథం బెట్లనిన— సూర్యరథంబునకు ద్విగుణం బగును. అపుష్పకారూఢుం డగు చంద్రుని కిరణంబుల గల యమృతంబు కృష్ణపక్షం బగు పాడ్యమి మొదలు [5]అమావాస్యపర్యంతము అగ్నిప్రముఖ సకలదేవతలును పితృగణంబులును పానంబు సేసిన క్షయం బగు, నాకళలను సూర్యుండు తన సుషుమ్న యను కిరణసూత్రంబున నాచంద్రునికి పాడ్యమి మొదలు పౌర్ణమి పర్యంతంబు దినదినంబునకు వర్ధన బొందింపుచుండును. ఆచంద్రుని రథంబు ధ్రువుండు సంవహం బను వాయురజ్జువుచేఁ బట్టి నడపుచు నుండును.

నక్షత్రమండలము — గ్రహములు

మఱియు నాచంద్రునిపై లక్షయోజనాంతమందు మొల్లపూవుల యుపాధిని తెలుపై చంద్రుని యుపాధిని కాంతిమయం బగు పుష్పకారూఢుం డై నక్షత్ర మండలంబును మీఁద ధ్రువుండు వివహం బనియెడు వాయుసూత్రంబు చేఁబట్టి నడుపుచుండు. మఱియు నానక్షత్రమండలంబుమీఁద రెండులక్షల యోజనాంతమందు పద్మరాగవర్ణంబు గల మంగళుం డుండును. అతనికి ప్రవాళవిమానంబు. అందుకు పగడంపు [6]బండ్లు నాలుగు. గుఱ్ఱంబు లెనిమిది గలిగియుండు. మఱియు నామంగళునిమీఁద రెండులక్షల యోజనంబున కుంకుమవర్ణంబు గల బుధుం (డుం)డు. అతనికి రత్నవిమానంబు. అందుకు పచ్చల[7]బండ్లు నాలుగు. పింగళ వర్ణతురంగంబులు పది గలిగియుండు. మఱియు నాబుధునిపై రెండులక్షల యోజనాంతమందు కాంచనవర్ణంబు గల బృహస్పతి యుండు. అతనికి సువర్ణ రథంబు. అందుకు మాణిక్యశకటంబులు నాలుగు. కుంకుమవర్ణంబులు గల తురంగంబు లెనిమిది యుండు. మఱియు నాబృహస్పతికి మీఁద రెండులక్షల

---

1. పూర్ణమృతా 2. శరీరంబును 3. రంజింపుచుండు 4. మోశలును
5. అమావాస్యపరియంతము అగ్నిప్రముఖాది 6, 7. బండ్లు

యోజనాంతమందు కుందవర్ణం బగు శుక్రుం డుండు. అతనికి రజతవిమానంబు. అందుకు వైడూర్యశకటంబులు నాలుగు. చిత్రవర్ణం బగు తురంగంబులు పది గలిగియుండు. మఱియు నాశుక్రునిమీద రెండులక్షల యోజనాంతమందు అంజన వర్ణంబును క్రోధదృష్టియుం గల శనైశ్చరుం డుండు. అతనికి కప్పు(ర)వర్ణ విమానంబు, నీలవర్ణశకటంబులు నాలుగు, కృష్ణవర్ణాశ్వంబు లెనిమిది గలిగి యుండు.

మఱియు మంగళాదిపంచగ్రహంబులకు మీద ధ్రువుండు వరాహం బను వాయువురజ్జువునుం బట్టి ఋజువక్రగతులుగా నడుపుచుండు. మఱియు నాశని మండలంబుననే క్రమంబున అంజనవర్ణంబును, ధూమ్రవర్ణంబునుం గల రాహు కేతువు లుం(డు)దురు. వారలకు నుక్కురథంబులు. వజ్ర(పు)[1]బండ్లు యెనిమిది తురంగంబు లెనిమిదియును. ఆరాహుకేతువులకు మీద ధ్రువుండు పరివహమనే వాయురజ్జువు చే బట్టి నడపుచుండు. మఱియు నాసమస్తగ్రహంబులలో మునుపు చెప్పిన సూర్యమండలంబునకు నినుమడి చంద్రమండలంబు. వారిద్దరికి సమానంబు రాహుమండలంబు. చంద్రునిషోడశాంశంబు శుక్రమండలంబు. ఆశుక్రుని చతుర్థాంశ హీన మైనది బృహస్పతిమండలంబు. అబృహస్పతిచతుర్థాంశహీన మైనది శని మండలంబు. ఆశనిమండలసమానం బంగారకమండలంబు. అందు భాగంబులో నొకయంశంబు హీన మైనది బుధమండలంబు. ఆబుధునికి సమానం బగు నక్షత్రంబు లలో నూరుయోజనంబులు నెనభై యోజనంబులు యాభై యోజనంబులు వెడలుపు గల మండలంబు లింతేగాని అందుకు కడమయైన నక్షత్రంబులు లేవని కనవలయు.

గ్రహణ సప్తర్షిమండల శింశుమారచక్ర వివేకము

మఱియు నాగ్రహంబుల మధ్యంబున చంద్రసూర్యగ్రహ(ణ)ంబు లగు ననుట యెట్లనిన— నేసంవత్సరమందు నేమాసమం దైనను పున్నమ అమావాస్యల యందు మేషాది పండ్రెండు రాసులలో చంద్రసూర్యులున్న రాశికి రాహువు వచ్చి యోగమైన నాయాగ్రహణంబు లగును. ఆరాసులయందు వర్తింపుచున్న

1. బండ్లు

అశ్విని మొదలగు నక్షత్రంబులలో పాదభేదంబులో గ్రహణంబునకు అంశలు నిశ్చయించునది. మఱియు నాశనైశ్చరునిమీద రెండులక్షల యోజనాంతమందు మరీచి, అత్రి, అంగీరస, పులస్త్య, పులహా, క్రతు, వసిష్ఠు లనియెడి సప్తర్షి మండలం బుండు. ఇవ్విధ ఋన చెప్పంబడిన భూలోకంబుమీద భువర్లోకమందలి సప్తర్షి మండలపర్యంతము విచిత్రంబు లైన స్థావంబు లెల్లను మారుతాధార మేఘాశ్రయం బులు. మఱియు నాసప్తర్షి మండలంబునకు మునుపే చెప్పంబడిన రుద్రలోక పర్యంతంబుగా తోఁచిన స్థానంబు లెల్లను పవనాధారవిమానంబు లని వివేకింపంబడును.

మఱియు నాసప్తర్షి మండలంబుపై లక్షయోజనాంతమందు శింశుమార చక్రం బుండును. ఆశింశుమారుండు మొసలియాకారంబున ధర్మస్వరూపుం డై నందువలన వృషభేశ్వరుం డనంబడి; వాని శిరం బీశ్వరుండు, ధర్మంబు మూర్ధ, బ్రహ్మ ఉత్తరాహనుఁడు, యజ్ఞం బధరంబు, విష్ణువు హృదయంబు, సంవత్సరంబులు గర్భంబు అశ్వినీదేవతలు పూర్వపాదద్వయంబులు, అత్రి మధ్యంబు, మిత్ర వరుణులు అపరపాదద్వయంబులు, అగ్ని వాలంబు మొదలు, ఇంద్రుం డావాల మధ్యంబు, ప్రజాపతి వాలాగ్రంబు, అభయం బావాలంబు తుది యై యుండును. ఆవాలంబు కొనయందు స్తంభకత్వసూత్రంబు విశ్వకర్మనిర్మింపంగ నాధ్రువుం డందుండి మునుపు చెప్పిన యేడువాయుసూత్రంబులం బట్టి యాగ్రహతారకంబుల నడపుచుండును.

స్వర్లోకవివేకము

మఱియు నీప్రకారం బగు భువర్లోకంబుమీద నెనభై లక్షల యోజనాంతంబున స్వర్లోకం బుండును. అందు కర్త యగు నింద్రుం డెట్లనిన— హిరణ్మయశరీరంబును, నేకముఖంబును, చతుర్భుజంబులును, సహస్రలోచనంబులును, వస్త్రాభరణగంధ మాల్యంబుల నలంకృతుం డై, దధీచివెన్నెముక వజ్రాయుధంబు ధరియించి, శచీసమేతుం డై సకలైశ్వర్యసంపన్నుం డై యుండు. మఱియు నాదేవత లెట్లనిన— అజానదేవత లనియును, కర్మదేవత లనియును రెండువిధంబు లై యుండును. అందు సృష్టిప్రారంభంబున [1]నాపదవిం జెందినవారలు అజానదేవతలు.

---

1. నాపకవిం

మనుష్యులు అశ్వమేధాదియజ్ఞంబు లాచరించి తత్కర్మంబులు బొందెదువారు కర్మదేవతలు. ఆకర్మదేవతలు ఇంద్రాగ్నియమబృహస్పతిమొదలైనవార లని యెఱుంగవలయు. మఱియు నాసకలదేవత లెట్లనిన— అమృతమయశరీరంబులును, కందర్పసమానలావణ్యంబులు, అనిమిషలోచనంబులు, అప్సరస్త్రీసంభోగంబులుం గలిగి సుఖులై యుండుదురు. మఱియు వారలు భుజియించు సుధ మొదలగు నాహారంబులు మదజలంబులై పోవు నింతేకాని మలమూత్రంబులై పరిణమింపనేర దని యెఱుంగవలయు.

మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోకవివేకము

మఱియు నాస్వర్లోకంబునకు మీద రెండుకోట్లయోజనాంతమందు మహర్లోకం బుండును. అందుకు మార్కండేయుం డధిపతియై మరీచిమొదలగు మునుల గూడి శివారాధనబలంబున నిత్యత్వంబునుం బడసి సుఖస్వరూపుండై [1]యుండును. మఱియు నామహర్లోకంబునకు మీద నెనిమిదికోట్లయోజనాంతంబగు మీద, జనలోకం బుండు. అందుకు వసిష్ఠాదిఋషీశ్వరులు అధిపతులై యుం(డు)దురు. పితృజహ్నుజనంబులం గూడి తపోరాజ్యంబు జేయుచుండుదురు. అందుగల ఋషుల పితృపితామహులు భూలోకంబున బ్రాహ్మణులకు గోత్రంబులై నందువలన పితృలోకం బనంబడుచుండును. మఱియు నాజనలోకంబునకు మీద పండ్రెండుకోట్ల యోజనాంతంబందు తపోలోకం బుండును. అందుకు బ్రహ్మమానసపుత్రు లగు సనక, సనందన, సనాతన, సనత్సుజాత, సనత్కుమారులను నేవురును నధిపతులై యోగనిష్ఠాపరులై యుం(డు)దురు. మఱియు నందుమీద పదాఱుకోట్లయోజనాంతమందు సత్యలోకం బుండును. అందుకు రజోగుణంబువలన జగదుత్పత్తికర్త యగు పితామహుం డధిపతి యగును. అతం డెట్లనిన— స్వర్ణమయదేహంబును, చతుర్ముఖలోచనాష్టకంబును, యజ్ఞసూత్రంబులును, అక్షమాలికయు, పాశదండకమండలంబునుం గల వామదక్షిణకర చతుష్టయంబునుం గలిగి దివ్యవస్త్రాభరణగంధపుష్పాదులచే నలంకృతుండై [2]మూర్తిమంతు లగు వేదపురుషులును, మరీచ్యాది నవబ్రహ్మలును, సకలముని గణంబులును వాసవాది సకలబృందారకనికరంబులును గొలువ నొప్పుచుండు.

---

1. యుండుదురు 2. మూర్తివంత వేదపురుషులను

సిద్ధపిశాచదేవతాతారతమ్యవివేకము

మఱియు నాబ్రహ్మ కరువదినాలుగు సిద్ధులు గల వదియును, పిశాచాంతాది దేవతాంతరపదవుల తారతమ్యంబులును జెప్పెద నది యెట్లనిన— స్థూలుం డై యుండుట, సూక్ష్ముం డై యుండుట, బాలుం డై యుండుట, యౌవనుం డై యుండుట, [1]వృద్ధుం డై యుండుట, నానాజాతిరూపు లై యుండుట, పృథివీ వ్యతిరిక్తంబుగ తక్కిన భూతచతుష్టయంబుచే దేహంబులు ధరియింపుట, నిత్య సుగంధంబులు సేవింపుట ఇవిమొదలగు నెనిమిదియును పార్థివసిద్ధులు. అవియే పిశాచగుణంబులు. మఱియు జలనిరసంబును జేయుట, భూగమనసదృశజల గమనంబు జేయుట, అనాతురసముద్రపానంబు జేయుట, నిర్జలస్థానంబుల జలంబు గల్పించుట, శిలాదితాడనంబులవలన వ్రణంబులు లేకుండుట, కరపుటమందు సముద్రంబు ధరియించుట, నీరసవస్తువుల రసవంతంబు(ల) సేయుట, అప్పు వెలిగా తక్కిన మూడుభూతంబులచే దేహంబు ధరియించుట, ఈయెనిమిదియు జలసిద్ధులు. ఇందుతోగూడి పూర్వోక్తగుణంబు లెనిమిదియుం గూడి పదారును రాక్షస గుణంబులు. మఱియు శరీరమందు అగ్నినిర్మాణంబును, అగ్నిభయవర్జనంబును, జలమందు అగ్నిస్థాపనంబును, పాణియందు అగ్నిధారణంబును, అన్నాది పచనంబును, అప్రయత్నజగద్దహనంబును, అగ్ని వెలిగా తక్కినభూతద్వయంబుచే దేహధారణంబును, అనియెడు నీయేడును, వేరే యతిసూక్ష్మంబు లై మరుత్తై యుండి అతీత అనాగత వస్తువిచారంబుల యథార్థంబుగా నెఱుంగుటయు ప్రతిభ యగు, ప్రయత్నంబు లేక దూరతరశబ్దగ్రహణంబు శ్రవణం బగు, సకల జనవృత్తాంతజ్ఞానంబు వార్త యనంబడు, ప్రయత్నంబు లేక దివ్యదర్శనమే దర్శనం బగు, దివ్యరసాస్వాదనం బాస్వాదనం బగు, సకలలోకంబులయందలి దివ్యగంధాదుల నెఱుంగుటయే వేదనం బగు, ఇదియే [2]షడుపసర్గంబు లనం బడును; ఇవిగల దొకటి, ఇవి యెనిమిదియును తైజససిద్ధులు. వీటితోగూడా మొదటి పదహారునుం గూడి యిరువదినాల్గును యక్షుల గుణంబులు.

మఱియు మనోజవత్వంబును, భూతాంతఃప్రవేశంబును పర్వతాదిభారభరణం బును, గురుత్వంబును, లఘుత్వంబును, హస్తానిలధారణంబును, అగ్రాంగుళీ

---

1. వృద్ధైయుండుట 2. షడూపసర్గంబులు

భూకంపంబును, వాయువు వెలిగాను గగనమాత్రంబుచే దేహధారణంబును, ఇవి యెనిమిదియు వాయుసిద్ధులు. ఇందులతో మొదటి యిరువదినాల్గు(ను) గూడి ముప్పదిరెండును గంధర్వుల గుణంబులు. మఱియు ఛాయావిహీనత్వమును, నింద్రియాదృశ్య(తన)మును, ఖేచరత్వంబును, యథేష్టవిషయసంగంబును, శైలలం ఘనంబును, శైలగర్భీకరణంబును, ఆకాశపిండీకరణంబును, అశరీరత్వమును ఇవి యెనిమిదియు అంబరసిద్ధులు. ఇందులతో మొదటి ముప్పదిరెండును గూడి నలువదియును ఇంద్రుని గుణంబులు. మఱియు యథాకామోపలబ్ధియు, యథాకామవినిర్గమనంబును, [1]సర్వతిరస్కరణంబును, సకలరహస్యార్థదర్శనంబును, కర్మానుగుణనిర్మాణంబును, వశిత్వంబును, ప్రియదర్శనంబును, సంసారదర్శనంబును, ఇవి యెనిమిదియు మానసిద్ధులు. ఇందులతో మొదటినలుబదియు గూడి నలుబైయెనిమిది సౌమ్యగుణంబులు,

మఱియు ఛేదన, తాడన, బంధన, మోచన, గ్రహణ, సంసారపరివర్తన, ప్రసాద, మృత్యు, కాలజయంబు లని(యెడి) యెనిమిదియు అహంకారసిద్ధులు. ఇందులతో మొదటి నలుబైయెనిమి(ది) గూడి యేబదియారును ప్రజాపతిగుణంబులు. మఱియు జగజ్జననంబును, జగద్రక్షణంబును, జగత్సంహారంబును, [1]ఇష్టాదికరణంబును, అభిమతలోకప్రవర్తనంబును, అసదృశనిర్మాణంబును, అశుభకరణంబును ఇవి యెనిమిదియు బుద్ధిసిద్ధులు*. ఇందులతో మొదటి యేబదియారు గూడి యరువదినాల్గు గుణంబులచే సంపన్నుండై బ్రహ్మదేవుం డుండును. ఇట్లు పృథ్వి మొదలు బుద్ధికడ యగు నెనిమిది తత్వజయంబుచే నైన సిద్ధుల గల పిశాచాది బ్రహ్మాంతం బగు దేవతల పదవీప్రకారం బై యుండు. మునుపటి ప్రకృతి తత్వాదిజయంబులవలన నైన సిద్ధులుగల విష్ణ్వాదుల మహాపదంబులు గణింప నశక్యం బని తెలియవలయు.

దేవదానవాద్యుత్పత్తిక్రమవివేకము

మఱియు నా బ్రహ్మవలన దేవదానవాదుల యుత్పత్తిక్రమం బెట్లనిన — ప్రథమసృష్టియందు బ్రహ్మనేత్రమందు మరీచియు, హృదయమందు భృగువును, శిరస్సందు అంగిరసుండును, ఉదానవాయువందు పులస్త్యుండును, వ్యానమందు

1. సర్వతిరస్మరణంబును.
1. యిష్టాదికరణంబును * బుద్ధిసిద్ధు లేడుమాత్రమే యిట నివ్వబడియున్నవి.

పులహుండును, అపానమందు క్రతువును, ప్రాణమందు దక్షుండును, శ్రోత్రంబందు అత్రియు, సమానవాయువందు వసిష్ఠుండును, సంకల్పమందు ధర్మదేవతయు క్రమంబున నుదయించిరి. వీరలు నవబ్రహ్మ [1]లనంబడుదురు.

మఱియు నామరీచికి కశ్యపబ్రహ్మ యయ్యె, అతనికి దక్షబ్రహ్మపుత్రిక లైన అదితి, దితి, దను, కాల, అనాయు, సింహిక, ముని, ప్రవాహ, అరిష్ట, [2]వినత, కపిల, కద్రువ, క్రోధ అనియెడు త్రయోదశ స్త్రీలు. వారలలో అదితికి ద్వాదశాదిత్యులును, ఇంద్రాది ముప్పదిమూడుకోట్లు దేవత లుదయించిరి, మఱియు నా ద్వాదశాదిత్యులలో సూర్యునకు [3]వైవస్వతమనువు జనించె, నతనికి నిక్ష్వాకు మొదలగు సంతానపరంపరలచే రామలక్ష్మణభరతశత్రుఘ్నులు కడయగు రాజవర్గంబులు జనియించె. మఱియు నావైవస్వతమనువుకు పుత్రి యైన యిళాదేవికి చంద్రుండు పుట్టె, నతనికి బుధుండు, అతనికి పురూరవుండు, అతనికి ఆయువు మొదలగు సంతానపరంపరలచే జనమేజయుండు కడయగు సకలక్షత్రియవర్గంబు జనియించె.

మఱియు రెండవ దితికి నేబదియారు కోట్ల రాక్షసులు జనియించిరి. వారలలో హిరణ్యకశ్యపునకు ప్రహ్లాదుండును, సంహ్లాదుండును, అనుహ్లాదుండును శిబియును, భాస్కరుండును అను నేవురు జనియించిరి, వారలలో ప్రహ్లాదునకు విరోచనుండును కుంభుండును, నికుంభుండును అను ముగ్గురు కొడుకులు. వారలలో విరోచనునకు బలి పుట్టె, అతనికి బాణాసురుండు మొదలగు శతకుమారు లుదయించిరి అయిదవ [4]అనాయువుకు వృత్రాసురుండు మొదలగు నలుబది కొమాళ్లు జనియించిరి. ఆరవ [5]సింహికకు రాహువు మొదలగు నలుగురు పుట్టిరి. ఏడవ మునికి నవరత్నంబులు గంధర్వులును బుట్టిరి. [6]ఎనిమిదవ ప్రవాహకు చింతామణి, స్పర్శవేదియు, లోహంబులు, యేడుగు రాడు బిడ్డలును పుట్టిరి, పదికొమాళ్లు (ను) పుట్టిరి. తొమ్మిదవ అరిష్టకు అప్సరస్త్రీలును, తుంబురు మొదలగు నలుగురు పుట్టిరి. పదియవ [7]వినతకు గరుడుండును, అనూరుండు, వజ్రంబును, పిడుగునుం బుట్టిరి, వరుణాదిజలదేవతలు బుట్టిరి. పదనొకొండవ కపిలకు అమృతంబును, బ్రాహ్మణులును పుట్టిరి. పంద్రెండవ కద్రువకు శేష వాసుకి మొదలగు సహస్రమహానాగంబులు పుట్టిరి. పదమూడవ క్రోధకు పర్వతంబులును, కొందరు క్రూరులును, ద్వాదశపుత్రికలునుం

1. లనంబడును 2. వినుత 3. వైవత్వత 4. అనాయకు. 5. సంలాకకు. 6. యెనిమిదో 7. వినుత.

బుట్టిరి. వారలయందు భద్రామధ్యకు ఐరావంతంబును, శ్వేతయందు తక్కిన దిగ్గజంబులును, మాతంగియందు గజంబులు, గాంధర్వయందు అశ్వంబులు, శార్దూల యందు సింహంబులు, హారియందు వానరంబులు, మృగియందు మృగంబులు, మృగ మదయందు భల్లూకంబులు, సురసయందు సర్పజాతియు, నలయందు వృక్షజాతి యును, కుహయందు పుష్పఫలంబులుగల వృక్షంబులు, [1]వీరుద్గుల్మలతాదితృణాదులు జనియించె. ఇవి యెల్లను మరీచిసంతానంబులు.

భృగువుకు కవి పుట్టె, నతనికి శుక్రుండు పుట్టె. అంగిరసునకు బృహస్పతి పుట్టె. పులస్త్యునకు విశ్వావసువు, అతనికి కుబేరుండును, కిన్నెరులు పుట్టిరి. మఱియు నావిశ్వావసువుకు రాక్షసపుత్రిక లైన కైకసికి రావణకుంభకర్ణవిభీషణులును, పుష్పోత్కటకు ఖరదూషణత్రిశిరస్సులును పుట్టిరి. పులహునికి కింపురుషులును వ్యాఘ్రాదిమృగాదులనుం బుట్టె. క్రతువునకు ఋషు లుదయించిరి. దక్షునకు నేఁబది కుమార్తెలు పుట్టిరి. వారలలో కీర్తిమొదలగు పదుగురు పుత్రికల ధర్మదేవ తకు నొసంగె. అదితిమొదలగు పదమువ్వురిని కశ్యపున కిచ్చె. అశ్వినిమొదలగు నిరువదేడు కొమార్తెల చంద్రుని కిచ్చె.

మఱియు నాధర్మదేవతకు శమ కామ హర్షు లని మువ్వురు పుట్టిరి. వారలలో శమునకు ప్రీతియు, కామునకు రతియు, హర్షునకు ఆనంది యను స్త్రీలు. వారలే జగత్తు(నం) గల ధర్మంబునకు సహకారు లై యుండుదురు. మఱియు నాయత్రికి దూర్వాస, దత్తాత్రేయ, చంద్రు లని మువ్వురుపుట్టిరి. చంద్రునకు బుధుండు జనించె. మఱియు నా వసిష్ఠునకు శక్తియు, అతనికి పరాశరుండు, అతనికి వ్యాసులు, అతనికి శుకాది ఋషిసంతానంబు లుదయించె. ఇది నవబ్రహ్మలవల్ల నైన సృష్టి క్రమంబు.

మఱియు ఆదిబ్రహ్మకు ప్రజాపతియు, అతనికి ధరయును, ధ్రువుండును, సోమ, ఆప, అనిల, అనల, ప్రత్యూష, ప్రభాస లనియెడు అష్టవసువు లుద యించిరి. వారలలో ధరునకు ద్రవిణుండును, ధ్రువునకు కాలుండును, సోమునకు సువర్చసుండును, ఆపునకు శాంతుండును, అనిలునకు పురోచనుండును, అనలునకు జ్యోతియు, ప్రత్యూషునకు దేవలుండును, ప్రభాసునకు బృహస్పతిచెలియలు యోగ

1. విరోధిగుల్మలతా

సిద్ధి యనే స్త్రీయందు విశ్వకర్మ జనియించె. విశ్వకర్మకుమార్తె వడబ యనే స్త్రీ యందు సూర్యునికి అశ్వినీదేవతలు పుట్టిరి. వారలవలన గుహ్యకులును సకలౌషధులును జనియించె.

మఱియు ఆదిబ్రహ్మకు ధాతృవు, విధాతృ వని యిద్దరు పుట్టిరి. వారు లోక పుణ్యాపాపంబుల నడపుచు నుందురు. వారికి లక్ష్మియు, జ్యేష్ఠాదేవియు పుట్టిరి. లక్ష్మికి జాత్యంబులు పుట్టె. జ్యేష్ఠాదేవికి సత్రాదేవి యను కొమార్తె పుట్టె. దానికి గౌడి, పైష్టి, మాధ్వి యనెడు త్రివిధ[1]మద్యంబులు పుట్టెను. అసురయందు అధర్మంబు జనియించె. ఆయధర్మునకు భయుండును, మహాభయుండును, ఆతంకుండనియును మువ్వురు పుట్టిరి. వారివలన క్రౌంచ, వాయస, గృధ్ర, హంస, కీర, కోకిల, శుక, చక్రవాక. బకాది నానాపక్షిజాతు లుదయించె.

బ్రహ్మసుఖాతిశయవివేకము

ఇవ్విధంబున చెప్పంబడిన అఖిలజగజ్జనకుం డగు బ్రహ్మ సుఖాతిశయంబు లెట్లనిన-క్రిమికీటపతంగపశ్వాదిజీవజాతులకు విశిష్టం బైనది నరజన్మంబు: అందు ఆయురారోగ్యకుల బల పరాక్రమ రూప యౌవన విద్యా కీర్తి సంపదాది సౌభాగ్యంబుల యందు నొక్కటనుం గొరత లేక సప్తసముద్రాధీశ్వరుం డగు సార్వభౌమునకు సర్వమనుష్యులకన్న నూరుమణుగుల సుఖంబు. వారికన్న నూరుమణుగుల సుఖంబు మనుజగంధర్వులకు. వారికన్న నూరుమణుగుల సుఖంబు దేవగంధర్వులకు. వారికన్న నూరుమణుగుల సుఖంబు పితరులకు. వారికన్న నూరుమణుగుల సుఖంబు దివిజకనిష్ఠులకు. వారికన్న నూరుమణుగుల సుఖంబు దివిజమధ్యములకు. వారికన్న నూరుమణుగుల సుఖంబు దివిజోత్తములకు. వారికన్న నూరుమణుగు లధికంబు ఇంద్రునకు. అతనికన్న నూరుమణుగుల సుఖం బధికంబు బృహస్పతికి. అతనికన్న నూరుమణుగుల సుఖం బధికంబు బ్రహ్మకు. ఇవ్విధంబున సుఖస్వరూపి యగు బ్రహ్మ సత్యలోకంబున నుండును.

---

1. మధ్యంబులు.

వైకుంఠలోక, షణ్ముఖలోక, ఉమాలోక, కామధేనులోక, రుద్రలోక వివేకము

మఱియు నా సత్యలోకంబునకు మీద నాలుగుకోట్ల యోజనాంతంబందు వైకుంఠం బుండును. అందు అంతస్తమోబహిస్సత్త్వంబువలన జగత్సృష్టిస్థితిసంహార కర్త యగు నారాయణుం డెటనిన – నీలవర్ణమయశరీరంబును, ఏకముఖద్విలోచ నంబులును, శంఖచక్రగదాశార్ఙ్గధృతవామదక్షిణకరచతుష్టయంబును, వనమాలో పవీతపీతాంబరకిరీటకౌస్తుభాద్యలంకారంబులును, దివ్యగంధపుష్పాదులచే [1]నతిర రమ్యుం డై లక్ష్మీసమేతుం డగుచు, జ్ఞానశక్తిబలైశ్వర్యతేజోవీర్యంబు లనియెడు వైష్ణవోక్తషడ్గుణసహితుం డగు(చు) మత్స్యాదిదశావతారయుక్తుం డనం బరగి, ప్రహ్లాదాదిపరమభాగవతధ్యేయుం డగుచు, ఏకదండి, త్రిదండి మొదలగు తన భక్తులును, బ్రహ్మేంద్రాదిదేవతలు గొల్వ నావైకుంఠంబున నుండు.

మఱియు నందుమీద కోటియోజనాంతబందు షణ్ముఖలోకం బుండు. అందుమీద కోటియోజనాంతంబందు ఉమాలోకం బుండు. అందుమీద కోటియోజ నాంతంబందు కామధేనులోకం బుండు. అందుమీద మూడుకోట్లయోజనాంతం బందు జ్యోతిర్మయం బై ముక్తిస్థానం బగు రుద్రలోకం బుండును. అది యెట్లనిన- కైలాసం బనియును ప్రథమలోకం బనియును నామధేయంబులం గల్గి యతిశోభనం బై యెప్పుచుండు. అంతస్సత్త్వబహిస్తమోగుణంబులచే జగత్సృష్టిస్థితిసంహారకృత్య కర్త యైన రుద్రుం డెట్లనిన- గోక్షీరధవళద్యుతిమయశరీరంబును, జటామకుటం బును, చంద్రకళావతంసంబును, ఏకముఖంబును, త్రినేత్రంబులును, నీలగ్రీవంబును, పరశుమృగవరాభయవామదక్షిణకరచతుష్టయంబునుం గలిగి స్వాత్మారాముం డై నందువలన బాహ్యవిషయవ్యామోహంబులు లేనివాం డగుచు, దుష్టని గ్రహత్వంబు సూచింపుచు, గజవ్యాఘ్రాజిన సర్పాభరణ భస్మోద్ధూళన శిరో మాలికాదుల నలంకృతుం డై గిరిజాసమేతుం డగుచు, సకలదేవతాసార్వభౌముం డనం బరగి, సత్యంబు, క్షమయు, ధృతియు, అధిష్ఠితంబు, ఆత్మబోధ, సృష్టి,

---

1. నతిరమ్యుంబై.

విరాగంబు, తపస్సు, మతి, ఈశ్వరత్వంబు లనియెడు దశకల్యాణగుణయుక్తుం డై, సర్వజ్ఞత్వాది షడంగంబులును, జ్ఞానాది షడ్గుణంబులును, అణిమాది మహాదైశ్వర్యంబులును గల్గి, గంగావాలుకాసమరుద్రబ్రహ్మేంద్రోపేంద్రమనుముని సకలదేవశ్రేష్ఠులునుం గొలిచియుండ నొప్పుచు నుండు.

అణిమాదిసిద్ధివివేకము

మఱియు నాయణిమాదుల లక్షణం బెట్లన్నను— అత్యంతసూక్ష్మం బగు ప్రాణుల నాత్మత్వంబుచే బ్రవేశించుట అణిమ [1]యగును. బ్రహ్మాండాది శివాంతం బగు షట్త్రింశత్తత్త్వంబుల గూడి [2]వ్యాపించి వర్తించుట మహిమ యగు. మహామేరువునకు సమానశరీరంబు గలుగుతనికి మీద సేయదగిన కృత్యంబందు పరమాణుసదృశ మగుతనంబు లఘిమ యగు. పరమాణుసదృశ మగు నతనికి మేరుసమానోన్నతం బగుతనంబు గరిమ యగు. స్వస్థానంబున నుండి సమస్తలోక సాక్షాత్కారంబు ప్రాప్తి యగు. స్వేచ్ఛచే [3]ఆకాశగమనాదిసర్వసిద్ధులు ప్రాకామ్యం బగు. స్వశరీరప్రకాశంబువలన సర్వార్థంబుల వెలుంగజేయుతనంబును ప్రాకామ్య మనంబడును. స్వేచ్ఛామాత్రంబుచే జగదుత్పత్త్యాదికృత్యకరణంబులును, సూర్యాదుల బ్రేరించుదనంబు ఈశ్వరత్వం బనంబడు. సమస్తప్రపంచంబును తన యధీనంబుగా [4]నడిపించుట వశిత్వం బనంబడు. ఇది అణిమాదిసిద్ధిప్రకారంబు.

శివలోకవివేకము

మఱియు నారుద్రలోకంబుననుండి బ్రహ్మాండం బూర్ధ్వకటాహాంతంబుగా కోటియోజనవిశాలంబు. మఱియు నాబ్రహ్మాండంబుమీది వలయాగ్రప్రదేశంబున ముప్పదిరెండుకోట్ల యోజనవిశాలోన్నతం బగు శివలోకం బుండును. అందుకు జ్యోతిర్మయం బగు కోట ముప్పదిరెండుకోట్లయోజనవిస్తార మై (యుండును.) అందుకు విచిత్రరచనలుగల యెనిమిది వాకిళ్ల నత్యంతపరాక్రము లై కాచియున్న భైరవలక్షణం బెట్లనిన- మొదట రక్తవర్ణమయదీర్ఘశరీరంబును, త్రినేత్రంబులును, దండకమండలుపాశజపమాలికాధృతకరచతుష్టయంబును, బ్రాహ్మీశక్తిసమేళనం

---

1. యగుచు 2. వ్యాపించు 3. అకాశగమనాది 4. నడచుట

బును, హంసవాహనంబును, తనకు సమానం బగు నేడుకోట్లభటులు గొల్వ తూర్పువాకిటను అశితాంగభైరవుం డుండు. మఱియు హిరణ్మయస్థూలకాయం బును, నేత్రత్రయంబును, శూలడమరుఖడ్గఖట్వాంగధృతకరచతుష్టయంబును, మాహేశ్వరీశక్తిసమేళనంబును, అజవాహనంబును గలిగి, తనకు సమానం బగు భృత్యులు పదియారుకోట్లు సేవింప [1]ఆగ్నేయద్వారంబున రురుభైరవుం డుండు. మఱియు శోణవర్ణ(మయ)మహాకాయంబును, లోచనత్రయంబును, దండవజ్రశక్తిశూలధృతకరచతుష్టయంబును, కౌమారీశక్తిసమేళనంబును, మయూర వాహనంబునుం గల్గి, తనకు సమానం బగు నైదుకోట్లభటులు గొల్వ దక్షిణ ద్వారంబున చండభైరవుం డుండు. మఱియు సువర్ణమయశరీరంబును, లోచన త్రయంబును, శంఖచక్రగదాశార్ఙ్గధృతకరచతుష్టయంబును, వైష్ణవీశక్తిసమేళనం బును, గరుడవాహనంబునుం గలిగి, తనకు సమానం బగు అయిదుకోట్లభటులు సేవింప నైఋతిద్వారంబున క్రోధభైరవుం డుండు.

మఱియు మయూరవర్ణమయదీర్ఘశరీరంబును, లోచనత్రయంబును, శంఖఫలకఖేటకముసలధృతకరచతుష్టయంబును, వారాహీశక్తిసమేళనంబును, మహి షవాహనంబునుం గలిగి, తనకు సమానం బగు భటు లారుగోట్లు గొల్వ పశ్చిమ ద్వారంబున ఉన్మత్తభైరవుం డుండు. మఱియు మాణిక్యవర్ణభీమకాయంబును, లోచనత్రయంబును, వజ్రశక్తిధనుశ్శరధృతకరచతుష్టయంబును, మాహేంద్రశక్తి సమేళ(న)ంబును, గజవాహ(న)ంబును గలిగి, తనకు సమానం బగు మూడుకోట్ల భటులు గొల్వ వాయవ్యద్వారంబున కపాలభైరవుం డుండు. మఱియు ధూమ్రవర్ణమయభయంకరశరీరంబును, చతుస్త్రయంబును, శూలడమరుఘంటా కపాలధృతకరచతుష్టయంబును, చాముండీశక్తిసమేళనంబును, కాకవాహనంబునుం గలిగి, తనకు సమానం బగు భటులు ద్వాదశకోట్లు గొల్వ ఉత్తరద్వారంబున భీషణభైరవుం డుండు. మఱియు హేమవర్ణమయప్రచండశరీరంబును, లోచన త్రయంబును, ఖడ్గగదాఖేటకఫలకధృతకరచతుష్టయంబును, మహాకాళీశక్తిసమేళనం బునుం గలిగి, తనకు సమానం బగు భటులు యెనిమిదికోట్లు గొల్వ నీశాన్య ద్వారంబున సంహారభైరవుం డుండు. మఱియు నివ్విధంబున తమ్ము స్మరించు

1. అగ్నియ

మనుజులకు సకలవిఘ్నంబులు పరిహారింపుచుండెడి [1]యష్టభైరవరక్షితద్వారంబులు గడచి, లోపల జూచిన కన్నులకు మంగళం బై, మనోహారం బై, మయమాండవ్య విశ్వకర్మాదిశిల్పుల కల్పన గిందుపఱచి, మంజుళమయరంజనలం బడసి, తరతరం బై మెఱసెడు చింతామణిమయనిర్మితం బై, కోటానుకోటి లెక్కగొన నశక్యం బగు సువర్ణమయకలశంబులచే వెలుంగెడి యసంఖ్యాతమహాగణమందిరంబులును, సూటి యగు సోమసూర్యవీథీసహస్రంబులును, అపరిమితం బగు నుపవీథులును, మనోహారంబు లగు నంగళ్లును, నవరత్నమయకుంకుమదీప్తవేదికలును, మౌక్తికరంగవల్లులును, మకరమౌక్తిక ప్రవాళతోరణంబులును, వృషభాంకితపతాకంబులును, కుసుమవర్షంబులును, చందనాగరుసాంబ్రాణిధూపధూమంబులును, వేదాగమశాస్త్రఘోషంబులును, నానా వాద్యధ్వనులు(ను), సంచరితసకలగణేశ్వ(ర)నికరసంకీర్ణంబులును, శృంగారలావణ్యసుకుమారశరీరంబుల మెఱసి నడయాడు రుద్రగణికాసమూహంబులును, సకలసుఖమయభోగపరికరసంపన్నం బగుటవలన అత్యాశ్చర్యంబును, అద్భుతంబును, అతికౌతుకంబును, అతివిచిత్రంబును, అతిశోభనంబును నగు నాపురమధ్యంబున నమ్మహాదేవుని నగరు పంచవింశతికోటి యోజనవిశాలంబు.

శివనగరచతుర్ద్వారతత్పాలకవర్గవివేకము

అందుకు చతుర్ద్వారంబులు. అందు పూర్వద్వారగోపురంబు ఋగ్వేదమయం బై లక్షయోజనవిశాలోన్నతం బగుచు ధవళాకారం బై యుండును. ఆవాకిట నాలు గర్బుదంబులు కూశ్మాండగణేశ్వరు లొక్కటం గూడి వేత్రహస్తుం డగు నందికేశ్వరుని గొలిచియుండుదురు. మఱియు నాదక్షిణద్వారగోపురంబు యజుర్వేదమయం బై లక్షయోజనవిశాలం బగు నున్నతం బై నీలవర్ణాకారం బై యుండును. ఆవాకిట నసంఖ్యాతరోమజగణేశ్వరులు వీరేశ్వరుని గాచుకొని యుండుదురు.

మఱియు పశ్చిమద్వారగోపురంబు సామవేదమయం బై లక్షయోజనవిశాలోన్నతం బగుచు శుభ్రాకారం బై యుండును. ఆవాకిట నగణిత

---

1. అష్టభైరవరక్షక

రుద్రగణంబులుం గూడి నీలలోహితునిం గొలిచి యుండుదురు. మఱియు నాయుత్తరద్వారగోపురంబు అథర్వణవేదమయం బై లక్షయోజనవిశాలోన్నతం బగుచు కుంకుమవర్ణం బై యుండును. ఆవాకిట నపరిమితప్రమథగణసమేతుం డై మహాకాళుండు కాచుకొని యుండు(ను).

సర్వేశ్వరుని సభామంటపము

మఱియు నానాలుగు వాకిళ్లలోను చొచ్చి నిరీక్షించిన నచ్చెరు వై, వర్ణింప ననుపమం బై, సర్వేశ్వరుని సభామంటపం బతిశోభితం బై యుండును. అందు నట్టనడుమ కోటిసూర్యప్రకాశంబునుం గిందుసేసి దివ్యసింహాసనంబు లక్షయోజనవిశాలోన్నతం బై [1]రంజిల్లుచుండును. ఆసింహాసనాగ్రంబున గుణత్రయాతీతుం డగు ప్రణవార్థం బై బ్రహ్మాదిమూర్తిత్రయంబుచే ధ్యేయమానుం డగు, తనకు నొకవస్త్వంతరధ్యానంబు లేని, త్రిమూర్తిమధ్యమందు తుర్యుం డగు, ఘృతకాఠిన్యంబునుంబోలె సచ్చిదానందాత్మకబ్రహ్మసాక్షాత్కారం బను శివ, రుద్ర, మహాదేవ, మహాలింగ, మహాభస్మాది పర్యాయ[2]సంజ్ఞకుం డగుచు, సృష్ట్యాదిపంచకృత్యకర్తయు, సత్యకామసత్యసంకల్పాదికల్యాణగుణమణిసముద్రుండును; సకలదేవతానికరంబులు నుతియించెడు వేదశాస్త్రంబులును, కైవారంబులు సేయు మనువులును, కైదండ యొసంగు హరి అజేంద్రాది దేవశ్రేష్ఠులును, పరిచర్యసేయు ప్రసూతి, కూతి, ఖ్యాతి, ధృతి, అసంభూతి, ప్రీతి, క్షమ, సన్నతి, అనసూయ, దేవమాతా, అరుంధతు లను నేకాదశ[3]పతివ్రతలును, ముదంబున సేవించు భక్తికాంతలును, పిలిచి పరిచి సమ్ముఖంబుసేయు సావిత్ర్యాదిమంత్రశక్తులును, తర మెఱింగి పరిచర్యసేయు లక్ష్మి, సరస్వతి, [4]శచీదేవులును, గానంబు సేయు తుంబురునారదాదులును, నృత్యంబుసేయు రంభాదిదేవగణికలును, పరివేష్టించియున్న రుద్రగణంబులును, ప్రమథగణంబులును, దేవగణంబులును, భక్తమహాగణంబులు కిక్కిరిసి కోలాహలంబు మెఱసి, మతికి మంగళతరం బై యుండును. అందు నందికేశ్వర, భృంగీశ్వర, మహాకాళ, కిరీటి, ఘంటాకాల, ఘంటాకర్ణ, సుఘోష, దండి, ఈశాన్యు లను నేకాదశముఖ్యగణేశ్వరుల జూచుచు సంభ్రమంబున పూర్వభాగంబుకొలువు రమ్యం బై యుండును.

---

1. రంజింపుచుండును 2. సంజ్ఞకుండగును 3. ప్రతివ్రతలును 4. శశిదేవులును

మఱియు బ్రహ్మయు, మునులును, కాలాగ్నిరుద్రుండును, వీరభద్రుండును, పినాకియు, కాలకంఠుండు, అంఘ్రికరాళుండు, కేశకరాళుండు, ముఖకరాళుండు, నేత్రకరాళుండు, శ్రోత్రకరాళుండు, ముండమాలాధరుండు, త్రిశూలి, విశ్వమాలాపతి, అండాధినాథుండు, కాలాంతకుండు, లకుళీశుండు, మయూరాననుండు ననియెడు పదునెనిమిది ముఖ్యగణంబుల వారివారి సహచరు లసంఖ్యాకగణసంకులంబులును, దక్షిణదెసం గొలువుసేయుచు నుండుదురు.

మఱియు దండధర, దండపాద, దండబాహు, ప్రచండార్చిత, ప్రచండకర, వరబల, ప్రమదబల, బలవికరణ, సుమాల్య, సర్వభూతదమన, మనోన్మను లనియెడు ద్వాదశముఖ్యగణాగ్రగణ్యుల వారివారి (సహ)చరు లగణితగణనిసరంబులును పశ్చిమదిశ కొలువుసేయుచు నుండుదురు. మఱియు నారాయణుండును, దిక్పాలకులు, నేకాదశరుద్రులును, ద్వాదశాదిత్యులును, అష్టవసువులును, ప్రభావ, పుష్కర, ఆషాఢ, దండి, అమరేశ, నైమిష, కాలు లనియెడు ద్వాదశముఖ్యదేవతలును, వారివారి పరిచరు లగు నపరిమితదేవతాసమూహంబులుత్తరదిశను గొలిచియుండుదురు. మఱియు నిట్లు చెప్పంబడిన శివలోకసభామధ్యంబునందు సకలవరప్రదుం డై సర్వేశ్వరుం డై సాంబశివుం డొప్పుచు నుండును.

శివలోకస్థదేవతాతారతమ్యము

మఱియు నీపూర్వోక్తదేవతల తారతమ్యక్రమ మెట్లన్నను— భూమ్యాద్యచేతనంబులలో చేతనప్రాణులు విశేషంబులు. వారలకన్న మనుష్యులు విశేషంబులు. వారలకన్న ద్విజులు విశేషులు. వారలకన్న బ్రాహ్మణులు విశేషులు. వారలకన్న దివిజోత్తములు విశేషులు. వారలకన్న దేవేంద్రుండు విశేషుండు. అతనికన్న బృహస్పతి విశేషంబు. అతనికన్న ప్రజాపతి విశేషంబు. అతనికన్న బ్రహ్మ యధికుండు. అతనికన్న విష్ణు వధికుండు. అతనికన్న రుద్రుం డధికుండు. అతనికన్న సాంబశివుం డనం బరగు మహేశ్వరుం డధికుం డని శ్రుతిపురాణసిద్ధంబు.

శివభక్తిప్రభావవివేకము

మఱియు నిందు గుణాభిమాని యగు సకలదేవతావల్లభుం డైన రుద్రుండు, గుణాతీతుం డై మాయావి యగు మహేశ్వరుం డీయిరువు(ర)కును లింగ

లక్షణం బగు నేకాధికరణంబునందు పూజ చెల్లు నైనందువలన, ప్రణవపంచాక్షరాది మంత్రంబు లాయుభయపూజలయందున్ను సమానం బగును. ఆపూజ పంచవిధంబు లై యుండును. అందు కేవలరుద్రపూజ కనిష్ఠం బనంబడు. వారిద్దరి(లో నొకరు) ప్రధానం బగు పూజ మధ్యమం బనంబడును. ఆశివరుద్రసమప్రధానపూజ యుత్తమాధమ మనంబడు. కేవలశివప్రధానం బగు పూజ (యుత్త)మ మనంబడు. ఈశ్వరుని నిరుపాధికం బగు చిదానందపూజ యుత్తమోత్తమ మనంబడు. ఈయుత్తమోత్తమపూజ శివప్రీతికరంబు. మఱియు వహ్ని, (సూర్య), ఇంద్ర, బ్రహ్మ, విష్ణు మొదలగు దేవతలకు శివునితో నేకాధికరణంబు లేదు, కాబట్టి భిన్నాధికరణంబును, భిన్నమంత్రంబులును, భిన్నపూజలునుగా జేయుట కర్తవ్యం బని పురాణోక్తంబు. మఱియు నగ్నిసూర్యేంద్రాదిదేవతాభజనలవలన బ్రహ్మ పూజ లభించును. బ్రహ్మపూజవలన విష్ణుపూజ లభించును. విష్ణుపూజవలన రుద్ర పూజలభించును. రుద్రపూజవలన శివభక్తి లభించును. శివభక్తివలన నిహపర భోగంబులును పరాపరముక్తియును సిద్ధించు గావున శివభక్తి సర్వోత్కృష్టం బగుట సిద్ధంబు.

భూమ్యాదిబ్రహ్మాండగోళకవివేకము

మఱియు నిట్లు చెప్పంబడిన ప్రకారంబున నెంచిచూడ భూలోకంబు మొదలు ధ్రువమండలపర్యంతం బగు భువర్లోకంబు అయిదులక్షలయోజనంబులు. అందుకుమీద సువర్లోకంబు యెనభైయయిదులక్షల యోజనంబులు. అందుకు మీద మహర్లోకంబు కోటియోజనంబులు. అందుకుమీద జనలోకంబు యెనిమిది కోట్ల యోజనంబులు. తపోలోకంబు పండ్రెండుకోట్ల యోజనంబులు. సత్యలోకంబు పదహారుకోట్ల యోజనంబులు. విష్ణులోకంబు నాలుగుకోట్ల (యోజనంబులు). ఆకు(మారలోక)సహితంబుగా రుద్రలోకం బారుకోట్ల యోజనంబులు. ఆరుద్రలోకంబునుండి బ్రహ్మాండాంతఃకటాహంబు కోటి యోజనంబులు. ఇ(వ్విధంబున) భూమ్యాది బ్రహ్మాండోర్ధ్వకటాహపర్యంతంబుగా నేబదియోజనంబు లై యుండును. మఱియు నధఃకటాహాది భూపృష్ఠ పర్యంత(ము నేబ)దికోట్ల యోజనంబులు. ఇవ్విధంబున నుభయంబునుం గూడి బ్రహ్మాండకటాహగోళకంబు నూరుకోట్ల యోజనంబులు వివేకింపదగును.

మఱియు నీ(ప్రకారంబున) విచిత్రరచనలు గల బ్రహ్మాండగోళకంబు లోపలి వలయంబు పూర్వాదిదిక్కు లెనిమిదింటిలో నింద్రాదిలోకపాలాష్టకు లుండి రక్షింపుచుండుదురు. ఇట్లనంతకోటిబ్రహ్మాండంబు(లు) గల వని నిశ్చయింప దగును. మఱియు నిందు మాయాత్ముల సంబంధలక్షణ కాలతత్వంబును నౌదుంబర వృక్షమందు నొక్కకాలంబుననే జనియింపుచున్న, జనియించి చెడుచున్న తమలో నొకరివృత్తాంతం బొకరు దెలియకుండిన సకలప్రాణు లనియెడి మశక విసరంబులు లోగొన్న యజాండంబు లనియెడి ఫలంబులు అసంఖ్యాతంబులు గల వనుట యుపమానంబు.

యోజనశబ్దార్థనిరూపణము — వివిధమానవిశేషములు

మఱియు నీయోజనప్రమాణంబువలననే సమస్తతత్వవ్యాప్యవ్యాపకస్థితి మొదలగునవి యెఱుంగం దగుటంజేసి యోజనలక్షణంబు చెప్పితి, నది యెట్లనిన— ఎనిమిది పరమాణువు లొక త్రసరేణు వనబడు. అదియే గవాక్షమధ్యగతసూర్య రశ్మియందు దోఁచును. అది రజస్సనంబడును. ఆత్రసరేణువు లెనిమిది గూడ నొకవాలాగ్ర మగును. ఆవాలాగ్రము లెనిమిది గూడ నొక లిక్ష యగును ఆలిక్ష లెనిమిది గూడ నొకయూకం బగును. ఆయూకంబు లెనిమిది గూడ నొక యవ మనబడును. ఆయవంబు లెనిమిది గూడ నొక యుత్తమమానాంగుల మనంబడు, నేడింట మధ్యమమానాంగుల మనంబడు, నారింట నధమమానాంగుల మనంబడు. ఇది మానాంగుల వివరంబు.

మఱియు మాత్రాంగులవివరం బెట్లనిన— మనుజులకు తనమధ్యమాంగుళీ మధ్యమపర్వదీర్ఘంబు మాత్రాంగుల మనంబడును. అందుకు నొకటం గాలు భాగంబు కడమ యైన మధ్యమమాత్రాంగుల మనంబడును. ఆపర్వార్ధంబు అధమమాత్రాంగుల మనంబడును. ఇక దేహలబ్ధాంగులప్రమాణ మెట్లనిన— తనవల్ల గ్రహింపబడిన పుత్తళిదీర్ఘం బాయా తాళాంగులసంఖ్యయందు నొక్కొక్క యవయవంబునకు నింతింత విభాగం బని యేర్పరచుట దేహలబ్ధాంగుల మనం బడు. మఱియు నిందు హర్మ్యాదులు మొదలయినవి మానాంగుళుల చేయంబడు. కుండమండపాదిగృహోపకరణాదులు మాత్రాంగుళులవ(ల)నం జేయంబడు.

ప్రతిమల యవయవంబులు దేహాలబ్ధాంగుళులం జేయంబడును. ఈప్రకారంబున నంగుళీభేదంబు లెఱుంగందగును. మఱియు హస్తభేదంబు లెట్లనిన— పూర్వోక్తమూనాంగులంబులు నిరువది గూడి యొక కిష్కుహస్త మనంబడు. అది యిరువదిరెండై న ప్రాజాపత్యహస్తం బనంబడు. అది యిరువదియారైన ధనుర్ముష్టిహస్తం బనంబడు. అది ముప్పదియేడైన ధనుర్గ్రహహస్తం బనంబడు. మఱియు నిందు మంచాదికంబులు కిష్కుహస్తంబునం జేయబడు. గృహంబులు, దేవాలయంబులు, లింగాదికంబులు ప్రాజాపత్యహస్తంబున చేయంబడు. పట్టణాదికంబులు ధనుర్ముష్టి హస్తంబునం జేయంబడు. క్షేత్రప్రమాణంబును, యోజనప్రమాణంబును ధనుర్గ్రహ హస్తంబునం జేయంబడు. ఆధనుర్గ్రహహస్తంబులు నాల్గు గూడ నొక ధను వనంబడు. ఆధనువులు రెండు గూడిన నొక దండ యనంబడు. ఆదండలు రెండు వేలు గూడిన నొక క్రోశ యగు. ఆక్రోశలు రెండైన నొక గవ్యూతి యగు. ఆగవ్యూతులు రెండైన నొక యోజనం బని ప్రమాణింపదగును.

బ్రహ్మాండకటాహబహిర్భాగవివేకము — శతరుద్రులు

ఇట్లు దేవలోకవర్ణనంబు, బ్రహ్మాండకటాహంబున గల యఖిలప్రపంచ నిర్మాణంబు వివరించి తత్కటాహబహిర్భాగసంపద వివరించెద, నది యెట్లనిన— ఎవనికన్న నెతం డధికుం డగు నతండు జ్ఞానతేజోబలైశ్వర్యాదిగుణవిశిష్టుం డై యూర్ధ్వలోకస్థితుం డగు ననుచు నాగమప్రమాణంబువలన, నిందు వెనక చెప్పంబడిన భువనపతు లుత్తరోత్తరసుఖభోక్త లనుచు నెఱుంగదగిన దై, పూర్వోక్తపాంచభౌతికబ్రహ్మాండంబు గడచిన బహిర్భాగకేవలపృథ్వీతత్వం బందలి ఇంద్రాది దశదిక్కుల నున్న ఇంద్రాదులకు నియంత లై పరమైశ్వర్య సంపన్ను లై తమతోడ విచిత్రవేషధారులును, మహాపరాక్రములును, నానాశస్త్ర పాణులును నగు గంగావాలుకసమారుద్రులం గూడి తద్బ్రహ్మాండనిరక్షకు లగు శతరుద్రనామధేయంబు లెట్లనిన— కపాలిశ, అజ, బుద్ధ, వజ్రదేహ, ప్రమర్దన, ప్రభూతి, అవ్యయ, శాస్త్ర, పినాకి, త్రిదశవందితు లనియెడు దశరుద్రులు ఇంద్రదిక్కుం దుండుదురు.

మఱియు యామ్య, మృత్యుహర, ధాతృ, విధాతృ, కర్తృ, కాల, ధర్మ, అధర్మ, సంయోక్త, వియోక్త లనియెడు దశరుద్రులు నిఋతిదిక్కునం దుండుదురు. బల, అతిబల, మహాబల, పాశహస్త, శ్వేత, జయభద్ర, దీర్ఘబాహు, బలాంతక, బడబాముఖ, భీము లనియెడు దశరుద్రులు వరుణదిక్కందు నుండుదురు. శీఘ్ర, లఘు, వాయువేగ, సూక్ష్మ, తీక్ష్ణ, క్షయంతక, [1]పంచాంతక, పంచశిఖ, కపర్ది, మేఘవాహనుం డనియెడు దశరుద్రులు వాయవ్యదిక్కం దుండుదురు. జటామకుటధారి, నానారత్నధారి, నిధీశ, రూపవంత, ధన్య, సౌమ్య, దేహ, ప్రసాదకృత్, ప్రకాశ, లక్ష్మీవంత, కామరూపు లనియెడు దశరుద్రులు కుబేర దిక్కందు నుండుదురు. విద్యాధర, జ్ఞానధర, సర్వజ్ఞ, వేదపారగ, మాతృవృత్త, పింగాక్ష, భూతపాల, బలిప్రియ, సర్వవిద్యావిధాతృ, సుఖదుఃఖకరు లనియెడు దశరుద్రులు ఈశాన్యదిక్కున నుండుదురు. అనంత, ధీర, పాలక, పాతాలేశ, విష, విషధర, గువిశ్య, గ్రసన, శుభ, లోహితు లనియెడు దశరుద్రు లా బ్రహ్మాండాధోభాగంబున నుండుదురు. శంభు, విభు, గుణాధ్యక్ష, త్ర్యక్ష, త్రిదశవందిత, సంవాహ, వివాహ, నభ, లిప్సు, విచక్షణు లనియెడు దశరుద్రు లూర్ధ్వప్రదేశంబున నుండుదురు.

పృథివ్యాదిపంచభూతాదిస్థభువనపతులు

మఱియు నీప్రకారంబున నింద్రాదిలోకపాలాష్టకులచే బ్రహ్మచ్యుతులచే పూజ్యులై తమతమ నామోచ్చారణారాధనలవలన (ని)ష్టార్థప్రదులై సర్వజ్ఞు లగు శతరుద్రులకు కర్త యగు వీరభద్రుం డెట్లనిన— నీలవర్ణమయశరీరంబును, జటామకుటంబును, ఏకముఖంబును, త్రినేత్రంబులును, దీప్తదంష్ట్రింబులును, ఖడ్గఫలకచాపబాణంబులుం గల వామదక్షిణకరచతుష్టయంబును గల్గి వస్త్రగంధమాల్యాదుల నలంకృతుం డై, భద్రకాళీసహితుం డై దుష్టనిగ్రహశిష్టప్రతిపాలుం డనం బరగి, పృథివ్యాదిసూక్ష్మభూతవర్గంబందు నుండును.

మఱియు ననంతరంబున స్థూలరూపపృథివీతత్త్వంబున కవ్వల దశగుణాధిక్యం బై యావరించియున్న జలతత్త్వంబందు అమరేశ, ప్రభాస, నైమిష, పుష్కర,

---

1. పంచాతక్క

ఆషాఢి, వంది, భారభూతి, నాకులి యనియెడు గుహ్యాష్టకు లుండుదురు. మఱియు నాజలతత్వంబు(న) కవ్వల దశగుణాధిక్యంబుగ నావరించియున్న తేజస్తత్వమందు హరిశ్చంద్ర, శ్రీశైల, [1]కల్పవాన్. మాతృకేశ్వర, మహాకాళ, మధ్యమ, కేదార, భైరవు లనియెడు అతిగుహ్యాష్టకు లుండుదురు. మఱియు నా తేజస్తత్వంబున కవ్వల దశగుణాధిక్యంబుగా నావరించియున్న వాయుతత్వం బందు గయ, కురుక్షేత్ర, ఆఖండల, ఘల, విమల, అట్టహాస, మహేంద్ర, భీము లనియెడు గుహ్యాద్గుహ్యాష్టకు లుండుదురు. మఱియు నావాయుతత్వంబున కవ్వల దశగుణాధిక్యంబుగా నావరించియున్న వ్యోమతత్వంబందు వస్త్రాపద, రుద్రకోటి, అవిముక్త, మహాబల, గోకర్ణ, భద్రకర్ణ, స్వర్ణాక్ష, స్థాణువు లనియెడు పవిత్రాష్టకు లుండుదురు. మఱియు నివ్విధంబున పూర్వోక్తలోకపాలాష్టకులతో గూడి ఈపంచాష్టకు లైన నలువదిభువనపతులే సర్వజ్ఞత్వ సర్వకర్తృత్వ సహితు లగుచు, భూలోకంబున నాయానామధేయంబున నవతరించి సకలలోకాభిమత (ఫలప్ర)దాయకు లై యుండుదురు.

భువనపతులతో గూడిన రుద్రులు

మఱియు నాపృథివ్యాదిపంచమహాభూతంబులకు క్రమంబున కారణం బగు గంధాదితన్మాత్రపంచకంబందు నున్న మంత్రరూప, సుబాహు, భాస్కర, సర్వవిత్, అజేశ్వరు లనియెడు పంచభువనపతులతో గూడి గంధాంగ, జలోదర, భానుమంత, బలవత్తళ, సూక్ష్మనాథు లనియెడు రుద్రులు క్రమంబున నుండు దురు. మఱియు నాతన్మాత్రల కవ్వల వాగాదికర్మేంద్రియపంచకంబందు క్రమంబున కాలదంష్ట్ర, పింగళాక్ష, రౌద్ర, [2]జటిల, విశాలు లనియెడు పంచభువనపతులతో గూడి దుందుభి, సదాన, తూర్ణక, [3]రుద్ర, ప్రణవ, ఘనానందు లనియెడు రుద్రు లుండుదురు. మఱియు నాకర్మేంద్రియంబులమీఁది శ్రోత్రాది జ్ఞానేంద్రియమనస్సు లనియెడి యారింటియందు క్రమంబున కామరూప, హుతాశన, ప్రజాపతి, ఘోరక, విధూకర, అనుపమగుణయుతు లనియెడు

1. కల్పమా॥ 2. జిటిల 3. గ్రుద్ర

భువనపతులతో గూడి వ్యోమాచార, సర్వాంగ, ప్రకాశక, మహావక్త్ర, నిలుంపక, సంకల్ప లనియెడు రుద్రు లుండుదురు.

అహంకారాదినానాతత్త్వగతస్థాణ్వాద్యష్టకులు

మఱియు నాగంధతన్మాత్రాదిమానసాంతం బగు షోడశవికారంబులకు కారణం బై పుర్వోక్తం బగు నాకాశంబున కన్నల దశగుణాధిక్యంబుగా నావహించియున్న [1]అహంకారతత్త్వమందు జాలగండ, మతు, రండ, మాకుట, మండలేశ్వర, కాళాంబుద, శంఖకర్ణ, స్థలేశ్వర, స్థూలేశ్వరు లనియెడు స్థాణ్వష్టకు లుండుదురు. మఱియు నాయహంకారతత్త్వంబున కన్నల దశగుణాధిక్యం బగు బుద్ధితత్త్వమందు పిశాచ, రాక్ష , యక్ష, గంధర్వ, (చం)ద్ర, సౌమ్య, ప్రజేశ, బ్రహ్మ లనియెడు దేవాష్టకు లుండుదురు. మఱియు నాబుద్ధితత్త్వంబున కన్నల దశగుణాధిక్యంబుగ నావహించియున్న గుణతత్త్వమందు అకృత, కృత, భైరవ, బ్రహ్మ, విష్ణు, కుమార, ఉమా, శ్రీకంఠు లనియెడు యోగాష్టకు లుండుదురు. మఱియు నాగుణతత్త్వంబున కన్నల దశగుణోత్తరంబుగా నావరించియున్న ప్రకృతితత్త్వంబందు క్రోధేశ, చండ, షండ, సంవర్త, జ్యోతి, పింగళ, శూరగ, పంచాంతక, ఏకవీర, శిఖేదు లనియెడు మహాదేవాష్టకు లుండుదురు. మఱియు నివ్విధంబున బ్రహ్మాదిప్రకృత్యంతం బగు తత్త్వంబులు దశగుణోత్తరంబు లై యుండు ననుచు తెలియవలయును.

పురుషాదిమాయాంతతత్త్వంబులయందలి రుద్రవివేకము

మఱియు నాప్రకృతితత్త్వంబున కన్నల శతగుణాధిక్యం బగుచు నావరించి యున్న పురుషతత్త్వంబందు సర్వేంద్రియ సర్వతను సర్వాంతఃకరణాశ్రయు లనియెడు ముప్పురు రుద్రు లుండుదురు. అందు పురుషుం డెట్లనిన— నిత్యవ్యాపక చైతన్యమయుం డై కార్యమయుండు [1]కానందువలన మునుపు జెప్పిన రాగాది కాలాంతం బగు పంచకంచుకయుక్తుం డై నందువలన నౌపచారికంబుచే తత్త్వంబు లం గూడి గణనకు వచ్చుటంజేసి [2]భువనాశ్రయుండు గాఁడు. మ రెట్లనిన—

1. అహంకారతత్త్వమందు 2. కానిందువలన 3. భువనాశ్రయుండు

"గంగయందు గొల్లపల్లె గద్దని" చెప్పినట్లు ఇతణావృత్తివలన తత్సామీప్యం బగు ప్రకృతిమస్తకంబులో నాభువనంబు లుండు ననుచు విభాగింపవలయును.

మఱియు నాపురుషతత్వంబున కవ్వల శతగుణోత్తరాధిక్యం బగు రాగతత్వంబందు వామదేవ, భీమ, ఉగ్ర, భవ్య, సర్వేశాన, ఏకవీర, ప్రచండ, ఈశ్వర, ఉమాభర్తృ, జయ, అనంత, ఏకశివు లనియెడు రుద్రు లుండుదురు. మఱియు నారాగతత్వంబున కవ్వల సహస్రగుణోత్తరాధిక్యంబుగ నావరించి యున్న విద్యాతత్వమందు మహాతేజ, మహాదేవ, భవ, ఉద్భవ, జ్యోతి, పింగళాక్ష, ఈశాన, భువనేశ్వర, అంగుష్ఠమాత్రు లనియెడు రుద్రులును, సంహృష్ట, సుహృష్ట, రూప, వర్ధన, మనోన్మను లనియెడు [1]శిష్యపంచకంబునుం గూడి మహావీర్య, కల్యాణ, పింగళ, [2]బభ్రు, వీర, ప్రథన, మేధాతి, మంధక, వాహక, శాస్త్రకారకు లనియెడు నాచార్యదశకం బుండును. మఱియు నావిద్యాతత్వంబున కవ్వల [3]లక్షగుణోత్తరంబుగ నావరించియున్న నియతి(త)త్వంబందు శూలధర, ఏకరుద్ర, [4]బలిభుక్, నీలలోహిత, జ్యోతిరూప, పరమేశ్వర, పరమ, పింగళాక్ష, వామదేవ, శర్వ, భవ, ఉద్భవ, వజ్రదేహ, ప్రభు, క్రమ, విక్రమ, సుప్రభ లనియెడు రుద్రులును; స్థాపక, వాలుకాక్ష, యమా, త్రిశిర, చిరపుష్టు లనియెడు శిల్పి రుద్రులు నైదుగురు నీజగత్తు(నం) గల అసి మసి కృషి వాణిజ్య దేవనిర్మాణంబు లనియెడు పంచకృత్యనియామకు లై యుండుదురు.

మఱియు నానియతితత్వంబున కవ్వల లక్షగుణోత్తరంబుగ నావరించి యున్న కాలతత్వంబందు మాయియ్యా, హాలాహాల, క్రోధన, బడబాముఖ, ఉచ్ఛిష్ట, శాబర, చండమాతంగ, ఘోరరూప, శుద్ధ, బుద్ధ, ప్రబుద్ధ, ప్రశాంత, పరమాత్మ, శివ సుశివ, [5]బభ్రు, యక్షరాట్, శంభువు లనియెడు రుద్రు లుండుదురు. మఱియు నాకాలతత్వంబున కవ్వల దశలక్షగుణోత్తరాధిక్యం బగుచు నావరించి యున్న కళాతత్వంబందు గగనేశ, సాధ్య, విష్ణు, హర, దశేశాన, మహావీర్య, త్రికల, గోపతు లనియెడు రుద్రు లుండుదురు. మఱియు నాకళాతత్వంబున కవ్వల కోటిగుణాధిక్యం బగుచు నావరించియున్న మాయాతత్వంబందు అనంత

1. శిష్యపంచపంచకంబునుం 2. బభృ 3. లక్షణగుణోత్తరం 4. బలిభృకు 5. బభృ

త్రికల, గోప్త్య, క్షేమేశ, బ్రహ్మపది, ధ్రువ, తేజోదీప, సహసేశు లనియెడు రుద్రు లుండుదురు.

మఱియు నీప్రకారం బగు పృథివ్యాదిమాయాంతం బగు సకలతత్వంబుల యందు నుందు రనుచు చెప్పంబడిన రుద్రుల నామధేయంబు(ల)వలననే యందం దలి భువనంబు లుండును. ఆభువనంబు లసంఖ్యాతంబు లై యుండును. అందు లలో [1]ముఖ్యభువనంబులే వావణించి చెప్పంబడియెను. ఆభువనంబు లెల్లను విచిత్ర నదీనందనసరోవరపురప్రాకారద్వారవీథీమందిరప్రాసాదాదిరచనలును, గీతవాద్య నృత్తంబులవలనను వనితాదిసకలభోగసాధనంబులవలనను సంపన్నం బగుచు, యజ్ఞతపోదానాదిసత్క్రియల పొందదగినవై యుండును. ఇది యూర్ధ్వలోక స్థితివర్ణనంబు.

ఊర్ధ్వప్రకృతిస్థతత్వవివేకము

మఱియు నిత్తెఱంగున నధోమాయాజాతపదార్థప్రభావంబు వివరించి యిక నూర్ధ్వప్రకృతియందు గల తత్వాధిక్యంబుల వివరించెద, నది యెట్లనిన— పూర్వోక్తమాయాతత్వంబున కవ్వల దశకోటిగుణోత్తరంబుగ నావరించియున్న సిద్ధవిద్యాతత్వంబందు వామ, జ్యేష్ఠ, రుద్ర, శ్రేష్ఠ, కాల, కలవికరణ, బలవికరణ, బలప్రమథన, సర్వభూతదమన, మనోన్మన, త్రిగుణి, బ్రహ్మవేతాళి, స్థాణుమతి, అంబికా, రూపిణి, నందిని, జ్వాలిని, విద్యాధిపతి యనియెడు భువనంబు లుండును. అందు కామికాది వాతులాంతం బగు నిరువదెనమిది యాగ(మ)ంబులును, మనన త్రాణధర్మంబులం గల జ్ఞానశక్త్యాధిక్యం బై క్రియాశక్తిన్యూనం బగు సప్తకోటి మహామంత్రంబు లుండును. వాటియందు మూడున్నరకోటిమంత్రంబు లీశ్వరు నిరధికరణదీక్షకు సాధనంబు లై యుండు. తక్కిన మూడున్నరకోటి మంత్రంబులు గురుస్వరూపం బగు నీశ్వరుని సాధికరణదీక్షకు నధికరణంబు లై యుండును.

శక్తిసహితమాతృకామూర్తు లైన రుద్రులు

మఱియు నావిద్యాతత్వమందే శ్రీకంఠ, అనంత, సూక్ష్మ, త్రిమూర్తి, అమరేశ, అర్ఘీశ, భార, భూతి, త్రిదశ, [2]స్థాణు, ఈశ, భౌతిక, సద్యోజాత,

1. ముఖ్యభువనంబులనే 2. స్థాణ్వీశ

అనుగ్రహేశ్వర, అక్రూర, మహాసేన, క్రోధేశ, చండీశ, పంచాంతక, శివోత్తమ, ఏకరుద్ర, కూర్మ, ఏకనేత్ర, చతురానన, అజేశ, శర్వ, సోమేశ్వర, లాంగులి, దారుక, అర్ధనారీశ్వర, ఉమాకాంత, ఆషాఢి, దండి, అత్రి, మీన, మేష, లోహిత, శిఖి, స్థలగండ, ద్విలండ, మహాకాళ, వాలి, భుజంగేశ, పినాకేశ, ఖడ్గేశ, బక, శ్వేత, బృగు, లకుళి శివ, సంవర్తకు లనియెడు అకారాదిక్షకారాంతం బగు నేబదియొక్క మాతృకామూర్తు లైన రుద్రు లెట్లనిన— పూర్ణోదరి, విరజ, శాల్మలి, లోలాక్షి, వర్తులాక్షి, దీర్ఘనాసిక, దీ(ర్ఘ)ముఖి, గోముఖి, దీర్ఘజిహ్వా, కుండోదరి, అర్ధకేశి, వికృతముఖి, జ్వాలాముఖి, ఉల్కాముఖి, శ్రీముఖి, విద్యాముఖి, మహాకాళి, సరస్వతి, సర్వ+, సమన్విత, గౌరి, త్రైలోక్యవిద్యా, మంత్రశక్తి, ఆత్మశక్తి, భూతమాత, లంబోదరి, ద్రావిణి, నగరి, ఖేచరి, మంజరి, రూపిణి, విరజ. కాకోదరి, పూతిని, భద్రకాళి, యోగిని, శంఖిని, ఘర్జిని, కాళరాత్రి, కపర్దిని, వాఙ్మయ, జయ, సుముఖై శ్వర్య, రేవతి, మాధవి, వారుణి, రక్షోవధారిణి, సహజలక్ష్మి, వ్యాపిని, మాయాన్విత లనియెడు నేబదియొక్క శక్తులతో క్రమంబున గూడి రక్తాంగకాంతులం గలవార లగుచు శూలకపాలపాణు లగుచు తమతమ మూర్తిధ్యాన నామోచ్చారణమాత్రంబున సర్వసిద్ధిప్రదాయకు లై యుండుదురు.

ఈశ్వరతత్త్వము

మఱియు నావిద్యాతత్త్వంబున కవ్వల శతకోటిగుణోత్తరంబుగ నావరించి యున్న ఈశ్వరతత్త్వమందు అనంత, సూక్ష్మ, శివోత్తమ, ఏకనేత్ర, ఏకరుద్ర, త్రిమూర్తి, శ్రీకంఠ, శిఖండు లనియెడు భువనంబు లుండును. అందు క్రమంబున నాయానామధేయంబులం గల జ్ఞానశక్తిన్యూనక్రియాశక్తిబాహుళ్యం బైన యష్ట విద్యేశ్వరు లుండుదురు. అందులో అనంతుం డనునతండు అధోమాయాక్షోభకుం డై సకలాత్మకులకు భోగమోక్షప్రదుం డై యుండును. మఱియు నాయీశ్వర తత్త్వం బనియెడు బిందువుయొక్క యధికారావస్థోపాధివలన పరశివుండు తానే జగద్ధితార్థమై [1]జ్యోతిర్మయమంత్రశరీరంబును, జటామకుటంబును, ఏకముఖంబును, త్రినేత్రంబులును, వరాభయహస్తంబులుం గలిగి దివ్యవస్త్రాభరణగంధమాల్యాదుల

1. జోతికర్మయ

నలంకృతుం డై అంబికాశక్తిసహితుం డై వెండియు వేరువేరుగ తోఁచెడు సోమధారిత్వ, ఉమాసమేతత్వ, వృషభారూఢత్వ, నృత్యవిలాసిత్వ, వివాహోత్సాహిత్వ, భిక్షాటనత్వ, కామారిత్వ, త్రిపురారిత్వ, జలంధరారిత్వ, అజారిత్వ, వీరభద్రావతారత్వ, హరిధ్వంసత్వ, అర్ధనారీశ్వరత్వ, కిరాతరూపత్వ, కంకాళరూపత్వ, చండేశ్వరానుగ్రహత్వ, విషాపహారిత్వ, చక్రప్రదానరూపత్వ, విఘ్నేశ్వరప్రసాదాభిముఖత్వ, ఉమాకుమారసహితత్వ, ఏకపాదత్వ, సుఖప్రదత్వ, దక్షిణామూర్తిస్వరూపత్వ, మహాలింగస్వరూపత్వంబు లనియెడు పంచవింశన్మూర్తిలీలావతారుం డనం బరగి; సకలుండును, అధికారియు, అధీశ్వరుండును, ప్రవృత్తుండును, ప్రభావుండును అన విలసిల్లుచు జగత్సృష్టిస్థితిసంహారంబు(లు) జేయుచు తన ధ్యానపూజాపరులకు భోగమోక్షప్రదుం డై ఈశ్వరతత్త్వం బనంగ నొప్పుచుండు.

సదాశివతత్త్వము

మఱియు నాయీశ్వరతత్త్వంబున కవ్వల సహస్రకోటిగుణోత్తరంబుగ నావరించియున్న సదాశివతత్త్వమందు నివృత్తి, ప్రతిష్ఠ, విద్యా, శాంతి, శాంత్యతీత, పవిత్రాంగ, సాదాఖ్య, ధ్వనిపతు లనియెడు భువనంబు లుండును. అందు జ్ఞానక్రియాశక్తిసమాను లై నిత్యసుఖు లగుచు అణుసదాశివు లుండుదురు. ఆసదాశివతత్త్వం బనియెడు బిందువుయొక్క భోగావస్థోపాధివలన పరశివుండు తానే యోగీశ్వరుల ధ్యానపూజార్థంబునకై స్ఫటికవర్ణమయశరీరంబును, పంచజటామకుటంబును, చంద్రకళావతంసంబును, పంచముఖంబులును, పంచదశలోచనంబులును, శూల పరశు ఖడ్గ వజ్ర అభయంబులు గల దక్షిణపంచహస్తంబులును, నాగ పాశ ఘంటా డమరుక అంకుశంబులుం గల వామపంచకరంబులుం గల్గి సర్వలక్షణసంపన్నుం డై దివ్యవస్త్రాభరణగంధమాల్యాదుల నలంకృతుం డగుచు మనోన్మనీశక్తిసహితుం డై సద్యోజాతాద్యష్టత్రింశత్కళాన్వితుం డగుచు కర్తృసాదాఖ్య, కర్మసాదాఖ్య, మూర్తసాదాఖ్య, అమూర్తసాదాఖ్య, శివసాదాఖ్యంబు లనియెడు పంచమూర్తిభేదంబులు ధరియించి సకలనిష్కళుండును, భోగియు, ఉద్యుక్తుండును, మూర్తియు నన నం బరగి, తన ధ్యానపూజాపరులకు ధర్మార్థకామమోక్షంబు లనియెడు చతుర్విధపురుషార్థంబుల నిచ్చుచు సదాశివతత్త్వం బనం బరగియుండును.

శక్తితత్త్వశివతత్త్వంబులు — శుద్ధభువనస్థిత్యుపసంహారము

మఱియు నాసదాశివతత్త్వంబున కవ్వల నొక యర్బుదగుణోత్తరాధిక్యం బుగ నావరించియున్న శక్తితత్త్వంబందు ఇందిక, దీపిక, రేచిక, మోచక, ఊర్ధ్వగామి, వ్యోమరూపి, అనాది, అనాశ్రిత లనియెడు భువనంబు లుండును. అందు మహాసుఖభోగు లైన అపరముక్తు లయిన శివు లుండుదురు.

మఱియు నాశక్తితత్త్వంబున కవ్వల (న)సంఖ్యాత యోజనంబుల నాక్రమిం చియున్న పరశివునకు నిత్యాధిష్ఠేయం బైన శివతత్త్వం బనంబడిన బిందు వెట్లనిన— పరిపూర్ణ పరంజ్యోతిస్స్వరూపం బై యుండును. ఆబిందు వనియెడు లయావస్థోపాధి వలన పరశివుండు తానే శివ, పరాత్పర, సూక్ష్మ, నిత్య, సర్వగత, అవ్యయ, అనిం దిత, అనౌపమ్య, అప్రమాణ, అనామంబు లనియెడు దశనామధేయంబులం గల్గి "పరగూఢం శరీరస్థం లింగక్షేత్ర మనాదిమత్" అనియెడు పంచసంజ్ఞలం గల లింగ స్వరూపం బన వెలసి, నిష్కళుండును, లయుండును, శక్తుండును, ఈశుండును, తత్త్వుండును, అనం బరగి, సర్వకారణంబులకు మూల[1]కారణంబు తానే యగుచు శివతత్త్వం బనం బరగి యొప్పుచుండు.

మఱియు నాబిందువును లోగొని సర్వజ్ఞత్వ, నిత్యతృప్తత్వ, అనాదిసిద్ధ బోధత్వ, స్వతంత్రత్వ, అలుప్తశక్తిత్వ, అనంతశక్తిత్వంబు లనియెడు షడంగస్వరూ పి(ణి) యై పరప్రకాశం బగు చిచ్ఛక్తి యెట్లనిన— పరశివునికి సాక్షాచ్ఛరీరేంద్రి యాంతఃకరణాశ్రయాదికంబులు తానే యనం దగి, అగ్నియు అగ్నియుష్ణంబు కైవడి, సూర్యసూర్యకిరణంబులకైవడి, చంద్రచంద్రికలచందంబున, పరశివునితోడ తాదాత్మ్యసంబంధంబునం బెరసి, తా నొక్కతెయైనందువలన జ్ఞాతృ కర్తృత్వాది వ్యాపారోపాధిభేదంబులవలన ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, వామ, జ్యేష్ఠ, శ్రేష్ఠ, రౌద్రి, కాల, కలవికరిణి, బలవికరణి, బలా, బలప్రమథిని, సర్వభూతదమన, మనోన్మను లనియెడు నివిమొదలగు నామధేయంబులం బ్రసిద్ధం బై భక్తవత్సల యై యుండును.

---

1. మూలాకారణంబు

మఱియు నాచిచ్ఛక్తి యనియెడు దివ్యతేజోమండలమధ్యంబున సత్య, శుద్ధ, స్వయంప్రకాశ, చిన్మాత్రస్వరూపం బైన శ్రీగురులింగం బొప్పుచుండు. ఇవ్విధంబున చెప్పంబడిన సకలదేహాదివిషయంబులే కాలాగ్ని మొదలగు భువనంబుల నాశ్రయించి యుండును. ఆభువనంబులు భూమ్యాదితత్వంబుల నాశ్రయించి యుండును. ఆభూమ్యాదితత్వంబులు నివృత్త్యాదికళల నాశ్రయించి యుండును. ఆకళలు బిందువు నాశ్రయించియుండును. ఆబిందువు చిచ్ఛక్తి నాశ్రయించియుండును. ఆచిచ్ఛక్తి శ్రీగురుశంభులింగంబు నాశ్రయించియుండును. ఆగురులింగంబు సర్వాశ్రయంబును తానె యై తా నొకటిని ఆశ్రయించక నిర్వికారస్వరూపంబున సర్వాత్ములకు సుఖకరం బై తేజరిల్లుచుండును. ఇది శుద్ధభువనస్థితినిర్ణయంబు.

జీవుల కర్మఫలానుభవప్రకారవివేకము

ఇట్లఖిలభువనపద్ధతిం జెప్పితిని. ఇక జీవు లాభువనంబులయందలి కర్మఫలంబుల ననుభవించువిధంబు వివరించెద. ఈలోకంబుల నాత్మానాత్మవివేకశూన్యు లగు మూఢజను లెట్లనిన— ప్రత్యక్షపదార్థంబులే యొడంబడి, అనుమానాగమప్రమాణంబుల నుదాసీనంబు సేయుచు, నేను హ్రస్వుండను, దీర్ఘుండను, స్థూలుండను, కృశుండను నివిమొదలగు తమతమ యనుభవంబుల, దేహంబుల చించి చూచునెడ లను లోన నొక యాత్మునిం గానరా దనియెడు నివిమొదలగు యుక్తులం జేసి, దేహంబే యాత్మ యని నిర్ణయించి, వెలుంగుచున్న దీపంబు చెడినవెనుక సందుకు మరలి తోంపు లేనియట్లు దేహము చెడ్డవెనుక వేరొకండు లేకుండుటం జేసి స్వర్గనరకాదులకుం బోయి తిరిగివచ్చి జనియించుట మిథ్య; అట్లుగావున దేహమే యాత్మ, మరణమే మోక్షంబు, సుఖమే స్వర్గంబు, దుఃఖంబే నరకం బింతియేకాని వేరొక్కవిధంబు లేకుండుటం జేసి విధినిషేధపుణ్యపాపంబులు లే దనుచు పలుకుదురు.

ఇందుకు పరిహారం బెట్లనిన— లోకమందు నొకటిలో నొకటి లేనటువంటి బాల్య యౌవన వార్ధకంబు లనియెడు నానావస్థలతో గూడిన దేహమందు ఆత్మ యొక్కండే యనునది; బాల్యమం దనుభవసిద్ధ మైనది వార్ధకమందు స్మరించుట వలన అనుభవత్వ స్మర్తృ యొక్కండే యగుటం జేసి; యిట్లు ప్రత్యభిజ్ఞాప్రమాణ

సిద్ధ మైనట్లు; పూర్వమందు చని, చనినందుకు ముందే రారాగల శరీరంబులయం దును ఆత్మ యొక్కండే యనెడిది; మునుపు వీఁడు పుణ్యాధికుండు; మునుపు పాపాధికుండు అనెడి లోకప్రసిద్ధం బగు సుఖదుఃఖతారతమ్యంబువలన నెఱుంగ దగినది యగుటవలనను; అప్పుడు జనించిన దూడ (తన) తల్లిచన్ను కుడుచు పూర్వసంస్కారంబు దృష్టప్రత్యయం బగుటవలన; తమ జాతిస్మరణంబు చెప్పెడు యోగసిద్ధులు కలుగుటవలనను; మృ(తికి) తోడ్తోన చేతనంబును బడసి, యమలోకా దులయందు తమ కైన బాధలు మొదలైన గురుతులు చెప్పెడివారిని చూచు చున్నారముగనుకను; రతికామ, బలికామ, హంతుకామాది గ్రహావిష్టుల మంత్రవాదులు పలికించునప్పుడు మునుపు మే మీప్రకారంబులవారము, యిప్పుడు మేము వీరలయందు ప్రవేశించియున్నారము, యింక మే మెక్కడికి బోదు మనుచు తమ పూర్వాపరస్థితులు జెప్పెడు బ్రహ్మరాక్షస, భూతభేతాళగ్రహాదుల మాటలు వినబడుటవలనను; మఱియు దేహోత్పత్తి యనునది పూర్వజన్మమందు కర్త సేసిన కర్మాధీనంబువలన నిప్పు డాతని భోగసాధన మయ్యే జనించె ననుటగాక తనకుతానే యగునే, కారణంబులేక సకలకార్యంబులు కావలె ననెడి అకృ తాభ్యాగమరూపబాధ కలుగుటవలనను; మఱియు ముందికివాఁడి............... బును నైజం బైనయట్లు పురుషుని వీర్యంబునకు దేహ మయ్యెడిది స్వభావం బనిన, దినదినమందు వ్యర్థ మై పోయెడి వీర్యంబువలనను, ... దువలనను, మఱియు లోకమందు సర్వజను లెల్లను బహు ప్రయాసంబులం జేయు యజ్ఞదానవ్రతోపవాసంబు .... భవించు నతండు లేఁ డనిన కృతవినాశం బను దోషంబు కలుగుటవలనను; తనయిల్లు తన ధనంబు తనదేహంబు .... దంబులు సూచించెడు యుక్తి కలుగుటవలనను, దేహం బాత్మ గాదు. భూతకార్యం బైన కారణంబునం జేసి .... నంబు గలుగుటవలనను, ఆశాస్త్రోక్తం బైన తులాభారం బనియెడి దీక్ష గలయతనికి మంత్రసంస్కారంబుచే .... చంద్ర సూర్యగ్రహణాదులు చెప్పెడు శాస్త్రంబులు తప్పనియట్ల దేహాన్యుం డాత్మం డనియెడు నాగమప్రమాణ .... లక్షణుం డగు నాత్మం డొక్కండు కలం డనుట సిద్ధంబు.

మఱియు నాదేహాన్యుం డగు నాత్మయందు నిత్య ....వలన తన జ్ఞానబలంబుచే కర్మాధీనంబువలన నీశ్వరప్రేరణచే ఘటాకాశంబునుంబోలె సూక్ష్మశరీరవ్యాపక మై .... కంబులయందలి సుఖదుఃఖంబులను, తదనంతరంబున ముక్తియును అనుభవింపుచు నుండుట సత్యం బగు నని.........

జీవుని స్వర్గప్రాప్తివివేకము - పునర్జన్మప్రకారము పితృయానప్రకారము

.... యనంబడు నీలోకమందు అశ్వత్థకూపతటాకాది పూర్తంబు లనియెడు నామధేయంబుల గల పుణ్యవిశేషంబులయందు తత్పరు లగు లౌకికులకును, జ్యోతిష్టోమాశ్వమేధాది ఇష్టంబు లనియెడు నామధేయంబులం గల కర్మనిష్ఠులకును, వామనాసాపుటం బగు నిడ యను నాడీమార్గంబువలన ప్రాణత్యాగం బై మొదట ధూమమార్గంబు చొచ్చి, ఆధూమంబువలన రాత్రియు, ఆరాత్రివలన కృష్ణపక్షంబు, అందువలన దక్షిణాయనంబు, అందువలన సంవత్సరం బాసంవత్సరంబువలన పితృలోకంబు, ఆపితృలోకంబువలన నాకాశం బాకాశంబువలన చంద్రుం డాచంద్రునివలననుండి క్రమంబున స్వర్గలోకప్రాప్తి యగును.

మఱియు నాస్వర్గంబున దేవేంద్రుని సాలోక్యసామీప్యాదిపదస్థు లై మఱియు నందలి ప్రియవిషయభోగక్షయదుఃఖంబును, అన్యాతిశయసుఖంబు సైరింపని దుఃఖంబును, ప............యదుఃఖంబును నగు దుఃఖత్రయంబు వచ్చివచ్చి అడుగడుగుకు ముసు(రు)ంగొను వనితాదిసుఖంబు లనుభవించి తీరిన పునరావృత్తి ఘటించు. (క్ష)యంబందు మొదలు గగనం బాగగనంబువలన వాయు వావాయువు వలన ధూమం బాధూమంబువలన మేఘం బామేఘంబువలన వృష్టి, అవృష్టివలన శాల్యాద్యన్నంబు, అయన్నరూపంబువలన బ్రవేశించి అపంచభూతాత్మకం బగు నన్నంబు భక్ష్యభోజ్యాదిషడ్విధంబు లై యుండును, అది దంపతులు భుజియించిన నది యుదరాగ్నివలన పచన మై మడ్డి యనియును, రసమనియును, ఇవ్విధంబున నుండు. ఆమడ్డి మలమూత్రంబు లై గుదగుహ్యద్వారంబున నపానవాయువ్యాపారంబువలన బహిర్గతం బగు.

మఱియు నారసంబును నాభిస్థానమం దున్న సమానవాయువు సర్వాంగంబులకు పంచిపెట్టిన నారసం బందందు పచనం బై వెండియు మడ్డియును రసంబు

నన్నియెడు ద్విప్రకారంబు లగును, ఆమడ్డి కఫ స్వేద మల మూత్ర జిహ్వామల దంతమల నాసామల నేత్రమల శ్రోత్రమల గుదగుహ్యానఖమలంబు లనియెడు ద్వాదశవిధమలరూపంబుల బహిర్గతంబు లగు(ను.) తక్కిన రసంబు స్థూలం బనియును సూక్ష్మం బనియును ద్వివిధం బై యుండును. అందు సూక్ష్మరూపరసంబు వలన ప్రాణేంద్రియాద్యంతఃకరణాదు లెల్ల బరిపోషింపంబడు. తక్కిన స్థూలరూపరసంబు రుధిరాదిసప్తధాతువులు వర్ధింపంగ నాజీవుం డాయాధాతుమయుం డై పురుషుని గర్భమందు మాసత్రయం బుండి మీద స్త్రీపురుషుల సంభోగసమయంబున నాపిండంబు కాలకర్మవశంబున శుక్లసంబంధంబుచే జారి, స్త్రీఋతుమతి యగు దినంబు మొదలు పదియేనుదినంబుల పర్యంతం బాఋతువే కుసుమంబు కైవడి వికసితం బై యున్న నిర్దోషం బగు గర్భాశయం బనియెడు కోశంబందు వాయువశంబున ప్రవేశం బగును. ఆవాయువికారంబున నాశుక్లంబు రెండై జరాయు వనియెడు మాంసకూర్పాసము నాశ్రయించి జీవపిండంబు లై బలియుచు నుండును. అందు జఠరాగ్నివలన అన్నాదికంబు లెల్ల పచనం బై పోవుచు నుండ నాశుక్లపిండంబు సుస్థితం బై యుండు.

ఆశుక్లమయపిండంబునకు వహ్నిశిఖ సోకనియట్లు మీద నీరుపొట్లంబుండును. అందుమీద నాయగ్నిని ఊర్ధ్వముఖంబుగ వాయువు నిరోధించకుండుట వలన కిందనున్న శుక్లపిండం బెందునుం జెడక శుక్తియం దున్న స్వాతియుదకంబు బలిసి ముత్తియం బైనకైవడి, యాపిండమయం బగు పురుషుని వీర్యంబు స్త్రీరక్తంబుతో నొకదినంబునకు కలల మగు, అయిదుదినంబులకు బుద్బుదాకారం బగు, పదిదినంబులకు రక్తాత్మకం బగు, పదియేనుదినంబులకు మాంసమయాండం బగు, ఇరువది దినములకు గట్టిపడు, ఇరువదేను దినంబులకు పంచాంకురసమంబు దోఁచు, నెల యొక్కంటికి శిరం బగు, రెండునెలలకు జంఘ లగు, మూడునెలలకు పాదాంకుర కేశగుహ్యాదు లగు, నాలుగునెలలకు నాసాక్షిశ్రోత్రంబులు, అయిదునెలలకు స్కంధజఠరాదులు, ఆరునెలలకు గుదపాదాంగుళులు, యేడునెలలకు సర్వాంగసంపూర్ణుం డై చేతనత్వము నొంది తల్లి భుజించిన అన్నరసంబు నాభిసూత్రంబువలన భుజింపుచుండు. ఎనిమిదినెలలకు గర్భాశయం బనియెడు రౌరవనరకమందలి మలమూత్రాదులయందుల హేయం బైన క్రిమియునుంబోలె మహాదుఃఖంబుల నను

భవింపుచు విచారించి చూచి మునుపు తా నజ్ఞుం డౌటవలన శివజ్ఞానహీనుండ నై నానాజన్మంబులయందు తిరిగి తిరిగి బడలితి నింక నీగర్భాశయంబు వెడలినపిమ్మట గురువులం జేరి శివజ్ఞానసంపన్నుండ నై సంసారసాగరంబును దాఁటెద ననుచు గర్భోపనిషత్సమ్మతిని తలంపుచు నుండును.

మఱియు మాత భుజియించిన మధురాదిషడ్విధరసాన్నపరిణామభేదంబుల వలన శ్వేత, పీత, రక్త, కృష్ణ, కపోత, మాంజిష్ఠంబు లనియెడు షడ్వర్ణంబులు గలిగి; శుక్లాధిక్యంబున పురుషుండును, శోణితాధిక్యంబున స్త్రీయును, శుక్ల శోణితసమత్వంబున నపుంసకుండును నగుచు; శుభకర్మంబున సర్వలక్షణసంపన్నుం డై యశుభకర్మంబున అంగహీనుం డై, ఆయుష్య కర్మ ద్రవ్య విద్య మరణంబు లనియెడు అయిదును నియతం బగు బ్రహ్మలిఖితంబునుం బడసి, అందు నవ మాసంబులు నిండిన నలమటపరచే ప్రసూతివాయుఘాతంబున మునిఁగి, దిగ్భ్రాంతి బుట్టి గర్భగతజ్ఞానంబు చెడి, బహువేదనం బొంది, భూపతనం బై మూర్ఛిల్లి, మెల్లనే తెలిసి, యాయాజాతి సంస్కారంబులఁ బడి, పక్షిదోష సూతకదోషక బాలగ్రహ కంటకాదుల ననుభవించి, బాలలీలలు వినోదించి, యాయాభాషల నభ్యసించి జాయతే, అస్తి, పరిణమతే, వర్ధతే, అపక్షీయతే, వినశ్యతి యనెడు షడ్భావవికారం బులు గలయతం డనం బరగి; పుణ్యవిశేషంబున బ్రాహ్మణాదిజన్మంబును, పాపవిశే షంబున హీనయోనిజన్మంబును బొందగలయతం డై యివ్విధంబున జనియించు నది పితృయానం బగును.

దేవయానప్రకారము

మఱియు బ్రహ్మవిష్ణురుద్రాది సగుణదేవతామూర్త్యుపాసకు లగు నాయా భక్తులకు దక్షిణనాసాపుటంబువలన పింగళ యను నాడీమార్గంబున ప్రాణవియోగం బగుచు, మొదట జ్వాల చొచ్చి, జ్వాలవలన దివసంబును, దివసంబువలన శుక్ల పక్షంబును, శుక్లపక్షంబువలన నుత్తరాయణంబు, అందువలన వత్సరంబు, వత్సరంబు వలన వాయువు, వాయువలన సూర్యుండు, సూర్యునివలన సుధాంశు(వు), సుధాంశు(వు)వలన మించు, ఆమించువలన నింద్రుండు, అందుమీద బ్రహ్మవిష్ణు రుద్రాదిదేవతాలోకప్రాప్తి యగును. అందు నా బ్రహ్మయొక్క కామధేను

వాహనవాహంసాదులంబోలె నాయాదేవతాలోకంబులయందు నుండుట సాలోక్యం బనంబడు. మఱియు నాబ్రహ్మసంబంధం బగు సావిత్ర్యాదిమంత్రశక్తులంబోలె అత్యంతసమీపస్థితి సామీప్యం బనంబడు. మఱియు నాశివసంబంధం బగు రుద్రాణులకై వడి నాయాదేవతాసమానాకారత్వంబు సారూప్యం బనంబడు. మఱియు నావిష్ణుసంబంధం బగు శిశుబాలాదులచందంబున నాయాదేవతలయెడల నేకదేహలక్షణంబు సాయుజ్యము. ఆశివసంబంధం బగు నందీశ్వరాదులచందంబున నాయాదేవతాసమానైశ్వర్యంబు సారూప్యం బనంబడు. ఈ ప్రకారంబున నాలుగుపదంబుల తారతమ్యంబువలన నాయాదేవతాలోకంబులయందు సుఖంబుండి మఱియు నందుననే ప్రళయకాలంబందు నాయాదేవతల గూడియున్నప్పుడుగాక, మఱియు నందు వైరాగ్యంబువలన నైనను, సమ్యగ్జ్ఞానంబుబలంబున నిజమోక్షం బగును మఱియు నెల్లైనను అందుం డిందుకు వచ్చియైనను పునరావృత్తిలక్షణసంసారమోహంబు లేక జగద్ధితార్థం బనంబడి యుభయకులశుద్ధు లగు శ్రీమంతుల ఆచార్యకులంబం దైనను జనియించి మీద జ్ఞానక్రియాసంపన్ను లై సహజకైవల్యంబు బడయుట దేవయానం బగును.

యోగుల శివతత్త్వప్రాప్తి—జ్ఞానుల మోక్షమును

మఱియు యమాద్యష్టాంగయోగసిద్ధు లగు యోగీశ్వరులకు రేచకాది సప్తప్రాణాయామబలంబువలన సుషుమ్నానాడిమార్గంబునందు శిరోరంధ్రంబువలన ప్రాణోత్క్రాంతం బగుచు సకామంబువలన స్వేచ్ఛాలోకప్రాప్తియు, నిష్కామంబువలన శివతత్త్వప్రాప్తి యగు. మఱియు [1]విశిష్టజ్ఞానదీక్షాసంపన్నులకు జీవన్ముక్తి సిద్ధించుటవలనను, పూర్ణస్వస్వరూపంబునందు గగనంబునుంబోలె గమనాగమనంబులు లేకుండుటవలన, నాడీమార్గనియంబు లేక కాశియం దైనను హీనాశ్రమంబునం దైనను నెఱుకమఱపులచే నైనను ప్రాణత్యాగం బైన నిజమోక్షంబు బొందుట సిద్ధంబు.

కర్మభక్తియోగజ్ఞానహీను లగువారికి మరణానంతరప్రాప్తి వివేకము

మఱియు నాకర్మభక్తియోగజ్ఞానాదిహీనులకు తృణజలూకాన్యాయంబున యాతనాశరీరంబు బట్టి గుదగుహ్యంబుల ప్రాణంబు విడుచుచు, మీద నీలాద్రి

1. విశిష్టజ్ఞానదీక్ష

యుంబో త్రికీలదేహంబును యుబ్బగుడ్లును, కోరలును, పాశదండకరంబులును, రక్తవస్త్రాభరణాదులచే నలంకృతు లగుచు, ఉగ్రకంటక అత్యుగ్రకంటక ఉగ్రచండ అత్యుగ్రరూపు లగు యమదూతలు వారల నీడ్చి తెచ్చి దండధరుని సన్నిధి నిలిపి చిత్రగుప్తు డావతిని పాపానుసారం బగు నరకార్ణవంబులందు బాధల పెట్టుదు రనుట సత్యంబు.

మఱియు తక్కిన సామాన్యజీవజాలంబునకు గుదగుహ్యంబుల ప్రాణంబు విడువ పిశాచప్రాప్తి యగు. శ్రోత్రంబుల ప్రాణంబులు విడిచిన పితృలోక ప్రాప్తి. జిహ్వయందు దైత్యలోకప్రాప్తి. నేత్రంబులవలన స్వర్గప్రాప్తి. నాసికంబున మర్త్యలోకప్రాప్తి. స్తనంబుల ప్రాణంబు విడిచిన కామధేనులోక ప్రాప్తి యగును.

ఇవ్విధంబున కౌళయామళాదిమతాంతరాభిమానులకు పిశాచలోకప్రాప్తి. చార్వాకజ్యోతిషపూర్వమీమాంసకులకు స్థూలభూతాంతరప్రాప్తి. స్మార్తులకు తన్మాత్రపదప్రాప్తి. ఇంద్రియచైతన్యులకు ఇంద్రియపదప్రాప్తి. మనశ్చైతన్యులకు మనఃప్రాప్తి. అహంకారచైతన్యులనకును ప్రాణచైతన్యులకును అహంకారతత్త్వప్రాప్తి. [1]బౌద్ధనైయాయికవైశేషికులకు బుద్ధితత్త్వప్రాప్తి. అర్హతులకు సత్వసంభోగవాదులకును గుణతత్త్వప్రాప్తి. పాంచరాత్రులకు ప్రకృతితత్త్వప్రాప్తి. సాంఖ్యులకు ప్రకృతిమస్తకభువనప్రాప్తి. అద్వైతులకు పురుషతత్త్వప్రాప్తి. పౌరాణికులకు రాగతత్త్వప్రాప్తి. కాపాలికులకు కాలతత్త్వప్రాప్తి. పాశుపతులకును ఉత్పత్తిసామ్యవాదులకును మాయాతత్త్వప్రాప్తి. మహావ్రతులకు విద్యాతత్త్వప్రాప్తి. శివప్రయోజ్యకర్తృత్వవాదులకును నీశ్వరోదాసీన్యముక్తకర్తృత్వవాదులకును ఈశ్వరతత్త్వప్రాప్తి. గారుడదక్షిణవామభూతతాంత్రికులకు నివృత్త్యాది భువనప్రాప్తి. శుద్ధశాక్తేయులకు శక్తితత్త్వప్రాప్తి. శైవులకు పరశివసమానత్వప్రాప్తి. వేదాంతాగమపురాణబులయందు సారతరం బగుచు అతిరహస్యార్థ ప్రతిపాదకం బై సర్వోత్కర్షంబుగా శివైక్యప్రాప్తి. సకలమతాతీతు లగు శుద్ధ జ్ఞానులకు లభించు నిది సిద్ధాంతంబు.

---

1. బౌద్ధనైయాయిక.

కాలవివేకము

ఇది భువనాంతరపదప్రాప్తినిర్ణయంబు. మఱియు వారల స్థితి కాలక్రమంబుల నిర్ణయంబు లెట్లనిన — కాలం బనునది మాయాకార్యం బైనది స్థూలకాలం బనియును సూక్ష్మకాలం బనియును ద్వివిధం బై యుండును. అందు లౌకికకాలంబు స్థూలం బనంబడు. ఆధ్యాత్మికకాలంబు సూక్ష్మకాలం బనంబడు. మఱియు నాకాలంబు మనుష్య పితృ సుర బ్రహ్మాదుల సంబంధంబువలన బహువిధంబులై యుండు. సకలాత్ములకును నానావ్యవహారంబుల నెంచియిచ్చు స్థూలం బగు లౌకికకాలలక్షణం బెట్లనిన — కన్ను తెఱచెడు నాల్గుభాగంబులలో నొకభాగంబు తృటికాలం బనంబడు. అది రెండైన నొక లవ యగును. ఆ (ల)వలు రెండైన నొక నిమిషం బగు. అది పదిహేనైన నొక కాష్ట యగు. అది ముప్పదియారైన నొక కళ యగు. అది పదియైన నొక క్షణం బగు. అది రెండైన నొకముహూర్తం బగు. అది నాలుగైన నొక ఘడియ, అది యెనిమిదైన నొక యామం బగు. యామం బొక్కంటికి జ్యోతిశ్శాస్త్రమందు యేడున్నర ఘడియ చెల్లును. ఆయామంబు లెనిమిదైన దివారాత్రు లొకదినంబు. అ దినంబులు పదిహేనైన నొక పక్షంబు. ఆపక్షంబులు శుక్లపక్షం బనిన్ని కృష్ణపక్షం బనిన్ని రెండుదెఱంగు లై యుండును. అందు మొదట పాడ్యమికి అధిదేవత అగ్ని, విదియకు సూర్యుండు, తదియకు కుబేరుండు, చవితికి వినాయకుండు, పంచమికి లక్ష్మి, షష్టికి షణ్ముఖుండు, సప్తమికి రవి, అష్టమికి రుద్రుండు, నవమికి దుర్గ, దశమికి మనువు, ఏకాదశికి నింద్రుండు, ద్వాదశికి విష్ణువు, త్రయోదశికి కాముండు, చతుర్దశికి నీశ్వరుండు, పున్నమకు చంద్రుండు అనంబడి పంచదశదినంబులం గలది శుక్లపక్షము. ఈ క్రమంబున పాడ్యమి[1] మొదలు అమావాస్యపర్యంతము కృష్ణపక్షము. ఈపక్షద్వయమందు నిరువదేడు నక్షత్రంబులు, యిరువదేడు యోగంబులు, పదనొకొండు కరణంబులు, ఈ క్రిమంబున నరువది ఘడియలకు క్షయగామి వృద్ధిగాము లగుచు నీక్రమంబున పంచాంగయుక్తం బగు పక్షద్వయం బొక మాసం బగును. ఆమాసంబులు రెండైన ఋతు వగును.

---

1. మొదలగు

ఆఋతువులు మూఁడైన ఆయనం బగు. దక్షిణాయనంబు, ఉత్తరాయణంబును గూడి యొక్క వర్షం బగును.

మఱియు నావర్షంబులు ప్రభవాద్య[1]క్షయాంతంబుగ నరువదివర్షంబులు వేరేవేరే శుభాశుభఫలంబులం గల వగుచు క్రమంబున నుత్తమవింశతి, మధ్యమ వింశతి, కనిష్ఠవింశతి యనంబడి వర్తింపుచుండు. మఱియు నాదిన పక్ష మాస ఋతు అయన వర్షంబు లెల్లను మనుష్యులకు పూర్వోక్తసూర్యసంచారంబువలన ప్రమా ణింపుచు డు. దేవత లిపుడు వారి యిళాపింగళ లనియెడు చంద్రసూర్యుల రేచక పూరకంబు లనియెడు సంచారంబువలననే రక్షించుకొనియుందురు. మఱియు నా లౌకికు లగు మనుష్యుల మాసం బొకటి పితరుల కొకదినంబు. ఆ దినంబులు మున్నూట అరువది యొకవర్షంబు. ఈ క్రమంబుననే మనుష్యులకు శతాయు వని యెఱుంగందగును.

మఱియు నాసూర్యుని దక్షిణాయనంబు దేవతలకు రాత్రి యగు. ఉత్త రాయణంబు దివం బగును. ఇట్లు దివారాత్రిళ్లు గూడ నొకదినంబు. ఆదినంబులు మున్నూట అరువది గూడ నొక దివ్యవర్షంబు. ఇట్లు దివ్యవర్షంబులు నూటి పర్యంతంబు వారి స్థితిప్రమాణంబు. మఱియు నా మనుష్యుల వర్షాను క్రమంబున కృతాదియుగంబులు ప్రవర్తింపుచుండును.

కృతాదియుగప్రమాణము-ధర్మస్థితి

అది యెట్లనిన— కృతయుగంబునకు పదిహేడులక్షలు న్నిరువదియెనిమిది వేలు వర్షంబులు. త్రేతాయుగంబునకు పన్రెండులక్షలును తొంబదియారువేలు వర్షంబులు. ద్వాపరయుగంబునకు నెనిమిదిలక్షలు న్నరువదినాల్గువేలు వర్షం బులు. కలియుగంబునకు నాలుగులక్షలును ముప్పదిరెండువేలు వర్షంబులు.

మఱియు నా నాల్గుయుగంబులందు క్రమంబున నాల్గుపాదంబులు, మూఁడు పాదంబులు, రెండుపాదంబులు నొకపాదం బట్లు ధర్మంబు వర్తించు. మఱియు నాకృతయుగంబందు యోగంబును, త్రేతాయుగంబందు జ్ఞానంబును, ద్వాపరం

1. ప్రభవాది క్షయాంతంబుగా

బందు యజ్ఞంబును, కలియుగంబందు దానంబును, పుణ్యక్షేత్రయాత్రలును, ముఖ్యంబై భోగమోక్షసాధనంబులై యుండును. మఱియు నాయుగంబు లలో కృతయుగంబందు తపస్సు మొదలైన సత్కర్మంబులు పది వర్షంబులకు సిద్ధించు. త్రేతాయుగంబున నొక్కవర్షంబున సిద్ధి యగు. ద్వాపరయుగంబున నొక్కమాసంబున సిద్ధించు. కలియుగంబున నొక్కదివసంబుననే సిద్ధించు, గావున రాగాదిదోషంబు లేని మనస్సును, అనృతాదిదుష్కృతరహితం బగు వాక్కును హింసాదికలుషవర్జితం బగు కాయంబును అనియెడు త్రికరణశుద్ధు లగు మహా పురుషులకు నీకలియుగంబున శీఘ్రంబుగ భోగమోక్షంబులు గలుగు నని తెలియ వలయును.

దివ్యకాలప్రమాణము

మఱియు నాచతుర్యుగంబుల నాయాగణనల వేరువేరుగ-మున్నూట అరువ దింట హెచ్చు గుణించి చూడ నిలిచింది దేవతలకు దివ్యవర్షంబు లగుం గావున కృత యుగంబునకు నాలుగువేలు న్నెనమన్నూరు వర్షంబులు, త్రేతాయుగంబునకు మూడువేలున్నారునూరు వర్షంబులు, ద్వాపరయుగంబునకు రెండువేలున్నన్నూరు వర్షంబులు, కలియుగంబునకు వెయ్యి న్నూరు దివ్యవర్షంబులు. ఇట్లెంచి చూడ పంద్రెండువేలు దివ్యవర్షంబు లైన కృతాది నాల్గుయుగంబులుం గూడ నొక దివ్యయుగం బనంబడును. ఆదివ్యయుగంబులు డెబ్బదియొక్క లైన నొక్క మన్వంతరం బనంబడును. ఆమన్వంతరంబులు పదునాలు గైన నొక సృష్టికల్పం బనంబడును. అసృష్టికల్పంబు దివ్యయుగం బనంబడును. ఆదివ్యయుగంబులు వెయ్యైన బ్రహ్మ కొకదినం బగు. ఆ దివసం బొక్కటిలో పదునాల్గు మనువుల కును, అనేకులైన యింద్రులకును అధికారసమాప్తి యై వేరవేరె యధికారు లుదయింపుచుండుదురు. మఱియు నట్లైన దివ్యయుగంబులు వెయ్యి బ్రహ్మ కొక రాత్రి యగు. సంహారకల్పం బైన దివారాత్రులు కూడిన దినంబు. ఆదినంబులు మున్నూట అరువదైన నొకవర్షంబు. ఆవర్షంబులు నూరైన బ్రహ్మకు పర మాయుస్థితి యగును.

మఱియు నాబ్రహ్మపరమాయుస్థితి విష్ణువు కొక మాసం బగు. ఆమాసం బొక్కటిలో బ్రహ్మ కధికారసమాప్తి యై వేరొక్కయధికారి యుదయింపుచు నుండును. ఇట్లైన విష్ణుమాసంబులు పండ్రెండైన నొక్కవర్షంబు ఆవర్షంబులు నూఱైన పర్యంతమున్న విష్ణువుస్థితి. ఆవిష్ణువుస్థితిలో ననేకబ్రహ్మల కధికారసమాప్తి యై వేరొక్క యధికారి యుదయించును. మఱియు నావిష్ణువుస్థితి రుద్రుని కొక మాసం బగును. ఆమాసం బొక్కటిలో విష్ణువున కధికారసమాప్తి యై వేరొక్కం డధికారి యుదయించును. ఇట్లైన మాసంబులు పండ్రెండైన నొక వర్షం బగు. ఆవర్షంబులు నూటిపర్యంతమున్న రుద్రుని స్థితి. ఆస్థితిలో అనేక విష్ణువుల కధికారసమాప్తి యగు, వేరెవేరె యధికారు లుదయింతురు. మఱియు నారుద్రునిస్థితి ఈశ్వరుని కొక దినంబు. ఆదినంబులో రుద్రుని కధికారసమాప్తి యై వేరొకయధికారి యుదయించును. ఇట్లైన దినంబులు మున్నూటఅరువదైన నొకవర్షంబు. ఆవర్షంబులు నూటిపర్యంతము ఈశ్వరుని స్థితి. ఆస్థితిలో నసంఖ్యాతరుద్రుల కధికారసమాప్తి యై వేరే యధికారు లుదయింతురు. మఱియు నాయీశ్వరుని స్థితి యనునది సదాశివున కొక నిమిషం బై యానిమిషంబులో నీశ్వరున కధికారసమాప్తి యై వేరొకయధికారి యుదయించును. ఈక్రమంబున నిర్ణయం బగు ఘటికా, యామ, దిన, పక్ష, మాస, ఋతు, అయన, వర్షంబుల నైన వర్షంబులు నూటిపర్యంత మాసదాశివుని స్థితి. ఆస్థితిలో ననేక యీశ్వరుల కధికారసమాప్తి యై వేరె యధికారు లుదయింతురు.

మఱియు నాసదాశివస్థితి యనునది బిందూపాధివలన మంత్రమూర్తిత్వంబుచే ముముక్షువుల ధ్యానపూజార్థంబున కై కలిగిన సకల నిష్కళు లనం బరగుచున్న ఈశ్వరసదాశివ శివస్వరూపం బగు పరశివుండు కాలాతీతుండును, నిష్కళుండును, నిరామయుండును, నిరుపద్రవుండును, ఉత్పత్తినాశరహితుండును, అగుటం జేసి కాలక్రమంబువలన నాపరశివుని సన్నిధానంబున ననేకసదాశివుల కధికారసమాప్తి యై వేరె యధికారు లుదయింపుచు నుండుదురు.

ప్రళయవివేకము

మఱియు నిట్లైన సంహారక్రమంబునందు స్వర్గమర్త్యపాతాళంబు లనియెడు లోకత్రయసంహారంబు ప్రథమప్రళయంబనంబడును. అందుమీద మహర్లోకాదిస్థితులు

చెడక నిలిచియుండును. మఱియు పృథివ్యాదిప్రకృత్యంతం బగు తత్వంబుల సంహారంబు మధ్యమప్రళయం బనంబడును. అందుమీద రాగాది(త)త్వభువనస్థితులు చెడకయుండు. మఱియు పృథివ్యాదిశివతత్వాంతం బగు సకలతత్వాధ్వాదిషడధ్వలలోఁగొని బిందువు నిలిచిన యవస్థయే మహాప్రళయం బనంబడును. మఱియు నామహాప్రళయమందు పరశివుండు మలవిశిష్టపరిపాకతారతమ్యాపేక్షవలన బోధింపయోగ్యం బగువారల ననుగ్రహించుటకై యనుగ్రహైకరసీకశక్తిమాత్రంబువలన బోధకు నుపయోగ్యుల జేయుచు, నిబిడతరమలపరిపాకంబువలన నిరోధించయోగ్యు లగువారల నిరోధశక్తిమాత్రంబుచే నిరోధింపుచు, కర్ముల మందతరమలపరి(పా)కంబుతోఁ గూడిన కర్మంబుల నుత్తరస్థితికాలభావి యగు భోగనిమిత్తంబునకై క్రియాశక్తిచే పచనంబుసేయుచును, క్రాంతం బై శుద్ధాశుద్ధం బగు మాయాశక్తుల సృష్టివిషయం బగు నభివ్యక్తికి యోగ్యంబుగా జేయుచు, నీప్రకారంబు వలన నఖిలకార్యంబులు జేయుచుండును.

శ్రీ గురులింగస్వరూపము

మఱియు నాబిందువు నతిక్రమించియున్న శుద్ధనిష్కళచిచ్ఛక్తియగ్రంబందు వెలుంగుచున్న శ్రీగురులింగంబందు దేశకాలకల్పన యెప్పుడును శ్రీ గురులింగంబు, నిత్య, నిర్మల, నిరావరణ,నిర్మాయ, నిర్గుణ, నిష్కళ, నిష్ప్రపంచ, నిర్లేప, నిరామయ, నిస్సంగ, నిర్ద్వంద్వ, నిరాకుల, నిరాతంక, నిష్కంప, నిస్తత్వ, నిరాశ్రయ, నిర్వికార, నిరవశేష, నిరవధి, నిరుపమ, నిరతిశయ, నిత్యముక్త, సత్యానందస్వరూపం బై వెలుంగు చుండును.

గ్రంథోపసంహారము

ఇట్లు సకలవేదాంతసిద్ధాంతాగమసారసంగ్రహం బగు నీశాస్త్రపర్యాలోచనంబు చేసిన నాయు రారోగ్య రూప యౌవన లావణ్య లక్షణ సత్కుల సాహసవనితావిలాస పుత్రపౌత్ర మిత్రబాంధవ ధన ధాన్య బల పరాక్రమ విద్యా వితరణ నయ వినయాది సకలసౌభాగ్య సమగ్రసహితంబుగ సప్తసముద్రముద్రితవసుధాధి

పత్యా సంతోషసంజనిత సుఖరసంబులచే సుశోభితంబును నిరాతంకంబు ఘనమహిమ, నిఖిల సర్వోత్కృష్టం బగు శ్రీగురులింగపరబ్రహ్మంబునుం గూడి సర్వజ్ఞత్వ సర్వకర్తృత్వా(దుల)చే సత్యానందస్వరూపు లై యుండదగిన భోగమోక్షంబులు, ఇది యేకాగ్రచిత్తంబున విని తెలిసినవారలకు కలుగుగాక యనియెడి ఆశీర్వాదసహిత మంగళాచరణంబువలన "వివేకచింతామణి" యను ప్రకరణంబు పరిపూర్ణం బయ్యెను. ఇది కాలక్రమవర్ణనంబు.

ఉ. శ్రీ మెఱయంగ యోగివరసిద్ధమనోహర మై "వివేకచిం
తామణి" నాఁగ నీకృతిని ధారుణి మానవు లెవ్వరేని ప
త్ప్రేమ దలిర్ప విన్న మదిఁ బేర్చి దుంతము లైన సంశయ
స్తోమము లెల్ల బాసి కడు సొంపునఁ గాంతురు భోగమోక్షముల్.

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య పరమానందతీర్థయతివిరచిత
వివేకచింతామణౌ బ్రహ్మాండప్రపంచభువనకోశవిస్తారవర్ణనం
నామ తృతీయః పరిచ్ఛేదః.

శ్రీమద్గురవే నమః

విజయ ముద్రాశాల, చిత్తూరు. (ఆ. ప్ర.)

SARASVATI MAHAL LIBRARY